ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
10-11-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 282 పేజీలు: 14 వెల: 8.00

ట్రంప్ హత్యకు ఐఆర్జీసీ కుట్ర! 5లో
నీట్ విద్యార్థినిపై టీచర్ల లైంగిక దాడి


చాగంటి కోటేశ్వరరావు


పట్టాభిరామ్


జివి రెడ్డి


తేజస్వి

## వివిధ కార్పొరేషన్లకు చైర్మన్ల నియామకం

**59 మందికి అందిన నామినేటెడ్ పదవులు**

**రాష్ట్ర నైతిక విలువల సలహాదారుగా చాగంటి, మైనారిటీ వ్యవహారాల సలహాదారుగా మహ్మద్ షరీఫ్, నాటక అకాడెమీ చైర్మన్‌గా మళ్లీ గుమ్మడి గోపాలకృష్ణ, కాపు కార్పొరేన్‌కు కొత్తపల్లి, వైశ్య కార్పొరేషన్‌కు పారేపల్లి**

**విజయవాడ,నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల రెండో జాబితా విడుదల చేసింది ప్రభుత్వం. మిత్ర పక్షాలైన జనసేన, బిజెపి నేతలతో కసరత్తు చేసిన అనంతరం సిఎం చంద్రబాబు ఆయా నామినేటెడ్ పదవులకు ఎంపిక చేశారు. శనివారం సిఎం నామినేటెడ్ పోస్టుల లిస్టును విడుదల చేసారు. ఈ జాబితాలో 59మంది నేతలకు పదవులు దక్కాయి. నామినేటెడ్ పదవుల జాబితాలో బీసీలకు అగ్రతాంబూలం అందింది. అలాగే పార్టీ కోసం పని చేసిన వారికి గుర్తింపు లభించింది. గత ఎన్నికలలో సీట్లను త్యాగం చేసిన వారికీ ఈ జాబితాలో ప్రాధాన్యత లభించింది. టీడీపీ నుంచి పట్టాభి , ఉండవల్లి శ్రీదేవి, జనసేన నుంచి చిల్లపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి సుబ్బారాయుడు లకు కార్పొరేషన్ చైర్మన్ పదవులువరించాయి. దూండీ రాకేష్ ఆర్యవైశ్య కార్పొరేషన్‌గా నియమితు లయ్యారు. అలాగే బీజేపీ నుంచి మట్టా ప్రసాద్‌కు మచిలీపట్నం అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌ను కేటాయించింది. గండి బాబ్జి, గొట్టిముక్కల రఘురామరాజు, ఆనం వెంకట >>4

# ఇక సీ-ప్లేన్‌తో పర్యాటకం పరుగు

**విజయవాడ పున్నమిఘాట్ వద్ద సీ-ప్లేన్ ప్రారంభం సందర్భంగా సిఎం చంద్రబాబు**

**ఏపి బ్రాండ్‌కు పునర్వైభవం తెస్తాం**

**కొత్త ఆవిష్కరణలతోనే సంపద సృష్టి**

**యువత స్మార్ట్ వర్క్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి: సిఎం**


శనివారం కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో కలిసి సీ-ప్లేన్‌లో ప్రయాణించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 9,ప్రభాత వార్తప్రతినిధి:** నవ ఆవిష్కరణలతోనే సంపద సృష్టి సాధ్యపడుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అన్నారు. తద్వారా పేదరిక నిర్మూలనకూ, సంక్షేమ పద కాల సుస్థిర అమలుకు వీలవుతుంద న్నారు.. సీప్లేన్‌సౌకర్యంతో రవాణాతో పాటు పర్యాటక రంగంలోనూ విప్లవాత్మక మార్పులతో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్ని కష్టాలున్నా రాష్ట్రాన్ని నెం.1గా నిలబెట్టేవరకు నిద్ర >>2


విజయవాడలో ఇలా బయల్దేరి..


శ్రీశైలంలో అలా దిగి..

## శ్రీశైలం అభివృద్ధికి మంత్రుల కమిటీ

**టిటిడి తరహాలో దేవస్థానం మెరుగుకు చర్యలు**

**నంద్యాల,నవంబర్ 9,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీశైలంను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి చం ద్రబాబునాయుడు స్పష్టం చేసారు. శనివారంనాడు విజయవాడ ప్రకాశం బ్యారేజ్ పున్నమీ ఘాట్ నుంచి సి-ప్లేన్‌ను నూతనంగా ప్రారంభించి అక్కడి నుండి ముఖ్య మంత్రి, కేంద్ర విమానయనామంత్రి రామ్మోహన్ నాయుడుతో కలసి శ్రీశైలంకు రెండు గంటలకు చేరు కున్నారు. శ్రీశైలం పాతళంగంగ వద్ద బోటింగ్ పాయింటు వద్ద సి-ప్లేన్ విజవంతంగా ల్యాండు కావడం జరిగింది. శ్రీశైలం పాతళగంగలో సీ-ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమం >>2

# ఇక 'వాట్సాప్ గవర్నెన్స్'

**ప్రజల సమగ్ర డేటా అనుసంధానం ద్వారా మెరుగైన సేవలు**

**అర్హులకే పథకాలు అందేలా ఆర్టీజిఎస్**

**పుట్టిన ప్రతిబిడ్డకు ఆధార్ ఇచ్చే ప్రక్రియ మొదలవ్వాలి: సిఎం చంద్రబాబు**

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్‌ను అందుబాటులోకి తెచ్చి వారికి కావాల్సిన సేవలన్నీ సులభంగా అందేలా చేయనుందని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి రియల్ టైమ్ గవర్నెన్స్ అనేది ఒక ప్రధాన డాటా వనరుగా ఉండాలన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ)పై సిఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీజీఎస్‌లో జరుగుతున్న డాటా ఇంటిగ్రేషన్ పనులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వంలో మొత్తం 40 శాఖలున్నాయని, 128 విభాగాధిపతుల వద్ద 178 డాటా ఫీల్డుల నుంచి 500 టిబిల డాటా లభ్యమవుతుందని వివరించారు. ఈ సందర్భంగా సిఎం మాటా డుతూ ఆర్టీజీ అనేది ప్రభుత్వానికి రియల్ టైమ్ డాటా అందించే ఏకైక వనరుగా పనిచేయాలని అన్నారు.

అన్ని విభాగాల్లోని డాటాను ఒక వేదికపైకి తీసుకొచ్చి అనుసంధానంచేసి, ప్రభుత్వపథకాలు, కార్యక్రమాలను డాటాద్వారా విశ్లేషించాల న్నారు. ఆర్టీజీఎస్ అనేది ప్రభుత్వానికి ఒక సదుపాయ సాధనంగా, అన్ని వేళలా సహాయకారిగా పనిచేయాలని సూచించారు. పౌరులు ఇప్పటికి కూడా తమకు కావాల్సిన ప్రాథమికమైన ధృవీకరణ పత్రాలు, జనన, మరణ ధృవీకరణ పత్రాలు, నివాసం, ఆదాయం, విద్యార్హత లాంటి ధృవీకరణ పత్రాల కోసం అధికారులు, కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోందని ఈ విధానం మారాలన్నారు. ఆ దిశగా పని చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 40 లక్షల మంది పౌరులకు సంబంధించి డాటా లేదని అధికారులు వివరించారు. ఈ డాటాను సత్వరం సేకరించి అనుసంధానించే చర్యలు తీసుకోవాలని సిఎం సూచించారు. రాష్ట్రంలోని అన్ని గృహాలను జిపిఎస్ ద్వారా అనుసంధానం చేయాలని సూచించారు. వాట్సాప్ ద్వారా ఈ నెలాఖరుకు వంద సేవలు పౌరులకు అందుబాటులోకి తేవడానికి కృషి చేస్తున్నట్లు సిఎంకు ఐటీ, ఆర్టీజీ శాఖ మంత్రి నారా లోకేష్ వివరించారు. దీనికి సంబంధించిన పనులు వేగవంతంగా చేస్తున్నామని వివరించారు. మార్చి నెలాఖరు నుంచి పూర్తి స్థాయిలో ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని వివరించారు. డిజిటల్ సంతకం ఉన్న ధృవీకరణ పత్రాలు భౌతికంగా సమర్పించాల్సిన అవసరంలేదనే నియమనిబంధనలు న్నప్పటికీ అధికారుల్లో చాలామందికి అవగాహన లేకపోవడంతో విద్యార్థు లను, ఇంటర్వ్యూ లకు వచ్చే అభ్యర్థులను ఫిజికల్ సర్టిఫికెట్లు పొందుపరచాలని చెప్తున్నారని అధికారులు సిఎం దృష్టికి తీసుకొచ్చారు.

రాష్ట్రంలో పుట్టిన ప్రతి బిడ్డకు ఆధార్ తప్పని సరిచేసేలా చూడాలని, దానికి అనుగుణంగా ఉన్న సదుపా యాలపై కసరత్తు చేయాలని సిఎం అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఏ ఒక్కరు కూడా ఆధార్ లేకుండా ఉండకూడదని చెప్పారు. ఈ సమీక్షలో ఆర్టీజీ శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్‌లు ఆర్టీజీఎస్ ద్వారా చేపడుతున్న డాటా ఇంటిగ్రేషన్ పనుల ప్రగతి గురించి ముఖ్యమంత్రికి వివరించారు. మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## దుర్మార్గులను వదలొద్దు

**పోలీసులకు సూచించిన హోంమంత్రి అనిత**

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** నేర నియంత్రణపై అత్యంత బాధ్యయుతంగా పోలీసు వ్యవహరించాల్సి ఉందని ఏపీ హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. నమోదు చేసిన ప్రతి కేసు సాక్ష్యాధారాలు ఉండాలన్నారు. న్యాయ స్థానాల్లో ఆయా కేసులకు సంబంధించి చోటు చేసుకున్న అంశాలపై స్పష్టతతో వివరించే దిశలో కేసులు నమోదు ఉండాలన్నారు పోలీసు ప్రధాన కార్యాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహిళలు, చిన్నారుల భద్రత, గంజాయి నిర్మూలన, సోషల్ మీడియాలో అశ్లీల, అసభ్య పోస్టుల నియంత్రణపై డిజిపి సీహెచ్ ద్వారకా తిరుమలరావు, ఇంటెలిజెన్స్ ఎడిజి లడ్డా, యాంటి నార్కోటిక్ చీఫ్ ఆకే రవికృష్ణ, లా అండ్ ఆర్డర్ ఐజీ శ్రీకాంత్, సిఐడి ఎడిజి >>2

## అక్రమ గ్రానైట్ తవ్వకాలపై కఠిన చర్యలు

**- డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్**



**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** పర్యా వరణ అనుమతులు లేకుండా అడ్డదిడ్డంగా గ్రావెల్ తవ్వకాలు జరిపితే తీవ్ర పరిణామాలుంటాయని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పంచాయతీరాజ్ ఆస్తులకు భంగం కలిగించినా, ఇబ్బందులు పెట్టినా సహించేది లేదని స్పష్టం చేసారు. ఎస్.జగన్నాథపురం గ్రామంలో అనుమ తులకు విరుద్ధంగా సాగిన రెడ్ గ్రావెల్ తవ్వకాలపై విచారణ చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు ఇవ్వడంతో అక్రమాలు ఒక్కొ క్కటిగా బయట పడ్డాయి. బెకెమ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ సంస్థ 20.95 ఎకరాల్లో ఏ విధమైన అనుమతులు లేకుండా 6 లక్షల క్యూబిక్ మీటర్ల రెడ్ గ్రావెల్ తవ్వకం సాగించినట్లు గుర్తించారు. ఇటీవల పవన్ కల్యాణ్ దీపం 2 పథకం ప్రారంభం కోసం ఐ.ఎస్.జగన్నాథపురంలో పర్యటించారు. అక్కడి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కొండ సమీపంలో ఎర్ర కంకర తవ్వారు. భారీగా తవ్వకాలు సాగించినట్లు చూస్తుంటేనే కనిపించే పరిస్థితి ఉండటంతో ఉప ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ తవ్వకాలపై విచారణ చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఉప ముఖ్య మంత్రి కార్యాలయానికి విచారణ నివేదిక చేరింది. ద్వారకా తిరుమల మండలం ఐ.ఎస్.జగన్నాథ పురం గ్రామంలోని సర్వే నెంబర్ 425 లో 6.18 ఎకరాల్లో 74,875 క్యూబిక్ మీటర్లు తవ్వుకొనేందుకు అనుమతి తీసుకొని ఎలాంటి తవ్వకాలు చేయలేదు. అదే సర్వే నెంబర్‌లో మరోచోట 1.48 ఎకరాల్లో 36,107 క్యూబిక్ మీటర్లకు అనుమతి తీసుకొని 33,637 క్యూబిక్ మీటర్లు తవ్వుకున్నారు. అదే సర్వే నెంబర్‌లో మరో చోట ఎలాంటి అనుమతులు లేకుండా 20.95 ఎకరాల్లో ఏ విధమైన అనుమతులు లేకుండా 6,15,683 క్యూబిక్ మీటర్ల రెడ్ గ్రావెల్ తవ్వకం సాగించినట్లు తాజా విచారణలో గుర్తించారు. అనుమతిఉన్నచోట తవ్వకుండా మరోచోట తవ్వడం నిబంధనలకు విరుద్ధం. అలా తవ్విన రెడ్ గ్రావెల్‌ను అనుమతి ఉన్న ప్రదేశాల >>2

## అమరావతిలో 500 పడకలతో ఇఎస్ఐ ఆసుపత్రి

**విజయవాడ నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిరాజధాని అమరావతిలో 500 పడకల ఇఎస్ఐ సెకండరీ కేర్ ఆసుపత్రితోపాటు 150 పడకల సూపర్ స్పెషాలిటీ పడకలతో వైద్య కళాశాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా అనుమతి తెలిపింది. ఉమ్మడి ఎపిలో ఏర్పాటు చేసిన ఇఎస్ఐ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి విభజన అనంతరం తెలంగాణకు వెళ్లిపోయింది. ఆ తర్వాత రాష్ట్రంలో ఆ స్థాయి ఆసుపత్రిలేదు. దీంతో అమరా వతిలో ఏర్పాటు చేయాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. దీనికి కేంద్రం సాను కూలంగా స్పందించింది. హైదరాబాద్‌లో నిర్మించి నట్లే అమరావతిలోనూ ఏర్పాటు చేయనున్నారు. ఆసుపత్రి వైద్య కళాశాల ఏర్పాటుకు సంబంధించి వివరణాత్మ నివేదికను సమర్పించేందుకు ఇఎస్ఐ కార్పొరేషన్ ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తన నివేదికను కేంద్ర ప్రభుత్వ ఇఎస్ఐ కార్పొరేషన్‌కు సమర్పించనుంది. జాతీయ వైద్య కమిషన్ నిబంధనల ప్రకారం వైద్య కళాశాల ఏర్పాటుకు 25 ఎకరాలు ఇఎస్ఐసి నిబంధనల ప్రకారం 500 పడకల ఆసుపత్రి నిర్మాణానికి 10 ఎకరాలు ఉండాలి. ఈ మేరకు భూములు కేటా యించనున్నారు. ఆసుపత్రి నిర్మాణం నిర్వహణను ఇఎస్ఐ కార్పొరేషన్‌కే అప్పగిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి వ్యయం చేయాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ రాష్ట్రమే నిర్వహించాలనుకుంటే ఒప్పందం వ్యయంలో 1/8 వంతు భరించాల్సి ఉంటుంది. అమరావతిని కలుపుతూ ఇప్పటికే జాతీయ రహదారులు రైలు మార్గాలు వస్తున్నాయి. భవిష్యత్తులో ఐటీ కంపెనీలు హోటళ్లు, విద్యా సంస్థలు పరిశ్రమలు వస్తాయి. ఆయా సంస్థల్లో ఉపాధి పొందే చిరుద్యోగులు ఇఎస్ఐ పరిధిలోకి వస్తారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 1455987 మంది ఇఎస్ఐ ఉద్యోగులు ఉంటే విజయవాడ, గుంటూరు నగరాల పరిధిలో 4 లక్షలకు పైగా ఉన్నారు. వీరి సంఖ్య ఇంకా పెరగనుంది.

వీరిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర స్థాయి ఆసుపత్రిని అమరావతిలో ఏర్పాటు చేస్తున్నారు. గతంలో రాష్ట్రానికి మంజూరై ప్రారంభానికి నోచుకోని ఆసుపత్రులను వేగంగా పూర్తిచేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఆ మేరకు చర్యలు చేపట్టింది. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో నిర్మించనున్న 30 పడకల ఆసు పత్రి పనులకు ఇటీవలే శంకుస్థాపన జరిగింది. గుంటూరు తిరుపతిలోని శ్రీసిటీలో 100 పడకల ఆసుపత్రు లను మంజూరు చేసినా పనులు ప్రారంభం కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన భూమిని ఇఎస్ఐ కార్పొరేషన్‌కు అప్పగించారు. పెనుకొండ కర్నూలుల్లో 30 పడకల చొప్పున ఆసుపత్రులను మంజూరు చేయగా రాష్ట్రం భూమి కేటాయించింది. కర్నూలులో భూమి కేటాయించి కార్పొరేషన్‌కు అప్పగించారు.

## తిరుమలకు వస్తున్న సిబిఐ టీమ్

**కల్తీ నెయ్యి ఉదంతంపై ఇక జోరుగా దర్యాప్తు**

**తిరుమలలోనే ఉండి విచారణ జరుపనున్న అధికారులు**



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల శ్రీవేంకటే శ్వరస్వామి లడ్డూప్రసాదాల తయారీకి గతంలో కల్తీనెయ్యి వినియోగించారనే ఆరోపణలపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో దర్యాప్తుకు పూర్తిస్థాయిలో సిబిఐ నేతృత్వంలోని "సిట్"బృందం ఏర్పాటైంది. ఈ ప్రత్యేక దర్యాప్తు బృందంలో సిబిఐ నుండి హైదరాబాద్ జోన్ జాయింట్ డైరెక్టర్ వీరేశ్‌ప్రభు, విశాఖపట్నంలోని సిబిఐ శాఖనుండి ఎస్‌పి మురళీ రాంభాతో బాటు ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖ నుండి గుంటూరు రేంజి డిఐజి సర్వశ్రేష్ఠత్రిపాఠి, విశాఖపట్నం రేంజి డిఐజి గోపీనాథజెట్టి, కేంద్ర ఆహారభద్రత విభాగం నుండి సలహాదారుడు డాక్టర్ సత్యేనకుమార్ నియమితులయ్యారు. సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలతో దాదాపు నెలరోజుల తరూవాత సిబిఐ నేతృత్వంలోని ఈ ప్రత్యేక దర్యాప్తు బృందం పూర్తిస్థాయిలో శనివారం ఏర్పాటైంది.

ఈ బృందంలోని అధికారులు రెండు రోజుల్లో తిరుమలకు చేరుకోనున్నారనేది సమాచారం. వారం రోజులపాటు ఈ బృందంలోని ప్రత్యేక అధికారులు తిరుమల, తిరుపతిలోనే ఉండి విచారణ క్షేత్రస్థాయి నుండి లడ్డూల తయారీ, విక్రయాల వరకు చేపడతారనేది తెలుస్తోంది. రాష్ట్రంలోని గత వైసిపి ప్రభుత్వం, హయాంలోని టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, అధికారులు మొత్తం కలసి దేవుని లడ్డూప్రసాదాల తయారీకి నాణ్యతలేని పలురకాల కల్తీనెయ్యి వినియోగించారనే ప్రధాన ఆరోపణలు నెలన్నరరోజుల క్రిందట సంచలనం రేకెత్తించిన విషయం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులతో బాటు టిటిడి అధికారులు, ఉద్యోగులను ఆశ్చర్యానికి గురిచేసింది.

కల్తీనెయ్యి వాడారనే దుమారం తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. రాష్ట్రంలోని ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్‌డిఎ కూటమిప్రభుత్వం సిఎం చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దేవుని లడ్డూ కల్తీనెయ్యి దుమారంపై సంచలన ప్రకటన చేశారు. దీంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి పవిత్రమైన లడ్డూలను అపవిత్రం చేశారని, కల్తీ నెయ్యిలో జంతువులకొవ్వు, పంది కొవ్వు, ఇతరత్రా ఆహారపదార్థాల నూనెలతో కలిపారనేది ప్రధాన ఆరోపణ. తదనంతరం టిటిడిలో కొత్తగా బాధ్యతలు చేపట్టిన టిటిడి ఇఒ శ్యామలరావు ఈ ఘటనపై సమగ్ర విచారణ, కల్తీనెయ్యి తనిఖీలు చేయించారు. గుజరాత్‌లోని ల్యాబ్‌లో జరిపిన పరిశీలనలో కల్తీనెయ్యి వాడారనేది నిర్ధార ణకు వచ్చారు. ఈ నివేదికల ఆధారంగా >>2

## వర్రా రవీంద్రారెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు

**పులివెందుల, నవంబరు 9, ప్రభాతవార్త :** వైఎస్సార్సీ సోషియల్ మీడియా కన్వీనరుగా పనిచేసిన వర్రా రవీంద్రారెడ్డిపై పులివెందుల పోలీసుస్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైంది. గత ప్రభుత్వంలో సోషియల్ మీడియాలో ప్రముఖ రాజకీయ నాయకులపైన, ప్రతిపక్ష పార్టీ ముఖ్య కార్యకర్తలపైన వర్రా రవీంద్రారెడ్డి అసభ్యకర పోస్టింగులు చేయడంతో తెలుగు రాష్ట్రాల్లో రవీంద్రపై పలు కేసుల పరంపర కొనసాగుతోంది. శుక్రవారం పులివెందుల అర్బన్ స్టేషన్‌లో సింహాద్రిపురం మండలం సింహాద్రిపురానికి చెందిన పుల్లప్పగారి గంగన్న కుమారుడు హరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రవీంద్రారెడ్డిపై సిఐ జీవన్ గంగనాథ్‌బాబు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు.

సోషియల్ మీడియాలో హరిని మాదిగలు అంటూ కులాన్ని దూషిస్తూ పోస్టింగులు పెట్టారని, తద్వారా హరికి అవమానం జరిగినట్లు, కావున పోస్టింగులు పెట్టిన సంబంధిత రవీంద్రారెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అంతేకాకుండా అసభ్యకరంగా దూషిస్తూ చేసిన పోస్టింగులపై మరికొన్ని ఫిర్యాదులు కూడా అందినట్లు, వాటిపై కూడా కేసులు నమోదు చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ విషయమై డీఎస్పీ మురళినాయక్‌ను వివరణ కోరగా ఇంకా కేసు నమోదు విషయం నా దృష్టికి రాలేదని, త్వరలో విచారించి వివరాలు తెలియజేస్తానన్నారు.

కాశ్మీర్ లోయలో హైబ్రీడ్ టెర్రరిజం 5లో




శనివారం విజయవాడ పున్నమిఘాట్‌లో సీ-ప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

# పర్యాటకం పరుగు

>> పోకుండా పనిచేస్తామని పునరుద్ఘాటించారు. వీలైనంత తొందరగా అనుకున్న ప్రగతిని సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నాను. శనివారం విజయవాడ పున్నమి ఘాట్ వద్ద సీప్లేన్ డెమో లాంచ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలనతో సీప్లేన్ లాంచ్‌ను సిఎం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడారు.

**కేంద్రం సహకారంతో స్వయంకృషితో రాష్ట్రాన్ని నెం.1గా నిలబెడతాం:**

ఆంధ్రప్రదేశ్ అంటే నిన్నటి వరకు అవహేళనగా చూసేవారు. ఎక్కడచూసినా గుంతలే ఉంటాయి.. పట్టణాల్లో ఎక్కడచూసినా చెత్తే.. అంటూ హేళనచేసే పరిస్థితి ఉండేది. ఇలాంటి పరిస్థితుల్ని చక్కదిద్ది ఎపిని మళ్లీ నెం.1గా నిలిపే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్రంలోని యువతకు, మేధావులకు తెలియజేస్తున్నాను. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 93 శాతం స్ట్రైకింగ్ రేటుతో గెలిపించారు. రాష్ట్రాన్ని నిలబెట్టినందుకు అందరికీ ధన్యవాదాలు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తీసుకొస్తున్నాం. దీనికి కొంత సమయం పడుతుంది. కేంద్రం సహకారంతో, స్వయం కృషితో పనిచేసి రాష్ట్రాన్ని నెం.1గా నిలబెడతానని హామీ ఇస్తున్నాను. రాష్ట్రాన్ని ప్రమోట్ చేయడానికి, రాష్ట్రంలో ఆర్థిక కార్యకలాపాలు పెంచడానికి, ఉపాధి, ఉద్యోగావకాశాలు సృష్టించడానికి అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలనూ ఉపయోగించుకోవాల్సిన అవసరముందని సిఎం పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీగారు కూడా సీప్లేన్ అభివృద్ధికి ముందుకొచ్చారని ముఖ్యమంత్రి వెల్లడించారు. సీప్లేన్‌కు ఎక్కడా విమానాశ్రయాలు అవసరం లేదు. రాబోయే రోజుల్లో విమనాశ్రయాలే కాకుండా సీప్లేన్ ద్వారా ఎక్కడికక్కడ రవాణా సదుపాయాలు ఏర్పాటుచేసుకునే పరిస్థితి వస్తుంది. ఈరోజు రామ్మోహన్ నాయుడుకు ఒకటే చెబుతున్నా. రాబోయే ఏడాది కాలంలో పది స్లీప్లేన్స్ అభివృద్ధి చేయండి.. ఒకటి, రెండు సీప్లేన్‌లను ఇక్కడే వాడుకునేందుకు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చాను. రాబోయే రోజుల్లో హార్డ్ వర్క్ కంటే స్మార్ట్ వర్క్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. స్మార్ట్ వర్క్ వల్ల పదిరెట్లు ఎక్కువ పనిచేసే అవకాశం వస్తుంది. మనకు ఏడు పోర్టు లున్నాయి. ఇంకా అయిదారు పోర్టులు వస్తాయి. మనకు ఏడు విమానాశ్రయాలున్నాయి. ఇంకా అయిదారు వస్తాయి. సీప్లేన్ సహాయంతో ఎక్కడ కావాలంటే అక్కడ దిగొచ్చు. సముద్రంలో దిగొచ్చు.

**సీప్లేన్ ఓ కొత్త ప్రయోగం:**

సీప్లేన్ ఓ కొత్త ప్రయోగమని.. చాలా సంతోషమని.. ఇలాంటి ప్రయోగాలు దేశంలో, ప్రపంచంలో ఎక్కడ జరిగినా మొదట అది అమరావతిలోనే జరగాలి.. మొట్టమొదట మనమే దాన్ని ప్రారంభించాలనేది మా అభిమతం. భవిష్యత్తులో ఇలాంటి వినూత్న కార్యక్రమాలన్నో చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు, కష్టాలను అధిగమించి లక్ష్య సాధనకు పనిచేస్తామంటూ ముఖ్యమంత్రి తెలిపారు.భవిష్యత్ అంతా పర్యాటకానిదే అని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలో సీప్లెన్ లాండింగ్ కార్యక్రమంలో పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీశైలం పాతాళ గంగలో సీ ప్లేన్ డెమోలాంచ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ ఎఫ్‌ఐసీసీఐ పార్ట్నర్స్‌గా ఉన్నారు. శనివారం విజయ వాడ పున్నమిఘాట్‌లో సిఎం చంద్రబాబు నాయుడు సీ ప్లేన్ ప్రారంభించి కేంద్ర విమానయాన శాఖ మంత్రిరామ్మోహన్ నాయుడుతో కలిసి అందులో ప్రయాణించి శ్రీశైలానికి విచ్చేశారు. శ్రీశైలం పాతాళగంగలో సురక్షితంగా సీ ప్లేన్ ల్యాండ్ అయ్యింది. రాష్ట్ర మంత్రులు ఎస్ఎండి ఫరూక్ , బీసీ జనార్దన్ రెడ్డి , కందుల దుర్గేష్ ఆనం రామనారాయణ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గౌరు చరితా రెడ్డి తదితరులు ముఖ్యమంత్రి ఘనంగా అత్మీయ స్వాగతం పలికారు.

# అభివృద్ధికి మంత్రుల కమిటీ

>> నిర్వహించడం జరిగింది.అనంతరం పాతళగంగ నుండి ఏపి టూరిజం తీగమార్గంన పైకి రావడం జరిగింది.అక్కడి నుండి శ్రీభ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల దర్శనంనుకు రోడ్డు మార్గం కాన్వయ్‌లో వెళ్లడం జరిగింది.దర్శనానంతరం పర్యటకశాఖ తీగమార్గం వద్దకు చేరుకోని అక్కడ విలేఖర్లతో మాట్లడటం జరిగింది.ఇక్కడ ఈ రోజు అతిముఖ్యమైన కార్యక్రమం ప్రారంబించడం జరిగిందన్నారు. నల్లమల్ల కొండల్లో భ్రమరాంబదేవి,మల్లికార్జునస్వామి స్వయంబుగా కొలువైఉన్నారని ప్రతి ఒక్కరి నమ్మకం,విశ్వాసం అన్నారు.శ్రీశైలక్షేత్రం ఓ దివ్యక్షేత్రం ఇక్కడ పర్యాటక రంగంను కూడా ప్రమొట్ చేయాడాని అనుకూలంగా ఉందని చెప్పారు.తుమ్మలబైలు టైగర్ సఫారిగా తయారు చేసుకోవాడానికి అవకాశం ఉందని అన్నారు. దేశంలోనే శ్రీశైలం డ్యాం ఒక పెద్ద డ్యాం పర్యటకులు ఎక్కువగా వస్తారు అన్నారు.ఒక ప్రక్క శ్రీశైలం రోఫ్‌వే దినిని నేనే ప్రారంబించాను.ఇప్పుడు నేనే చూసాను ఒక అద్భుతమైన అనుభూతి నాకు కూడ కలిగిందన్నారు.సి-ప్లేన్ ఎక్కిన తరువాత విజయవాడ నుండి శ్రీశైలంకు 40నిమిషాల్లో ఇక్కడికి రావడం జరిగిందన్నారు. ఈ రోజు నేను ప్రయాణం చేయడం ఓ క్రొత్త అనుభూతి అన్నారు.తిరుమల ఒక పవిత్రమైన దివ్యక్షేత్రం,శ్రీశైలం ఇంకోక పవిత్రమైన దివ్యక్షేత్రం ఇలాంటి వాతవరణం ఎక్కడ దొరకదని అన్నారు.2017వ సంవత్సరంలో ప్రసాదం స్కిం క్రింద 47 కోట్లును తీసుకురావడం జరిగిందని అప్పట్లోనే దినిని ఒక స్పిర్చువల్ సెంటర్‌గా,ఒక టూరిజం సెంటర్‌గా చేయాలని ముందుకుపోవడం జరిగిందని వివరించారు. శ్రీశైలం అబివృద్ధికి మంత్రులతో కమీటి ఏమ్మెల్యేల సలహాలు తీసుకోని అటవి,దేవదాయశాఖ,కలేక్టర్లు అందరు కూర్చోని దీనికి ఒక మాస్టర్‌ప్లాన్ తయారు చేయడం జరుగుతుందని పేర్కన్నారు.దీనిని అబివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది త్వరలోనే నివేదికలు సమర్పిస్తారని అ నివేదికల అధారంగా చేసుకోని సుండిపెంటను కూడా నివాసయేగ్యంగా తయారుచేస్తు తిరుమల-తిరుపతి దేవస్థానం మాదిరిగా చేయలని అలోచన చేయడం జరుగుతుందన్నారు.

# దుర్మార్గులను వదలొద్దు

>> రవిశంకర్ సహా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎస్పీలతో సమావేశమైన హోంమంత్రి అనిత ఆడబిడ్డలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలు(క్రైమ్ ఎగినెస్ట్ విమెన్) నేరాలకు సంబంధించి చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఇటువంటి కేసుల్లో నిందితులను వెంటనే అదుపులోకి తీసుకోవాలన్నారు. వారిపై తగిన ఆధారాలు, నేరాలకు సంబంధించిన సమగ్ర నివేదికతో కేసు నమోదు చేయాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో అడ్డదిడ్డంగా పోస్టులు పెట్టడం,వాటిని ఇతరులకు పంపించడం,వారు మరొకరకి పంపించడం నేరమనే విషయం ప్రతి ఒక్కరి తెలియాలన్నారు.బాధ్యతాయుతమైన వారిపైన పోస్టింగ్ ఫిర్యాదు చేయడానికి అవకాశం లేని రీతిలో పోస్టింగ్‌లు పెడుతున్నారనే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. అతి చిన్న పిల్లలపై లైంగిక అత్యాచారాల అంశాన్ని తీవ్రంగా పరిగణించాలన్నారు. నేరస్తుల పట్ల వివక్ష చూపకండన్నారు. గత ప్రభుత్వ విధానాలు కారణంగానే గంజాయి డ్రగ్స్ విచ్చలవిడిగా పెరిగాయి. ఐదు నెలల్లో ఏదో జరిగిపోయిందంటూ అభాండాలు వేస్తున్నారు. అమరావతి మహిళా రైతుల గురించి నీచంగా మాట్లాడారు. దుర్గ్మ గుడికివెళ్లకుండా ఎలా అడ్డుకున్నారో చూశాం.

రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయా లంటే చేయండి మేం ఎదుర్కొంటాం. బాద్యతగా సమాధానం ఇస్తాం. అంతే కాని అసభ్యంగా పోస్టులు పెట్టేవారిని క్రిమినల్స్‌ను వెనకేసుకు రావడమేంటి? మేమేదో వారిని అక్రమంగా అరెస్టు చేస్తున్నామంటూ మాట్లాడుతున్నారు. ఇలాంటి పిచ్చి పనులు చేసేవారికి బెయిల్ ఇప్పించేందుకు జగన్ వార్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిసింది. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం అంటే ఏమిటో జగన్‌కు తెలుసా? సోషల్ మీడియా ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్న వైకాపా కార్యకర్తలను హెచ్చరిస్తున్నామన్నారు,నేరస్తులను మాత్రం వదిలిపెట్టడానికి వీలు లేదన్నారు.అదృశ్య కేసులలో గాలింపు చర్యలపై వేగం పెంచి ఎటువంటి అఘాయిత్యం జరగముందే పట్టుకోవడంపై దృష్టి పెట్టాలన్నారు.ఇకపై చిన్నారులు, మహిళలకు సంబంధించిన సున్నితమైన కేసులలో ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు సమీక్ష చేయనున్నట్లు ఆమె పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్రగ్స్ మూలాలున్న ప్రతి కేసుపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో అసభ్య పోస్టులు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలని హోంమంత్రి వంగలపూడి అనిత పోలీస్ ఉన్నతాధికారులకు మార్గనిర్దేశం చేశారు. ప్రత్యేక పోలీస్ చట్టాలను ప్రయోగించి ఇకపై సోషల్ మీడియాలో ఉన్మాదుల్లా వ్యవహరించే వారికి సందేశమిచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు.

ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, హోంమంత్రిని ట్యాగ్ చేసి సోషల్ మీడియాలో న్యాయం చేయాలని కోరే బాధితుల సమస్యలకు ప్రాధాన్యతనిచ్చి వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పరిష్కరించాలన్నారు. అన్ని జిల్లాలలో సిసి కెమెరాలకు సంబంధించి డ్రైవ్ చేపట్టాలన్నారు. ప్రజల రక్షణే ధ్యేయంగా అన్ని ప్రాంతాలను సిసి కెమెరాల పరిధిలోకి తేవడానికి చర్యలు చేపట్టాలన్నారు. హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశాల ప్రకారం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిబద్ధతతో వ్యవహరించనున్నట్లు డిజిపి ద్వారకా తిరుమలరావు వెల్లడించారు. మహిళలు, చిన్నారులపై అఘా యిత్యాలు, అదృశ్యమైన కేసుల ఛేదన దిశగా మరింత శ్రద్ధ పెడతామన్నారు.




జమ్ములో ఇటీవలి ఉగ్రహింసకు నిరసనగా శనివారం గళమెత్తిన విద్యార్థులు

## భూముల మార్కెట్ విలువ

# పెంపునకు ప్రభుత్వ కసరత్తు

## గరిష్ట పెంపు 20 శాతం

**ఒంగోలు, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలకు మరో పిడుగు లాంటి వార్త ఇప్పటికే కరెంటు ఛార్జీలతో ఎడాపెడా బాదేస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు సర్కారు ఇప్పుడు మరో భారీ బాదుడుకు కొరఢా ఝులిపించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువను పెంచేందుకు రంగం సిద్ధం చేసింది. తద్వారా ప్రజల నెత్తిన మోయలేని భారాన్ని మోపేందుకు చకచక ఏర్పాట్లు చేస్తోంది. సాధారణ రివిజన్‌లో భాగంగా 20శాతమే పెరుగుదల ఉంటుందని చెప్తున్నా అది ఇంకా ఎక్కువ పెరిగే అవకాశం ఉంది. భూముల క్లాసిఫికేషన్‌ల ప్రకారం కాకుండా వాటిని మార్చి అందులో రెండు విలువలను జోడించడం ద్వారా దొడ్డి దారిన ఆదాయాన్ని పెంచుకునేందుకు కొత్త ఎత్తుగడ వేశారు. ఇందుకోసం లేయర్లు, గ్రిడ్ల విధానాన్ని తీసుకొస్తున్నారు. ప్రస్తుతం గ్రామీణ, అర్బన్ ప్రాంతాల్లో భూములను పలు రకాలుగా వర్గీకరించారు. వ్యవసాయ భూమి అయితే మెట్ట, మాగాణి, కన్వర్షన్ చేసిన భూమి, ఇళ్ల స్థలాలు, జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న భూమి, ఇలా పలు రకాలుగా విభజించారు. డిసెంబర్ 1నుంచి కొత్త మార్కెట్ విలువలు అమలు కానున్నట్లు తెలిసింది. భూముల మార్కెట్ విలువ పెంపునకు అంతరంగం సిద్ధమైంది. ఏ ప్రాంతంలో ఎంత మేర పెంచాలనే దానిపై క్షేత్ర పరిశీలనతో పాటు సమీక్ష కూడా పూర్తయింది. ప్రభుత్వానికి తగినంత ఆదాయం సమకూర్చడంతో పాటు ప్రజలపై పెద్దగా భారం పడకుండా ఈసారి విలువల పెంపు ఉండనున్నట్లు సమాచారం. అయినప్పటికి భాగా పెంచే ఆలోచనలో ఉన్నట్లు ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. గత వైకాపా పాలకులు ఇష్టారాజ్యంగా భూముల విలువలు పెంచేశారు. ఎక్కడా నిబంధనలు పాటించలేదు. దీంతో క్రయవిక్రయదారులపై పెనుభారం పడింది. దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పెంపును గరిష్టంగా 20 శాతానికి పరిమితం చేసినట్లు సమాచారం. సాధారణంగా ఏటా ఆగష్టు 1 నుంచి పట్టణ ప్రాంతాల్లో రెండేళ్లకు ఒకసారి గ్రామాల్లో భూముల మార్కెట్ విలువ పెంచుతారు. ఈ ఏడాది ఆరంభంలో ఎన్నికల హడావుడి, కొత్త ప్రభుత్వ ఏర్పడ్డాక వర్షాలు, ఇతర ఆటంకాలు వల్ల ఇప్పటి వరకు ఈ పక్రియ పట్టాలెక్కలేదు. పునర్విభజన తరువాత జిల్లా కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో మార్కెట్ విలువలను వైకాపా పాలకులు భారీగా పెంచేశారు. ఇలాంటి ప్రాంతాల్లో మళ్లీ విలువ పెంచితే రిజిస్ట్రేషన్లు గణనీయంగా పడిపోతాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# కఠిన చర్యలు

>> నుంచి తవ్వినట్లు నమోదు చేసినట్లు గుర్తించారు. ఈ తప్పిదాలపై బెకెమ్ ఇన్ఫ్రా సంస్థకు నోటీసులు ఇస్తామని ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి జిల్లా కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఇందుకు బాధ్యులైన రెవెన్యూ, గనుల శాఖల అధికారులకు షోకాజ్ నోటీసులు ఇస్తున్నట్లు తెలియచేశారు. ఐ.ఎస్. జగన్నాథపురం తవ్వకాలు సాగించిన ప్రదేశంలో భారీగా పచ్చదనం దెబ్బ తిన్నట్లు, జీవ వైవిధ్యానికి విఘాతం వాటిల్లిన విషయం ఉప ముఖ్యమంత్రి దృష్టికి వచ్చింది. ఈ అంశంపైనా అటవీ శాఖ అధికారులను విచారణ చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 451378
2nd Prize Rs.7000/- 38373
3rd Prize Rs.3500/-
02050 15373 16527 25380 37270
57096 59682 64297 66491 84694
4th Prize Rs.200/-
0411 0421 2045 2930 4208
5391 6647 8111 8464 8865
5th Prize Rs.100/-
0270 2364 2695 3099 4638
7211 8227 8529 8544 9921
6th Prize Rs.50/-
0140 2029 3209 5549 7290 8937
0391 2039 3474 5642 7336 8952
0426 2110 3740 5711 7454 9007
0774 2130 3742 5730 7497 9078
0787 2134 3812 5767 7517 9149
0815 2151 3857 6061 7604 9180
0892 2273 4010 6123 7638 9311
0945 2361 4138 6385 7841 9363
1131 2504 4518 6665 8079 9520
1151 2512 4758 6767 8121 9730
1338 2758 4937 6809 8163 9866
1538 2874 5256 6825 8195 9892
1606 2961 5304 6863 8310 9897
1652 2970 5324 7041 8694 9955
1804 3059 5382 7158 8729 9982
1847 3075 5385 7208 8802
1982 3178 5420 7229 8831

SINGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 062236
2nd Prize Rs.7000/- 50703
3rd Prize Rs.3500/-
06006 21338 40240 42248 48059
57089 64386 73257 79378 99983
4th Prize Rs.200/-
2251 2255 4719 4799 5115
5179 6312 6317 7360 7387
5th Prize Rs.100/-
0196 2031 4499 4606 5310
6994 7584 8807 9062 9508
6th Prize Rs.50/-
0094 1400 3085 4858 6675 8956
0126 1606 3440 4887 6783 8960
0256 1730 3929 5063 6822 9067
0304 1756 4150 5202 6902 9130
0534 1853 4347 5223 6910 9159
0556 2032 4367 5413 6920 9295
0661 2305 4417 5486 6976 9315
0666 2516 4445 5501 7169 9363
0722 2523 4465 5526 7171 9496
0727 2552 4510 5638 7206 9569
0821 2658 4524 5828 7560 9660
0995 2664 4559 6009 7566 9727
1185 2675 4626 6048 7649 9738
1252 2680 4690 6255 8089 9848
1312 2698 4704 6300 8115 9857
1345 2747 4746 6365 8363
1388 3051 4753 6412 8591

KUIL SERIES Dr No:19
1st Prize Rs.100000/- 014300
2nd Prize Rs.7000/- 38027
3rd Prize Rs.3500/-
04267 09342 25383 28178 54638
63555 74008 85443 89166 99620
4th Prize Rs.200/-
1192 1339 2054 2807 3441
3881 4456 6038 6442 7746
5th Prize Rs.100/-
1833 2049 2086 5055 5087
6977 7149 7972 9288 9691
6th Prize Rs.50/-
0052 1620 3367 5175 6735 8569
0092 1739 3447 5185 6804 8624
0184 1762 3477 5474 6907 8730
0267 1780 3702 5475 7407 8859
0403 1991 3906 5508 7461 8989
0538 2058 4084 5547 7494 9056
0687 2081 4186 5565 7714 9177
0716 2151 4351 5597 7859 9213
0801 2370 4378 5632 7862 9231
0997 2561 4507 5810 7967 9413
1046 2644 4583 5990 8100 9524
1073 2672 4667 5995 8172 9559
1113 2717 4709 6093 8271 9782
1157 2837 4723 6185 8275 9982
1313 2924 4823 6529 8300 9984
1352 2979 4921 6581 8314
1572 3251 4985 6647 8400

ROSA SERIES Dr No:19
1st Prize Rs.100000/- 354189
2nd Prize Rs.7000/- 72494
3rd Prize Rs.3500/-
03585 16552 29360 43203 55009
55762 57807 58862 97652 98926
4th Prize Rs.200/-
0334 1510 1874 2243 4280
4471 5072 7156 7645 9672
5th Prize Rs.100/-
0907 1491 2053 2232 2326
2576 2730 4852 8269 9591
6th Prize Rs.50/-
0033 1319 3799 5168 7031 8490
0088 1458 3844 5339 7056 8587
0131 1572 3948 5469 7107 8608
0294 1577 3950 5642 7324 8967
0327 1834 4265 5894 7339 8992
0538 1927 4383 6048 7609 9111
0603 2030 4402 6063 7612 9243
0681 2086 4473 6077 7694 9261
0715 2447 4680 6094 7809 9305
0778 2694 4703 6196 7925 9423
0985 2721 4758 6298 8066 9446
1049 3121 4851 6376 8132 9601
1053 3465 4855 6436 8213 9761
1141 3550 4887 6695 8224 9904
1172 3609 4897 6706 8361 9993
1177 3685 4906 6844 8368
1244 3715 5087 6900 8477

KUMARAN SERIES Dr No:19
1st Prize Rs.100000/- 273283
2nd Prize Rs.7000/- 24632
3rd Prize Rs.3500/-
05264 11413 24064 28939 47370
56444 63231 73987 81400 84233
4th Prize Rs.200/-
0387 2095 3409 3421 3760
4811 5626 6420 7684 9424
5th Prize Rs.100/-
0031 0522 5105 5311 6342
7234 7762 8793 8874 9552
6th Prize Rs.50/-
0009 1329 3010 4866 6862 7929
0124 1379 3097 5018 6883 8204
0141 1461 3149 5101 6884 8732
0158 1486 3176 5145 6893 8753
0173 1507 3184 5258 7009 8904
0244 1513 3185 5313 7215 9070
0445 1541 3254 5435 7218 9141
0468 1664 3500 5601 7301 9384
0575 1839 3618 5711 7316 9521
0576 1946 3875 5720 7496 9580
0660 2404 3986 5831 7528 9600
0704 2480 4130 6022 7599 9753
0852 2498 4236 6047 7614 9846
0946 2615 4564 6270 7657 9905
1110 2684 4644 6292 7662 9948
1199 2695 4789 6696 7759
1232 2924 4835 6697 7839

VISHNU SERIES Dr No:19
1st Prize Rs.100000/- 467120
2nd Prize Rs.7000/- 95855
3rd Prize Rs.3500/-
25095 29960 31065 39532 43414
45693 51021 61870 62646 79318
4th Prize Rs.200/-
0140 0533 2226 5097 5832
6720 7407 8335 8913 9645
5th Prize Rs.100/-
0933 1212 3140 3656 4320
5944 6323 6748 7874 9390
6th Prize Rs.50/-
0137 1721 3591 5326 6842 8179
0315 1763 3802 5344 6918 8326
0613 1821 3920 5391 7018 8611
0617 1999 3958 5519 7056 8638
0666 2015 4020 5661 7065 8819
0726 2083 4023 5669 7178 9127
0859 2139 4169 5864 7195 9302
0992 2338 4221 5991 7230 9439
1015 2370 4235 6047 7314 9558
1035 2418 4317 6286 7568 9596
1068 2480 4452 6308 7680 9626
1519 2567 4463 6342 7718 9715
1530 2656 4883 6352 7843 9765
1571 2736 4912 6389 7903 9793
1622 2927 5018 6462 7927 9829
1682 2948 5078 6588 7928
1717 3242 5313 6710 7937

THE GOVERNMENT OF BODOLAND
Results of 09/11/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:19
1st Prize Rs.100000/- 584627
2nd Prize Rs.7000/- 43845
3rd Prize Rs.3500/-
15426 55786 57870 62443 70024
81871 87071 90497 92621 95599
4th Prize Rs.200/-
0695 1160 2112 2469 2485
4077 4993 5666 7556 9424
5th Prize Rs.100/-
2463 2535 4186 4890 5144
6759 7217 7250 7508 8292
6th Prize Rs.50/-
0061 1420 3684 5217 6921 7938
0234 1493 3756 5328 6947 8104
0347 1522 3914 5435 7056 8504
0383 1628 3926 5530 7124 8506
0551 1755 3942 5759 7187 8538
0590 1802 4231 5902 7387 8760
0737 1811 4239 5920 7405 9001
0839 1820 4260 6023 7481 9039
0856 2238 4512 6033 7497 9304
0992 2383 4598 6196 7718 9406
1148 2423 4617 6318 7776 9513
1196 2972 4670 6442 7778 9545
1237 3140 4769 6545 7784 9588
1244 3183 4844 6683 7803 9937
1262 3450 4911 6755 7820 9948
1297 3531 5062 6765 7848
1365 3653 5096 6803 7857

THANGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 293949
2nd Prize Rs.7000/- 85467
3rd Prize Rs.3500/-
01962 03063 06156 28900 29396
37078 49937 54899 71006 98115
4th Prize Rs.200/-
0674 1252 1267 2100 5186
5779 7261 7589 9001 9816
5th Prize Rs.100/-
0127 1393 1703 2973 3111
3359 6672 6818 8573 9979
6th Prize Rs.50/-
0271 2139 3582 5259 7411 8703
0312 2381 3755 5327 7507 8827
0401 2406 3814 5419 7529 8828
0606 2408 3889 5433 7544 8999
0948 2492 3991 5571 7719 9138
0953 2515 4204 5606 7723 9175
1211 2531 4232 5724 7752 9190
1218 2807 4233 5876 7793 9276
1279 2987 4407 6038 8040 9282
1301 3144 4410 6047 8105 9301
1313 3212 4529 6049 8221 9377
1403 3235 4596 6335 8364 9398
1613 3266 4609 6783 8472 9424
1782 3287 4850 7176 8511 9627
1816 3328 4966 7177 8524 9825
1971 3480 5160 7319 8540
1991 3510 5237 7382 8616

ABBLE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 133871
2nd Prize Rs.7000/- 86920
3rd Prize Rs.3500/-
00903 35348 51223 60583 63009
63163 67159 78929 93451 99374
4th Prize Rs.200/-
0354 0672 2355 2948 3830
5811 7013 7490 8805 9034
5th Prize Rs.100/-
0500 1133 1637 2377 3331
3675 3737 4753 7510 9505
6th Prize Rs.50/-
0060 1060 3148 4781 6309 7761
0069 1536 3161 4884 6418 7847
0087 1578 3349 4895 6461 8435
0119 1617 3471 4970 6514 8621
0121 1661 3743 4976 6545 8650
0318 1900 3759 5054 6609 8748
0358 2115 3812 5091 6874 8802
0462 2187 3822 5326 6935 8926
0463 2319 3911 5407 7042 9050
0541 2547 3919 5664 7118 9066
0586 2586 3961 5886 7129 9094
0618 2648 4321 5958 7193 9118
0691 2748 4369 6134 7239 9170
0805 2952 4407 6155 7418 9574
0806 3070 4423 6180 7431 9798
0918 3122 4591 6298 7561
1020 3132 4736 6302 7636

NALLANERAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 947318
2nd Prize Rs.7000/- 02952
3rd Prize Rs.3500/-
14361 34729 41763 49937 52421
61224 67450 80754 83020 94856
4th Prize Rs.200/-
1802 1841 3098 3128 3129
5797 6927 7967 8131 9214
5th Prize Rs.100/-
0406 1690 3647 6579 7420
7599 7977 9221 9494 9736
6th Prize Rs.50/-
0191 1390 2670 5194 7208 8923
0226 1522 2762 5211 7241 9290
0228 1526 3021 5218 7343 9307
0342 1542 3060 5403 7425 9354
0350 1603 3246 5524 7671 9358
0397 1795 3249 5539 7754 9382
0446 1815 3533 5642 7907 9471
0639 2054 3645 5673 7941 9489
0645 2097 3862 5690 8127 9529
0788 2103 4006 5781 8129 9641
0835 2108 4128 5867 8450 9685
1009 2120 4407 6080 8457 9846
1213 2136 4594 6226 8480 9856
1269 2423 4867 6444 8772 9927
1291 2436 4897 6497 8824 9947
1323 2448 4904 6797 8885
1379 2528 5016 7188 8908

SWARNALAXMI SERIES Dr No:19
1st Prize Rs.100000/- 386996
2nd Prize Rs.7000/- 73824
3rd Prize Rs.3500/-
16482 26480 32323 47956 55429
62348 67732 79093 84206 99334
4th Prize Rs.200/-
0099 1453 3324 3741 3958
4743 7518 7597 7747 7901
5th Prize Rs.100/-
0860 2177 2769 2833 4840
5040 6219 8453 9492 9878
6th Prize Rs.50/-
0203 1392 2551 4768 6469 8654
0329 1412 2687 4841 6543 8692
0464 1546 2718 4936 6598 8756
0524 1649 2752 4964 6726 8969
0597 1706 2794 5003 7087 8971
0618 1712 2982 5071 7157 8977
0657 1841 2987 5126 7483 9111
0701 1886 3221 5144 7485 9170
0704 1894 3339 5232 7514 9363
0771 1921 3584 5367 7636 9553
0928 1963 3610 5456 7786 9641
0956 2038 3692 5595 8045 9642
0982 2115 3745 5695 8091 9673
1129 2195 3925 5808 8222 9869
1163 2297 3951 6230 8272 9974
1182 2380 4550 6301 8390
1370 2427 4741 6395 8585

LION SERIES Dr No:19
1st Prize Rs.100000/- 863452
2nd Prize Rs.7000/- 15372
3rd Prize Rs.3500/-
19936 24757 28716 35981 44476
56890 64302 71156 86745 91362
4th Prize Rs.200/-
1181 1896 2067 2269 3674
4149 5213 6001 8358 8508
5th Prize Rs.100/-
0420 1842 5561 7608 8108
8135 8165 8444 9266 9655
6th Prize Rs.50/-
0025 1327 2755 5150 6964 9206
0081 1386 3086 5215 7044 9225
0156 1553 3252 5238 7056 9262
0159 1696 3258 5260 7209 9377
0186 1744 3535 5502 7234 9383
0305 1803 3608 5521 7484 9445
0341 1930 3831 5539 7530 9480
0478 2057 3937 5641 7617 9492
0502 2123 4195 5670 8070 9506
0568 2232 4253 5798 8078 9594
0765 2263 4331 6271 8525 9630
0896 2330 4458 6332 8572 9774
0898 2339 4487 6410 8653 9820
0913 2345 4571 6531 8768 9850
1051 2378 4796 6541 8770 9905
1070 2639 4915 6551 8844
1188 2696 4930 6951 9130

## రాష్ట్రంలో మరో 34నెలల్లో

# సీ- ప్లేన్ సేవలు అందుబాటులోకి

## - కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు

**విజయవాడ,నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో 34నెలల్లో సీ- ప్లేన్ సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయవాడ పున్నమి ఘాట్ నుంచి శ్రీశైలానికి సీప్లేన్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీస్లెన్ ప్రారంభ సభావేదికపై నుంచి ఆయన మాట్లాడుతూ సీ ప్లేన్ కార్యక్రమం షో ఆఫ్ ప్రోగ్రామ్ లా కాకుండా అందరికీ అందుబాటులోకి తెస్తామన్నారు. సామాన్యులకు అందుబాటు ధరల్లో సీ ప్లేన్ ప్రయాణంతీసుకురావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను ఓ సవాల్ గా తీసుకున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల వారూ సీ ప్లేన్ ప్రయాణం వినియోగించేలా ధరలు ఉంటాయని తెలిపారు. ఇందుకనుగుణంగా నిర్వాహకలకు తగు ప్రోత్సాహకాలు ఇస్తామన్నారు.ఏపీలో 4 రూట్లలో సీ ప్లేన్ ప్రయాణం ప్రతిపాదనలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వైబులిటీ గ్యాప్ ని ఫిల్ చేసేందుకు ఉడన్, టూరిజంశాఖలతో సమన్వయ పరుచుకుంటున్నామన్నారు. అందరికీ అందుబాటులో ఉండే విధంగా సీ ప్లేన్ ధరలు ఉంటాయని స్పష్టంచేశారు. పర్యాటక రంగం కూడా గణనీయంగా అభి వృద్ధి సాధిస్తుందని తెలిపారు. సిఎం చంద్రబాబుకూడా సీ ప్లేన్ పట్ల సానుకూలంగా ఉన్నారని వ్యాఖ్యా నించారు. సీ ప్లెయిన్స్ ఆపరేటింగ్‌కి కేవలం రెండు కిలోమీటర్ల వాటర్‌ఉంటే సరిపోతుందన్నారు. ఎయిర్‌పోర్ట్ లేని ప్రాంతంలో సీ ప్లేన్స్ బాగా ఉపయోగపడతాయన్నారు.

# ఒంగోలు రిమ్స్ వద్ద ఉద్రిక్తత

## నాల్గో తరగతి విద్యార్థినిపై ఉపాధ్యాయుడు లైంగిక దాడి

**ఒంగోలు, ప్రభాతవార్త:** ఒంగోలు రిమ్స్ వద్ద శనివారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. లైంగిక దాడికి గురైన మైనర్ బాలికను పరామర్శించేందుకు వచ్చిన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్, పిడిసిసి బ్యాంకు మాజీ చైర్మన్ డాక్టర్ వెంకయ్య, వరికూటి అశోక్‌బాబులు రిమ్స్ ఆసుపత్రికి వెళ్లారు. ఈ క్రమంలో వారిని రిమ్స్ ఆసుపత్రిలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసుల వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ ఆదిమూలపు సురేష్, వెంకయ్య, అశోక్‌బాబు అక్కడే నేలపై బైటాయించి కొద్ది సేపు నిరసన తెలిపారు. అనంతరం బాలిక తల్లిదండ్రులతో మాట్లాడేందుకు పోలీసులు అనుమతి ఇచ్చారు. టంగుటూరు మండలం కారుమంచిలో నాల్గో తరగతి విద్యార్థినీపై స్కూల్ ఉపాధ్యాయుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన ఇటీవల చోటు చేసుకున్న విషయం తెలిసిందే. అనంతరం మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ విలేకర్లతో మాట్లాడుతూ టంగుటూరు మండలం కారుమంచి మైనర్ బాలికపై లైంగిక దాడి ఘటన చాలా దారుణం అన్నారు. రాష్ట్రంలో పిల్లలు, మహిళలకు రక్షణ లేదన్నారు.

# తిరుమలకు వస్తున్న సిబిఐ టీమ్

>> చర్యలకు రంగం సిద్ధం చేశారు. అదే సమయంలో గత సెప్టెంబర్‌నెలలోనే రాష్ట్రప్రభుత్వం తరపున ప్రత్యేక సిట్ నియమితులై ఐపిఎస్ అధికారులు మూడురోజులు తిరుమల,తిరుపతిలో తమదైన శైలిలో విచారణ చేపట్టారు. అప్పటికే టిటిడికి నెయ్యిసరఫరా చేసిన ఏఆర్ డైరీపై ముందస్తుగా తిరుపతిలో పోలీసులు కేసు కూడా నమోదు చేయడం విశేషం. అప్పటికే గత టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు కొందరు, వైసిపి నేతలు నెయ్యికల్తీ జరగలేదని, అక్రమాలకు అవినీతికి పాల్పడలేదని సుప్రీంకోర్టుకు వెళ్ళారు. దాఖలు చేసిన పిటిషన్‌లో విచారణను ఆపాలని కోరారు. అయితే భక్తుల విశ్వాసంతో కూడుకున్న అంశం కాబట్టి సిబిఐ అధికారులతో బృందాన్ని ఏర్పాటుచేసి ,రాష్ట్రపోలీసులను టీమ్‌లో సభ్యులుగా ఇవ్వాలని ఆదేశాలు వెలువడించింది. దీంతో ఇప్పుడు పూర్తిస్థాయిలో సిబిఐ నేతృత్వంలోని టీమ్ దర్యాప్తుకు స్దిదమైంది. గతంలోనే 3.50లక్షల వరకు లడ్డూలు తయారుచేసేవారు.

**సిబిఐ టీమ్ వస్తే కింకర్తవ్యం!**

కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవం శ్రీవేంకటేశ్వరస్వామి పవిత్ర లడ్డూప్రసాదాల తయారీకి గత టిటిడి ధర్మకర్తలమండలిలోని పెద్దలు, టిటిడి ఉన్నతాధికారులు జంతువుల కొవ్వునూనె, ఇతర శాఖాహారపదార్థాలతో కల్తీచేసిన నెయ్యివినియోగించారనే అభియోగాలను తేల్చడానికి సిబిఐ నేతృత్వంలోని సిట్ రెండురోజుల్లో తిరుమలకు చేరుకునే అవకాశం ఉంది. ఈ టీమ్‌లోని అధికారులు చేరిన తరువాత చేపట్టే దర్యాప్తుపై ఇప్పటికే టిటిడి అధికారులు, మార్కెటింగ్ విభాగం, కొనుగోళ్ళు విభాగంలో కీలకమైన పూర్వ అధికారులు ,ఉన్నతాధికారులను విచారణకు పిలుస్తారనే వాదనలు లేకపోలేదు. మరీ సిబిఐ సిట్ బృందం రాకకుముందే తిరుపతిలో,తిరుమలలో టిటిడి ఉద్యోగుల్లో మళ్లీ అలజడి రేకెత్తిస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 10-11-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
నవమి రా.9.01
ధనిష్ఠ ఉ.10.59
వర్జ్యం : సా.5.47-7.18
దు.సా.4.06-4.52
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**వృషభం :** సంఘంలో కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి. ప్రతిభా పాటవాలకు తగిన గుర్తింపు లభిస్తుంది.

**మిథునం:** అనుకున్నది సాధించే వరకు విశ్రమించరు. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**కర్కాటకం:** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు. వివాదాలకు దూరంగా వుండండి.

**సింహం:** అనుకోని అతిథుల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి. ఉద్యోగాలలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**కన్య :** రాజకీయ, కళారంగాల వారికి ప్రోత్సాహకరమైన కాలం. బంధువుల నుండి శుభవార్తలు అందుతాయి.

**తుల :** చర్చా గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**వృశ్చికం:** అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**ధనుస్సు:** మాటల చాతుర్యంతో చాలా వ్యవహారాలు చక్కదిద్దుతారు. విద్యా, సిరి సంపదలు పొందుతారు.

**మకరం:** మీ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించి ప్రశంసలు పొందుతారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**కుంభం:** పారిశ్రామిక, సినిమా రంగాలలోని వారికి అనూహ్యమైన అవకాశాలు పొందుతారు.

**మీనం :** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. సన్నిహితుల నుండి సాయం అందుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సంక్రాంతి నాటికి రహదారులను గుంతల రహితంగా మార్చాలి

## - మంత్రి బిసి జనార్థన్ రెడ్డి



**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారుల నిలయంగా రాష్ట్రాన్ని మార్చాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అధికారులు మరమ్మత్తుల పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి ఆదేశించారు. విజయవాడలోని ఆర్ బీ శాఖ ఈ ఎన్ సీ కార్యాలయంలో మంత్రి ఆధ్వర్యంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి సకాలంలో పనులు పూర్తి చేయడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే రోడ్ల మరమ్మతులకు సంబంధించి రోజువారి ప్రగతిని ఎప్పటికప్పుడు అందజేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. రోడ్ల మరమ్మత్తుల పనులకు సంబంధించి ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని, కాబట్టి అధికారులు అందుకు అనుగుణంగా పనిచేయాలన్నారు. రోడ్ల మరమ్మతులకు సంబంధించి చేసిన పనులు నాణ్యతలో రాజీ పడకుండా చూడాలన్నారు. అలాగే మరమ్మత్తుల పనులు చేయడానికి ముందుకు రాని కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పుడు పూడ్చిన గుంతలు వర్షాకాలం వచ్చేవరకు పాడై పోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.గత ప్రభుత్వం హయంలో రోడ్లపై శ్రద్దపెట్టలేదని,కనీసం గుంటలు పూడ్చటానికి పిడికెడు మట్టి వేయలేదని ఆరోపించారు.రోడ్ల నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ పనులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, ఈ ఎన్ సీ నయిముల్లా, ఎస్ హెచ్ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పున్నమి ఘాట్ వద్ద సీ ప్లేన్ కార్యక్రమంలో బీసీ జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ సీ ప్లేన్ సేవలు ప్రాంతీయ అనుబంధాలను మరింత పెంచుతాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. సీ ప్లేన్ కార్యకలాపాల కోసం 8ప్రాంతాలు ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. రహదారులు భవనాల శాఖకు చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక తిరిగి ప్రోత్సహకం లభిస్తోందని తెలిపారు. ఆర్థిక వృద్ధి, పర్యాటకాభివృద్ధికి విమానాశ్రయాలు పెంచుతున్నామని వివరించారు. గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల నిర్మాణం ద్వారా ఎయిర్ కనెక్టివిటీ పెంచుతున్నామని చెప్పారు. కుప్పం, దగదర్తి, పుటపర్తిలో కొత్త విమానాశ్రయాల అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.



## రవాణా యువజన, క్రీడా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కలిసిన జూపర్ ఎల్ఇడి బి మీడియా ప్రతినిధులు

**విజయవాడ నవంబర్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** జూపర్ ఎల్.ఈ.డి బీ మీడియా స్పోర్ట్స్ వారు హెల్త్ స్పోర్ట్స్ పై అమరావతిలో సంయుక్తంగా 10కె రన్ నిర్వహించనున్నారు. ఈ 10కె రన్ కార్యక్రమానికి రాష్ట్ర రవానా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద రెడ్డి సముఖత తెలియజేశారు.

కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లపై మంత్రికి 10 కె రన్ నిర్వాహకులు క్యాంపు కార్యాలయంలో వివరించారు. క్రీడలపై భవిష్యత్తులో అనేక అవగాహన కార్యక్రమాలు అమరావతిలో చేస్తామని మంత్రి తెలిపారు. క్రీడా విభాగంలో ఆంధ్ర రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ఎంఎస్ఎంఇలు ఆర్థిక వృద్ధికి చోదకశక్తులు

## యూబిఐ చీఫ్ జిఎం (ముంబై) చందర్ మోహన్ మినోచా

**విజయవాడ, నవంబరు9, ప్రభాత వార్తప్రతినిధి:** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పారిశ్రామిక యూనిట్లు (ఎంఎస్ఎంఈ) దేశ ఆర్థిక వృద్ధి చోదకశక్తులని యూబీఐ చీఫ్ జీఎం (ముంబై) చందర్ మోహన్ మినోచాఅన్నారు. వీటి అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయూతనందిస్తున్నాయన్నారు.వీటిని సద్విని యోగం చేసుకోవాలనిఅన్నారు. కేంద్ర ప్రభుత్వ జాతీయ ఎంఎస్ ఎంఈ క్లస్టర్ అవుట్‌రీచ్ కార్యక్రమం కింద ఏపీ ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ భాస్కరరావు ఆధ్వర్యంలో భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం శనివారం నగరంలోని ఐలాపురం కన్వెన్షన్ సెంటర్లో బంగారు ఆభరణాల క్లస్టర్ వ్యవస్థాపకుల సమావేశం నిర్వహించారు. వ్యాపారులు, తయారీదారులతో పాటు ఆభరణాల వ్యాపారవేత్తలు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెచ్ఆర్ విభాగ చీఫ్ జనరల్ మేనేజర్ (ముంబై) కీలకోపన్యాసం చేస్తూ బ్యాంకుల అనుసంధానంతో వివిధ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. వివిధ బ్యాంకుల పథకాలతో పాటు ఎంఎస్ఎంఈ యూనిట్ల వృద్ధి, అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో ఏపీ పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ ఎ.సుధాకర్, బంగారు ఆభరణాల వర్తక సంఘం ప్రతినిధిగా శ్రీ విశ్వకర్మ గోల్డ్‌స్మిత్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ డి.శ్రీనివాసరావు, యూబీఐ రీజనల్ హెడ్ ఎం.శ్రీధర్, డిప్యూటీ రీజనల్ హెడ్ హరీష్ బేతా, ఎన్‌టీఆర్ జిల్లా ఎల్‌డీఎం కె.ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ఆర్థిక మంత్రివర్యులు నిర్మలా సీతారామన్ దేశంలోని దాదాపు 195 కేంద్రాలకు చెందిన ఎంఎస్ఎంఈ వ్యవస్థాపకులతో వర్చువల్‌గా సంభాషించగా.. ఈ కార్యక్రమాన్ని సమావేశంలో పాల్గొన్న అతిథులు వీక్షించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న యూబీఐ చీఫ్ జీఎం (ముంబై) చందర్ మోహన్ మినోచా

# ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పద్యగాన పోటీలు

**విజయవాడ,నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో 6 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల వయస్సు గల వారికి పద్య గాన పోటీలు నిర్వహించనున్నట్లు ఆ పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, కార్యదర్శి శ్రీ రెడ్డప్ప ధవేజీ లు తెలిపారు.ఈ పోటీలు ప్రహ్లాద విభాగంగా 6 నుండి 10 సం.లు వయస్సు కలవారు, మార్కండేయ విభాగంగా 11 నుండి 15 సం.లు వయస్సు కలవారు, వివేకానంద విభాగంగా 16 నుండి 20 సం.ల వయస్సు కలవారు మొత్తం మూడు విభాగాలుగా జరుగుతాయని అన్నారు..ఈ పోటీలో పాల్గొనేవారు ఒక పద్యాన్ని రాగయుక్తంగా పాడిన వీడియోని, పేరు, వయసు, తరగతి,ఊరు, ఫోన్ నెంబర్ చెప్పి..92472 72066 కు వాట్సాప్ ద్వారా నవంబర్ 20 వ తేదీ లోపుగా పంపవలసిందిగా కోరారు..ప్రాథమిక పరిశీలనలో ఒక్కొక్క విభాగంలో ఎంపికకాబడిన 30 మంది, అంటే మూడు విభాగాలలో 90 మంది పేర్లను నవంబర్ 30 వ తేదీన తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రాథమిక స్థాయిలో అర్హత పొందిన 90 మంది, డిసెంబర్ 9 వ తేదీ, సోమవారం గుంటూరులోఖిఖి నిర్వహించే కార్యక్రమంలో పాల్గొనవలసి ఉంటుందని. ఆరోజు వేదికపై ఒక్కొక్కరు మూడు పద్యాలను విధిగా గానం చేయాలని తెలిపారు. ఒక్కొక్కరి 5 నిమిషాలు సమయం కేటాయించడం జరుగుతుందని . కావలసినవారు సంస్థ ఏర్పాటుచేసిన సహ వాయిద్యాలను ఉపయోగించుకోవచ్చని తెలిపారు.ఒక్కొక్క విభాగంలో ప్రథమ బహుమతిగా 3,116/లు, ద్వితీయ బహుమతిగా 2,116/లు,తృతీయ బహుమతిగా 1,116/ లు అందించడం జరుగుతుందని, ప్రోత్సాహక బహుమతులుగా ఒక్కొక్క విభాగంలో ముగ్గురికి 516/ అందించడం జరుగుతుందని తెలిపారు. విజేతలకు ప్రశంసా పత్రంతో పాటు, జ్ఞాపికను కూడా అందించడం జరుగుతుందని. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందన పత్రం అందజేయబడుతుందని నిర్వాహకులు తెలియజేశారు. కార్యక్రమ ముఖ్య సమన్వయ కర్త గా డాక్టర్ ఎస్ ఆర్ ఎస్ కొల్లూరి, సహ సమన్వయకర్తలు గా డాక్టర్ కె.టి పద్మజ , కొత్తగూడెం రాజేష్ పుల్లా రామాంజనేయులు వ్యవహరిస్తారని తెలిపారు.ఇందుకు సంబంధించి సందేహాలుంటే శ్రీ చక్రావధానుల రెడ్డప్ప ధవేజి కార్యదర్శి 9703115588కు ఫోన్ చేయవచ్చునని తెలిపారు.

# విజయవాడలో 11న జాతీయ విద్యా దినోత్సవం

**విజయవాడ,నవంబరు 9,ప్రభాత వార్తప్రతినిధి:**రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవం ఈనెల 11 వ తేదీన జాతీయ విద్యా దినోత్సవం రోజున విజయవాడ ఏ-1 కన్వెషన్ సమావేశ ప్రాంగణంలో జరుగుతుందని పాఠశాల విద్యాసెక్రటరీ శ్రీ కొన శశిధర్.డైరెక్టర్ శ్రీ విజయ రామ రాజు తెలిపారు . దీనిలో పాఠశాల విద్య , ఇంటర్మీడియట్ విద్య, పాలిటెక్నిక్ కాలేజీ యూనివర్సిటీ డిగ్రీ కాలేజీ విద్య , ఇంజనీరింగ్ ఫార్మసీ కాలేజీ లలో ఉత్తమ ప్రతిభా కనపరచిన ఉత్తమ ఉపాధ్యాయులకు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ గారు మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా అవార్డ్స్ అందజేయడం జరుగుతుంది.

# దేశవ్యాప్తంగా 2.5లక్షల ఫిర్యాదులను పరిష్కరించిన రైల్వే

**గుంతకల్లు రైల్వే,నవంబరు 9,ప్రభాతవార్త** కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ భారతీయ రైల్వేలోని వివిధ విభాగాలకు సంబంధించి దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న 2.5లక్షల ప్రజల ఫిర్యాదులను పరిష్కరించినట్లు రైల్వే అధికార వర్గాల ద్వారా తెలిసింది. వీటిలో ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయానికి(పిఎంఒ) సంబంధించి 69రెఫరెన్స్‌లలో 65సూచనలను, 139పార్లమెంటరీ హామీలలో 55హామీలను నెరవేర్చగా మిగిలిన వాటిని కూడా సానుకూలంగా పరిష్కరించేందుకు రైల్వే శాఖ కృషి చేస్తోంది.

అలాగే పార్లమెంటు సభ్యులకు సంబంధించిన 1065,ప్రజల/ప్రయాణికులకు సంబంధించిన 1427సలహా,సూచనలను రైల్వే శాఖ పరిష్కరించిందని వారు వివరించారు.

## సోషలిస్టు నాయకుడు, సమతా పార్టీ మాజీ అధ్యక్షుడు వాసిరెడ్డి కృష్ణారావు ఆరోగ్యం పరిస్థితి పై ఆరా తీసిన సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ నవంబర్ 9 ప్రభాతవార్త ప్రతినిధి:** తీవ్ర అనారోగ్యంతో విజయవాడలోని ఆయుష్ ఆస్పత్రిలో కృష్ణారావుకు చికిత్స. ప్రస్తుతం కృష్ణారావు ఆరోగ్య పరిస్థితిపై అధికారుల ద్వారా తెలుసుకున్న సీఎం. అవసరమైన వైద్య సాయం అందించాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. వాసిరెడ్డి కృష్ణారావు కార్మిక, శ్రామిక ఉద్యమాల్లో పాల్గొన్న నేత. జార్జిఫెర్నాండేజ్ వ్యవస్థాపించిన సమతా పార్టీకి ఆయన జాతీయ అధ్యక్షునిగా వ్యవహరించారు.

# డ్రోన్ సదస్సు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్

## సీ ప్లేన్ ద్వారా కీలక పర్యాటక ప్రదేశాలు అనుసంధానం

### విమాన, పర్యాటక రంగాలకు మరింత ప్రోత్సాహం:మంత్రి బిసి జనార్ధన్‌రెడ్డి

**సచివాలయం. నవంబర్ 9. ప్రభాతవార్త.** అమరావతి వేదికగా నిర్వహించిన డ్రోన్ సదస్సు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో నమోదవడంతో మన రాష్ట్రం దేశంలోనే గుర్తింపు పొందిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. పలు నూతన ఆవిష్కరణలకు వేదికగా నేడు మన రాష్ట్రం నాంది పలుకుతుందన్నారు. విమాన, పర్యాటక రంగాలను మరింత ప్రోత్సహించే విధంగా పర్యాటకులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా ముందుకు వెళుతున్నామన్నారు. పర్యాటక రంగం అభివృద్ధితో పాటు ఉపాధి పెంచడం, నూతన విమానాశ్రయాలు నిర్మించడం, ఆధునికరించడం వంటి అనేక కార్యక్రమాలను తమ శాఖ తరుపున నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాకు మెరుగైన కనెక్టివిటీ పెంచడం ద్వారా పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే ఉత్తమ పర్యాటక రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. విమాన, పర్యాటక రంగాల అభివృద్ధికి ముఖ్యమంత్రి అందిస్తున్న తోడ్పటూ, చొరవతో రాష్ట్రంలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంను 5 వేల కోట్ల పెట్టబడితో ముఖ్యమైన ప్రాజెక్టుగా నిర్మిస్తున్నారన్నారు.

పర్యాటకులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం ద్వారా ఆర్థికాభివృద్ధి, పర్యాటక రంగాన్ని పెంచడం, విమానాశ్రయాలు నిర్మించడం, ఆధునికరించడం తమ ప్రాజక్టులో ప్రధాన భాగం అన్నారు. రాష్ట్రంలో విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం విమానాశ్రయాలతో పాటు దేశీయంగా రాజమండ్రి, కడప, కర్నూలు విమానాశ్రయాలు ద్వారా ప్రయాణికులకు సేవలందిస్తున్నామన్నారు. సీ ప్లేన్ ద్వారా కీలక పర్యాటక ప్రదేశాలను అనుసంధానిస్తామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో కార్తికమాస పూజలు



అన్నదానానికి విరాళమిచ్చిన దాతలకు దుర్గమ్మచిత్రపటంఅందిస్తున్నదృశ్యం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 9, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు శనివారం భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రతిరోజూ ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వ హించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఒ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఒ కెఎస్ రామారావు ప్రకటించారు.

**- ఈనెల 11 నుండి 15 వరకు భవానీ మండల దీక్షలు:** ఈనెల 11 నుండి 15వ తేదీ వరకు భవానీ మండల దీక్షలు జరుగుతాయని ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. డిసెంబర్ 1 నుండి 5వ తేదీ వరకు అర్ధమండల దీక్షలు నిర్వహిస్తామన్నారు. డిసెంబర్ 14వ తేదీ సత్యనారాయణపురం లోని శ్రీ శివరామకృష్ణ క్షేత్రం లో సాయంత్రం 65 గంటలకు కలశజ్యోతి ఉత్సవాలు ప్రారంభించి ఊరేగింపుగా శ్రీ అమ్మవారి ఆలయానికి చేరుకుంటాయన్నారు. డిసెంబర్ 21 నుండి 25వ తేదీ వరకు దీక్ష విరమణలు, 25వ తేదీన ఉదయం 10 గంటలకు పూర్ణాహుతి నిర్వహిస్తామన్నారు.

**- నిత్యాన్నదానానికి రు.5లక్షల విరాళం:** దుర్గమ్మ ఆలయంలోజరిగే నిత్యాన్నదాన పథకానికి రు.5లక్షల విరాళాన్ని హైదరాబాద్‌కు చెందిన తుమ్మల శ్రీనివాస్ సంపత్ శనివారం ఇఒ కెఎస్ రామారావుకు అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత ప్రసాదం, శేషవస్త్రం, దుర్గమ్మవారి చిత్రపటం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఒ ఎం రత్నరాజు, ఎండోమెంట్ మంత్రి పిఎస్ వివేక్ పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో విజయవాడకు చెందిన శ్రీ కూచిపూడి నృత్య అకాడమి నాట్యాచార్యులు రత్తయ్య శర్మ శిష్యులు కొండవీటి శ్రీదేవి 15మంది బృందంతో కలిసి వినాయక కౌతం, నటరాజ, కృష్ణశస్టం, గరుడ గమన, శ్రీ శివాష్టకం, వినరోభాగ్యము విష్ణుకథ, తరగం, దశావతారములు, బృందావన నిలయం, ఓం నమశివాయ, జటేశ్వరం, అఖిలాండేశ్వరి, అయిగిరి నందిని, కీర్తనలకు అనుగుణంగా నృత్యాన్ని ప్రదర్శించారు.

# తిరుమల సమాచారం

## శాస్త్రోక్తంగా నవగ్రహహోమం



**తిరుమల,నవంబర్ 9ప్రభాత వార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసంలో తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో శనివారం శాస్త్రోక్తంగా నవగ్రహ హోమం జరిగింది. ఆలయంలో నెలరోజుల హోమమహోత్స వాల్లో ఉదయం నవగ్రమహోమం, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాశాంతిహోమం, నవగ్రమ కలశాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఆలయ అర్చకులు, గృహస్థభక్తులు పాల్గొన్నారు.

## శ్రీభూసమేత మలయప్పకు విశేషస్నపనం



**తిరుమల, నవంబర్9 ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవణా నత్రాన శనివారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులు శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామికి పుష్పయాగానికి ముందు విశేష స్నపనతిరుమంజనం జరిపించారు. కల్యాణ మండపంలో జీయరు స్వాములు, వేదపండితుల వేదమంత్రోచ్చరణలు, సూక్తాలు పఠిస్తుండగా ఆలయ అర్చకులు ఉత్సవమూర్తులకు విశ్వక్సే నారాధన, పుణ్యాహవచనం, ముఖప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్రచామర వ్యజన దర్పణాధి నైవేద్యంతోబాటు నీరు,చందనం, కొబ్బరి జలం, పాలు,పెరుగు, తేనె,సుగందద్ర వ్యాలు కలగలిపిన స్నపనం నిర్వహించారు. ఈ మండపాన్ని పలురకాల విదేశీ పండ్లు, సువాసనల పుష్పాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ ,ప్రధాన అర్చకుడు గోవిందరాజదీక్షితులు, అర్చకులు పాల్గొన్నారు.

## సప్తవర్ణశోభితం శ్రీనివాసుడి పుష్పయాగం

### - పులకించిన సుగంధపుష్పాలు



**తిరుమల, నవంబర్9 ప్రభాతవార్త ప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శనివారం రోజు దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి సప్తవర్ణశోభిత పుష్పయాగమహోత్సవం జరిపించారు. సువాసనలు వెదజల్లే 17రకాల పుష్పాలు, 6రకాల పత్రాలతో ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామికి వేదమంత్రాల నడుమ వేదోక్తంగా పుష్పార్చన చేశారు. రంగురంగుల పుష్పాలు, పత్రాల మధ్య స్వామిఅమ్మవార్లు వైబవం మరింత ఇనుమడింపజేసింది. పుష్పాలకు అధిపతి అయిన పుల్లుడిని ఆవాహనం చేసుకుని 20 సార్లు వివిధ రకాల పుష్పాలతో అర్చించారు. ఉత్సవమూర్తుల నిలువెత్తు వరకు ఉండేలా పుష్ప నివేదన చేపట్టారు. మొత్తం 9టన్నుల పుష్పాలు ,పత్రాలను దాతలు అందించారు. అంతకుముందు స్వామివారిని, అమ్మవార్లను పట్టువస్త్రాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.అంతకుముందు పుష్పాలను పవిత్రమైన బుట్టల్లో చేతబట్టుకుని టిటిడి ఆలయ అధికారులు, అర్చకులు, మహిళా భక్తులు, శ్రీవారిసేవకులు శ్రీవారిసేవాసదన్ ఉద్యానవనం నుండి ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు.

## రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేలా ప్రభుత్వానికి స్వామివారి ఆశీస్సులుండాలి

### - మంత్రి పార్థసారధి



**తిరుమల,నవంబర్9ప్రభాతవార్తప్రతినిధి:** గత ప్రభుత్వ పాలనలో అన్ని విధాలా వెనుకబడిన ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపించి, దేశంలోనే అగ్రస్థానంలో నిలపడానికి ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులుండాలని వేడుకున్నట్లు రాష్ట్రసమాచార పౌరసంబంధాలశాఖామంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. రాష్ట్రం బాగుండాలని, అన్ని విధాలా ముందుకు వెళ్ళాలని నిరతంరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు దేవదేవుని ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరుకున్నానన్నారు. ప్రజలకు అన్ని విధాలా మంచి జరగాలని ఆకాంక్షించారు. శనివారం ఉదయం ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయ అధికారులు స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్నారు. వేదాశీర్వచనం అనంతరం ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దేవుని ఆశీస్సులు అందరిపై ఉండాలి

### - శ్రీవారి సేవలో సినీనటుడు నిఖిల్



**తిరుమల,నవంబర్ 9ప్రభాత వార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించి నట్లు సినీనటుడు నిఖిల్ తెలిపారు.

శనివారం శ్రీవారిని దర్శించుకోవడం ఆనం దంగా ఉందన్నారు. ఉదయం ఆలయంలోనికి చేరుకుని దేవదేవుడి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి వేదాశీర్వచనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

10-11Pg6exHMNWJQE.qxd:10-11Pg6exHMNWJQE.qxd 1/1/02 7:40 AM Page 1



# విసిఐ అనుమతి రాకపోతే 70 మంది పశు వైద్య విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకం



**గరివిడి, (విజయనగరం), నవంబర్ 9 ప్రభాతవార్త :** గరివిడి పశువైద్యకళాశాల 2020 బ్యాచ్‌కి చెందిన 70 మంది పశువైద్య విద్యార్థుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. కళాశాలకు చెందిన 2021,2022 రెండేళ్ళకే వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (న్యూఢిల్లీ) అనుమతులు మంజూరు చేసింది. మిగతా మూడేళ్ళకే అనుమతులు విసిఐ నుంచి రాకపోయినా కళాశాలలో మిగతా మూడేళ్ళ పశువైద్య విద్య ఇక్కడ మొదటి బ్యాచ్ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అందుకు శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం (తిరుపతి) అధికారులు అనుమతులు రాక పోతాయా అన్న మితిమీరిన ఆత్మవిశ్వాసంతో మిన్న కుండి పోయారు. గరివిడి పశువైద్య కళాశాలలో తరగుతులు నిర్వాహణకు పూర్తి స్థాయిలో భవన నిర్మాణాలు జరగలేదు. 34 మంది ప్రొఫెసర్లుతో కళాశాల నిర్వహించాల్సి ఉన్నప్పటికీ కేవలం 18 మంది అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లుతో గత నాలుగేళ్ళుగా బోదన సాగుతోంది. ఆ 18 మంది అసోసి యేట్, అసిస్టెంట్ పొఫ్రెషర్లుతో గత నాలుగేళ్ళుగా బోన సాగుతోంది. ఆ 18 మందిలో ఏడుగురు కాంట్రాక్టు బేసిక్ బోదకులు, మరో నలుగురు పశు పరిశోధనా అధికారులతో బోదన సాగుతోంది. అలాగే పశువైద్య విద్యార్థులకు సరైన ల్యాబ్ కూడా లేదు. భవనాలు లేవు, ప్రొఫెసర్లు లేరు. ఈ స్థితిలో నడుస్తున్న కళాశాలకు ఈ నెల 12,13,14 తేదీల్లో న్యూ డిల్లీ నుంచి వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం గరివిడి పశు వైద్య కళాశాల సందర్శించనుంది. విసిఐ సందర్శన నేపథ్యంలో అసౌకర్యాలు, బోదకులు లేమి, అసంపూర్తి భవన నిర్మాణాలు కారణం చూపుతో అనుమతులు మంజూరు చేయకపోతే 2025 ఏప్రిల్‌లో ఐదేళ్ళు పూర్తి చదువు పూర్తి చేసుకున్న 70 మంది మొదటి బ్యాచ్ విద్యార్థులు పరిస్థితి అగమ్యగోచరంగా మారే అవకాశం ఉంటుంది. వారు సర్టిఫికేట్‌లు చెల్లుబాటుపై సందిగ్ధత ఏర్పడుతుంది. అప్రూవల్ ఆగిపోతుందేమోనని అఘమేఘాల మీద శ్రీ వెకంటేశ్వర పశువైద్య కళాశాల రిజిస్ట్రార్ తిరుపతి విశ్వవిద్యాలయం నుంచి 26 మంది ప్రొఫెసర్‌లను గరివిడి పశువైద్య కళాశాలకు పంపిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ స్థితిలో ఈ నెల 12న గరివిడి కళాశాలకు రానున్న వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బృందం గరివిడి కళాశాలకు అనుమతులు మంజూరు చేస్తారా, లేదా అనేది అనుమానంగా మారింది. ఇప్పటికి పశువైద్య విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు గరివిడి పశువైద్య కళాశాల తరగతుల భవనాలు నిర్మిస్తున్న కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తెస్తూ రెండు రోజుల్లో భవనాలు అందుబాటులోకి తేవాలని కోరుతున్నట్లు సమాచారం.

# విజయవాడ ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష



విజయవాడ ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై చంద్రబాబు సమీక్ష చేస్తున్న దృశ్యం

### - న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 2025 జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యం నిర్దేశించిన సిఎం
### - కూచిపూడి థీమ్ తో టెర్మినల్ డిజైన్లు ఉండాలని సూచన

**విజయవాడ,నవంబర్9,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ (గన్నవరం) ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్షించారు. న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 2025 జూన్ నాటికి పూర్తి చేయాలని సీఎం అధికారులను కోరారు. కూచిపూడి థీమ్ తో టెర్మినల్ బిల్డింగ్ డిజైన్లు ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఉన్న డిజైన్లు అంత ఆకర్షణీయంగా లేవని...నిర్మాణంలో మన సంస్కృతీ సాంప్రదాయాలు ప్రతిభింబించేలా ఉండాలని సిఎం సూచించారు. ఉండవల్లిలోని తన నివాసంలో గన్నవరం ఎయిర్ పోర్టు విస్తరణ పనులపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, పౌర విమానయాన శాఖ ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష చేశారు. పౌర విమానయాన అధికారులు ప్రజెంటేషన్ ద్వారా ప్రస్తుతం పనులు జరుగుతున్న తీరును, ప్రోగ్రెస్ ను వివరించారు. రూ.611 కోట్లతో జరుగుతున్న న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ బిల్డింగ్ పనులు 2025 జూన్ నాటికి పూర్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్ధేశించారు.

ఇప్పటి వరకు దీనికి సంబంధించి 58.50 శాతం పనులు పూర్తి అయినట్లు అధికారులు వివరించారు. అదే విధంగా రూ.85 కోట్లతో నిర్మిస్తున్న ఎటిసి టవర్ పనులు 52 శాతం పూర్తి అయినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రస్తుతం ఉన్న డిజైన్లపై చర్చ జరిగింది. డిజైన్లు మార్చాలని, రాష్ట్ర సంస్కృతి ప్రతిభింబించాలని సిఎం అన్నారు. మన సంస్కృతి ప్రతిభింబించేలా ఇంటీరియర్ డిజైన్లు ఉండాలని సిఎం సూచించారు. మన హస్తకళల ప్రతి రూపాలు ఇంటీరియర్ వర్కుల్లో కనిపించాలని అన్నారు. రాష్ట్రంలో కొత్తగా 5 చోట్ల ఎయిర్ స్ట్రిప్ లు అందబాటులోకి తేవాలనే ఆలోచనలో ఉన్నామని సిఎం పౌర విమాన యాన శాఖ అధికారులకు తెలిపారు. మూలపేట, కుప్పం, దగదర్తి, తాడేపల్లిగూడెంతో పాటు అనంతపురం తాడిపత్రి మధ్యలో ఒక ఎయిర్ స్ట్రిప్ తీసుకువచ్చే ఆలోచనలో ఉన్నామని సిఎం తెలిపారు. ఎయిర్ కనెక్టివిటీ పెంచి ఎకనమిక్ యాక్టివిటీ పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సిఎం తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు, నిర్ణయాలకు పౌరవిమానయాన శాఖ సహకారం కావాలని ముఖ్యమంత్రి కోరారు.

# అనంత నుంచి రెండు నామినేటెడ్ పోస్టులు

### - ఆర్టీసి రీజనల్ చైర్మన్‌గా పూల నాగరాజు - అహుడా చైర్మన్‌గా టిసి వరుణ్





**అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శనివారం ప్రకటించిన రాష్ట్రస్థాయి నామినెటెడ్ పోస్టుల్లో అనంతపురం జిల్లాకు రెండు పదవులు దక్కాయి. అందులో ఒకటి జనసేనకు కాగా.. మరొకటి తెలుగుదేశం పార్టీకి దక్కింది. రాష్ట్రంలో రెండవ జాబితాలో బిజెపి వారికి ఎవరికి నామినేటెడ్ పోస్టులు దక్కలేదు. అందులో అనంతపురం జిల్లాకు కూడా దక్కలేదని చెప్పవచ్చు. రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టుల్లో అనంతపురం జిల్లాకు రెండు దక్కినా శ్రీ సత్యసాయి జిల్లాకు ఒక్క పోస్టు కూడా దక్కలేదు అని చెప్పవచ్చు. అయితే ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డుమెంబర్‌గా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు అవకాశం దక్కింది. శ్రీ సత్యసాయి జిల్లాకు ఈ విధంగా ప్రాధాన్యత ఇచ్చినట్లు అయ్యింది. అనంతపురం జిల్లా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షునిగా పని చేసిన టీసి వరుణ్‌కు అహుడా చైర్మన్‌గా అవకాశం కల్పించారు. టిసి వరుణ్ కుటుంబం జనసేన తరుపున, ప్రజా రాజ్యం తరపున ఎన్నికల బరిలో నుంచి పవన్‌కళ్యాణ్ కుటుంబానికి అండగా ఉంటూ వచ్చింది. గతంలో ఎన్నికల్లో పోటీ చేసి టిసి వరుణ్ కుటుంబం నష్టపోయింది. వైసీపీ హయాంలో బలిజ సామాజిక వర్గానికిచెందిన మహాలక్ష్మి శ్రీనివాస్‌కు అహుడా చైర్మన్ పోస్టు రాగ అదే సామాజిక వర్గానికి చెందిన టిసి వరుణ్‌కు ఇప్పుడు అహుడా చైర్మన్ పోస్ట్ దక్కడం విశేషం. అనంతపురం అర్బన్ నుంచి పలువురు టిడిపి, జనసేన, బిజెపి నేతలు నామినేటెడ్ పోస్టులు ఆశించి తీవ్ర నిరాశకు గురవుతున్న వారు కూడా ఉన్నారు. తమకు గుర్తించలేదని ఆందోళనకు గురవుతున్నారు. అనంతపురం మాజీ జడ్పి చైర్మన్ పూల నా గరాజుకు అనంతపురం ఆర్టిసి రీజనల్ చైర్మన్‌గా అవకాశం దక్కింది. గుమ్మఘట్ట జడ్పిటిసిగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా పని చేసిన పూల నాగరాజుకు ప్రస్తుతం కార్పోరేషన్ పదవి దక్కడం విశేషం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడత రాష్ట్రస్థాయి కార్పోరేషన్ పోస్టులో రాయదుర్గం చెందిన మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డికి కార్పోరేషన్ పదవి లభించింది. మాజీ మంత్రి టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ప్రాతినిధ్యం వహిస్తున్న రాయదుర్గం నియోజకవర్గంలో ఇద్దరికీ రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టులు లభించడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులుతో గత ఎన్నికల్లో అంతర్గతంగా విబేదిస్తూ వచ్చిన దీపక్‌రెడ్డి, పూలనాగరాజుకు నామినేటెడ్ పోస్టులు లభించడం గమనించ దగ్గ విషయం. టిడిపి యువనేత, మంత్రి నారాలోకేస్, మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి మంచి సంబందాలు కొనసాగిస్తూ వచ్చారు.

# లా అండ్ ఆర్డర్‌ను గాలికి వదిలేసిన ప్రభుత్వం

### - హామీలను ప్రశ్నిస్తే గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారు
### - వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



డిఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న అనంత

**అనంతపురం, నవంబర్ 9 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో కూటమి నేతలు లాండ్ ఆర్డర్‌ను గాలికి వదిలేసి హామీలను ప్రశ్నించే వారి గొంతును నొక్కే ప్రయత్నం చేస్తున్నారని అనంతపురంజిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. అనంతపురం డిఎస్పీ శ్రీనివాసులును శనివారం అనంతపురం వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, నగర మేయర్ మహ్మద్ వసీంలతోపాటు నేతలతో కలిసి వినతిపత్రం అందజేశారు. టిడిపి నేతలు అత్యంత జిగుప్సా కరంగా వైసీపీ నేతలు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌పైన,వారి కుటుంబాలపైన సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిఎస్పీలను కోరారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని రీతిలో పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తే కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. అక్రమంగా అరెస్టు చేస్తుండటమే కాకుండా వారి కుటుంబీకులకు కూడా సమాచారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. లాండ్ ఆర్డర్ కాపాడాల్సి న బాధ్యత ప్రభుత్వంపై ఉన్నప్పటికీ దానిని వదిలేసి కేవలం వైసీపీని టార్గెట్ చేయడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోం మంత్రి పనితీరును ప్రశ్నిస్తూ పరోక్షంగా సీఎం చంద్రబాబును విమర్శించారన్నారు. పాలనా వైఫల్యాలను పవన్ కళ్యాణ్ ఆరోపణలను డైవర్ట్ చేసేందుకు అక్రమ అరె స్టులకు పాల్పడుతున్నారన్నారు. సూపర్ సిక్స్ హామీలను ప్రశ్నిస్తే వైసీపీ సోషల్ మీడియా యాక్టివిస్టుల గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణపై పోలీసులు దృష్టి సారించాలని, మహిళలపై జరుగుతున్న అకృత్యాలను నివారించాలని ఆయన సూచించారు. పోలీసులు రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని కూటమి నేతలు కక్షసాధింపులకు పాల్పడితే ఎందాకైనా వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ నాగరత్నమ్మ, వైసీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులు సైఫుల్లా బేగ్, ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, చింతా సోమవేఖర్‌రెడ్డి, శివారెడ్డి, సీనియర్ నేతలు నార్పల సత్యనారాయణరెడ్డి, ఫయాజ్, కార్పోరేటర్లు ఇషాక్, రహంతుల్లా, నాయకులు రాధకృష్ణ, అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేషన్లకు చైర్మన్ల నియామకం

>> రమణారెడ్డి, విజయకృష్ణ రంగారావు, కిడారి శ్రావణ్, చాగంటి కోటేశ్వరరావులకు కూడా కార్పొరేషన్ పదవులు వరించాయి. జాబితాను అనుసరించి రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల సలహాదారుగా మహమ్మద్ షరీఫ్ (క్యాబినెట్ ర్యాంక్) , శెట్టిబలిజ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ - కుడిపూడి సత్తిబాబు. రాష్ట్ర నైతిక విలువల సలహాదారుగా చాగంటి కోటేశ్వరరావు (స్టూడెంట్స్ ఎథిక్స్ అండ్ వాల్యూస్ - క్యాబినెట్ ర్యాంక్)గవర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ - మాల సురేంద్రకొప్ప వెలమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ - పీవీజీ కుమార్,కళింగ సంక్షేమఅభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ - రోణంకి కృష్ణంనాయుడు ఏపీ ఫైబర్ నెట్ లిమిటెడ్ ఛైర్మన్‌గా జీవీ రెడ్డి. బోయ కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ - కప్పట్రాళ్ల సుశీలమ్మ,స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ మిషన్ - పట్టాభి ఫారెస్ట్ కార్పోరేషన్ ఛైర్మన్ - సుజయ కృష్ణ రంగారావు రజక అభివృద్ధి కార్పోరేషన్ ఛైర్‌పర్సన్ సావిత్రి ( అడ్వొకేట్ - బీజేపీ )నాయీబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ఆర్.సదాశివ.తూర్పు కాపు సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్‌పర్సన్: పాలవలస యశస్వి (శ్రీకాకుళం-జనసేన )కురుబ కురుమ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌దేవేంద్రప్ప. మహిళా కో ఆపరేటివ్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ - కావలి గ్రీష్మఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ - ఆనం వెంకట రమణారెడ్డిఏపీ వన్యకుల క్షత్రియ ( వనేరెడ్డి, వన్నికాపు, పల్లి కాపు, పల్లి రెడ్డి) కోపరేటివ్ ఫైనాన్స్ కొర్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ - సి ఆర్ రాజన్‌ఏపీ యాదవ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్ ఏపీ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ - చిలకలపూడి పాపారావు ( రేపల్లె - జనసేన) ఏపీ గౌడ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ - వీరంకి వెంకట గురుమూర్తి ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ విజయవాడ - మంజులా రెడ్డి ఏపీ కోపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ - గండి బాబ్జిఏపీ స్టేట్ బయో - డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ - నీలాయపాలెం విజయకుమార్ ఏపీ కల్చరల్ కమిషన్ ఛైర్‌పర్సన్ - తేజస్వి పొడపాటి,ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ ఛైర్మన్ - మన్నవ మోహన్ కృష్ణ, ఏపీ ఎన్విరాన్మెంట్ మ్యానేజ్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ - పొలంరెడ్డి దినేష్ రెడ్డి,ఏపీ గ్రంధాలయ పరిషత్ ఛైర్మన్ - గోనుగుంట్ల కోటేశ్వర రావు ఏపీ ఇండస్ట్రియల్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ - దేగల ప్రభాకర్,ఏపీ ఖాదీ అండ్ ఇండస్ట్రీస్ బోర్డు ఛైర్మన్ - కేకే చౌదరి,ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస రావు ( జనసేన ) ఏపీ రోడ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ - ప్రగడ నాగేశ్వర రావు ఏపీ స్టేట్ అగ్రికల్చర్ మిషన్ ఛైర్మన్ - మరెడ్డి శ్రీనివాస రెడ్డిఏపీ స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ - రఘురామ రాజు గొట్టిముక్క ల ఏపీ స్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ ఛైర్మన్ సావల దేవదత్ ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ - రావి వెంకటేశ్వర రావు ఏపీఎస్ఆర్టిసి రీజనల్ బోర్డు ఛైర్మెన్ ( దోన్ను దొర - టిడిపి( విజయనగరం జోన్ ) , రెడ్డి అప్పల నాయుడు - జనసేన( విజయవాడ జోన్ ), సురేష్ రెడ్డి - బీజేపీ( నెల్లూరు జోన్ ) , పోలా నాగరాజు - టిడిపి ( కడప జోన్ ) ఏపీ నాటక అకాడమీ - గుమ్మడి గోపాల కృ ష్ణ ఏపీ హ్యాండ్ లూమ్ కోపరేటివ్ సొసైటీ - సజ్జా హేమలతా ఎన్టీఆర్ వైద్య సేవ - సీతారామ సుధాకర్‌అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - స్వామినాయుడు ఆలా దఅనంతపూర్ - హిందూపూర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - టిసి . వరుణ్ (జనసేన ) అన్నమయ్య అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - రూపానంద రెడ్డి బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - సలగల రాజశేఖర్ బాబు,బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - తెంటు లక్ష్మి నాయుడు,చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కే. హేమలత,కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - తుమ్మల రామస్వామి (జనసేన), కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - సోమిశెట్టి వెంకటేశ్వర్లు మచిలీపట్టణం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - మట్టా ప్రసాద్ ( బీజేపీ ),నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - బోడ్డు వెంకటరమణ చౌదరి శ్రీకాకుళం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ - కోరికన రవికుమార్ (జనసేన ),విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవెలప్మెంట్ అథారిటీ - ప్రణవ్ గోపాల్,ఏపీ స్టేట్ మైనార్టీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ - ముస్తాక్ అహ్మద్,ఏపీ ఆర్య వైశ్య వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - డి.

రాకేష్,ఏపీ క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - వి. సూర్యనారాయణ రాజు ( కనకరాజు సూరి ) ( భీమవరం - జనసేన ),ఏపీ స్టేట్ కాపు వెల్ఫేర్ అండ్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ - కొత్తపల్లిసుబ్బారాయుడు ( నరసాపురం - జనసేన) ఏపీ మాదిగ వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - ఉండవల్లి శ్రీదేవి,ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ - డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ ( ఒంగోలు - జనసేన )ఏపీ గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ - కిడారి శ్రావణ్‌లు నియమితులయ్యారు.

# గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ను కలిసిన ఏసిఎ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని



గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ను కలిసిన ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**విజయవాడ,నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ :ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఎంపి కేశినేని శివనాథ్ శనివారం రాజ్‌భవన్‌లో ఏపీ గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ను కలిశారు. ఏసీఏ తరుపున గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలోని పలు యూనివర్శిటీలో ఏసీఏ తరుపున క్రికెట్ మైదనాల అభివృద్ధి కొరకు అనుమతి ఇవ్వాల్సిందిగా వినతి పత్రంలో కోరటం జరిగింది. అలాగే ఏసీఏ రాష్ట్రంలో క్రికెట్ డెవలప్మెంట్ కోసం ఏలాంటి చర్యలు తీసుకోనుందనే విషయాలు ఏసీఏ అధ్యక్షుడు, ఎంపి కేశినేని శివనాథ్ వివరించారు. కేశినేని శివనాథ్ అభ్యర్ధన పై గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏసీఏ సెక్రటరీ సానా సతీష్, కోశాధికారి దండమూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హౌసింగ్ కాలనీ అభివృద్ధికి ఆరుమాసాలు

### రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుకు సిఎం చర్యలు
### రూ.4500 కోట్లకు లెక్క చూపని జగన్
### మంత్రి కొలుసు పార్థసారథి

**చంద్రగిరి, నవంబర్ 9 ప్రభాతవార్త:** తొండవాడ హౌసింగ్ కాలనీలో అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ఆరుమాసాలలో మరోసారి వస్తానని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చంద్రగిరి, మండలం, తొండవాడ పంచాయతీలో చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నాని, పూతలపట్టు ఎంఎల్ఏ మురళితో కలసి హౌసింగ్ కాలనీని శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా శ్రమిస్తున్నట్లు తెలిపారు. జగన్ పాలనలో కేంద్రం హౌసింగ్ కాలనీ కోసం ఇచ్చిన రూ.19 వేల కోట్లలో రూ.4500 కోట్లు ఏమయ్యాయో దేనికి ఖర్చు చేశారో లెక్కచూపలేదని దుయ్యబట్టారు. రూ.10.5 లక్షల కోట్లు అప్పుల భారాన్ని ప్రజల నెత్తిన పెట్టారని ధ్వజమెత్తారు. జగన్ బాధ్యతారాహిత్య పాలనతో రాష్ట్రం అస్తవ్యస్థమయ్యిందని ధ్వజమెత్తారు. చంద్రబాబు గతంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన టిడ్కో ఇళ్ళు సైతం 70 పూర్తయినప్పటికీ జగన్ వాటిని 100 శాతం పూర్తిచేసి లబ్దిదారులకు అందించడంలో విఫలమయ్యారని అన్నారు. తిరుపతిలోని ఆటో డ్రైవర్లు, నిరుపేద కూలీలు, తోపుడు బండ్ల వాల్లకు 30 కిలోమీటర్లు దూరంలో ఇళ్ళ స్థలాలు కేటాయించడం పట్ల భూసేకరణలో అవకతవకలపై అనుమానాలు వ్యక్తం చేశారు. కేంద్రంలో ప్రదాని



నరేంద్రమోడీ సహకారంతో సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అన్నిరంగాలలో బలోపేతం చేయడం ద్వారా ఆర్థిక పరిపుష్టి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించేందుకు మెగా కంపెనీలను తీసుకువస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి నాటికి ఆర్అండ్‌బి గుంతలు లేని రోడ్లను తీర్చిదిద్దేందుకు సిఎం ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వం పంచాయతీల నిధులను సైతం దారిమళ్ళించినట్లు ఆరోపించారు. ఈ నేపధ్యంలో డిప్యూటీ సిఎం రూ.3 వేల కోట్లతో ప్రతి పంచాయతీలో రూ.30 నుండి 40 లక్షలతో సిసి రోడ్లు నిర్మించతలపెట్టినట్లు తెలిపారు. చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నానిని అనేక విధాలుగా ఇబ్బందులకు గురిచేసినప్పటికీ చంద్రబాబును వదలిపెట్టలేదన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ జోనల్ అధ్యక్షులు వసీం బేగ్

# ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేయాలి : జోనల్ అధ్యక్షుడు వసీం బేగ్

### ప్లానింగ్ సెక్రటరీలను కూడ కలుపుకోవాలన్న వైనం

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 9,ప్రభాతవార్త** ఎన్‌ఫోర్స్ మెంట్‌కు ప్రత్యేక టీంలు ఏర్పడాలని, ప్లానింగ్ సెక్రటరీలను కూడ కలుపుకోవాలని రాష్ట్ర మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ జోనల్ అధ్యక్షులు వసీం బేగ్ పేర్కొన్నారు. శనివారం ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం గవర్నర్‌పేట లోని ఒక హోటల్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోడ్ల విస్తరణలో కొన్ని సార్లు ప్రైవేటు కేసులను కూడ ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సిటీ డెవలప్‌మెంట్‌తో ప్రధాన పాత్ర వహించేది ప్రణాళికా విభాగమేనని, ఇచ్చాపురం నుండి చిత్తూరు వరకు రోడ్లు వెడల్పు చేసేది ప్రణాళికా విభాగమేనన్నారు. భవన యజమానులకు నష్టపరిహారం కింద టిడిఆర్ బాండ్లను అందిస్తామని,నగరాభివృద్ధి అనేది ప్రణాళికా విభాగం పనేనన్నారు.

సంఘం ఉద్యోగులందరికీ భరోసాని ఇస్తుందని, ఉద్యోగులు ఎదుర్కొంటున్న కేసులు,డీపీఎంఎస్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

రాష్ట్రంలో ప్రణాళికా విభాగం మరింత సమర్థవంతంగా పనిచేయాలని, సమస్య లెదురైనా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు మోహన్‌బాబు, ట్రెజరర్ కృష్ణ,రాజ్యలక్ష్మి,ఏపీఓ పి.నాయుడు, సిఆర్డీఏ టీపీఓ శైలజ,సంజీవ్ రత్నకుమార్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తాం

## నేటికి స్పష్టత లేని జాబ్ చార్ట్, సర్వీస్ నిబంధనలు

### :గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల అర్లయ్య

**సచివాలయం.నవంబర్ 9. ప్రబాతవార్త.** గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగులందరు ఐక్యంగా కలిసి నడవాలని, ప్రతి సచివాలయ ఉద్యోగి ఏపీ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థలో భాగస్వామ్యం కావాలని గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల అర్లయ్య కోరారు. శనివారం విజయవాడ గాంధీనగర్‌లోని ఏపీ రెవిన్యూ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల సంక్షేమ సంస్థ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు 26 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని, ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఏపీ జేఏసీ అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో 2019 మరియు 2020లలో సుమారు 1,34,000 మందిని గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగులుగా రెండు దఫాలుగా ఉద్యోగ నియామకాలు జరిగాయన్నారు. కానీ వారి ప్రొబేషన్ డిక్లేర్ కూడా సరైన సమయంలో జరగలేదన్నారు. దీంతో ఉద్యోగులు సర్వీస్ పరంగా మరియు ఆర్థికంగా నష్టపోయారన్నారు. కనీసం జాబ్‌చార్ట్ గానీ, సర్వీస్ నిబంధనలు గానీ. పదోన్నతుల ప్రక్రియ ఎలా చేయాలో స్పష్టంగా తెలపకపోవటంతో ఉద్యోగులందరు అయోమయంలో ఉన్నారన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వ పెద్దలను, ఉన్నాతాధికారులను సంప్రదించినప్పటికీ ఎలాంటి పరిష్కారం చేయలేదన్నారు. కావున గత ప్రభుత్వ హయంలో అస్తవ్యస్తంగా ఉన్న గ్రామ వార్డ్ సచివాలయం వ్యవస్థను ప్రభుత్వం గాడిలో పెట్టి ఉద్యోగులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఏపీ గ్రామ వార్డ్ సచివాలయం ఉద్యోగుల సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల అర్లయ్య మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగులు రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషిస్తూ, నూతన ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు.

సచివాలయ ఉద్యోగులను వారి వారి మాతృ శాఖలలో విలీనం చేసి వారి సేవలన వినియోగించుకోవాలని కోరారు.

10-11Pg5.qxd:10-11Pg5.qxd 1/1/02 6:23 AM Page 1



# ట్రంప్ హత్యకు ఐఆర్జీసీ కుట్ర!



**వాషింగ్టన్, నవంబరు 9:** అమెరికాకు కాబోయే కొత్త అధ్యక్షుడిపై మూడోసారి హత్యాయత్నం జరిగిందా అంటే ఔననే సమాధానాలు వస్తున్నాయి. ఇరాన్‌దేశీయులకు సంబంధించి స్థిరాస్తి ప్రాంతంనుంచి ట్రంప్‌పై దాడికి కుట్రజరిగిందని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ఈ కుట్రలో భాగస్వాములని అధికారులు ఆరోపిస్తున్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా జులైలోనే ఒకసారి ట్రంప్ చెవిమీదుగా బుల్లెట్ దూసుకువెళ్లింది. ఆ తర్వాత ట్రంప్ గోల్ఫ్‌కోర్టువద్ద మరో హత్యాయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఇపుడు ఇరాన్‌ప్రమేయంతో హత్యాయత్నం జరుగుతున్నట్లు అమెరికా పోలీసులు అనుమానిస్తున్నారు. జనవరిలో శ్వేతసౌధంలోనికి వస్తున్న ట్రంప్‌పై తాజాగా మూడోసారి జరిగిందని అంచనా.

గత అక్టోబరు ఏడో తేదీ ట్రంప్ హత్యకు ఈ ఇరాన్ దేశస్తులున్న ప్రాంతంనుంచే హత్య చేయాలని భావించినట్లు తేలింది. అమెరికా జస్టిస్ డిపార్టుమెంట్ ఫర్హాద్‌షాకేరి ఈ హత్యలో భాగస్వామి అని తేల్చింది. 51 ఏళ్ల షకేరీ అమెరికా అధికారుల విచారణలో తనకు ట్రంప్‌ను హత్య చేయాలన్న ఉద్దేశ్యం లేదని, ఐఆర్‌జిసి నిర్ణయించిన గడువులోపు చేయాలని అనుకోలేదని వాంగ్మూలం ఇచ్చాడు. అయితే ఇరాన్ ఈ ఆరోపణలు కొట్టివేసింది. జస్టిస్ డిపార్టుమెంట్ మాత్రం ఒక క్రిమినల్ నెట్‌వర్క్ సాయంతో ఇరాన్ ఈ హత్యకు కుట్రపన్నిందని, తన లక్ష్యఛేదనకోసం ఇప్పటికే క్రిమినల్ గ్యాంగులను ఏర్పాటుచేసిందని వారిలో ప్రెసిడెంట్ ఎలక్ట్ ట్రంప్ కూడా ఉన్నారని అటార్నిజనరల్ మెర్రిక్ బి గార్లాండ్ చెప్పారు. ఐఆర్‌జిసిని అమెరికా నిషేధిత జాబితాలో ఉంచింది. ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. ఎఫ్‌బిఐ డైరెక్టర్‌క్రిష్టఫర్ రే మాట్లాడుతూ ఈ ఆరోపణలను బట్టిచూస్తే ఇరాన్ ఇప్పటికీ అమెరికాపౌరులనే టార్గెట్‌చేసినట్లు తెలుస్తోందని, ఇరాన్‌ను విమర్శించేవారిని లక్ష్యంగా చేసుకుందని అన్నారు. ఇందుకోసం క్రిమినల్స్ నెట్‌వర్క్‌తో ఇరాన్‌చేతులు కలిపిందని అటార్నీ జనరల్ ఆరోపించారు. అమెరికా గడ్డపైనే దేశ ప్రముఖులను మట్టుపెట్టే కుట్రలుచేస్తోందని, ఎఫ్‌బిఐ డైరెక్టర్‌కూడాప్రకటించారు. చిన్నతనంలోనే షకేరి అమెరికాకు వచ్చేసారని, 2008లో మళ్లీ రప్పించారని, దొంగతనంకేసులో అరెస్టు అయ్యాడని తేలింది. ప్రస్తుతం షకేరి ఇరాన్‌లోనే ఉన్నట్లు ప్రాసిక్యూటర్లు భావిస్తున్నారు. న్యూయార్క్‌లోనే ఇద్దరిని కిరాయికి తీసుకున్నాడని, వారిని గతంలో జైలులోనే కలిసినట్లుఅధికారులు చెప్పారు. ఇరాన్ సంతతికి చెందిన అమెరికానివాసిని హత్యచేయాలని నిర్ణయించినట్లు తేలింది. ఇరాన్‌ప్రభుత్వాన్ని ఈ టార్గెట్ వ్యక్తి బహిరంగంగానే విమర్శించినందుకు హత్యచేయాలనే నిర్ణయించినట్లు అమెరికా అధికారులు తేల్చారు.

## కోల్‌కతా వద్ద పట్టాలు తప్పిన సికింద్రాబాద్, షాలిమార్ ఎక్స్‌ప్రెస్

**కోల్‌కతా, నవంబరు 9:** సికింద్రాబాద్, షాలిమార్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం తప్పింది. ఈ వీక్లీ స్పెషల్ రైలుకు చెందిన మూడు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని సౌత్ ఈస్టర్న్‌రైల్వే సిపిఆర్‌ఒ వెల్లడించారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాకు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్పూర్ స్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు మధ్య ట్రాక్ నుంచి వెలుపలి ట్రాక్‌కు మారుతుండగా ప్రమాదవశాత్తు మూడు బోగీలు పట్టాలు తప్పాయి. వీటిలో రెండు ప్రయాణికుల బోగీలు కాగా ఒక పార్సిల్ వ్యాన్ అని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికులను బస్సుల్లో కోల్‌కతాకు తరలించే ఏర్పాట్లుచేస్తున్నారు.

# క్వెట్టా రైల్వేస్టేషన్‌లో పేలుడు

## 25 మంది మృతి, 46 మందికి గాయాలు



**ఇస్లామాబాద్, నవంబరు 9:** పాకిస్థాన్ రైల్వే స్టేషన్‌లో సంభవించిన భారీపేలుడులో మృతుల సంఖ్య మరింతగాపెరుగుతోంది. క్వెట్టా రైల్వే స్టేషన్ మొత్తం ఇపుడురక్తంతో తడిసి పోయింది. మృతుల సంఖ్య 25కి చేరింది. క్షతగాత్రుల్లో మరికొందరిపరిస్థితి విషమంగా ఉండటంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని అక్కడి అధికారులు తెలిపారు. క్వెట్టా రైల్వేస్టేషన్ సమీపంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. పేలుడు ధాటికి స్టేషన్ పైకప్పు ఎగిరిపడింది. ప్లాట్‌ఫామ్‌పై ఉన్న ప్రయాణీకులు చెల్లాచెదురయిపోయారు. రైల్వేస్టేషన్‌లో జాఫర్ ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫాంనుంచి పెషావర్‌కు బయలుదేరడానికి సిద్ధంగా ఉన్న సమయంలో ఈ పేలుడు జరిగిందని పోలీసులు తెలిపారు. బెలూచ్ లిబరేషన్ ఆర్మీ ఈ పేలుడు జరిపింది తామేనని సమర్థించుకుంది. ఎస్‌ఎస్‌పి ఆపరేషన్స్ ముహ్మాద్ బలోచ్ మాట్లాడుతూ ఈపేలుడులో ఇప్పటివరకూ 25 మంది మృతిచెందారని, మరింతగా పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. మృతుల్లో ఎక్కువ మంది సైనికులే ఉన్నారు. ఆర్మీ లక్ష్యంగాచేసుకుని ఈ దాడి జరిగింది. పేలుడు జరిగిన విధానం బట్టి ఆత్మాహుతి దాడిగా నిర్ధారణకు వచ్చారు. మృతులతో పాటు మరో 46 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో 14 మంది సైనికులున్నారని పోలీసులు తెలిపారు. రైల్వేస్టేషన్ బుకింగ్ ఆఫీస్‌వద్ద ఈ పేలుడు సంభవించింది. పోలీస్ అధికారులు తక్షణమే ఆ ప్రాంతానికిచేరుకుని గాయపడిన వారిని క్వెట్టాకు తరలించారు. వెంటనే హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించి ఆసుపత్రులకు అదనపు సిబ్బందిని పంపించారు. ఇన్‌ఫ్యాంట్రీ స్కూలునుంచివస్తున్న ఆర్మీ సిబ్బంది టార్గెట్‌గా ఈ పేలుడు జరిగిందని ఐజి మౌజ్జమ్ జా అన్సారిచెప్పారు. బెలూచిస్తాన్ సీఎం సర్ఫరాజ్ బుగ్తి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించి ఈ దాడి అత్యంత హేయకరమని, అమాయక పౌరులను బలిచేస్తున్నారని చెప్పారు. ఇదే తరహాలో మూడునెలల క్రితం దాడుల పరంపర కొనసాగింది. పోలీస్ స్టేషన్లు, హైవేలపై బెలూచిస్తాన్‌లలో జరిగిన దాడుల్లో 73 మంది చనిపోయారు.

## గురుపత్వంత్ సింగ్ పన్ను బెదరించాడు

### వెల్లడించిన మీడియా సంస్థ ఆస్ట్రేలియా టుడే

**న్యూఢిల్లీ, నవంబరు 9:** వేర్పాటువాది గురుపత్వంత్‌సింగ్ పన్నూ తమను బెదిరించాడని మీడియా సంస్థ ఆస్ట్రేలియా టుడే వెల్లడించింది. అతడితో పాటు ఇతర వేర్పాటువాదుల నుంచి తాము బెదిరింపులను ఎదుర్కొన్నట్లు ఆ సంస్థ ఎడిటర్ జితార్థ్ జై భరద్వాజ్ పేర్కొన్నారు. యుఎస్, కెనడాలో కవరేజీ చేసినందుకు తమ ఫొటోలను పన్నూ ఆన్‌లైన్లో ఉంచాడని ఆరోపించారు. తమకు హానీతలపెట్టమని అతడి మద్దతుదారులను ఉసిగొల్పాడంటూ ఆందోళన వ్యక్తం చేశారు. భారత విదేశాంగ మంత్రి ఎస్‌జైశంకర్ ప్రెస్‌మీట్‌ను కవర్ చేసిన అనంతరం ఆస్ట్రేలియా టుడే మీడియాసంస్థ కెనడాలో నిషేధం ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఆ సంస్థ సామాజిక మాధ్యమ హ్యాండిల్లను, కొన్ని పేజీలను కెనడా స్తంభింపచేసింది. అవరోధాలకు అధైర్యపడకుండా ముఖ్యమైన కథనాలు, గొంతుకలను ప్రజలకు అందించాలనే మాలక్ష్యంపై మేం స్థిరంగాఉన్నాం. మాకు లభించిన మద్దతు స్వేచ్ఛాయుత మీడియా ప్రాముఖ్యతను చెపుతోంది. పారదర్శకత, కచ్చితత్వంతో కూడిన కథనాలను అందించే హక్కుకోసం మేం ప్రయత్నిస్తూనే ఉంటాం అని స్పష్టం చేశారు. ఇదిలా ఉంటే కెనడా చర్యను భారత్ తప్పుపట్టింది.

## రైలు బోగీలమధ్య నలిగి చనిపోయిన కార్మికుడు



**పాట్నా, నవంబరు 9:** రైలు కోచ్‌లమధ్య నలిగి ఒక రైల్వే కార్మికుడు ప్రాణాలు కోల్పోయాడు. బీహార్‌లోని బెగుసరాయ్ లోని బరౌని జంక్షన్‌లో శనివారం ఈఘటన జరిగింది. సోన్‌పూర్ రైల్వే డివిజన్‌పరిధిలోని స్టేషన్‌లోపనిచేస్తున్న అమర్ కుమార్ రావు శనివారం ప్లాట్‌ఫామ్ ఐదుపై విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆ సమయంలో లక్నో బరౌనీ ఎక్స్‌ప్రెస్‌రాగా రైలు కప్లింగ్‌లను తెరిచేం దుకు ప్రయత్నించాడు. ఆ సమయంలో రైలు అనూహ్యంగా రివర్స్ రావడంతో రెండు కోచ్‌ల మధ్య ఆతడు ఇరుక్కుని అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై రైల్వే అధికారులు దర్యాప్తును ప్రారంభించారు.

## నీట్ విద్యార్థినిపై టీచర్ల లైంగిక దాడి



**కాన్పూర్, నవంబరు 9:** నీట్‌పరీక్షలకు శిక్షణకోసం వచ్చిన మైనర్ యువతిపై టీచర్లే లైంగిక వేధింపులకు పాల్పడిన వైనం వెలుగులోకి వచ్చింది. ఈఘటనకు సంబంధించి కొద్దికాలం క్రితమే ఒక టీచర్‌ను అరెస్టుచేయగా రెండో టీచర్‌ను కూడా అరెస్టుచేసిన పోలీసులు మొత్తం వివరాలు వెల్లడించారు. మరో విద్యార్థినిని లైంగికంగా వేధిస్తున్న దృశ్యాలు సిసిటివి ఫుటేజిలో రావడంతో పోలీసులు వెంటనే వలపన్ని పట్టుకున్నారు. బాధితురాలు ధైర్యంచేసి ఫిర్యాదుచేయడంతో ఇద్దరు టీచర్లు ఇపుడు కటకటాలు లెక్కిస్తున్నారు. నిందితులు ఇద్దరూ కోచింగ్ సెంటర్‌లో శిక్షకులేనని తేలింది. బయాలజీ టీచర్ సాహిల్ సిద్ధికీ (32) ఆ విద్యార్థినిని ఇంటికి పార్టీ ఉంది రావాలని ఆహ్వానించాడు. సిద్ధికీ ఆమెకు జ్యూస్ ఇచ్చి తాగించి ఆతర్వాత అత్యాచారంచేసి విడియో చిత్రీకరించాడు. అలాగే మరో కెమిస్ట్రీ టీచర్ 39 ఏళ్ల వ్యక్తి వికాస్ పోర్వాల్‌కూడా అలాగే పార్టీ అని చెప్పి తీసుకెళ్లి ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టాడు. ఆసమయానికి విద్యార్థిని మైనర్‌కావడం గమనార్హం. హోలీపండుగరోజున ఆ బాలిక వారి తల్లితండ్రుల వద్దకు వెళితే సిద్ధికీ ఫోన్‌చేసి వెనక్కిరావాలని లేదంటే తల్లి తండ్రులను లేపేస్తానని బెదిరించాడని బాలిక తెలిపింది. మరో స్టూడెంట్‌పై లైంగిక హింసకు పాల్పడుతున్న దృశ్యాలు వైరల్ కావడంతో సిద్ధికి ఘోరాలు బయటపడ్డాయి.

అయితే అరెస్టు అయిన ఆతడు బెయిల్‌పై విడుదలయ్యాడు. దీనితో ఆ విద్యార్థినికి ధైర్యం వచ్చి పోలీస్ ఫిర్యాదుచేసింది. సిద్ధికీ, పోర్వాల్‌లపై ఎఫ్‌ఐఆర్ నమోదుచేసామని తెలిపారు. ఎసిపి అభిషేక్ పాండే మాట్లాడుతూ నిందితులు విద్యార్థినిని వేరువేరు సందర్భాల్లో అత్యాచారం చేసారని, కాగా ఆమె మైనర్ అయినందున ఆమె వివరాలు చెప్పలేమని, పోక్సో కేసుకూడా నమోదుచేసినట్లు తెలిపారు.

# కాశ్మీర్ లోయలో హైబ్రీడ్ టెర్రరిజం

## పిస్తోళ్లతో అమాయకులను చంపుతున్న ఉగ్రవాదులు

## 1990 తరహాలో ఉగ్రదాడులకు పాక్ కుయుక్తులు



**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు కొత్త తరహా దాడులకు పాల్పడుతూ భద్రతా బలగాలకు సవాల్ విసురుతున్నారు. రాష్ట్రంలో కొత్త సర్కారు కొలువు తీరాక పరిస్థితులు కుదుట పడుతాయని భావించిన భద్రతా బలగాలకు ఉగ్రవాదులు వరుసగా చేస్తున్న దారుణాలు కొత్త సవాళ్లు విసురుతున్నారు. కాశ్మీర్ టైగర్స్ పేరిట కొత్తగా జమ్మూ కాశ్మీర్‌లో పుట్టుకొచ్చిన ఉగ్రవాద సంస్థ ఈ ఘోరాలకు తామే కారణమని చెబుతుండడం గమనార్హం. 1990 దశకంలో ఇదే తరహాలో పాక్ ఉగ్రవాదులు కాశ్మీర్ లోయలో మారణకాండను సృష్టించి కాశ్మీర్ పండిట్లతో పాటు మైనారిటీ హిందువులను ఊచకోత కోయగా ఆ తరువాత భద్రతా బలగాలు ఉగ్రవాదులపై వరుసదాడులకు పాల్పడి పరిస్థితులను అదుపులోకి తేవడం విదితమే. కొన్నేళ్లుగా కాశ్మీర్ లోయలో ఉగ్రవాదులను వరుసగా ఏరివేస్తుండడంతో పాటు అనేక మందిని అరెస్టు చేసిన భద్రతా బలగాలు టెర్రరిజంపై పైచేయి సాధించగా కొత్తగా పుట్టుకొచ్చిన హైబ్రీడ్ ఉగ్రవాదం పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. జమ్మూ కాశ్మీర్‌ను తమ దేశంలో విలీనం చేసుకోవాలని 77 ఏళ్లకు పైగా పాక్ చేస్తున్న కుట్రలు, కుతంత్రాలు నేటికీ కొనసాగుతుండడం ఒక ఎత్తయితే ఇందు కోసం ఏటా 20 వేల వేల కోట్ల రూపాయల నిధులను ఉగ్రవాదులకు అందిస్తూ కాశ్మీర్‌లో అమాయకులను, భద్రతా బలగాలను అన్యాయంగా పొట్టనపెట్టుకుంటుండడం మరో దారుణంగా చెప్పాలి. ఇక జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసి ఐదేళ్లు దాటిన తరువాత కూడా పాక్ తన వక్రబుద్ది మార్చుకోలేదు. జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 ఉండాల్సిందేనంటూ భారత్‌లో వ్యాపార సంబంధాలు రద్దు చేసుకున్న కారణంగా పాక్‌లో చక్కెర, పెట్రోల్ సహా అనేక నిత్యావసర సరుకుల ధరలు మండిపోతుండడంతో ప్రజలు అల్లాడి పోతున్నారు. తమ దేశంలో ఇన్ని సమస్యలు వున్నా కూడా పాక్ కాశ్మీర్‌లో మారణహోమం సృష్టిస్తూనే వుండడం, ఈ విషయంలో చైనా మద్దతు తెలుపుతుండడం మరో విశేషం. జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదులపై భద్రతా బలగాలు పైచేయి సాధించిన తరువాత కొన్ని నెలలుగా హైబ్రీడ్ పేరిట కొత్త తరహా ఉగ్రవాదం అక్కడ పురుడు పోసు కుంది. ఇదివరకటిలా ఎకె 47, ఎకె 57, ఇన్సాస్ వంటి మారణాయుధాలు కాకుండా పిస్తోళ్ల వంటి చిన్న ఆయుధాలను పార్ట్ టైం ఉగ్రవాదులను ఎంపిక చేసుకుని వారికి అప్పగించి అమాయకులను, వలస జీవులను, స్థానిక పౌర అధికారులను చంపడం లక్ష్యంగా పెటుకున్న పాక్ ఉగ్రవాదులు ఈ క్రమంలో గడచిన మూడు నెలల వ్యవధిలో 50 మందికి పైగా భద్రతా బలగాలు, వలస కార్మికులు, పౌర అధికారులను పొట్టన పెట్టుకుంది. హైబ్రీడ్ టెర్రరిస్టులు అంటే వీరు పోలీసు నిఘాలో కానీ వాంటెడ్ జాబితాలో కానీ వుండరు. సాధారణ పౌరుల్లానే సామాన్య జీవితం గడుపుతారు.

అయితే ఉగ్రవాదులకు సానుభూతిపరులుగా వుంటారు. ఇప్పటి వరకు ఎక్కడా వీరిపేర్లు ఉగ్రవాదుల జాబితాల్లో వుండవు. ఇలాంటి వారిని కాంట్రాక్ట్‌పై నియమించుకుంటున్న ఉగ్రవాద సంస్థలు ఒక్కో హత్యకు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకు ఇస్తున్నాయి. పార్ట్‌టైం ఉగ్రవాదులు ఒకటి లేదా రెండుసార్లు దాడులకు పాల్పడి తమ టార్గెట్ పూర్తి చేసిన తరువాత మళ్లీ సామాన్యుల్లా ప్రజల్లో కలిసిపోతున్నారని భద్రతా బలగాలకు సమాచారం అందింది. 1990లో కాశ్మీర్‌లోయలో మారణకాండ సృష్టించిన తరహాలోనే మరోసారి అక్కడ అమాయకులను చంపాలని పాక్ ఉగ్రవాద సంస్థలు లక్ష్యంగా పెట్టుకున్నాయని భద్రతా బలగాలకు సమాచారం అందింది. అటువంటి దారుణ పరిస్థితులను మరోసారి పునరావృత్తం చేసి కాశ్మీర్ లోయలో కేవలం పాక్ సానుభూతిపరులు తప్ప ఇతరులు లేకుండా చేయాలన్నది పాక్ లక్ష్యంగా కనిపిస్తోందని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. తాజా ఘటనల నేథ్యంలో ఉగ్రవాద సానుభూతిపరులపై భద్రతా బలగాలు దృష్టి సారించాయి. ఇప్పటికే వెయ్యి మందికి పైగా సానుభూతిపరులను అదుపులోకి తీసుకుని విచారించసాగాయి

**ఆక్రమిత కాశ్మీర్ నుంచి డ్రోన్ల ద్వారా పిస్తోళ్లు, చిన్న ఆయుధాలు**

కాగా కాశ్మీర్ లోయలో హైబ్రీడ్ టెర్రరిస్టులకు కావాల్సిన పిస్తోళ్లు, చిన్నపాటి ఆయుధాలను పాక్ ఉగ్రవాద సంస్థలు ఆక్రమిత కాశ్మీర్ నుంచి డ్రోన్ల ద్వారా జారవిడుస్తున్నట్లు భద్రతా బలగాలు పసిగట్టాయి. ఈ వ్యవహారం రాత్రి వేళల్లో సాగుతుందని కూడా భద్రతా బలగాలు గుర్తించాయి. భూమార్గంలో ఉగ్రవాదులకు ఆయుధాలను అందించడం కష్టంగా మారడంతోనే డ్రోన్ల ద్వారా ఉగ్రవాద సంస్థలు ఆయుధాలను జార విడుస్తున్నాయని తేలింది. గడచిన కొద్ది రోజులుగా కాశ్మీర్ లోయలో ఎన్‌కౌంటర్‌లో మరణించిన ఉగ్రవాదుల వద్ద భారీ సంఖ్యలో పిస్తోళ్లతో పాటు చిన్నపాటి గ్రేనేడ్లు లభించాయి.



## ట్రంప్‌కు ఉక్రెయిన్ అధ్యక్షుని ఫోన్‌కాల్

### అక్కడే మస్క్‌తో కూడా మాట్లాడిన జెలెన్‌స్కీన

**న్యూయార్క్, నవంబరు 9:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన రిపబ్లికన్ నేత మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ విజయం వెనక అపర కుబేరుడు ఎలాన్‌మస్క్ పాత్ర ఎంతో ఉంది. ట్రంప్‌ప్రచారానికి భారీ విరాళాలివ్వడమేకాక ర్యాలీల్లోకూడా పాల్గొని ఓటర్లను చైతన్య పరిచాడు. ఈ క్రమంలోనే ట్రంప్ కార్యవర్గంలో మస్క్‌కు కీలక బాధ్యతలు అప్పగించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇందుకు బలంగా మరో వార్త బయటికి వచ్చింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడుతుండగా ఆకాల్‌లో మస్క్ కూడా చేరినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలు వెలువడుతున్న సమయంలో ఎలాన్ మస్క్ ఫ్లోరిడాలోని ట్రంప్ నివాసంలో ఆయనతో కలిసే ఉన్నారు. ఆ సమయంలో ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్‌ను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఫోన్‌చేసి అభినందించారు. ఇద్దరూ మాట్లాడుతుండగా ట్రంప్ మధ్యలో ఫోన్‌ను ఎలాన్ మస్క్‌కు ఇచ్చినట్లు తెలుస్తోంది. జెలెన్‌స్కీతో మాట్లాడమని స్పేస్ ఎక్స్ అధినేతను కోరినట్లు సమాచారం. దీనితో మస్క్ కూడా జెలెన్‌స్కీతో కొంతసేపు మాట్లాడినట్లు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వెల్లువలా వచ్చాయి. ఉక్రెయిన్‌లో స్టార్‌లింక్ సేవలు కొనసాగిస్తానని మస్క్ జెలెన్‌స్కీకి చెప్పినట్లు తెలుస్తోంది. సుమారు అరంగటపాటు ఈ ముగ్గురు మాట్లాడుకున్నారని వార్తలు వచ్చాయి.

ఉక్రెయిన్‌కు అండగా ఉంటానని ట్రంప్ ఈసందర్భంగా హామీ ఇచ్చినట్లుకూడా వార్తలువచ్చాయి. ఎన్నికల ప్రచారంలో కూడా ట్రంప్ యుద్ధాలను ప్రస్తావిస్తూ తాను యుద్ధాలను ప్రారంభించనని కానీ వాటిని ముగించేందుకు సాయంచేస్తా అని అన్నారు. అంతకుముందు రష్యా ఉక్రెయిన్ సంఘర్షణలనుంచి ఆయన పలుపర్యాయాలు స్పందించారు. తాను అధికారంలోకి వస్తే ఒక్క రోజులోనే ఉద్రిక్తతలు ముగిస్తానన్నారు. ఈ ఏడాది సెప్టెంబరులో జెలెన్‌స్కీ న్యూయార్క్ పర్యటన సందర్భంగా ట్రంప్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే.

## ఎంపి పప్పుయాదవ్‌ను చంపేస్తామంటూ బెదరింపులు



**న్యూఢిల్లీ, నవంబరు 9:** బీహార్‌లోని పూర్ణియా స్వతంత్ర ఎంపి పప్పుయాదవ్‌ను చంపేస్తామంటూ మరోసారి బెదిరింపులు వచ్చాయని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. ఎంపీని చంపేందుకు ఇప్పటికే ఆరుగురు వ్యక్తులను పురమాయించామని, ఇదిగో ఈ తుపాకీతోనే అంతంచేస్తామంటూ బెదిరించినట్లు యాదవ్ చెప్పాడు. ఈమేరకు పప్పుయాదవ్ పర్సనల్ సెక్రటరీ మహ్మాద్ సిద్ధిఖ్ ఆలమ్‌కు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన వ్యక్తి వాట్సాప్ సందేశం పంపించాడు. టర్కీలో తయారైన ఒక పిస్తోల్ ఫోటోను కూడా షేర్‌చేసాడు. ఎంపీని ఈ రైఫిల్‌తోనే చంపుతారని అందులో పేర్కొన్నాడు. దీనితో ఆయన ఢిల్లీలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసారు. ఈనెల ఏడో తేదీ ఉదయం 2.25 నుంచి 9.49 గంటలమధ్య ఈ సందేశాలు వచ్చినట్లు తెలిపారు. గతంలోకూడా పప్పుయాదవ్‌ను చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చాయి. గతనెల 28న లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌నుంచి తనకు బెదిరింపు కాల్స్ వచ్చాయని ఎంపిచెప్పారు. చాలాసార్లు ఇలాగే కాల్స్ వచ్చాయన్నారు. అయితే ఆ కాల్స్ చేసిన వ్యక్తిని ఢిల్లీకి చెందిన మహేశ్‌పాండేగా గుర్తించి ఆతడిని ఈనెల రెండోతేదీనే అరెస్టుచేసారు. అయినా కూడా మళ్లీ పప్పుయాదవ్‌కు బెదిరింపు కాల్స్ రావడం గమనార్హం.




## జార్ఖండ్ రాష్ట్రాన్ని బిజెపి రెండు దశాబ్దాలకు సరిపడా పిండేసింది సిఎం హేమంత్ సోరెన్

**రాంచీ, నవంబరు 9:** ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎంపిలను వేటాడటంలో బిజెపి దిట్ట అని ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ అన్నారు. అలా చేసి ఆ పార్టీ అనేక ప్రభుత్వాలను పడగొట్టిందని ఆరోపించారు. బీహార్ సిఎం నితీష్‌కుమార్‌ను ఎన్డీఎలో చేర్చుకోవడం దానికి ఉదాహరణగా పేర్కొన్నారు. రాష్ట్రాలపై జిఎస్టీ విధించి వారికి ఆదాయ వనరులు లేకుండా చేసి పేద రాష్ట్రాల నడ్డి విరిచిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఝార్ఖండ్ రాష్ట్రాన్ని బిజెపి రెండు దశాబ్దాలకు సరిపడా పిండేసిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడానికి బిజెపి పలు ప్రయత్నాలు చేసిందని, అవి బెడిసికొట్టడంతో తనపై కుట్ర పని జైలుకు పంపించిందని సోరెన్ ఆరోపించారు. బిజెపి చేసే విభజన రాజకీయాలు రాష్ట్ర ప్రగతిని ఆపలేవని అన్నారు. హిందూ, ముస్లిం పోలరైజేషన్, మత విద్వేషాలు, విభజన రాజకీయాలు మినహా బిజెపికి మరో అజెండా లేదని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీకి పదేపదే లేఖలు రాసినా కేంద్రం నుంచి రావాల్సిన రూ.1.36 లక్షల కోట్ల బొగ్గు బకాయిలు చెల్లించలేదని, వాటినిఎలా పొందాలో తమకు తెలుసని ఆయన పేర్కొన్నారు. మణిపూర్‌లో కంటే ఝార్ఖండ్‌లో గిరిజనుల పరిస్థితి దారుణంగా ఉందని ప్రధాని చెప్పే మాటలే వారి కుట్రపూరిత ఆలోచనలను తెలియజేస్తున్నాయన్నారు. తమ డబుల్ ఇంజిన్ రాష్ట్రంలో ఏం జరుగుతోందో కూడా ప్రధాని గమనించడంలేదని విమర్శించారు. ఒక గిరిజన సిఎం ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా ఉండటాన్ని బిజెపి జీర్ణించుకోలేకపోతోందని సోరెన్‌మండిపడ్డారు. రాష్ట్రంలో నెలలతరబడి ఎన్నికల ప్రచారాలు చేస్తున్న సిఎంలు వారి రాష్ట్రాల పరిస్థితులను ఎందుకు పట్టించుకోవడం లేదు అని ఆయన ప్రశ్నించారు. ఝార్ఖండ్‌లో చొరబాటుదారుల గురించి మాట్లాడే కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమ సొంత పార్టీ నేతలు చేసే అవినీతిని, అక్రమాలను ఎందుకు విస్మరిస్తున్నారని సోరెన్ ప్రశ్నించారు. వ్యాపారుల పార్టీగా పేరుపొందిన బిజెపి సిబిఐ, ఇడి వంటి కేంద్ర ఏజెన్సీలను నియంత్రిస్తోందని మండిపడ్డారు.

గుజరాత్‌లోని ఓడరేవుల్లో భారీగా మాదకద్రవ్యాలు స్వాధీనం చేసుకోవడంపై ప్రధాని ఎందుకు స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ రాష్ట్రంలో యూనిఫాం సివిల్ కోడ్ అమలుచేయాల్సిన అవసరం లేదని అన్నారు. 81 అసెంబ్లీ స్థానాలున్న ఝార్ఖండ్ అసెంబ్లీకి నవంబర్ 13న తొలివిడత, నవంబర్ 20న రెండోవిడత పోలింగ్ జరగనుంది. నవంబర్ 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## జార్ఖండ్ సిఎం సహాయకుడి ఇంట్లో ఆదాయపన్ను శాఖ సోదాలు!




**రాంచీ, నవంబర్ 9:** ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న తరుణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి, జెఎంఎంనేత హేమంత్ సోరెన్ సహాయకుడు సునీల్ శ్రీవాత్సవ ఇంట్లో ఆదాయపన్ను శాఖ అధికారులు సోదాలు నిర్వహించింది. రాంచీ, జంషెడ్‌పూర్‌లలో జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ నెల 13, 20వ తేదీల్లో రెండు దశల్లో ఝార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దాంతో జెఎంఎం, కాంగ్రెస్, ఆర్జేడి కూటమికి బిజెపి నేతృత్వంలోని ఎన్డీయేకు మధ్య రాజకీయంగా వాడి వేడి వాతావరణం నెలకొంది. ఈ తరుణంలో సిఎం సన్నిహితుడి ఇంట్లో సోదాలు జరగడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా భూ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో కొద్దినెలల క్రితం సోరెన్ జైలు జీవితం గడిపిన సంగతి తెలిసిందే. జైలుకు వెళ్లడానికి ముందు ఆయన సిఎం పదవికి రాజీనామా చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత మళ్లీ ఆ బాధ్యతలు స్వీకరించారు. మరోసారి అధికారాన్ని దక్కించుకునేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో 15న మన్యుసూక్త హోమం



విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త

విశాఖ మెయిన్‌రోడ్డ పూర్ణామార్కెట్ దరి వేంచేసిన శ్రీ అంజనేయస్వామి వారి ఆలయం ఈనెల 15న మన్యుసూక్తహోమం ఘనంగా నిర్వహించనున్నారు. ప్రతి నెల పౌర్ణమి నాడు ఉదయం 9గంటలకు మన్యుసూక్తహోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ హోమం ఫలితం నరఘోష, శత్రుఘోష, ఋణబాధ నివారణ గృహదోష శాంతి, కార్యసిద్ధి కలుగునని ఈ హోమం రుసుము రూ.516/లు తెలిపారు. ఈ వివరాలను దేవాలయ కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## వ్యాపార రంగంలో మేటి జోస్ అలుకస్

### జోస్ ఆలుక్కాస్‌లో మెగా బంపర్ బహుమతులు - 60 వసంతాల గొప్ప వేడుకలు నిర్వహణ







విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త

వ్యాపార రంగంలో జోష్ అలుకాస్ ఎంతో ఉన్నత స్దానంలో ఉందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. జోస్ ఆలుక్కాస్ బంగారం ప్లాటినం , వజ్రాభరణాల మెగా షోరూమ్ 60వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గొప్ప వేడుకలను నిర్వహించింది. శనివారం నగరంలోని సంపత్ వినాయగర్ టెంపుల్ దరి జోస్ ఆలుక్కాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు అనుబంధంగా ప్రతి కొనుగోలుదారుడికి లక్కీ కూపన్ ఇవ్వడం జరిగింది. బంపర్ ప్రైజ్‌గా యమ్.జి కారును ప్రకటించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పాల్గొని వినియాగదారులు సమక్షంలో లక్కీ డ్రా తీసి ఎంజీ కారు విజేతను ప్రకటించారు. ఎంజి కారు గెలుపొందిన మహిళ బేగంగా తెలిపారు. జోష్ అలుకాస్ ఎడ్మిన్ ఈ ఎస్ మాధవన్ ఆద్వర్యంలో గత ఏడాది జీవీఎంసీ పరిధిలోని 10గవర్నమెంట్ స్కూలుకు కంప్యూటర్లు, ప్రింటర్స్ సౌండ్ సిస్టం, బెంచిలు, పిల్లలకు యూనిఫామ్ వంటివి ఉచితంగా ఇచ్చారని తెలిపారు. లక్కీ డీప్ విన్నర్ డిప్ బేగం ఎంజి ఆస్ట్రా కార్ ప్రెస్ ను సొంతం చేసుకున్నారని ఆమె అభినందించారు. ఈకార్యక్రమంలో జోస్ అలుకస్ మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాల మహానాడు పేరు చెప్పుకుంటున్న స్వార్ధ ఎస్సీ
## మాల మహానాడు వ్యవస్దాపక కార్యదర్శి భాగం గోపాలరావు

- మాల మహానాడు ఎస్సీ కులాల వర్గీకరణకు వ్యతిరేకం
- చుండూరు కారంచేడు స్దాయిలో ఉద్యమిస్తాం


విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త



మా మహానాడు ఎస్సీ కులాల వర్గీకరణకు వ్యతిరేకమని తమ సంస్థ చెప్పుకొని కొంతమంది స్వార్ధపర ఎస్సీ నాయకులు రాజకీయ పార్టీలతో చేతులు కలిపి మాల మహానాడు ను కుక్కలు చింపిన విస్తరిగా చేశారని జిల్లా, రాష్ట్ర జాతీయ అద్యక్షులుగా ఏకగ్రీవంగా ప్రకటించుకుని ఎస్సీ ల సంక్షేమం కోసం ఏదో చేస్తున్నట్లు ప్రకటిస్తున్నారని ఎస్సీలు ఇటువంటి వారిని నమ్మవద్దని మాల మహానాడు వ్యవస్దాపక కార్యదర్శి భాగంగా గోపాలరావు పిలుపునిచ్చారు. విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను విశాఖలో 19సంవత్సరాలుగా పోలీస్ కానిస్టేబుల్ గా పనిచేసి దళితులకు జరుగుతున్న దాడులపై నిరసిస్తూ దళిత జాతికి చేయ్యాలన్నా దృక్పధంతో 1994లో ఉద్యోగానికి రాజీనామా చేసి 1995 లో విశాఖ జిల్లా టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా పని చేయడం జరిగిందన్నారు. అప్పటి ముఖ్యమంత్రి ఎస్సీ వర్గీకరణ నిర్ణయం చేసే ఆలోచన చేయడంతో టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసి ఎస్సీ వర్గీకరణ నిరసిస్తూ హైదరాబాదు నిజాం కాలేజ్ గ్రౌండ్ లో మెుదలన ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో చేరనని తెలిపారు. 1996లో సీఎం చంద్రబాబుకు ఆనందపురం జంక్షన్ లో కాన్వాయ్ ఆపి ఎస్సీ వర్గీకరణ మూలంగా జరుగుతున్న నష్టాన్ని వినతిపత్రం సమర్పించడం జరిగిందని. నవంబర్ 1996లో మాల మహానాడు మెట్టమెుదటి నిరసన ర్యాలీ నిర్వహించి ఉత్తరాంధ్ర జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు అందించి ఎస్సీలను చైతన్యవంతం చేయడమే కాకుండా శ్రీకాకుళం ఆడిటోరియంలో మాల మాహానాడు బహిరంగ సభ నిర్వహించినట్లు గుర్తు చేశారు. ఆల మహానాడు అధ్యక్షునిగా వ్యవహరించిన పివి రావు చనిపోయిన తర్వాత అడ్డగోలుగా మాల మహానాడు కు సంబంధం లేని వ్యక్తులు జాతీయ, రాష్ట్ర జిల్లా మాల మహానాడు అధ్యక్షులుగా ప్రకటించుకుని కుక్కలు చింపిన విస్తరి చేశారని విశాఖలోని ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తూ లక్షలాది రూపాయలు జీతాలు తీసుకొని అడప ధడప కార్యక్రమాలు చేస్తున్నారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చండూరు కారంచేడు స్దాయిలో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు మీడియా సమావేశంలో మాల మహానాడు విజయ నగరం కన్వీనర్ ఎం వీ శివ, విశాఖ కన్వీనర్ కే ఈశ్వర్ వీర్‌కుమార్, భీమిలి మండలం అధ్యక్షుడు ప్రసాద్, బి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## గీతం దంతకళాశాల ఆధ్వర్యంలో బాలల దంతరక్షణ కార్యక్రమం

విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త



గీతం దంత కళాశాల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆసుపత్రి పీడీయాట్రిక్స ప్రివెంటివ్ డెంటిస్ట్రీ విభాగం నగరంలోని పాఠశాలల విద్యార్థుల దంత రక్షణ కోసం శిశుగీతం అనే కార్యక్రమాన్ని నిర్వహించనుంది బాలలలో నోటి ఆరోగ్య ప్రాధాన్యతను పెంపొందించడానికి ఉద్దేశించబడిన ఈకార్యక్రమాన్ని నవంబర్ 14వ తేదీ బాలల దినోత్సవం వరకు కొనసాగించనున్నారు. దీనికి సంబందించిన దంల సంరక్షన గోడపత్రికను శనివారం గీతం దంత కళాశాల ఆసుపత్రి వైద్యనిపుణులు ఆవిష్కరించారు. గీతం దంతకళాశాల ఆసుపత్రి ప్రిన్సిపాల్ డా వివి నరసింహారావు పీడియాట్రిక్స్ విభాగాధిపతి డా.సిహెచ్ శ్రీనివాస్ సిబ్బంది, విద్యార్ధలు పాల్గొన్నారు. నవంబరు నెలలో వివిధ పాఠశాలలు ప్రజా ప్రదేశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. అందమైన ఆరోగ్యకరమైన దంతాలు పూర్తి ఆరోగ్యానికి చాలా అవసరమైనవి ముఖ్యంగా పిల్లలు తినడం, మాట్లాడటంలో ఇవి ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. బలహీనమైన దంతాలు అపరిశుభ్రమైన నోరు కారణంగా రకరకాల ఇన్ఫెక్షన్లు, వ్యాధులు క్యావిటీస్ వంటి సమస్యలు వస్తుంటాయని అలాగే దంతాలు ఊడిపోవడం వాటి అరమరిక విషయంలోనూ సమస్యలు వచ్చే అవకాశాలున్నాయని వీచిపై పిల్లలకు అవగాహన అవసరమని తెలిపారు. తమ కార్యక్రమాలలో వీటిపై అవగాహన కల్పిస్తామన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ పోటీలు





విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త

రోటరీ క్లబ్ వైజాగ్ మెట్రో ఆధ్వర్యం లో బాలల దినోత్సవ పోటీలు శనివారం ద్వారకానగర్ లో గల పబ్లిక్ లైబ్రరీ లో ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా అధ్యక్షుడు డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ ఏడు నుండి పదవ తరగతి చదివే విద్యార్ధిని విద్యార్థుల్లో వివిధ రంగాల్లో వారి ప్రతిభ ను ప్రోత్సహించడానికి ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శనివారం నుండి ఈ నెల పన్నెండవ తారీఖు వరకు జరుగుతాయి అని చెప్పారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథి గా రోటరీ జిల్లా పబ్లిక్ ఇమేజ్ చైర్, శోభన్ ప్రకాష్ ,.క్లబ్ పూర్వ అధ్యక్షులు. పరుసరామ రాజు, రోటేరియన్ కిరణ్ కుమార్, క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు మహేష్ మొదిలి, రోటరీ జిల్లా అసిస్టెంట్ గవర్నర్ రోటరియన్ కె .సునీత లావణ్య, ప్రోగ్రాం డైరెక్టర్ రోటేరియన్ ప్రశాంతి,క్లబ్ కార్యదర్శి రిటేరియన్ రాజేష్ కుమార్, క్లబ్ సభ్యులు కూటికుప్పల ప్రసాద్, కిరణ్ కుమార్, శ్రీ వల్లీ పాల్గొన్నారు . ఈ నాలుగు రోజులలో క్లబ్ విద్యార్థిని విద్యార్థులకు, పాటలు, వ్యాసరచన, ఎలక్యూషన్ , డ్రాయింగ్, వివిధ క్రీడల్లో పోటీలు నిర్వహిస్తున్నాం అని క్లబ్ కార్యదర్శి తెలియజేసారు .

## కూటమిలో నామినేటెడ్ పదవుల సంబరాలు

### విశాఖ ఉమ్మడి జిల్లా కు 8 కీలక పదవులు - హామీ నెరవేర్చుకున్న ముఖ్యమంత్రి

అనకాపల్లి, నవంబర్ 9, ప్రభాత వార్త : జిల్లాలో కూటమి పార్టీలు నామినేటెడ్ పదవుల సంబరాలు జరుపుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవుల జాబితా శనివారం విడుదల చేసింది. ఈ జాబితాలో అనకాపల్లి జిల్లాకు కీలకమైన నాలుగు కార్పోరేషన్ల పదవులు దక్కడం విశేషం. అలాగే విశాఖ జిల్లాకు రెండు, అల్లూరి జిల్లాకు రెండు దక్కాయి. విశాఖ ఉమ్మడి జిల్లాలో కీలకమైన 8 నామినేటెడ్ పదవులు టీడీపీకి దక్కడం గమనార్హం. ఈ ఎనిమిది మంది లో ఆరుగురు గతంలో ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించిన వారు కావడం విశేషం. ఎలమంచిలి టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి గా ప్రగడ నాగేశ్వరరావు సొంత నిధులు వెచ్చించి పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారు. కానీ కూటమి పొత్తులో భాగంగా జనసేనకు కేటాయింపు జరగడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. పార్టీ శ్రేణులు ఆందోళనలు సైతం నిర్వహించారు. అయితే భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే మాడుగుల నియోజకవర్గం కు చెందిన పీవీజీ కుమార్ కూడా దశాబ్ద కాలంగా పార్టీ కి సొంత నిధులు వెచ్చించి పార్టీ బలోపేతానికి కృషి చేసారు. గత రెండు దఫాలుగా ఎమ్మెల్యే టిక్కెట్ కోసం తీవ్రంగా కృషి చేయడం, పలు సమీకరణాల కారణంగా టిక్కెట్ దక్కకపోవడం జరిగింది. చంద్రబాబు కేంద్ర పార్టీ కార్యాలయానికి పిలిపించుకుని సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. అలాగే గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర పార్టీ ఆవిర్భావం నుంచి యువ నాయకునిగా, పార్టీ లో పలు పదవులు కూడా చేపట్టారు. గత రెండు దఫాలుగా జరిగిన ఎన్నికల్లో సురేంద్ర ఎమ్మెల్యే టిక్కెట్ ఆశించారు. పార్టీ లో చురుకైన నాయకత్వానికి గుర్తుగా సురేంద్ర సేవలకు గుర్తింపు లభించింది. అలాగే పెందుర్తి నియోజకవర్గం కు చెందిన గండి బాబ్జీ కి ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విధంగా నామినేటెడ్ పదవిని అందించారు. గత ఎన్నికల్లో గండి బాబ్జి పేరు దాదాపు ఖరారు అయిన సమయంలో సమీకరణాల కారణంగా బాబ్జీ కి టిక్కెట్ దక్కలేదు. ఇక అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఇద్దరికి నామినేటెడ్ పదవులు దక్కాయి. యువకుడు, జిల్లాలో గట్టి రాజకీయ నేపథ్యం ఉన్న శ్రావణ్ కుమార్ కు ఏపీ గిరిజన కోపరేటివ్ కార్పోరేషన్ ఛైర్మన్ పదవిని కట్టబెట్టారు. అలాగే ఇదే జిల్లాకు చెందిన అరకు దేశం నాయకుడు దొన్ను దొరకు కీలకమైన ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ బోర్డు ఛైర్మన్ గా నియమించారు. గత ఎన్నికల్లో ఉమ్మడి విశాఖ జిల్లాలో టీడీపీ అభ్యర్థిగా దొర పేరును స్వయంగా పార్టీ అధినేత బహిరంగ సభలో ప్రకటించారు. అయితే పొత్తులో భాగంగా ఈ సీటు బీజేపీ దక్కించుకుంది. ఇపుడు దొరకు సముచిత స్థానం కల్పించి న్యాయం చేసారు. ఇక విశాఖ జిల్లాకు వస్తే ఈ జిల్లాలో ఇద్దరికి స్థానం కల్పించారు. కీలకమైన వీఎంఆర్డీఏ ఛైర్మన్ పదవిని యువకుడైన ప్రణవ్ గోపాల్ ను నియమించారు. పార్టీలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షునిగా సత్తా చాటి లోకేష్ దృష్టిలో పడ్డారు. లోకేష్ పాదయాత్ర లో ఆఖరు వరకూ ఉండి చురుకైన పాత్ర పోషించారు. విశాఖ సౌత్ నుంచి ఎన్టీఆర్ వైద్య సేవల ట్రస్ట్ ఛైర్మన్ గా సీతంరాజు సుధాకర్ కు సముచిత స్థానం కల్పించారు.

## ప్రెసిడెన్షియల్ వార్షికోత్సవ వేడుకలు



విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త

విద్యతోనే ప్రతి విద్యార్థి జీవితం పూలబాటవుతుందని, ఉన్నత స్థానాన్ని చేరుకోగలుస్తారని విశాఖ ఎంపీ శ్రీ భరత్ అన్నారు. ప్రెసిడెన్షియల్ స్కూల్ శనివారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో 30వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు, అధ్యక్షులు డి. ఎస్.ఆనంద్ మాట్లాడుతూ 1994 లో ప్రారంభమైన ఈ పాఠశాల ఎల్లప్పుడూ విద్య రంగంలో దీటుగా నిలుస్తూ, మన తీరప్రాంత నగరంలో అత్యుత్తమ విద్యా కేంద్రాలలో ఒకటి అనటంలో సందేహం లేదు అని చెప్పారు. జెనెసిస్ అనేది ఒక వేడుక, ఇందులో విద్యార్థులు వివిధ రకాల నృత్య ప్రదర్శనలు, పాటలు స్కిట్స్ లను తమ ప్రతిభాపాటవములతో ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసార తెలిపారు. మన దేశ వైవిధ్యమైన గొప్ప సంస్కృతి, భౌగోళిక సరిహద్దులను అధిగమించే ప్రపంచ ఐక్యత, ఆధ్యాత్మిక మరియు తాత్విక భావనలు వాతావరణ మార్పు వంటి వాటితో సమ్మిళితమైన వినోదం కార్యక్రమాలు ఇందులో భాగమే నని చెప్పారు. విద్యార్థులు ప్రదర్శించిన ఒక హిందీ నాటకం – ఖోయా బసంత్” ద్వారా భారతదేశంలోని అణగారిన ప్రజలు ఎదుర్కొంటున్న వాస్తవికమైన కష్టాలను వివరించి, అలాటి దోపిడీ విధానం అంతం చేయాలని, ప్రతి మనిషికి ప్రాథమిక హక్కులను కల్పించాలనే సందేశాన్ని ఇచ్చారు. ఈ వేడుకలలో గౌరవ అతిధులుగా దేబాసిష్ చక్రవర్తి, మాజీ డైరక్టర్, డి ఆర్ డి ఓ వందన ఆనంద్ అబ్రహాం, డైరక్టర్, టీంపనీ స్కూల్ ప్రత్యేక అతిథిగా కోన శ్రీకర్ భరత్, ఇండియన్ ఇంటర్నేషనల్ క్రికెటర్ పాల్గొన్నారు.

## సింహాచలంలో అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త



ప్రసాద్ స్కీమ్ లో భాగంగా సింహాచలంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శనివారం పరిశీలించారు. సుమారు రూ.54 కోట్ల వ్యయంతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం, క్యూ కాంప్లెక్స్, టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ సెంటర్, పార్కుల అభివృద్ధి పనులు ప్రస్తుతం జరుగుతుండగా వాటిని పరిశీలించిన ఆయన అధికారులకు తగిన సూచనలు చేశారు. నిర్ణతీ కాలంలో పనులను పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కొండపై భాగంలో జరుగుతున్న కల్యాణ మండపం, క్యూ కాంప్లెక్స్ సమీపంలోని బస్టాండ్ ఆధునికీకరణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. టూరిస్టు ఇన్ఫర్మేషన్ సెంటర్, షాపింగ్ కాంప్లెక్స్ పనులను చూసిన ఆయన మరింత వేగం పెంచాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని చెప్పారు. అనంతరం అక్కడి అధికారులతో సమావేశమైన ఆయన వివిధ అంశాలపై దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తులో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, త్వరలోనే ఈ సేవలన్నీ వారికి అందుబాటులోకి వచ్చేలా చర్యలు ముమ్మరం చేయాలని సూచించారు. అభివృద్ధి ప్రాజెక్టులు, ఆధునికీకరణ పనుల గురించి దేవస్థానం ఈవో త్రినాథరావు.. కలెక్టర్ కు వివరించారు. సింహాచలం దేవస్థానం మ్యాప్ సాయంతో ఎక్కడెక్కడ ఏయే పనులు చేపడుతున్నామో క్షుణ్ణంగా తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన పనుల పురోగతి గురించి, చేపట్టబోయే పనుల గురించి వివరాలు వెల్లడించారు. దేవస్థానం, రెవెన్యూ, జీవీఎంసీ అధికారులు ఉన్నారు.

## విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి

### అడవివరం గురుకుల పాఠశాల సందర్శనలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

### సైన్స్ ఎగ్జిబిషన్ పరిశీలన, ఉత్తమ విద్యార్థులకు అవార్డులు, ధృవీకరణ పత్రాల బహూకరణ

విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త



విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని, దానికి గల కసరత్తును చేయాలని గురుకుల పాఠశాల బోధకులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. విద్యార్థుల తప్పొప్పులను సరిదిద్ది వారిని మంచి మార్గంలో పయనింపజేయాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలవాలని, అనుక్షణం వారిని కంటికిరెప్పలా చూసుకోవాలని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శనివారం ఉదయం అడవివరం ఎస్సీ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కాసేపు మాట్లాడారు. విద్యార్థులు రాసిన నోటు పుస్తకాలను ఆసాంతం ఆసక్తిగా చూసిన కలెక్టర్.. ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు చేశారు. తప్పులను సరిదిద్దాలని, మనసుతో పని చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మొక్కుబడిగా పని చేయొద్దని, అంకితభావంతో బోధన చేయాలని అప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయని హితవు పలికారు. అనంతరం అదే పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను తిలకించిన ఆయన నిర్వాహకులను, విద్యార్థులను అభినందించారు. డ్రాయింగ్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిని ఆరుగురు విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా అవార్డులు, ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ క్రమంలో పాఠశాల పరిసరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్వహణ, ఇతర అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని, విద్యార్థుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఎస్సీ గురుకుల పాఠశాలల జిల్లా కో–ఆర్డినేటర్ రూపవతి, ఇతర బోధకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త

విశాఖపట్టణం, నవంబర్ 09 : విశాలాక్షినగర్ పరిధి బీవీకే పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా శనివారం ఉదయం బీవీకే పాఠశాలను సందర్శించిన ఆయన అక్కడ ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అక్కడ కల్పించిన వసతుల గురించి ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. పోలింగ్ నమోదు, ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా అక్కడ ఉండాల్సిన సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఓటర్ల జాబితా విడుదల చేసిన నేపథ్యంలో కొత్తగా ఓటర్ల నమోదు, అభ్యంతరాల స్వీకరణకు అవకాశం కల్పించిన విషయం అందరికీ విధితమే. అందులో భాగంగా ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల నమోదు, ఇతర అంశాల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ, ఎలక్షన్ విభాగం అధికారులు, బీఎల్వోలు తదితరులు ఉన్నారు.

## సిసిఆర్బీ కార్యాలయాన్ని సందర్శించిన సీపీ బాగ్చి





విశాఖ క్రైం, నవంబర్, 09, ప్రభాతవార్త

నగర పోలీస్ కమిషనరేట్ లో ఉన్న సిసిఆర్బి కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ శుక్రవారం రాత్రి సందర్శించారు.నగరంలో లా అండ్ ఆర్డర్ అదుపులో ఉంచుతూ నగరం మొత్తం ప్రశాంతముగా ఉండేలా ఇప్పటికే పలు క్రైమ్, లా & ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లు, పలు ఏ.సి.పి సబ్ డివిజన్లు , స్పెషల్ బ్రాంచ్ ఆఫీసు, ఏ.ఆర్ ఆఫీసు తదితర విభాగాలలో పోలీస్ కమిషనర్ తనిఖీలు చేపడుతున్న విషయం విధితమే.అందులో భాగంగా సి.సి.ఆర్.బి (సిటీ క్రైమ్ రికార్డు బ్యూరో) సందర్శించిన ఆయన సిబ్బంది విధులను సమీక్షించి, సి.సి.ఆర్.బి లో గల సమస్యలు, కేసుల రికార్డులు అన్నీ సక్రమముగా ఉన్నదీ, లేనిదీ పరిశీలించి, సంబంధిత అధికారులకు తగు ఆదేశాలను జారీ చేసారు.

## యూనివర్సిటీల్లోని క్రీడా ప్రాంగణాల నిర్వాహణ ఏసీఏ పరిధిలోకి వర్తింప చేయాలి

### - గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలిసి విన్నవించిన ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, కార్యదర్శి సానా సతీష్ బాబు

విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త



రాష్ట్రంలోని ప్రముఖ యూనివర్సిటీల పరిధిలో ఉన్న క్రీడా ప్రాంగణాల నిర్వహణ, వాటి అభివృద్ధి తదితర నైపుణ్య విధానాలను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) పరిధిలోకి వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శి సానా సతీష్ బాబు, ట్రెజరర్ డి. శ్రీనివాస్ గవర్నర్ అబ్దుల్ నజీర్ కు విజ్ఞప్తి చేశారు. శనివారం గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీల పరిధిలో ఉన్న క్రీడా ప్రాంగణాల నిర్వహణ, వాటి అభివృద్ధితో పాటు అందుకుగాను అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రీడా పాలసీలను అసోసియేషన్ సమన్వయంతో అనుసంధానం చేసేలా చర్యలు తీసుకోవడానికి సంబంధించిన ఒప్పంద నియమ విషయమై ఏసీఏ ప్రతినిధులు గవర్నర్ కు విన్నవించారు.

## విద్యార్థులకు ఆటలు, పాటల పోటీలు

విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త





స్థితప్రజ్ఞ ఫౌండేషన్ వారు స్థానిక వన్ టౌన్ ఏరియా లో ఉన్న ఆర్యవైశ్య యువజన సంఘం వాసవి భవన్లో చిల్డ్రన్స్ డేని పురస్కరించుకుని సందర్భంగా శనివారం చెస్, ఫైర్ లెస్ కుకింగ్, పాటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ నగర పరిధిలో సుమారు 25 స్కూల్స్ నుంచి 500 మంది వరకు విద్యార్థినీ విద్యార్థులు పార్టిసిపేట్ చేసినారు. ఈ సందర్భంగా స్థితప్రజ్ఞ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ వై వి వి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీ తత్వం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించుటకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థితప్రజ్ఞ ట్రస్టీ ప్రదీప మరియు ఇతర సభ్యులు కె.రామకృష్ణ షీలా, ఎం.గోవిందరావు,దుర్గ బాబు, భాస్కర్, సూర్యనారాయణ, రాము, గణేష్ ,హరిప్రియ పాల్గొన్నారు

## సెబీ వద్ద డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసిన పరమేసు బయోటెక్

విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త

పరమేసు బయోటెక్ లిమిటెడ్ తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డి ఆర్ హెచ్ పి) మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ)లో ఫైల్ చేసింది. పరమేసు బయోటెక్ భారతదేశంలో మొక్కజొన్న ఆధారిత ప్రత్యేక ఉత్పత్తుల యొక్క అతిపెద్ద తయారీదారులలో ఒకటి. విభిన్న ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోలో స్థానిక మొక్కజొన్న పిండి, సవరించిన మొక్కజొన్న పిండి, ద్రవ గ్లూకోజ్, మాల్టోడెక్స్ట్రిన్ పౌడర్ మరియు జెర్మ్, గ్లూటెన్, ఫైబర్, కార్న్ స్టీప్ లిక్కర్ మరియు సుసంపన్నమైన ఫైబర్ వంటి సహ–ఉత్పత్తులు ఉన్నాయి. సంస్థ రూ. 6,000 మిలియన్ల (రూ. 600 కోట్లు) వరకు ప్రారంభ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ద్వారా నిధులను సేకరించాలని యోచిస్తోంది.

## పెంచిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే తగ్గించాలి

గాజువాక, నవంబర్, 09, ప్రభాతవార్త





గృహ వినియోగదారులకు పెంచిన కరెంటు చార్జీలు తక్షణమే తగ్గించాలని విశాఖ పశ్చిమ నియోజకవర్గం సిపిఐ ప్రధాన కార్యదర్శి కె సత్యాంజనేయ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శనివారం మల్కాపురం ఏపీ ఇ పి డి సి ఎల్ ఉప కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో పెంచిన కరెంట్ చార్జీలు తగ్గించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యాంజనేయ మాట్లాడుతూ ఇప్పటికే నిత్యావసరాల సరుకుల ధరలు ఆకాశానికి చేరాయని,దీనికి తోడు కరెంటు ఛార్జిల పెంపు ప్రజలను మరింత ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచమని ఎన్డీఏ ప్రభుత్వం వాగ్దానాలు చేసి ఇప్పుడు అధికారంలోకి వచ్చి కరెంటు చార్జీలు పెంచడం దారుణం అని అన్నారు. దళితులకు మూడు యూనిట్లు కరెంటు ఫ్రీ అని చెప్పి దళితులకు ఎన్డీఏ ప్రభుత్వం అన్యాయం చేసిందని అన్నారు. పెంచిన కరెంటు చార్జీలు,పెట్రోల్ డీజిల్ నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించాలని లేని యెడల పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం సి పి ఐ సహాయ కార్యదర్శి గుడాల రాంబాబు,సిపిఐ నాయకులు టీ కామేశ్వరరావు,వై కనకేశ్వరరావు టీ చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నేవి ఉద్యోగ పరీక్షలో విశాఖ డిఫెన్స్ అకాడమీ బాలికలు ఎంపిక
## హర్షం వ్యక్తం చేసిన సంస్థ డైరెక్టర్ బండి శ్రీనివాస్

గాజువాక, నవంబర్, 09, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన నేవి (ఎస్. ఎస్.ఆర్) పరిక్షలలో విశాఖ డిఫెన్స్ అకాడమీ గాజువాక డిగ్రీ కాలేజి కి చెందిన ఇద్దరు విద్యార్ధినులు నావీ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విశాఖ డిఫెన్సె అకాడమీ గాజువాక డిగ్రీ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ రక్షణ రంగంలో బాలికలకు ఉద్యోగ అవకాశాలు కేంద్ర ప్రభుత్వం కల్పించిన మొదటి సంలో విశాఖ డిఫెన్స్ అకాడమీ ఆయా రంగాలకు విద్యార్థునులకు కోచింగ్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఒకప్రక్క డిగ్రీ చదువుతరానే ‘ ఎయిర్ ఫోర్స్, నావీ, ఆర్మీ, కొస్టుగార్డు వంటి డిఫెన్స్ రంగాలలో జరిగే పోటీ పరీక్షలకు బాలికలకు తర్ఫీదు ఇచ్చి వారు ఆయా పరిక్షలలో ఉత్తీర్ణులై య్యేటట్లు తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రారంభించిన మొదటి బ్యాచ్ 9 మంది బాలికలతో 02 బాలికలు నావీ కండక్స్ చేసిన వ్రాత, శారీరక, పరీక్షలలో విజయం సాదించారని తెలిపారు. మొదటి బ్యాచ్ లోనే ఇంటర్ విద్యార్థులు పి.స్నేహిత ,ఎం తార్నా లు ఉద్యోగాలకు ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందని సంస్థ డెరెక్టర్స్ బండి శ్రీనివాసరావు, డి. యస్. యస్ కృష్ణకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. సీతా లక్ష్మి, ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజుకు
## కార్మిక నాయకులు విల్లా శుభాకాంక్షలు

గాజువాక, నవంబర్, 09, ప్రభాతవార్త



బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ అడ్వైజరి కమిటీ చైర్మన్ గా నియమితులైన టి ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు కు విశాఖ స్టీల్ ప్లాంట్ టి ఎన్ టి యు సి యూనియన్ అధ్యక్షులు,రాష్ట్ర టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు విల్లా రామ మోహన్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. శనివారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో నామినేట్ పోస్టుల జాబితాలో ప్రకటించిన బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్స్ అడ్వైజరి కమిటీ చైర్మన్ టి ఎన్ టి యు సి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు నాకు చాలా మంచి మిత్రుడని, ఈ పదవికి జాతీయ తెదేపా అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎంపిక చేయడం హర్షించ దగ్గ విషయం అని అన్నారు. రానున్న కాలంలో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు విల్లా రామ మోహన్ కుమార్ తెలిపారు.

## అనధికరకంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్



గాజువాక, నవంబర్, 09, ప్రభాతవార్త

షీలా నగర్లో బెల్ట్ షాపు నిర్వహిస్తూ మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని గాజువాక పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 79 క్వార్టర్ మద్యం బాటిళ్లతో పాటు రూ.5,060నగదు ఒక బుల్లెట్ బైక్ స్వాధీనం చేసుకున్నారు. సమాచారం మేరకు దాడులు చేశామని,అనధికారకంగా మద్యం అమ్ముతున్న బుదిరెడ్డి అప్పారావును అదుపులోకి తీసుకున్నామని కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారి సమాచారం తెలియజేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని గాజువాక పోలీసులు తెలిపారు.

## యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా ఆధ్వర్యంలో
## విశాఖలో నారీ శక్తి బ్రాంచ్

### వర్చువల్ విధానంలో ప్రారంభించిన కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్

జగదాంబ, నవంబర్, 09, ప్రభాతవార్త



విశాఖ నగరం సీతమ్మ ధారలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నారీశక్తి బ్రాంచ్ ను శనివారం ప్రారంభించారు. దేశంలో విశాఖ తో పాటు బెంగళూరు, చెన్నై, జైపూర్, ముంబై నగరాల్లో కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ వర్చువల్ విధానంలో నారీశక్తి బ్రాంచిలను ప్రారంభించారు. సీతమ్మధార హెచ్.బి.కాలనీ రోడ్డులో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నారీశక్తి బ్రాంచి ప్రారంభ కార్యక్రమంలో బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యస్.రామ్ సుబ్రహ్మణ్యన్ , జోనల్ హెడ్ శాలిని మీనన్, రీజనల్ హెడ్ ఆర్.నరసింహ కుమార్ , బ్రాంచి మేనేజర్ యం.ముకుంద ప్రియ తదితరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యన్ మాట్లాడుతూ మహిళా సాధికారత కు తోడ్పాటును ఇవ్వటంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందన్నారు.నారీశక్తి ప్రత్యేక బ్రాంచి ఏర్పాటు ద్వారా మహిళలు, పారిశ్రామిక వేత్తలుగా,వ్యాపార వేత్తలు గా రాణించడానికి ఋణ సదుపాయం కల్పించడంతో పాటు నెట్వర్కింగ్, నైపుణ్యాభివృద్ధి కి కూడా సహకారం ఇవ్వడం జరుగుతుందన్నారు. జోనల్ హెడ్ శాలిని మీనన్ మాట్లాడుతూ నారీ శక్తి బ్రాంచి ద్వారా మహిళలు వ్యాపారవేత్త లు గా అభివృద్ధి చెందడానికి సేవలు, సలహాలు అందించడం జరుగుతుందన్నారు.ప్రత్యేక రుణ పథకాలతో పాటు కావలసిన వనరులు కూడా సమకూర్చడం జరుగుతుందన్నారు.మహిళా సాధికారత తో ఉద్యోగ అవకాశాలు కూడా మెరుగవుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఇండస్ట్రియల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, డెప్యూటీ రీజనల్ హెడ్ బి జీ అర్ నాయుడు, కే వి ఎల్ ఎస్ ఆర్ రమేష్,చీఫ్ మేనేజర్ జి.జి.కె.యస్.నాయుడు, వివిధ బ్రాంచి ల మేనేజర్లు, ఉదయ్ భాస్కర్ సుచిత స్మిత, సిహెచ్.రమేష్, జి.ఉమాపతి, బి.వినయ్, హరిబాబు, బ్యాంక్ అధికారులు, మహిళా ఖాతాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**అనకాపల్లి జిల్లా ఎస్పిని కలిసిన కర్రి సాయికృష్ణ**

వివరాలు 8లో..



**వైసీపీ సోషల్ మీడియాపై కక్ష సాధింపులు సరికాదు**

మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి

వివరాలు 8లో..



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు

26

# వార్త

ఆదివారం 10 నవంబర్ 2024



## వీఎంఆర్‌డిఏ చైర్మన్‌గా ప్రణవ్ గోపాల్





విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త

వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ గా ప్రణవ్ గోపాల్ నియమిస్తున్నట్లు శనివారం తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రణవ్ గోపాల్ విద్యార్థి దశ నుండే విద్యార్థి నాయకుడిగా మొదలై టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా తమ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్ర చేసే సమయంలో రాష్ట్రమంతా యువతను ఒక తాటిపై తీసుకువచ్చి లోకేష్ పాదయాత్ర జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సేవలను గుర్తిస్తూ తెలుగుదేశం పార్టీ నామినేటెడ్ పోస్టుల్లో ప్రణవ్ కు వీఎంఆర్డిఏ చైర్మన్ గా ప్రకటించింది. ఆయనకు ఈ పదవి ఇవ్వటంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. తమ సొంత మనిషికి ఈ పదవి వచ్చిందని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## బీచ్ పరిరక్షణకు వీఎంఆర్డీఏ సంసిద్ధం..!

- కోత నివారణకు రూ.200 కోట్లతో ప్రణాళిక
- ఆర్‌కే బీచ్ నుంచి భీమిలి వరకూ ప్రణాళిక
- కొన్ని చోట్ల రక్షణ గోడలు నిర్మాణం
- మడ అడవుల పెంపకం కూ ఆలోచన
- ప్రకృతి విపత్తుల నివారణ నేపథ్యంలో కసరత్తు
- నిధుల మంజూరు కోసం కేంద్రానికి ప్రతిపాదనలు



విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త

బీచ్ పరిరక్షణ వీఎంఆర్డీఏ సంసిద్ధం అవుతోంది .. సముద్రం ఒడ్డుకు వచ్చేస్తుంది., తీరం కోతకు గురవుతుంది... రక్షణ గోడలు కట్టాలి... మడ అడవులు పెంచాలి.. వంటి ఆందోళనలకు చెక్ చెప్పే పరిస్థితి దగ్గరలోనే ఉంది. కేంద్రం ఇచ్చే నిధులతో ఇక ఈ పరిస్థితి లేకుండా చేసే ప్రణాళిక లకు వీఎంఆర్డీఏ రెడీ గా ఉన్నట్టు తెలుస్తుంది. . రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వీలైనంత వరకు కేంద్ర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని చూస్తుంది. వీఎంఆర్‌డీఏ కమిషనర్ విశ్వనాథన్ నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీలో ప్రకృతి విపత్తుల నివారణకు నిధులు ఉన్నాయని, అవి తీర ప్రాంత కోత నివారణకు ఇచ్చే

- తరువాయి 8లో..

# కూటమిలో నామినేటెడ్ పదవుల సంబరాలు

విశాఖ ఉమ్మడి జిల్లాకు 8 కీలక పదవులు హామీ నెరవేర్చుకున్న ముఖ్యమంత్రి

వివరాలు 6లో..



గండి బాబ్జి



ప్రగడ నాగేశ్వరరావు

పీవీజీ కుమార్ మాడుగుల

దొన్ను దొర అల్లూరి జిల్లా, అరకు

శ్రావణ్ కుమార్, పాడేరు, అల్లూరి జిల్లా

మళ్ల సురేంద్ర, అనకాపల్లి

సీతంరాజు సుధాకర్, విశాఖ జిల్లా

## వైఎస్సార్సీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ ఇంటూరి రవి కిరణ్‌ను విచారించిన దువ్వాడ పోలీసులు



వార్త 8లో..

## ప్రభుత్వం వైసిపి కార్యకర్తలపై కక్ష సాధింపులు..





**మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్**

విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త

పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించయని చెప్పిన రోజు నుంచి ఈ క్రమంలో సోషల్ మీడియా కార్యకర్తలపై అరెస్టులు మొదలయ్యాయని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

8 లో..



## ఆంధ్ర ప్రదేశ్ గవర డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా మళ్ల సురేంద్ర

అనకాపల్లి నియోజకవర్గంలో కార్యకర్త నుండి అంచలంచెలుగా ఎదిగిన మళ్ల సురేంద్ర.

8 లో




## శ్రీ ప్రకాష్‌లో ఘనంగా ముగిసిన రిమ్ జిమ్ వేడుకలు

విజయాలు ఉన్నత స్థితి కి చేరడానికి ప్రేరణ ఇస్తాయి విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన అతిథులు

వివరాలు 8 లో

# విశాఖ నడిబొడ్డిన గంజాయి సాగు..



- కేజీహెచ్ లేడీ హాస్టల్ దగ్గర కొండపై పండిస్తున్న స్మగ్లర్లు
- ఏడాదిన్నర నుంచి సాగుతున్న మాఫియా వ్యవహారం
- గుట్టుచప్పుడుగా సాగిస్తున్న నిందితులు
- రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపుతున్న ఘటన
- ముగ్గురు అరెస్ట్.. పరారీలో ఇద్దరు

8 లో..



## ఇన్నోవేటివ్ నైపుణ్యాలతోనే ఉద్యోగావకాశాలు

తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో పారిశ్రామిక సంస్థల హెచ్.ఆర్ ల సదస్సు లో హెచ్.ఆర్ లు అభిప్రాయం


వివరాలు 8లో..



**ప్రజా సమస్యలపై వినతుల వెల్లువ**

8 లో

## గిరిజన సహకార సంస్థ చైర్మన్‌గా ,మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ నియామకం



8 లో..

## సౌండ్ చేస్తే కఠిన చర్యలే..

కుర్రకారుకి విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ స్ట్రాంగ్ వార్నింగ్

181 మాడిఫైడ్ సైలెన్సర్లను రోడ్డు రోలర్ తో ధ్వంసం చేసిన పోలీసులు



8 లో..

# శ్రీ ప్రకాష్‌లో ఘనంగా ముగిసిన రిమ్ జిమ్ వేడుకలు

**విజయాలు ఉన్నత స్థితి కి చేరడానికి ప్రేరణ ఇస్తాయి - విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన అతిథులు**



విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త

శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల నందు గత 5 రోజులుగా నిర్వహిస్తున్న రిమ్ జిమ్ – 2024 ముగింపు కార్యక్రమం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల తుని, పాయకరావుపేట, అన్నవరం విద్యార్థులు సుమారు 4500 మందికి సాహిత్యం, సంగీతం, ఆటలు %ం% క్రీడలు, లలిత కళలు, థియేటర్ ఆర్ట్స్, సైన్స్ వంటి అనేక అంశాల మీద జూనియర్, సబ్ జూనియర్, సీనియర్, సూపర్ సీనియర్ విభాగాలలో 29 రకాల పోటీలు నిర్వహించి అతిథులు గా విచ్చేసిన హెటిరో డ్రగ్స్ డైరెక్టర్, లైఫిన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ – ఎమ్.వి.రామకృష్ణ, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, డెక్కన్ ఫైన్ కెమికల్స్ – ఆర్.బంగారు బాబు, 6 వ ఆంధ్రా నావెల్ ఎన్.సి.సి కమాండింగ్ ఆఫీసర్, కాకినాడ లెఫ్టినెంట్ సి.డి.ఆర్. అక్షయ్ అరుణ్ వివిధ పోటీల నందు గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ దినోత్సవం నాడు ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాల అతిథులకు ఏర్పాటు చేసిన చర్చావేదిక - విద్యలో కృత్రిమ మేధస్సు పాత్ర అనే అంశంపై బాల అతిథులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఎమ్.వి.రామకృష్ణ విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు ఈ సమయంలో తమ భవిష్యత్ ఆకాంక్ష నిర్ణయించుకొన్నట్లయితే భవిష్యత్ ఆగమ్యగోచరం అవుతుందని తల్లిదండ్రులు విద్యార్థులకు వారికి ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకొనే వెసులుబాటు కల్పించాలని ఆయన తెలిపారు. విద్యార్థులు అనవసర విషయాల్లో జోక్యం మాని భవిష్యత్ ఆకాంక్ష కోసం అనునిత్యం శ్రమపడాలని అప్పుడే లక్ష్యాన్ని ఛేదించగలరని ఆయన తెలిపారు. మరొక అతిథి ఆర్.బంగారు బాబు మాట్లాడుతూ చదువుతోపాటుగా మనం నేర్చుకోవాల్సిన విషయాలు అనేకం ఉన్నాయని, సమాజం మరియు పర్యావరణం ఈ రెండు నేర్పే మంచి విషయాలు జీవితంలో మనల్ని ఎంతో ఎత్తుకు తీసుకువెళ్తాయని తెలిపారు.చదువు, ఆటలు పాటుగా మన వంతుగా పర్యావరణానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్ లో మంచి సమాజాన్ని నిర్మించే ఉపాధ్యాయులుగా మారాలని ఆయన సూచించారు. మరొక అతిథి లెఫ్టినెంట్ సి.డి.ఆర్. అక్షయ్ అరుణ్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ పరిపూర్ణమైన ఆరోగ్యం ఆటల ద్వారానే సాధ్యమవుతుందని విద్యార్థులు తమ దైనందిన జీవితంలో ఆటలు కూడా ఒక భాగం చేసుకోవాలని, విద్యార్థులు ఉపాధ్యాయుల నుండి పొందే ప్రేరణ వెల కట్టలేనిదని, ఇంతమంది విద్యార్థులకు ఇన్ని రకాల పోటీలు నిర్వహించడం సాధారణమైన విషయం కాదని, ఇందులో భాగస్వామ్యులైన ప్రతి ఉపాధ్యాయుడు మరియు మేనేజ్ మెంట్ అభినందనీయులని తెలిపారు. విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థిలోనూ ప్రతిభ దాగి ఉంటుందని దానిని వెలికితీసి వారిని ఉన్నత స్థానానికి తీసుకువెళ్లడానికి వారికి కావలసిన మనోధైర్యం కలిగించడానికే వివిధ పోటీలలో వర్తింప విజయాలు ప్రేరణ ఇస్తాయని, ఈ ప్రేరణ ద్వారానే తమ విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలనందు ప్రతిభ చూపి విజేతలుగా నిలుస్తున్నారని తెలిపారు. అనంతరం అతిథులకు జ్ఞాపికలు బహూకరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమం లో సీనియర్ ప్రిన్సిపల్ ఎం.వి.వి.ఎస్.మూర్తి, రిమ్ జిమ్ కన్వీనర్ ప్రసూన మౌళి, అకడమిక్ ఇంచార్జి లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ గవర డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా మళ్ల సురేంద్ర.

**అనకాపల్లి నియోజకవర్గంలో కార్యకర్త నుండి అంచలంచెలుగా ఎదిగిన మళ్ల సురేంద్ర.**

విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీకి 28 సంవత్సరాలనుండి తెలుగు యువత నాయకుడిగా రాజకీయం ప్రారంభించి, తెలుగుదేశం పార్టీలో అనేక పదవులు నిర్వహించి, ముఖ్యంగా 2013లో పార్టీ కష్టకాలంలో చంద్రబాబు నాయుడు గారు నియమించిన కోర్ కమిటీ సభ్యుడిగా పార్టీని నడిపిస్తు, 2014 పీలా గోవింద్ గారు ఎమ్మెల్యే ఉన్న సమయంలో నూకాంబిక అమ్మవారి దేవస్థానం చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించి, పార్టీ అధికారం లేనప్పుడు 2021 అనకాపల్లి 81 వ డివిజన్ కార్పొరేటర్ గా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమి చెందినప్పటికీ, ఎక్కడ రాజీ పడకుండా క్రమశిక్షణ గా, వార్డు ఇన్చార్జిగా, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర గవర కమిటీ చైర్మన్ గా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు అనకాపల్లి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేస్తూ, కూటమి ప్రభుత్వం ముందు చంద్రబాబు నాయుడు గారు నిర్వహించిన రా కదిలి రా కార్యక్రమాలకు ఉత్తరాంధ్ర లో జరిగే కార్యక్రమాలకు జన సమీకరణలో భాగంగా,వరిశీలకులుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ, గణవతినగరం నియోజకవర్గం కు సమన్వయకర్తగా ఎన్నికల ముందు బాధ్యతలు నిర్వహించి, కూటమి ఎన్నికల ముందు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ గారికి, ఎంపీ సీఎం రమేష్ గారికి, తమ పూర్తి మద్దతు తెలిపిన మళ్ల సురేంద్రకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు అనకాపల్లి నియోజకవర్గంలో కూటమి పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ ఇంటూరి రవి కిరణ్ ను విచారించిన దువ్వాడ పోలీసులు

విశాఖ క్రైం, నవంబర్, 09, ప్రభాతవార్త

వైఎస్సార్సీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ ఇంటూరి రవి కిరణ్ ను శనివారం దువ్వాడ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించారు..అనంతరం 41(ఏ) నోటీసు ఇచ్చి పంపించినట్లు దువ్వాడ సిఐ ప్రభాకర్రావు తెలిపారు.. అయితే.. ఏయిటువంటి నోటీసులు ఇవ్వకుండానే స్టేషన్ కి రికార్డు పేరుతో ఇంటూరి రవి కిరణ్ ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది...తాను ఏ సోషల్ మీడియా ఎదుట బాధపడుతూ తన భర్తను పోలీస్ స్టేషన్ కు ఎందుకు తీసుకొచ్చారో తెలియడంలేదని వాపోయారు.. ప్రతిసారి విచారణ పేరుతో స్టేషన్ కు పిలిపించుకుని ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు.

## వైసీపీ సోషల్ మీడియా పై
# కక్ష సాధింపులు సరికాదు
## మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి

అనకాపల్లి, నవంబర్, 09, ప్రభాతవార్త

వైసిపి సోషల్ మీడియా పై కక్ష సాధింపులు సరికాదని మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా వైసిపి అధ్యక్షులు బూడి ముత్యాల నాయుడు అన్నారు. శనివారం ఆయన వైసిపి నాయకులతో కలిసి జిల్లా ఎస్పీ కార్యాలయానికి వెళ్లి అదనపు ఎస్పీ దేవ ప్రసాద్ కు టీడీపీ సోషల్ మీడియా పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టులను ఖండిస్తున్నామన్నారు. మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డిని, ఆయన కుటుంబాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ (టిడిపి)కి అనుబంధంగా ఉన్న సోషల్ మీడియా నిరంతరంగా దుర్భాషలాడుతూ, పరువు నష్టం కలిగించే కంటెంట్‌ను ప్రచారం చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం కక్షపూరితంగానే వైసిపి కార్యకర్తలు, నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టులు చేస్తున్నారని చట్టం అందరికీ సమానమేనని, వైసిపి నాయకులపై అసభ్యకర పోస్టులు పెట్టిన టిడిపి సోషల్ మీడియా కార్యకర్తలపై కూడా కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి మాజీ శాసనసభ్యులు అదీప్ రాజు, రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, అనకాపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, అనకాపల్లి మండలం ఎంపీపీ గొర్లి సూరిబాబు, కశింకోట మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్, మాజీ రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, అనకాపల్లి మండల పార్టీ అధ్యక్షులు పెద్దిశెట్టి గోవిందు, కశింకోట మండలం ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు, కశింకోట మండలం వైస్ ఎంపీపీ పెంటకోట శ్రీనివాస్, 80వ వార్డు ఇంచార్జ్ కెఎం నాయుడు, ఎంపీటీసీ కన్నారావు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీచ్ పరిరక్షణ విఎంఆర్డిఏ సంసిద్ధం..!



అవకాశం ఉందని గుర్తించి ప్రణాళిక రూపొందించారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పురపాలక శాఖా మంత్రి నారాయణ విశాఖపట్నం వచ్చినప్పుడు నివేదించారు. అందులో కోత నివారణకు చేపట్టబోయే చర్యల గురించి వివరించి ఆమోదం తీసుకున్నారు. దీనికి రూ.200 కోట్ల వ్యయం కాగలదని అంచనా వేశారు. ఇందులో కేంద్రం 90 శాతం నిధులు ఇస్తే మిగిలిన 10 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది.ఈ నేపథ్యంలో తీరం కోతను సాధారణ, అసాధారణ నిర్మాణాలతో నివారిస్తారు.తీర ప్రాంత పర్యావరణాన్ని పునరుద్ధరిస్తారు. ప్రకృతిపరంగానే తీరం వృద్ధి చేస్తారు.తీర ప్రాంతాల్లో నివసించే వారికి రిస్క్ మేనేజ్‌మెంట్‌లో శిక్షణ ఇచ్చి, అండగా ఉంటారు.ఎక్కడైనా తీరం కోతకు గురైతే వెంటనే స్పందించి తగిన నిర్మాణాలు చేపడతారు.ఎన్డీఎంఏకి ప్రతిపాదనలు పంపించారు.నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ నిధులు మంజూరుచేస్తుంది. అయితే ఈ ప్రతిపాదనలు స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎస్డీఎంఏ) నుంచి వెళ్లాలి. అందుకని అమరావతిలో ఎస్డీఎంఏకి మొత్తం నివేదిక పంపించారు. త్వరలోనే దీనికి నిధులు వచ్చే అవకాశం కూడ ఉందని భావిస్తున్నారు. అన్నీ సక్రమంగా అంచనాల సిద్ధికి నిధులు అందుబాటులోకి వస్తే, భీమిలి బీచ్‌రోడ్డు, తోట వీధి, ఆర్కే బీచ్‌లోని సబ్‌మెరైన్ ఏరియాలో రూ.25 కోట్లతో రిటెన్షన్ గోడలు కడతారు.గోకుల్ పార్కు వద్ద కోటి రూపాయలతో గ్రోయిన్ నిర్మిస్తారు.రుషికొండలో రూ.10 కోట్లతో బీచ్ నరిష్‌మెంట్ ద్వారా ఇసుకను డంప్ చేస్తారు.చేపలుప్పాడలో ఇసుక దిబ్బలు కరిగిపోకుండా రూ.4 కోట్లతో చర్యలు చేపడతారు.భీమిలిలో మత్స్యకారులు బోట్లు నిలుపుకొనే ప్రాంతం, మంగమారిపేట, పెదజాలరిపేట, జాలారి ఎండాడ, వాసవానిపాలెం నుంచి శివగణేశ్ నగర్ వరకు తీరం వెంబడి రూ.60 కోట్లతో సముద్రపు (సీ) గోడలు నిర్మిస్తారు. ఎక్కడైనా కొత్తగా తీరం కోతకు గురైతే అక్కడ గ్రోయిన్ ఫీల్డ్స్ అభివృద్ధి చేస్తారు. దీనికోసం రూ.60 కోట్లు రిజర్వ్‌లో ఉంచుతారు.సాగర్‌నగర్, తిమ్మాపురం ప్రాంతాల్లోను, చేపలుప్పాడ నుంచి భీమిలి వరకూ వీలైన ప్రాంతాల్లో మడ అడవులను పెంచుతారు. మత్స్యకారులకు తీర రక్షణపై అవగాహన కల్పించి, శిక్షణ ఇస్తారు. వీటి కోసం రూ.40 కోట్లు ఖర్చు అవుతుందని కూడా అంచనాలు సిద్ధంగా ఉన్నాయి. వేశారు. సముద్ర తీరం కోతకు గురికాకుండా ఉండేందుకు విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్డీఏ) ప్రణాళిక సిద్ధం చేసి ఇలా ముందుకు వెళుతోంది. సముద్రంలో సంభవించే మార్పుల వల్ల ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు పలు ప్రాంతాల్లో తీరం ఇక కోతకు గురవ్వదని భావిస్తున్నారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతినడమే కాకుండా విలువైన నిర్మాణాలకు నష్టం వాటిల్లకుండా చూస్తారు. ముఖ్యంగా ఆర్కే బీచ్‌లో గోకుల్ పార్కు, కురుసుర సబ్‌మెరైన్, రుషికొండ, మంగమారిపేట, భీమిలి తోటవారి వీధి వంటి ప్రాంతాల్లో తీరం బాగా కోతకు గురవుతోంది. వీటిని తాత్కాలికంగా పటిష్ఠం చేస్తున్నా ప్రయోజనం ఉండడం లేదనే ఇబ్బందులు ఇక ఉండవు. నేషనల్ సెంటర్ ఫర్ కోస్టల్ రీసెర్చ్ సంస్థతో కలిసి పనిచేయాలని నిర్ణయించిన వీఎంఆర్డీఏ కేంద్రం సహాయంతో ఈ విపత్తుల నుండి ఈ ప్రధాన సమస్యలను అధిగమించే వీలుందని భావిస్తున్నారు.

# విశాఖ నడిబొడ్డున గంజాయి సాగు

విశాఖ క్రైం, నవంబర్, 09, ప్రభాతవార్త

విశాఖ నగరం నడి బొడ్డున గంజాయి పంట కలకలం రేపింది.. కొంతమంది యువకులు కేజీహెచ్ లేడీస్ హాస్టల్ వెనుక ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి పండిస్తున్నారు .. గత రెండేళ్లుగా గంజాయి పండిస్తు మత్తుకు బానిసలుగా మారారు.. ఏజెన్సీ నుండి తీసుకొచ్చి ఇక్కడ పండిస్తున్నట్లు వన్ టౌన్ సీఐ జీడీ బాబు శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ..గంజాయి సేవించి మిగిలిన వాటిని నగరంలో స్టూడెంట్స్ కి గంజాయి గ్యాంగ్ విక్రయిస్తున్నారు .. విశాఖపట్నం వన్ టౌన్ పోలీసులు పక్కా సమాచారంతో ఈ వ్యవహారాన్ని గుట్టురట్టు చేశారు.. పంటను పండిస్తున్న ఐదు మంది ముఠా సభ్యులలో ఒకరు మైనర్ ఉండగా మిగతా నలుగురు 20 ఏళ్ల లోపు వాళ్లే ఉండడంతో షాక్ తిన్నారు.. పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు ఉండగా మరో ఇద్దరు పరారీలో ఉన్నారు.. గంజాయి ఎవరెవరికి విక్రయిస్తున్నారు అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నమన్నారు. ..

**సంచలనం రేపుతున్న ఘటన :**

ఏజెన్సీ ప్రాంతాల్లో నుండి వచ్చే గంజాయి నేడు విశాఖ నడబొడ్డున ఈ గంజాయి దొరకడంతో గంజాయి బ్యాచ్ రెచ్చిపోతోంది.



ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడికి తీసుకు వచ్చే స్థాయి నుంచి ఇక్కడే సాగు చేసి విక్రయించడం కొనసాగుతుంది.కేజీహెచ్ కొండపై గంజాయి పంట పండిస్తున్న స్మగ్లర్లు తమను ఎవరూ ఏమీ చేయలేరని, పోలీసులు కూడా పట్టించుకోరనే ఉద్దేశ్యంతో బహిరంగ ప్రదేశంలో కెజిహెచ్ కొండ పై నేవీకి సంబంధించిన స్థలంలో ఈ గంజాయి సాగును చేయడం విశేషం. ఏడాదిన్నర నుండి కేజీహెచ్ కొండ పై గంజాయి సాగు చేస్తున్న స్మగ్లర్ల వ్యవహారాన్ని పోలీసులు కూడా గుర్తించకుండా ఉండటం మరో విశేషం. ఒక్కసారిగా వెలుగు చూసిన ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా మరో సంచలనంగా మారింది.

**పోలీసుల వైఫల్యమా ..!**

వన్ టౌన్ పోలీసుల నిఘా అట్రా ఫ్లాప్ తో నగర్ నడిబొడ్డున గంజాయి సాగు చేయడం తో ప్రజల్లో భయానిక వాతావరణం నెలకొంది. స్థానికులందరికి తెలిసిన పోలీసులకు మాత్రం ఈ వ్యవహారం తెలియకపోవడం విచిత్రం ప్రతీ విషయానికి అతిగా స్పందించే పోలీసులు ఈ వ్యవహారం పై ఎందుకు అలసత్వం ప్రదర్శించారో తెలీడం లేదు.సిపికి తెలిసిన తర్వాతే వన్ టౌన్ పోలీసులు అప్రమత్తమై కేసు నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది.పోలీసుల తీరుపై కూడా సీపి మండిపడినట్లు సమాచారం. గంజాయి బ్యాచ్లకు పోలీసులు సహకారం వుంటుందనే సందేహాలు కూడా వ్యక్తమవ్వడం విశేషం.

# ప్రభుత్వం వైసిపి కార్యకర్తలపై కక్ష సాధింపులు..

అన్నారు. శనివారం ఈ మేరకు పోలీస్ కమిషనర్ కు వినతి పత్రాన్ని అందించేందుకు ఆ పార్టీ నాయకులతో కలిసి పోలీస్ కమిషనరేట్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై నుంచి ప్రజల దృష్టిని మరల చేయడం కోసం అరెస్టు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. విశాఖ జిల్లాలో ముగ్గురు సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్టు చేశారని తెలిపారు. ప్రభుత్వ పెద్దలను సంతృప్తి పరచడం కోసం పదేపదే స్టేషన్లు చుట్టూ తిప్పుతున్నారనీ ఆయన తెలిపారు. అత్యాచారాలు హత్యలు చేసిన వారిపై మీ ప్రతాపం చూపించండి అని ఆయన వ్యాఖ్యానించారు. పెట్రోల్ పోసి తగలబెట్టిన వారిపై కేసులు నమోదు చేయండి అని టిడిపి నేతల పైచాచిక ఆనందంతో గీతాంజలి అనే మహిళ మరణించిందని ఆయన చెప్పారు. మహిళలకు అండగా ఉంటామని పవన్ కళ్యాణ్ చెప్పారని గుర్తు చేశారు. మీ చేతకాని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెడతారా అని ప్రశ్నించారు. సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు పెడుతున్న పోలీసులు టిడిపి కార్యకర్తలపై ఎందుకు కేసులు పెట్టడం లేదు అని ఆయన ప్రశ్నించారు. ఇచ్చిన ఫిర్యాదు పై కనీసం స్టాంపు వేయలేదు, పెట్టిన సంతకాన్ని కూడా కొట్టివేశారనీ ఆయన చూపించారు. టిడిపి కార్యకర్తల్లా పోలీసులు కూడా మారిపోయారనీ కూటమి నేతల మోచేతి నీళ్లు తాగుతున్నారా అని ఆయన దుయ్యబట్టారు. కుటుంబ సభ్యులకు తెలియకుండా సోషల్ మీడియా కార్యకర్తలను పోలీస్ స్టేషన్ లకు తీసుకు వెళ్లడమేమిటి అని ప్రశ్నించారు. ఇప్పటికే అక్రమ అరెస్టలపై హైకోర్టును ఆశ్రయించామనీ అక్రమ అరెస్టులపై హైకోర్టు తీవ్రంగా స్పందించిందనీ తాము న్యాయంగా ముందుకెళ్తామన్న అన్నారు. కూటమి నేతల అవినీతి అక్రమాలను బయటికి తీస్తామని అరెస్టులు చేసినంత మాత్రాన వైఎస్ఆర్సిపి భయపడదని అని చెప్పారు. తప్పుడు కేసులు పెట్టినంతమాత్రాన ప్రశ్నించడం మానేయము అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్, పేడాడ రమణకుమారి, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్, తదితరులు పాల్గొన్నారు

# ఇన్నోవేటివ్ నైపుణ్యాలతోనే ఉద్యోగావకాశాలు

**తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో పారిశ్రామిక సంస్థల హెచ్.ఆర్ ల సదస్సు లో హెచ్.ఆర్ లు అభిప్రాయం**

విశాఖపట్నం, నవంబర్, 09, ప్రభాతవార్త

తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కాలేజీలో వైజాగ్ రీజియన్‌కు చెందిన వివిధ పారిశ్రామిక సంస్థల హెచ్.ఆర్ ల సదస్సు ప్రారంభమైంది. మొత్తం 07 కంపెనీలు ( ప్రో – విజిల్, %ఔచీూ%, మౌరి టెక్. ఫెనోమ్యూపిల్ , కాగ్నిటాన్ మరియ ఇతర కంపెనీ లు ) ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రివర్యులు గౌరవనీయులైన శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు సంస్థల ప్రతినిధులతో జ్యోతి ప్రజ్వలన చేసిన తరువాత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అనేక రంగాలలో ఉద్యోగ అవకాశములు విస్తృత స్థాయిలో అందుబాటులో ఉన్నాయి, ప్రస్తుత పరిస్థితులకనుగుణంగా వాటిని యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ప్రతి విద్యార్థికి ఉద్యోగ సాధన కోసము శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూన్నామన్నారు. ఇటువంటి మరెన్నో పారిశ్రామిక సదస్సులు నిర్వహించి విద్యార్థులకు ఉద్యోగ అవకాశములు కల్పనే లక్ష్యం అని హితవు పలికారు. ఈ కార్యక్రమములో ఫెనోమ్యూపిల్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్, శ్రీనివాస పిండి, విశాఖపట్నం ప్రతి ఒక్క విద్యార్థికి ఉద్యోగం పొందాలని కోరుకుంటుందని, వాటిని పొందెందుకు ప్రతి ఒక్కరు మారుతున్న పరిస్థితులను బట్టి నూతన సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని చెప్పారు. ప్రతి విద్యార్థి టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ పై దృష్టి పెట్టాలని అలాగే ప్రస్తుత ప్రపంచం ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ వైపు ఎక్కువ ఉద్యోగ అవకాశములు కలిగి ఉన్నాయని వాటిని అందిపుచ్చుకోవాలని అభిప్రాయం వ్యక్తము చేసారు. ప్రస్తుతం మార్కెట్ లో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఇన్నోవేషన్స్ ఎక్కువుగా ఉంది. అలాగే డేటా సైన్స్, బేసిక్ జావా, అడ్వాన్సుడ్ జావా, కోర్ జావా మరియు అనలిటికల్ స్కిల్స్ పై దృష్టి పెట్టాలని హితువు పలికారు. చౌరాసియా రామ్ నారాయణ, ఏ.వి.పి టాలెంట్ అక్విజిషన్, %ఔచీూ% మాట్లాడుతూ బేసిక్ స్కిల్స్, టైమ్ మానెజ్మెంట్, సాఫ్ట్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్ పై దృష్టి పెట్టాలని యువతి, యువకులును ఉద్దేశించి ఉపదేశించారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశములు కల్పించాలనే లక్ష్యముతో, ఉద్యగ నియామకానికి ఎలా సన్నద్ధం కావాలో విద్యార్థులకు తెలియపరిచారు. శుభశ్రీ మహాపాత్ర, హెచ్.ఆర్ జెనెరలిస్ట్, కాగ్నిటాన్, విశాఖపట్నం మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి టెక్నికల్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, క్రిటికల్ థింకింగ్, పాజిటివ్ మైండ్ సెట్ కలిగి ఉండాలని, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, ఫార్మసీ రంగములో ఉద్యోగ అవకాశములు ఎక్కువగా అందుబాటులో ఉన్నాయని విద్యార్థులకు దిశానిర్దేశము చేశారు. కిషోర్ దాసరి, వైస్ ప్రెసిడెంట్ ( వైజాగ్ రీజియన్) ది ఐటిఏఏపి లొకేషన్ హెడ్ మాట్లాడుతూ విద్యార్థులకు వర్క్ డెడికేషన్, మంచి ఆటిట్యూడ్ కలిగి ఉండాలని, టైమ్ యుటిలైజషన్ ముఖ్యమని చెప్పారు. సి.సి. టివి కెమెరాస్ యొక్క సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ప్రొగ్రాముపై ఉద్యోగ అవకాశములు ఎక్కువగా అందుబాటులో ఉన్నాయని, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పై దృష్టి పెట్టి ఉద్యోగ అవకాశములు పొందగలరని విద్యార్థులకు ఈ సదస్సులో వివరించారు. హెచ్.ఆర్. లీడ్ మౌరి టెక్, పుణ్యాల్మంతుల్ నరేష్ గారు విద్యార్థులను ఉద్దేశించి హెచ్.టీ.ఎమ్.ఎల్, జావా, డాట్ నెట్ పై నైపుణ్యము పెంచుకోవాలని, పాజిటివ్ థింకింగ్ ప్రతి విద్యార్థి కలిగిఉండాలని సూచించారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ గారు, డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్ గారు, అవంతి, నర్సీపట్నం ప్రిన్సిపాల్ సి.పి.వి.జె. మోహన్ రావు గారు, ప్లేసెమెంట్ అధికారులు శ్రీనివాసరావు గారు, రూప్ సుందర్ గారు, అవంతి రీసెర్చ్ ప్రిన్సిపాల్ గోవింద రావు గారు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ రాజు గారు, అవంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ గారు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, భోదనబోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన సహకార సంస్థ చైర్మన్‌గా
# మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ నియామకం

పాడేరు, నవంబర్, 09, ప్రభాతవార్త

**కూటమి ప్రభుత్వం రెండవ విడత విడుదల చేసిన ప్రభుత్వ నామినేటెడ్ పదవు ల్లో అల్లూరి జిల్లా అరకు అసెంబ్లీ నియోజక వర్గానికి పెద్ద పీట వేసింది.ఈ దఫా కార్పొరేషన్ చైర్మన్ పదవులు కేటాయింపులో తెలుగు దేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు,మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ను గిరిజన సహకార సంస్థ చైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అలాగే అరకు అసెంబ్లీ టిడిపి ఇంచార్జి దొన్ను దొరను ఎపిఎస్ ఆర్టీసి రీజనల్ బోర్డు చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.శనివారం కూటమి ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో టిడిపి,జనసేన,బిజెపి నాయకులను నియమిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం మొత్తం 59 మందితో వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవులను ప్రకటించింది. గిరిజన సహకార సంస్థ (జిసిసి) చైర్మన్ గా నియమితులైన కిడారి శ్రావణ్ కుమార్ రాజకీయ నేపథ్యం:-**

శ్రావణ్ కుమార్ తండ్రి కి సర్వేశ్వరరావు అరకు ఎమ్మెల్యేగా విధులు నిర్వహిస్తూ అప్పటి టిడిపి ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ గా భాద్యతలు నిర్వహిస్తూ ఉన్న సమయంలో మావోయిస్టుల సర్వేశ్వరరావు హతమార్చారు.దీంతో ఆసమయంలో వారణాశిలో ఐఐటి విద్యాభ్యాసం చేస్తున్న కిడారి శ్రావణ్ కుమార్ తండ్రి మరణం తో పాడేరు వచ్చారు.మావోయిస్టుల చేతిలో మృతి చెందిన అరకు దివంగత ఎమ్మెల్యే సర్వేశ్వరరావు ఇద్దరు కుమారులు కాగా అందులో ఒక కుమారుడికి అప్పటి ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రూప్ – 1 అధికారిగా ప్రభుత్వ ఉద్యోగం కల్పించారు. ఐ ఐ టి విద్యార్థత ఉన్న కిడారి శ్రావణ్ కుమార్ ను ఏ రాజకీయ అనుభవం లేకపోయినా రాష్ట్ర గిరిజన సంక్షేమ,వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల మంత్రిగా చంద్రబాబు శ్రావణ్ కుమార్ ను నియమించి దివంగత అరకు ఎమ్మెల్యే సర్వేశ్వరరావు న్యాయం చేసారు.అనంతరం సాదారణ అసెంబ్లీ ఎన్నికలు రావడం అరకు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కిడారి శ్రావణ్ కుమార్ ను ఎన్నికల బరిలో దించినా అరకు టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి శ్రావణ్ కుమార్ ఓడిపోయారు.అప్పటి నుంచి శ్రావణ్ కుమార్ అరకు అసెంబ్లీ నియోజక వర్గంలో టిడిపి బలోపేతానికి శ్రమిస్తూ అన్ని మండలాల్లో పర్యటిస్తూ గ్రామాల్లో పార్టీని పటిష్ట చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అరకు నియోజక వర్గంలో జెడ్పీటీసీలు,ఎంపీటీసీలు,ఎంపి పీ లు స్థానాలు సైతం దక్కించుకుని తన సత్తా చాటుతూ వచ్చారు.అంతే కాకుండా అరకు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి నాలుగున్నర ఏళ్లుగా భాద్యతలు నిర్వహిస్తూ పార్టీని అరకు నియోజక వర్గంలో పటిష్ఠం చేస్తూ వచ్చారు. అయితే 2024 సాదారణ ఎన్నికల్లో అరకు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీకి సిద్ధంగా ఉన్న శ్రావణ్ కుమార్ కాకుండా దోన్ను దొరకు రాజకీయ సమీకరణలో అరకు టిడిపి అసెంబ్లీ టిక్కెట్ చంద్రబాబు స్వయంగా ప్రకటిస్తూ శ్రావణ్ కుమార్ న్యాయం చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.అనంతరం ఎన్నికల్లో టిడిపి,జనసేన,బిజెపి పొత్తుల్లి భాగంగా మారిన రాజకీయ పరిణామాలు తో అరకు అసెంబ్లీ టిక్కెట్ బిజెపి కేటాయించవలసి వచ్చింది.దీంతో టిడిపి కోసం శ్రమిస్తూ పార్టీ పటిష్ఠతకు పాటుపడుతున్న మాజీ మాత్రి శ్రావణ్ కు అరకు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడుగా నియమిస్తూ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్పొరేషన్ చైర్మన్ పదవి లేదా ఎమ్మెల్సీ ఇచ్చి న్యాయం చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.సిఎం ఇచ్చిన హామీలో భాగంగా రెండవ విడత కార్పొరేషన్ చైర్మన్ పదవులు కేటాయింపులు చేస్తూ శనివారం కూటమి ప్రభుత్వం నామినేటెడ్ చైర్మన్ పదవులు ప్రకటించడంతో జీసిసి చైర్మన్ గా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసారు.శ్రావణ్ కుమార్ కు చైర్మన్ పదవీ ప్రభుత్వం కేటాయించడం తో టిడిపి శ్రేనులు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు, మందుగుండు కాల్చుతూ పాడేరులో సంబరాలు చేసారు.

# ప్రజా సమస్యలపై వినతుల వెల్లువ

**అనకాపల్లి క్యాంపు కార్యాలయంలో జిల్లా ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన పార్లమెంటు సభ్యులు సీ.ఎం రమేష్ గారు.**

అనకాపల్లి, నవంబర్, 09, ప్రభాతవార్త

అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీ.ఎం రమేష్ గారు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.గత ప్రభుత్వంలో అనేక ఇబ్బందులకు గురిచేసిన కూటమి కార్యకర్తలు తమ సమస్యలను విన్నవించారు.అనకాపల్లి పట్టణం నుండి ఇటీవల జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించిన సంతోష్ ని అభినందించి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని దానికి కావాల్సిన తోడ్పాటును ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.విశాఖపట్నం ఈస్ట్ కోస్ట్ రైల్వే ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు గెజిటెడ్ హోదా కల్పించాలని వినతి పత్రం అందజేశారు.పలు నియోజకవర్గాల నుండి కార్యాలయమునకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి,సహనంతో వారి విన్నపాలను విని వారికి సామరస్యంగా సమాధానం ఇస్తూ సదరు సమస్యల పట్ల సానుకూలంగా స్పందించారు.పలు సమస్యలుకు సంబంధిత ప్రభుత్వ అధికారులుతో చరవాణి లో మాట్లాడి తక్షణ పరిష్కర మార్గం చూపించారు.ఈ సందర్భంగా గతంలో ఎంపీ గారికి విన్నవించిన సమస్య పరిష్కారం అయిందని పలువురు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సౌండ్ చేస్తే కఠిన చర్యలే ..

**కుర్రకారుకి విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ స్ట్రాంగ్ వార్నింగ్**

**181 మాడిఫైడ్ సైలన్సర్లను రోడ్డు రోలర్ తో ధ్వంసం చేసిన పోలీసులు**

విశాఖ క్రైం, నవంబర్, 09, ప్రభాతవార్త



ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల కంపెనీ సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం చేసే సైలెన్సర్లను విశాఖ నగరంలోని బీచ్ రోడ్డు వద్ద రోడ్ రోలర్?తో విశాఖ పోలీసులు ధ్వంసం చేసారు.ఈ సందర్భంగా బైక్ రేసర్లు, కుర్రకారుకి విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ బాగ్చి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. నిబంధనలకు విరుద్ధంగా బైక్ సైలెన్సర్లు అమర్చితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విశాఖ బీచ్ రోడ్డులో శనివారం ఆయన సమక్షంలో నిబంధనలకు విరుద్ధంగా బైక్?లకు అమర్చిన 181 సైలెన్సర్లను రోడ్డు రోలర్?తో సిటీ పోలీసులు ధ్వంసం చేయించారు. ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ నగర ప్రజలనుండి వచ్చి ఫిర్యాదుల నేపథ్యంలో గత కొన్ని రోజులుగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అధిక శబ్దం వచ్చే సైలెన్సర్లు కలిగిన వాహనాలను గుర్తించామని అన్నారు. ద్విచక్ర వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్లను అమర్చుకొని 80 డెసిబల్స్ కంటే అధిక శబ్దము చేస్తున్న బైక్ లను సైంటిఫిక్ పద్దతిలో నాయిస్ పొల్యూషన్ సామాగ్రిని ఉపయోగించి పట్టుకున్నామన్నారు. ఇటువంటి చర్యలు పునరావృతమైన ఆ వాహన దారులకు జరిమానాలు విధించడం , వారి వాహనాలు సీజ్ చేయడం , కేసులు నమోదు చేయడం వంటి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ముక్యంగా వృద్ధులను, రోగులను,చిన్న పిల్లలను ఇబ్బందులకు గురి చేస్తూ అధిక శబ్దం చేసే వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు. ప్రజలకు, తోటి వాహనదారులకు అసౌకర్యం కలిగిస్తూ ధ్వని కాలుష్యానికి కారణమయ్యే సైలెన్సర్లు ఉన్న వారిపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. అధిక శబ్దం చేసే సైలెన్సర్లతో ప్రయాణించే వాహనాలను ఉపేక్షించమన్నారు. అధిక శబ్దం చేసే సైలన్సర్లను వాహ నాలకు విక్రయించే షాపుల యజమానులు, వాటిని బిగించే మెకానిక్ ల పై కూడా చర్యలు తీసుకుంటా మ న్నారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. తల్లిదండ్రులు మైనర్ల కు వాహనాలు ఇవ్వకుండా కౌన్సిలింగ్ చేస్తామని , ప్రజలు పోలీసులకు సహకరించాలని విశాఖ సీపీ బాగ్చి విజ్ఞప్తి చేశారు.

**తస్మాత్ జాగ్రత్త .. జైలు శిక్ష తప్పనిసరి :**

ఇటువంటి సైలెన్సర్లను వాడడం భారత మోటార్ వాహన చట్టం–1988 లో సెక్షన్ 190 (%ఱఱ%) ప్రకారం నేరమని సీపీ బాగ్చి అన్నారు. ఇందుకు గాను మూడు నెలల జైలు శిక్ష లేదా రూ. 10 వేలు వరకు జరిమానా విధించడం జరుగుతుందన్నారు. అలాగే డ్రైవింగ్ లైసెన్సు ను మూడు నెలల పాటు సస్పెండ్ చేయబడునన్నారు. . ఇదే నేరం రెండవసారి చేసినట్లయితే ఆరు నెలల జైలు శిక్ష లేదా రూ. 10 వేలు జరిమానా విధించడం తో పాటు సదరు వాహనాన్ని కూడా సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే డ్రైవింగ్ లైసెన్సు ను మరో మూడు నెలల పాటు సస్పెండ్ చేయబడునని అన్నారు.

## ఇన్సెన్స్ మీడియా 9వ అంతర్జాతీయ అగర్బత్తి, ఎర్ఫ్యూమ్ ఎక్స్‌పో

జగదాంబ, నవంబర్, 09, ప్రభాతవార్త

తన 9వ అంతర్జాతీయ అగర్బత్తి %డ% పెర్ఫ్యూమ్ ఎక్స్‌పో 2024, నవంబర్ 21 నుండి 23, 2024 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనుందని ఇన్సెన్స్ మీడియా ప్రకటించింది. ఈ కార్యక్రమంలో 100,000 చదరపు అడుగుల ఎగ్జిబిషన్ స్థలం ఉంటుంది. ఈ పరిశ్రమకు చెందిన అంతటా 200 కంటే ఎక్కువ ఎగ్జిబిటర్లు/కంపెనీలు ఈ ప్రదర్శనలో పాల్గొననున్నాయి. ఈ మూడు రోజుల ఎక్స్‌పో అపరిమిత వ్యాపార అవకాశాలను అందిస్తుంది. భారతదేశం, విదేశాల నుండి 10,000ం వాణిజ్య సందర్శకులను ఆకర్షిస్తుంది. ధూపం, పరిమళ ద్రవ్యాలు,సంబంధిత ఉత్పత్తుల రంగాలలో పరిశ్రమ అగ్రగామి సంస్థలు, ఆవిష్కర్తలు తాజా పోకడలు, నూతన పరిణామాలను ప్రదర్శించడానికి సమావేశమవుతారు.

## స్టేషన్ బైల్ ప్రక్రియవలన వలన సత్వర న్యాయానికి అవరోధం

జగదాంబ, నవంబర్, 09, ప్రభాతవార్త

రాష్ట్ర బార్ కౌన్సెల్ సభ్యులు సీనియర్ న్యాయవాది బైపా అరుణ్ కుమార్ కార్యాలయంలో 41ఏ సి ఆర్ పి సి స్టేషన్ బెయిల్ ప్రక్రియపై చర్చా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఫోరం కన్వీనర్ సీనియర్ న్యాయవాది ఐ.ఎం. అహ్మద్ మాట్లాడుతూ స్టేషన్ బైల్ విధానం పోలీసులకు విస్తాదీకరలిస్తుంది,న్యాయవ్యవస్థ అధికారాలను కుదిస్తుందని, వొక్క తీర్పుతప్ప అన్ని అధికారాలను ఎంక్వైరీ నెపంతో పోలీసులకు అప్పగించడం వలన అధికార దుర్వినియోగం జరుగుతుందని అన్నారు. లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ అధ్యక్షులు గుడిపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య కాపాడుకోవలన్న,అధికార దుర్వినియోగం ఆపాలన్న తక్షణం స్టేషన్ బైల్ సిస్టమ్ తొలగించి పాత బైల్ సిస్టమ్ పెట్టాలని డిమాండ్ చేశారు.మరో సీనియర్ న్యాయవాది డాక్టర్ T. బోస్ బాబు మాట్లాడుతూ సీనియర్ న్యాయవాది ఐ. ఎం. అహ్మద్ ఆద్వర్యం లొ మొట్టమొదటిగా కన్వీనర్ గా ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ ఉద్యమం ప్రారంభమై విజయం సాధించామని కూటమి ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దు చెయ్యడం ద్వారా అలాగే ఈ 41ఏ crpc రద్దు ఉద్యం సారథిగా ఐ. ఎం. అహ్మద్ ఇందులో కూడా విజయం సాధించే వరకు తన సంపూర్ణ మద్దతును తెలిపారు డాక్టర్ టి. బోస్ బాబు. రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు బైప అరుంకుమార్ తన సంపూర్ణ మద్దతు తెలియచేశారు.

## జోన్ -5 కమీషనర్ ఆదేశాలు మేరకు మొక్కలు నాటిన శానిటేషన్ సిబ్బంది



మాధవదార, నవంబర్, 09, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధిలో జోన్ –5 జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము వార్డులలో గల శానిటరీ కార్యాలయం పరిధిలో మొక్కలు నాటాలని శానిటేషన్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేసారు.ఈ విషయమై శనివారం 50వ వార్డు శానిటరీ కార్యాలయంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్ సమక్షంలో సిబ్బంది మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటలని అన్నారు.భావితరాల మనుగడకు మొక్కలను నాటి పెంచాల్సిన అవసరం ఉన్నదని, పచ్చదనం పెంపొందించడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ పర్యవేక్షకులు చిరంజీవి,సింహాచలం,గణేష్ పాల్గొన్నారు.

## సీతంలో "ప్లాన్ ఫర్ ది పిన్నాకిల్" సెమినార్

మాధవదార, నవంబర్, 09, ప్రభాతవార్త




సత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ (సీతం ) లో శనివారం 2024న "ప్లాన్ ఫర్ ది పిన్నాకిల్" అనే సెమినార్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు ఆధునిక సాంకేతికత ప్రస్తుత సమాజం యొక్క ప్రభావం గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.సెమినార్‌కు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో ఐటీ అనలిస్టుగా ఉన్న భాను పవన్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు.ఏఐ వివిధ పరిశ్రమల్లో మరియు రోజువారీ జీవితంలో చూపుతున్న ప్రభావంపై వివరాలు అందించారు.అలాగే,డేటా ప్రాసెసింగ్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్, ఆటోమేషన్ వంటి క్షేత్రాల్లో ఏఐ యొక్క సత్తాను వివరించారు.సీతం డైరెక్టర్ శశిభూషణ్ సెమినార్ ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ప్రేరణాత్మకంగా మాట్లాడారు.విద్యార్థులు సాంకేతిక రంగంలో ఉన్న ప్రస్తుత పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడం కోసం ఏఐ వంటి ఆధునిక సాంకేతికతలను అంగీకరించడం అవసరమని ఆయన పేర్కొన్నారు.మన విద్యార్థులు ఒక వెలుగు వెలగాలంటే,వారు ఈ కొత్త సాంకేతికతలను అలవరచుకోవడం ఎంతో అవసరం,అని డాక్టర్ శశి భూషణ్ రావు అన్నారు.భాను పవన్ పరిశ్రమలపై ఏఐ చూపుతున్న ప్రభావం గురించి వివరణాత్మక ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఏఐ రంగంలో ఉన్న అవకాశాలను పొందేందుకు విద్యార్థులను ప్రోత్సహించారు.సెమినార్ ముగింపు సందర్భంగా విద్యార్థులు ప్రశ్నలతో చురుకుగా పాల్గొన్నారు. ఏఐ రంగంలోని అంశాలు మరియు మార్గాలపై స్పష్టత పొందారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రేరణను అందించి,వారి భవిష్యత్తు ప్రణాళికలకు దారితీసే విధంగా సఫలమైంది .ఈ కార్యక్రమంలో కృత్రిమ మేధస్సు మరియు డేటా సైన్స్ విభాగాధిపతి డా. రాధ,కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.జి. వేణుమాధవ్, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ విభాగాధిపతి డా. టి.డి.వి.ఎ.నాయుడు ఇతర అధ్యాపకులు మరియు కంప్యూటర్ సైన్స్ యండ్ ఇంజనీరింగ్,ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనకేషన్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా ఎస్‌పిని కలిసిన కర్రి సాయికృష్ణ

అనకాపల్లి, నవంబర్, 09, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్పీనితెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయి కృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ శనివారం మధ్యాహ్నం అనకాపల్లి జిల్లా ఎస్పీ కార్యాలయంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ని మర్యాదపూర్వకంగా కలిశారు.



## ఎట్టకేలకు ప్రగడ సేవలకు గుర్తింపు

ఎలమంచిలి, నవంబర్ 9, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజకవర్గంలో ప్రగడ నాగేశ్వరరావు అనే పేరు తెలియని వ్యక్తి ఉండరు అందరితో కలివిడిగా కలిసిమెలిసి ఉండే వ్యక్తి ఎవరినైనా చిరునవ్వుతోనే పలకరించే వ్యక్తి ప్రగడ నాగేశ్వరరావు. సుదీర్ఘ రాజకీయ అనుభవం గల వ్యక్తి నేడు తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా పదవి ఎంపిక చేయడంపై నాయ కులు కార్యకర్తలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ప్రగడ నాగేశ్వరరావు 1988 రాజ కీయాలను ప్రారంభించారు దుప్పుతురు గ్రామానికి రెండు పర్యాయాలు సర్పంచ్‌గా పదవి చేపట్టారు. అనంతరం నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా, దుప్పుతురు పిఎసిఎస్ అధ్యక్షుడిగా, విశాఖపట్నం డిసిసిబి డైరెక్టర్గా, విశాఖ డైరీ డైరెక్టర్‌గా, పదవులు చేపట్టారు. 2010లో కాంగ్రెస్కు రాజీనామా చేసి, జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైయస్సార్సీపీలో చేరి 2011 నుండి వైయస్ఆర్సీపీ ఇన్చార్జిగా, 2014 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు, 2019లో టిడిపిలో చంద్రబాబు నాయుడు సమక్షంలో చేరి 2019 ఎన్నికల అనంతరం మాజీ పార్లమెంట్ సభ్యులు చలపతిరావు ప్రోత్సాహంతో ఎలమంచిలి నియోజకవర్గ బాధ్యతలు చేపట్టారు 2024 ఉమ్మడి పార్టీల అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశారు. నేడు ఆంధ్రప్రదేశ్ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడంతో అటు కార్యకర్తలు నియోజకవర్గ స్థాయి నాయకులు ప్రజలు విజయోత్సవాలు జరుపుకుంటున్నారు.

## ప్రగడకు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమించడంపై ఆనందోత్సవాలు

ఎలమంచిలి, నవంబర్ 9, ప్రభాతవార్త



పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావుకు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నియమించి నందుకు మాజీ పార్లమెంట్ సభ్యులు సీని యర్ నాయకులు పప్పల చలపతిరావు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంచి ఆనంద వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు తప్పకుండా ఉంటుందని దానికి ఇదే ఉదాహరణ ని చలపతిరావు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాయక కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు, క్లస్టర్ ఇంచార్జిలు ఆడారి ఆదిమూర్తి, బద్ధపు శ్రీనివాసరావు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొట్టారు సాంబశివరావు, మున్సిపల్ కౌన్సిలర్ రామకృష్ణ, తెలుగు యువత అధ్యక్షులు నమ్మి రమణ, జి.బాబురావు ,నానేపల్లి సుబ్బయ్య నాయుడు, మాజీ కౌన్సిలర్ పిల్లా గంగాధర్, దాడిశెట్టి పైడయ్య, సురకాసుల రమణ, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గంజాయితో ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

గొలుగొండ నవంబర్ 9, ప్రభాతవార్త



అక్రమంగా తరలిస్తున్న గంజాయితో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు గొలు గొండ ఎస్ఐ పి.రామారావు తెలిపారు. వివరాల్లోకెళ్తే ముందస్తు సమాచారం మేరకు ఏటిగైరంపేట వద్ద ఈఎస్ఐ పూర్ణ చంద్రరావు సిబ్బందితో తనిఖీలు నిర్వహించగా 1.5 కేజీలు గంజాయితో ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారని అన్నారు. పట్టుబడిన వారిలో వూసల అరవింద్, బడిగట్ల కృష్ణరాజు రాణిగారి తోట, గుండాల వీధి విజయవాడ, పొందూరు మురళీ కృష్ణ వీరఘట్టం గ్రామం, మండలం, పార్వతీపురం వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

## ప్రకృతి సేద్యంపై అవగాహన

గొలుగొండ, నవంబర్ 9, ప్రభాతవార్త



ప్రకృతి సేద్యంతో రైతులు తక్కువ పెట్టుబడితో దిగుబడి సాధించవచ్చు అని వ్యవసాయ శాఖ సిబ్బంది సూచిం చారు. గుండు పాల గ్రామంలో ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో బ్రహ్మాస్త్రం కాషాయం తయారీపై వివరించారు. 5రకాల ఆకులతో కషాయాన్ని తయారు చేయవచ్చని తెలిపారు. మాజీ సర్పంచ్ భర్త చిన్నబ్బాయి ఆధ్వర్యంలో రైతులను క్రోడీకరిం చి అక్కడే పలు రకాల ఆకులను సేకరించి కషాయం తయారుచేసి రైతులకు చూపిం చారు. ఈ కాషాయం వరిలో పచ్చపురుగు, కాయగూరల్లో పెద్ద పురుగులు, కాయ తోలుచు పురుగు నివారణకు బ్రహ్మాస్త్రంల పనిచేస్తుందన్నారు. తయారు చేసిన కాషాయం ఎకరానికి 3 లీటర్ల నీటికి, 100 మిల్లీమీటర్ల కషాయాన్ని కలిపి పిచికారీ చేయాలని మాస్టర్ ట్రైనర్ కె వరలక్ష్మి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఐసిఆర్పి ఎస్.గంగ, పార్వతి, సత్యవేణి, శాంతికుమారి పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతూ మనస్తాపం చెంది యువకుడు మృతి

కసింకోట, నవంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని చరకం గ్రామానికి చెందిన యువకుడు రెడ్డి బాబ్జి (29) అనారోగ్యంతో బాధపడుతూ మనస్తాపం చెంది మృతి చెందినట్లు కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు శనివారం తెలిపారు. సిఐ తెలిపిన వివరాలు ఎలా ఉన్నాయి. రెడ్డి బాబ్జి గత 15సం.ల నుండి అనారోగ్యంతో బాధపడు తున్నట్లు, ఆస్తమా, బ్లడ్ ఇన్ఫెక్షన్, ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నట్లు తెలిపారు. అనారోగ్య వలన చికిత్స కూడా పొందు తున్నట్లు, దానికి మందులు కూడా వాడుతున్నట్లు తెలిపారు. అందువలన మృతుడు బాబ్జి మన స్థానికి గురై ఎనిమిదవ తేదీన సుమారు 03 గంటలకి గడ్డి మందు త్రాగి, ఇంటి దగ్గరలో పడిపోయి ఉండగా, అనకాపల్లి ఎన్టీఆర్ ఏరియా హాస్పిటల్లో చికిత్స నిమిత్తం చేర్చినట్లు తెలిపారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించినట్లు అక్కడ చికిత్స పొందుతూ, శనివారం ఉదయం సుమారు 4:43 గంటలకు చనిపోయినట్లు తెలిపారు. తగుచర్య నిమిత్తం మృతుడు తండ్రి కశింకోట పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయగా దానిపై కసింకోట పోలీస్ స్టేషన్ సిఐ స్వామి నాయుడు అయిన కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు తెలిపారు. బాబ్జీ మృతదేహాన్ని విశాఖపట్నం కేజీహెచ్ నందు శవ పంచనామా జరిపి మృతదేహాన్ని వారి రక్త బంధువులకు అప్పగించి న్నట్లు తెలిపారు.

## ఆసుపత్రిలో గర్భిణులకు పౌష్టిక ఆహారం పంపిణీ చేసిన చింతకాయల పద్మావతి

నర్సీపట్నం, నవంబర్ 9,ప్రభాతవార్త



నర్సీపట్నం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం పంపిణీ కార్యక్రమం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో శనివారం నిర్వహించారు. 99వ జన్మదినం సందర్భంగా సుమారు 120 మంది గర్భిణీ స్త్రీలకు సత్యసాయి ప్రేమమృతం పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ "మానవ సేవే మాధవ సేవ" అని పేర్కొంటూ, గర్భిణీ స్త్రీలకు స్వామి వారి ప్రసాదం అందించడం ద్వారా మంచి గుణగణాలతో దైవ భక్తి కలిగిన పిల్లలు జన్మిస్తారని అభిప్రాయపడ్డారు. ఈ పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం ప్రతి నెలా 9న సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించ నున్నట్లు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గర్భిణీలకు పౌష్టిక ఆహారం అందించడం అభినందనీయమని, సత్యసాయి సేవా సమితి ఆధ్యాత్మికతతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమని అన్నారు. గర్భిణీ స్త్రీలు ఇంటి వద్ద కూడా పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ లక్ష్మణ్‌రావు, రామచంద్ర రావు మాస్టారు, కన్వీనర్ రామకృష్ణ, జిల్లా ఆధ్యాత్మిక సమన్వయ కర్త సాయి లక్ష్మి పాల్గొన్నారు.

## సురేంద్రను అభినందించిన ఎంపీ సీఎం రమేష్

అనకాపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన మళ్ల సురేంద్రను ఎంపీ సీఎం రమేష్ అభినందించారు. స్థానిక ఎంపీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన మళ్ళ సురేంద్రని అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, అనకాపల్లి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద్ సత్యనారాయణ అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా సీఎం రమేష్ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఎన్నో సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా ఉంటూ పార్టీ కష్ట సుఖాలలో పార్టీ అభివృద్ధికి కృషిచేసిన మళ్ళ సురేంద్రకు పదవి రావడం పట్ల హర్షం ప్రకటించారు.

## ఇండియన్ పీనల్ కోడ్‌ను అపహాస్యం చేస్తున్న జగన్‌కు శిక్ష పడాల్సిందే

అనకాపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త



ఇండియన్ పీనల్ కోడ్ ను వైసీపీ పీనల్ కోడ్‌గా మార్చి పౌర హక్కులను హరించిన జగన్ రెడ్డికి శిక్ష పడాలని మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. సోషల్ మీడియాలో న్యాయమూర్తులపై అసభ్యకర పోస్టులు పెట్టిన వారికి అండగా ఉంటామని విజయసాయిరెడ్డి బహిరంగంగా ప్రకటించడం వారి బరితెగింపులకు పరాకాష్ట అని అన్నారు. వైయస్ షర్మిల వైయస్ రాజశేఖర్ రెడ్డి కి పుట్టలేదని షర్మిల అంటే షకీలా అని, వైయస్ సునీత రెడ్డి వైయస్ షర్మిల అమ్ముడుపోయారని, చంద్రబాబు ను ఇంప్రెస్ చేయడానికి షర్మిల పసుపు రంగు చీర కట్టుకుందని అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వర్రా రవీందర్ రెడ్డిని ఏనాడు జగన్ రెడ్డి మందలించలేదని, వారి చర్యలను ఖండించలేదని అన్నారు. ఇటీవలే జగన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ మర్రా రవీందర్ రెడ్డి పై పోలీసులు చర్యలపై రవీందర్ రెడ్డిని వెనకేసుకొచ్చారని, ఇంతకంటే నీచం ఏమీ ఉండదని సొంత కుటుంబ సభ్యులపై అసభ్యకరంగా నీచంగా సభ్య సమాజం సిగ్గు దించుకునే విధంగా ఉంటే జగన్ రెడ్డిలో చలనం లేదని మండిపడ్డారు. జుగుత్సాకరమైన పదజాలంతో అత్యంత హేయమైన పోస్టులు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు, మార్ఫింగ్ వీడియోలు చిత్రాలతో దాడులు చేస్తున్న ఉన్మాద మూకలకు మరణశిక్ష పడాల్సిందేనని అన్నారు. అసభ్య పోస్టులతో తాము ఎంతలాగా పేట్రేగిపోయిన పోలీసులు చట్టాలు ఏమీ చేయలేకపోయాయని మహా అయితే అరెస్టు చేసి 41 నోటీస్ ఇచ్చి వదిలేస్తారని కండకావరంతో అంతకుమించి ఏమీ కాదంటూ రోజురోజుకు చెలరేగిపోతున్నారని, సైబర్ ఉగ్రవాదులపై సెక్షన్ 111 ప్రకారం ఉక్కు పాదం మోపేందుకు పోలీసులు కూడా సిద్ధంగా ఉండాలని అటువంటి వారిని గుర్తించి కేసులు బనాయించి శిక్షలు పడేవిధంగా పోలీసు యంత్రాంగంచర్యలకు సిద్ధంగా కావాలని అన్నారు. ఇప్పటికైనా పోలీసులను బెదిరిస్తున్న జగన్ రెడ్డి తీరుపై పోలీస్ సంఘాలు సుమోటోగా కేసులు బనాయించాలని ఐపీఎస్ సంఘాలకు నాగ జగదీశ్ విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఏటిఏ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఎటపాక, నవంబర్ 9, ప్రభాతవార్త



మండల పరిధిలోని ఏహెచ్ఎస్ నల్ల కుంట పాఠశాల ఆవరణలో శనివారం జరిగిన ఏటిఏ ఆవిర్భావ దినోత్సవ వేడు కలలో జిల్లా ప్రధాన కార్యదర్శి కనితి రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ సంఘం ఏర్పాటు చేసి పుష్కర కాలం (12సం.రాలు) పూర్తి చేసుకుంటున్న సందర్భాన్ని గుర్తు చేశారు. ఏటిఏ సంఘం ఏర్పాటు చేయుటకు అప్పుడున్న పరిస్థితులు సమస్యలను గుర్తుచేస్తు సంఘం ఏర్పాటు చేసి సాధించిన విజయాలు నేటితరం ఉపాధ్యాయులకు తెలియజేశారు. 5వ షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఆదివాసీ అభ్యర్థులతోనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీఓ నెం.3 కు ప్రత్యామ్నాయంగా "ఏజెన్సీ ప్రాంత ఉద్యోగ నియామక చట్టం చేయాలని అన్నారు ఆనాడు ప్రతిపక్ష నేతగా ఉన్న నేడు ప్రస్తుత ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాడేరు ప్రాంత పర్యటనలో ఉన్నప్పుడు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే జీవో నెం.3ను మరలా పునరుద్ధరిస్తా నని అన్నారు. వారు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోని ఏజెన్సీ ప్రాంత ప్రత్యేక డీఎస్సీ నిర్వహించి ఆదివాసి నిరుద్యోగ యువతీ యువకులకు తగు న్యాయం చేయాలని అన్నారు. ఆదివాసీలకు రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులు చట్టాలను ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వాలు సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కాకా శివశంకర్, పండ కిరణ్ కుమార్, తుర్రం రజిని, సంఘం గంగాభవాని, కట్టం వెంకటేశ్వర్లు, మానే ప్రవీణ్, ఇరకం కాంతారావు, సోడె శ్రీను, అప్క నాగేశ్వరరావు,కుంజ బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## హోం మంత్రి అనితను కలిసిన బోడపాటి

నక్కపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్ర హోం మంత్రి రాష్ట్ర వంగలపూడి అనిత ను రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు విజయవాడలోని మర్యాద పూర్వకంగా క్యాంప్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలు మాట్లాడారు. రానున్న కాలంలో కుటుంబ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించే విషయంలో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బోడపాటి కి అనితమ్మ సూచించారు.

## హోరాహోరీగా రెండవ రోజు తలపడ్డ రాష్ట్రస్థాయి హాకీ జట్లు

నక్కపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఇరు ప్రాంతాల్లో ఉన్న హాకీ క్రీడా ప్రాంగణంలో జరుగుచున్న ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాల బాలికల హాకీ పోటీలు హోరా హోరీగా రాష్ట్ర స్థాయి జట్టులు తలపడ్డాయి. ఈ సందర్బంగా ఎస్‌జిఎఫ్ జిల్లా సెక్రటరీ జి.నాగేశ్వరావు, బియస్ హాకీ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు, కార్యదర్శి కొల్నాటి తాతాజీ, అధ్యక్షులు చిన్న అప్పారావు మాట్లాడుతూ రెండో రోజు బాలికల విభాగం లో 12మ్యాచ్ లు జరగగా నెల్లూరు -శ్రీకాకుళం 0-1 శ్రీకాకుళం విజయం సాధించగా కృష్ణ -ఈస్ట్ గోదావరి టై గా ముగిసింది. ప్రకాశం - విశాఖపట్నం 0-3 విశాఖపట్నం విజయం సాధించగా వైస్సార్ కడప -వెస్ట్ గోదావరి -9-0 వైస్సార్ కడప విజయం సాధించింది కర్నూల్ -విజయనగరం 1-0 కర్నూల్ విజయం సాధించగా అనంతరం కృష్ణ -శ్రీకాకుళం 2-0 కృష్ణ గెలుపొందారు. ఈస్ట్ గోదావరి -నెల్లూరు 1-0 ఈస్ట్ గోదావరి విజయం సాధించి, చిత్తూరు -విశాఖపట్నం 1- 0విశాఖపట్నం విజయం. వైస్సార్ కడప -గుంటూరు 4-0 వైస్సార్ కడప విజయం క్వాటర్స్ కు చేరి సెమిస్ కు తలపడనున్న జట్లు వైస్సార్ కడప -విజయనగరం 8-0 వైస్సార్ కడప విజయం. కృష్ణ -చిత్తూరు 0-1 చిత్తూరు విజయం. విశాఖపట్నం -ఈస్ట్ గోదావరి 5-0 విశాఖపట్నం విజయం. మేరకు కర్నూల్ -గుంటూరు 1-0 కర్నూల్ విజయం తో సెమిస్ కు చేరుకున్నాయి.బాలురు విభాగం లో 14 జట్లు తలపడగా ఈస్ట్ గోదావరి- విజయనగరం -3-0 ప్రకాశం -కర్నూల్ 2-0 ప్రకాశం విజయం, విశాఖపట్నం- అనంతపురం 5-0 విశాఖపట్నం విజయం, చిత్తూరు -శ్రీకాకుళం 1-0 చిత్తూరు విజయంవైఎస్ఆర్ కడప -కృష్ణ 8-0 వైఎస్ఆర్ కడప విజయం. కర్నూలు -విజయనగరం 1-0 కర్నూలు విజయం. ప్రకాశం -ఈస్ట్ గోదావరి 1-2 ఈస్ట్ గోదావరి విజయం. విశాఖపట్నం -వెస్ట్ గోదావరి 7-0 విశాఖపట్నం విజయం. చిత్తూరు -గుంటూరు 2-0 చిత్తూరు విజయం. వైఎస్ఆర్ కడప ఎస్.పి ఎస్.ఆర్ నెల్లూరు 2-0 వైయస్సార్ కడప విజయంతో క్వాటర్స్ చేరి సెమీస్ చేరిన జట్లు వైఎస్ఆర్ కడప- అనంతపురం 6-0 వైఎస్ఆర్ కడప విజయం ఈస్ట్ గోదావరి- గుంటూరు 2-0 ఈస్ట్ గోదావరి విజయం. ప్రకాశం -చిత్తూరు 0-1 చిత్తూరు విజయం. విశాఖపట్నం- నెల్లూరు 5-0 విశాఖపట్నం విజయంతో సెమీస్ కు ఎంపిక అయ్యాయి. ఆదివారం సెమీస్ కు గెలుపొందిన జట్లు ఫైనల్ కు తలపడనున్నాయని ఫైనల్ లో గెలుపొందిన క్రీడాకారులు కు బహుమతి ప్రదానం సర్టిఫికెట్లు అందజేస్తాము అని తెలిపారు.

## రేష్ డ్రైవింగ్ చేస్తున్న వారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



ఎలమంచిలి, నవంబర్ 9, ప్రభాతవార్త

పట్టణంలోని రైల్వే స్టేషన్ ఆర్టిసి కాంప్లెక్స్ సమీపంలో ద్విచక్ర వాహనాలు ప్రమాదకరముగా నడుపుతున్న పలువురు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు తెలిపారు. ద్విచక్ర వాహనాలు డ్యూక్ బైక్స్ పట్టణంలో ర్యాష్గా నడుపుతున్న వారినీ అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ చేసి వారికి ఫైన్ విధించడం జరిగిందని తెలిపారు. ఏడు ద్విచక్ర వాహనాలు 3500 ఫైన్ విధించినట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

నక్కపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని హైవే రహదారిలో నిబంధనలను ఉల్లంఘించి నడుపుతున్న వాహనదారులపై సిఐ కె. కుమారస్వామి కుమారస్వామి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేసి పలు కేసులు నమోదు చేశారు. శనివారం హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి రోడ్డు ప్రమాదాలపై కౌన్సిలింగ్ ఇచ్చి ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని పోలీసులు సూచించారు.




## ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించిన తహశీల్దార్ నరసింహమూర్తి



నక్కపల్లి, నవంబర్ 10, ప్రభాతవార్త

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి మండలంలోని పలు పోలింగ్ సెంటర్లను పరిశీలించారు. ఈ మేరకు 18 సంవత్సరాలు నిండిన వారి నుంచి ఓటు నమోద దరఖాస్తులను ను స్వీకరించారు.



ఉపమాకతో పాటు పలు బిఎల్ఓ సెంటర్లో నేరుగా ఆయనే దరఖాస్తుల స్వీకరించి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు చేయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తాసిల్దార్ సూచించారు. ఆదివారం కూడా ఈ ప్రత్యేక నమోదు కార్యక్రమం కొనసాగుతుందని తాసిల్దార్ తెలిపారు. ఆయనతోపాటు ఉప తాసిల్దార్ అన్నాజీ రావు ,ఆర్ ఐ కన్నబాబు వీఆర్వోలు కామరాజు ఉన్నారు.

## కోటవురట్ల మండలంలో అక్రమ ఇసుక నిల్వలు స్వాధీనం



నర్సీపట్నం, నవంబర్ 9,ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో అక్రమ ఇసుక తవ్వకాలపై రెవెన్యూ అధికారులు దాడులు చేపట్టారు. తహసీల్దార్ తిరుమల బాబు శుక్రవారం పోలీసు రెవెన్యూ సిబ్బందితో కలిసి గొట్టివాడ పరిధిలో మూడు ప్రాంతాలలో వరుస దాడులు నిర్వహించారు. ఆయా ప్రాంతాలలో భారీగా నిల్వ ఉన్న ఇసుక నిల్వలను చూసి వాటిపై దాడి చేశారు. అక్రమంగా నిల్వలు చేసి లారీలతో తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఇసుకను సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. తహసిల్దార్ తిరుమల బాబు మాట్లాడుతూ ఇసుక నిల్వలు సుమారుగా 70 ట్రాక్టర్లు ఉంటాయన్నారు. ఉచిత ఇసుక పాలసీని అడ్డం పెట్టుకొని అక్రమ ఇసుక తవ్వకాలకు పాల్పడితేకఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పప్పు శెట్టిపాలెం రంగురాళ్ళ క్వారీని సందర్శించిన రెవెన్యూ పోలీస్ అధికారులు

గొలుగొండ నవంబర్ 9, ప్రభాతవార్త



పప్పుశెట్టిపాలెం రంగురాళ్ల క్వారీలో తవ్వకాలు జరుగుతున్నాయన్న సమాచారంతో నర్సీపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారికి ఆదేశాల మేరకు పప్పు శెట్టిపాలెం రంగురాళ్ల తాహశీల్దార్ పి. శ్రీనివాసరావు, ఎస్ఐ పి.రామారావు శనివారం రాత్రి పరిశీలించారు. అనంతరం తాహశీల్దార్ విలేకరులతో మాట్లాడుతూ రంగురాళ్ల క్వారీ వద్ద పోలీస్, రెవెన్యూ సిబ్బంది జాయింట్ యాక్షన్ గా 24 గంటలు కాపలా ఉంటున్నారన్నారు. క్వారీ ప్రాంతంలో ఎటువంటి తవ్వకాలు జరగలేదన్నారు. పోలీస్ రెవిన్యూ సిబ్బందితో పాటు ఫారెస్ట్ సిబ్బందిని కూడా వీరితోపాటు నియమించడం జరుగుతుందన్నారు. గొలుగొండ ఎస్ఐ పి.రామారావు మాట్లాడుతూ రంగురాళ్ల క్వారీలో తవ్వకాలు జరపలేదని ఇక్కడ పోలీస్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది జాయంట్ గా పర్యవేక్షణ జరుగుతుంది అన్నారు. కొంతమంది ఉన్నతాధికారులకు తవ్వకాలు జరిగినట్లు తప్పుడు ఫిర్యాదు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది క్వారీ స్థలంలో పరిశీలించామన్నారు.

## మోదకొండమ్మ గుడిలో అంబరాన్నంటిన సంబరాలు

పాడేరు, నవంబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ (కూటమి ప్రభుత్వం) శని వారం వివిధ కార్పొరేషన్ లిమిటెడ్‌ల కు నామినేటెడ్ పోస్టుల భర్తీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో గిరిజన ప్రాంత గిరిజన ముద్దు బిడ్డ స్వర్గీయ కిడారి. సర్వేశ్వరరావు కుమారుడు కిడారి శ్రావణ్ కుమార్‌కు గిరిజన సహకార సంస్థ ఛైర్పర్సన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో శనివారం దరేలా సర్పంచ్ పాంగి పాండు రంగస్వామి నేతృత్వంలో శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మగుడిలో శ్రావణ్ కుమార్ పేరిట ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుడి ఆవరణలో బాణా సంచ పేల్చి అంబరానంటించి సంబరాలు చేశారు. దరెలా సర్పంచ్ పాంగీ పాండు రంగ స్వామి మీడియాతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతం ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ (కూటమి ప్రభుత్వనికి) రుణపడి ఉంటామని, శ్రావణ్ కుమార్‌కు గిరిజన సహకార సంస్థ ఛైర్పర్సన్ ఇచ్చి గిరిజనులకు మేలు జరిగే విధంగా చేశారనీ జీవితాంతం రుణపడి ఉంటామని ఛైర్పర్సన్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూమని అన్నారు. గూడ సర్పంచ్ కంబిడి. జ్ఞానప్రకాష్, శోభకోట సర్పంచ్ శశి భూషన్ నాయుడు, రోబ్బి. రాము, సుబా రావు, ప్రసాద్, రాంబాబు, భూషణం, సత్యారావు, స్వామి, మహేష్, త్రినాథ్, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## తేనెటీగల దాడిలో ఆరుగురు మహిళలకు తీవ్రగాయాలు

ముంచంగిపుట్టు, నవంబర్ 9 ప్రభాతవార్త



మండలంలో గల జోలా పుట్టు పంచాయితీ కులబీరు గ్రామ సమీపం లో సామల పంటను కోతలు కోస్తున్న మహిళలపై తేనెటీగలు దాడి చేయడం తో ఆరుగురు మహిళలు తీవ్ర గాయా ల పాలయ్యారు. కులబీరు గ్రామ సమీపంలో శనివారం మధ్యాహ్నం సుమారు 30 మంది మహిళలు సామల పంటను కోతలు కోస్తున్న సమయంలో సమీపంలో ఉన్న తేనెటీగలు ఒక్కసారిగా మహిళలపై దాడి చేశాయి. దీంతో కొంతమంది మహిళలు పరుగులు తీశారు. ఆరుగురు మహిళలు మాత్రం తేనెటీగల దాడిలో తీవ్ర గాయాల పాలయ్యారు. వీరిలో దొర సోయిత, దొర రుక్మిణి, కిముడు దుసుద, దొర జాను ముత్తి, దొర లక్ష్మి, దొర గోరలకు ముఖము కాళ్లు చేతులపై తేనెటీగలు తీవ్రంగా కుట్టడంతో వారి పరిస్థితి విషమంగా మారింది. దీంతో స్థానికులు హుటా హుటీనా బాధితులను దగ్గరలో ఉన్న లబ్బరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రైవేటు వాహనంలో తరలించారు. వెంటనే వైద్యాధికారి ప్రతాప్ బాధితులకు వైద్య సేవలు అందించారు. వీరిలో ఐదుగురు మహిళల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అంబులెన్స్ సహాయంతో ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. దీంతో ముంచంగిపుట్టు సిహెచ్‌లో బాధితులకు చికిత్సను అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు, జె బి బి ఎన్ మూర్తి, సుజన కోట ఎంపీటీసీ సుబ్బలక్ష్మిలు , జోలపుట్టు సర్పంచ్ దొర నీలకంఠం లు సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి బాధితులను పరామర్శించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. సిహెచ్ వైద్యుల సంరక్షణలో తేనెటీగ బాధిత మహిళలు చికిత్స పొందుతున్నారు.

## గౌరీ పరమేశ్వరులకు మొక్కు తీర్చుకున్న భక్తులు



పాడేరు, నవంబర్ 9,ప్రభాతవార్త

పాడేరు జూనియర్ కళాశాల మైదానం ప్రాంగణం పక్కన ఏర్పాటు చేసిన శ్రీ గౌరీ పరమేశ్వరుల మండపంలో కొలువుదీరి ఉన్న శ్రీ గౌరీ పరమేశ్వరులకు పాడేరు గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో మహిళా భక్తులు పసుపు కుంకుమలతో సారెను అమ్మవారికి భారీ ఊరేగింపుగా వెళ్లి సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. వచ్చేనెల డిసెంబర్ 30వ తేదీ వరకు నిర్వహించే ఈ ఉత్సవాల కార్యక్రమాల్లో భాగంగా నవంబర్ 20న సారె ఊరేగింపు నవంబర్ 25న పసుపు కుంకుమల కార్యక్రమం నవంబర్ 27న భారీఅన్నసంతర్పణ, నవంబర్ 30న అణుపు కార్యక్ర మం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ ప్రధాన సభ్యులు కొణతాల సతీష్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో గౌరీ సేవా సంఘం ప్రతినిధులు మల్ల పరమేశ్వర రావు, దాడి బుజ్జి, ఎల్లపు మోహన్, సరిస మధు, సాయి, కొండబాబు అధిక సంఖ్యలో గౌరీ సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## యుటీఎఫ్ మండల నూతన కార్యవర్గ ఎన్నికలు

**అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా వెంకట సుబ్బారావు, శ్రీను**



రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల శాఖ నందు యుటిఎఫ్ ఎన్నిక నియమావళి ప్రకారం మండల అధ్యక్షుడు కామ్రేడ్ దాసరి పైడిపల్లి అధ్యక్షతన ఎన్నికల అధికారి తేజరావు (జిల్లా కార్యదర్శి), ఎన్నికల పరిశీలకులు వై విల్సన్ బాబు ( జిల్లా అధ్యక్షుడు) సమక్షంలో మండల విద్యా వనరుల కేంద్రం నందు సుమారు 150 మంది పైబడి యుటిఎఫ్ సభ్యులు పాల్గొనడం జరిగింది. రాజవొమ్మంగి మండల గౌరవ అధ్యక్షుడిగా కామ్రేడ్ కారం రాంబాబు, అధ్యక్షులుగా కామ్రేడ్ పి.వి.సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ కానెం శ్రీను, సహధ్యక్షులుగా గొలగాని శ్రీను, సహఅధ్యక్షురాలుగా కోడూరు లోవ రాజు, కోశాధికారిగా ఆవూరి సతీష్, ఎఫ్ డబ్ల్యూ ఎస్ కార్యదర్శిగా బూడి శ్రీనుబాబు, పత్రిక కార్యదర్శిగా టిఎల్ఎన్ మూర్తి, మహిళ కార్యదర్శిగా తాడే వీర వెంకట లక్ష్మీ ప్రసన్న, కార్యదర్శులుగా నీలాద్రి రాజబాబు జంప రాంబాబు బీరబోయిన మురళీకృష్ణ, మిరియాల సత్యవతి రెడ్డి లక్ష్మి, పుల్లి రామకృష్ణ, ఈక గోపి, మండల ఆడిటర్‌గా మఠం చంద్రశేఖర్. అలాగే జిల్లా కౌన్సిలర్స్‌గా మఠం ఉదయ్, బీరబోయిన వెంకటలక్ష్మి, దాసరి పైడిమల్లి, పొట్టబోయిన రమణ,మిరియాల రమేష్‌బాబు, తీగల బొజ్జయ్య, చోడి రాధ లను ఎన్నుకోవడం జరిగింది.పూర్వపు ప్రధాన కార్యదర్శి పొట్ట బోయిన రమణగారు ప్రధాన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టడం జరిగింది ఈ నివేదికలో పలు అంతర్జాతీయ రాష్ట్ర జిల్లా మరియు మండలాల ప్రస్తావించడం జరిగింది మరీ ముఖ్యంగా గత ఏడాది నవంబరు నెలలో రాజవొమ్మంగి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన జిల్లా కౌన్సిల్ గురించి ప్రస్తావించడం, అందరి వివరాల సేకరణను జమ ఖర్చుల వివరాలను ప్రస్తావించారు. తదుపరి మండల కోశాధికారి కామ్రేడ్ కానెం శ్రీను మండల ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టడం జరిగింది.

## చాపరాయిలో పర్యాటకుల సందడి

డుంబ్రిగుడ, రూరల్, నవంబర్ 9, ప్రభాతవార్త



ప్రముఖ పర్యటక కేంద్రం చాపరాయి జలపా తం వద్ద శనివారం పర్యటకులతో సందడి నెల కొంది. సన్నీ ఆదివారాల్లో రెండు రోజులు సెలవు దినాలు కావడంతో మైదాన ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో పర్యటకులు తరలివ చ్చారు. జాతీయ రహదారి ఇరువైపులా వలసే, పొద్దుతిరుగుడు పూల అందాల్లో ఫోటోలు తీసుకుంటూ కుటుంబ సమేతంగా ఉల్లాసంగా గడిపారు. చాపరాయి జలపాతం వద్ద స్నానాలు చేస్తూ ఉల్లాసంగా గడిపారు. దీంతో పర్యాటక ప్రాంతాలు సందడిగా మారింది.

## విద్యుత్ షాక్ తగిలి మేక మృతి

రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త



శనివారం రాజవొమ్మంగి99 క్వాటర్ మొదటి లైన్‌లో వెళ్లే దారిలో ట్రాన్స్ పార్మర్ వద్ద 2 మేకలు రొట్ట మేస్తున్నాయి. ఒక మేక విద్యుత్ షాక్ వల్ల చనిపోయిందని స్థానికులు తెలిపారు. ఈవిషయంపై ప్రభాతవార్త ఫోన్‌లో జూనియర్ ఇంజనీర్ పోలేశ్వరరావును వివరణ కోరగా ట్రాన్స్ పార్మర్ వద్ద ఉన్న దిమ్మపైకి మేక ఎక్కి మేత తినుచుండగా షాక్‌కు గురై చనిపోయినట్టు తమ సిబ్బంది తెలిపారన్నారు. మేకను సంబంధించినవారు ఎవరూ రాలేదని రాజవొమ్మంగి ఎల్.ఐ వీరబాబు అన్నారు. విద్యుత్ ట్రాన్స్ పార్మర్ల చుట్టూ కంచెలను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరుగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## రేషన్ లబ్ధిదారులకు సబ్సిడీపై కందిపప్పు, పంచదార పంపిణీ

**గోదాము ఇంచార్జ్ పాంగి కుమారస్వామి**

ముంచంగి పుట్టు, నవంబర్ 9, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో రేషన్ లబ్ధిదారు లకు సబ్సిడీపై కందిపప్పు, పంచదార పంపిణీ చేయడం జరుగుతుందని గిరిజన సహకార సంస్థ గోదాము ఇంచార్జ్ పాంగి. కుమారస్వామి తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలంలో 23 పంచాయితీల్లో 46 రేషన్ డిలర్ డిపోలు ఉన్నాయని. అన్ని డిపోలకు నవంబర్ నెలకు సంబంధించి నిత్యవసర సరుకులను బియ్యంతో పాటు సబ్సిడీపై కందిపప్పు పంచదారను ఆయా డిలర్ డిపోలో అందుబాటులో ఉంచడం జరిగిందని ఇప్పటికే పంపిణీ సైతం జరుగుతుందని తెలిపారు. మండలంలో ఉన్న 46 డిపోలకు గాను సబ్సిడీపై 91 క్వింటాళ్ల కందిపప్పు, 103 క్వింటాళ్ల 58 కేజీల పంచదారను సబ్సిడీపై కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. తెల్లరేషన్ కార్డు దారులకు కిలో కందిపప్పు రూ.67లకు, పంచదార అరకిలో రూ.17లకు ఏ.ఏ.వై కార్డుదారులకు కిలో పంచదారను రూ.13.50లకు పంపిణీ చేస్తున్నామని లబ్ధిదారులంతా ఈ విషయాన్ని గ్రహించి రేషన్ డీలర్ వద్ద నిత్యావసర సరుకులను పొందాలని గోదామ ఇంచార్జ్ పాంగి. కుమార స్వామి తెలిపారు.

## వెలుగు వివోఏలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దృష్టికితో చర్చిస్తా

**వెలుగు వివోఏలకు జనసేన పార్టీ ఇన్చార్జి డా.గంగులయ్య హామీ**

పాడేరు, నవంబర్ 9, ప్రభాతవార్త



వెలుగు వివోఏలకు 3సం.ల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, 6 నెలల బకాయి వేతనాలు చెల్లించాలని, అక్రమ తొలగింపులు, వేధింపులు ఆపించేలా కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి న్యాయం చేయాలని కోరుతూ అల్లూరి సీతారామరాజు (పాడేరు) జిల్లా కమిటీ ఎ.పి. వెలుగు వి.ఒ.ఏ. (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం (సి.ఐ.టి.యు) అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు అర్.భాను, రాజ్ కుమార్, గౌరవ అధ్యక్షులు పోతురాజు ఆద్వర్యంలో జిల్లా జనసేన పార్టీ కార్యాలయంలో పాడేరు అసెంబ్లీ అరకు పార్లమెంట్ ఇంచార్జి డా.వంపూరు గంగులయ్యను కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. వెలుగు డిపార్ట్మెంట్లో పని చేస్తున్న ద్వాక్రా వివోఏలకు 3సం.ల కాలపరిమితి సర్క్యులర్ గత వైసిపి ప్రభుత్వం 2019లో తెచ్చిందనీ దీని వలన గత 15సం.కు పైగా ఇదే ఉపాధిపై ఆధారపడి వివోపిల కుటుబాలు రోడ్డున పడతాయని, ఈ వయసులో వేరే ఉపాధి దొరకడం కష్టమని గత ప్రభుత్వానికి అనేకసార్లు విన్నవించినా నిరసనలు చేసిన నేపథ్యంలో దీని అమలు నిలుపుదల చేసిందన్నారు. దీనిపై ఎన్నికల ముందు విజయవాడ. ధర్నా చౌక్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తున్న సమయంలో నేటి ప్రభుత్వంలో ఉన్న తెలుగుదేశం పార్టీ తరపున వర్ల రామయ్య హాజరై తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ సర్క్యులర్ రద్దు చేస్తామని హామీనిచ్చారనీ కానీ ఇటీవల రాష్ట్ర గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ 3 సం.ల కాల పరిమితి సర్యులర్ ఆధారంగా 3 సం.లు పూర్తి అయిన వి.వో.ఎలను మార్చుకోవచ్చని ప్రకటన చేశారనీ దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల వి.వో. ఏలను తొలగింపులు చేస్తున్నారనీ టి.డి.పి పార్టీ హామీ మేరకు ఈ సర్యులర్ను రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని జానసేన ఇంచార్జి డా.గంగులయ్య అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అర్.భాను, రాజ్ కుమార్, గౌరవ అధ్యక్షులు పోతురాజు కోరారు. దీనికి గంగులయ్య స్పందిస్తూ వివోఏ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని గంగులయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివోఏలు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నక్కపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు హైవే టోల్లాజా వద్ద శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించినట్టు ఎస్ఐ సన్ని బాబు స్థానిక విలేకర్లకు తెలిపారు. నాతవరం మండలం శ్రీ నాతవరానికి చెందిన అంకురెడ్డి నూకరాజు కుమారుడు అంకురెడ్డి రాజబాబు(30) ఏడేళ్ల కిందట ఇంటి నుంచి వె వెళ్లిపోయి ట్రాన్సైజెండర్గా మారి, రాధికగా పేరు మార్చుకుని తునిలో వుంటున్నట్టు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో రాజబాబు(రాధిక) తోటి ట్రాన్సోజెండర్లతో కలిసి వేంపాడు టోల్ ప్లాజా వద్ద బిక్షాటన చేసేందుకు వెళ్లగా, అక్కడ విశాఖ నుంచి తునివైపు వెళుతున్న బస్సు ఢీకొనడంతో రాజబాబు అక్కడికక్కడే మృతి చెందినట్టు ఎస్ఐ సన్నిబాబు చెప్పారు. ఫిర్యాదు మేరకు మృతదేహానికి పోస్టుమార్టమ్ జరిపించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

## వీవోఏల వినతి



డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 9, ప్రభాతవార్త

మూడేళ్ల కాల పరిమితి ఉత్తర్వులను ప్రభుత్వం రద్దు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ తెదేపా అరకు ఇన్చార్జి దొన్నుదొరకు వీవోఏలు వినతి పత్రాన్ని అందజేశారు. వెలుగులో వీవోఏలుగా ఉంటూ ద్వాక్రా సంఘాల బలోపేతానికి కృషి చేస్తున్నామని ఆ సంఘం మండల అధ్యక్షుడు భాస్కరరావు అన్నారు ఇప్పటికి మూడు నెలలుగా వేతనాలు లేక కుటుంబ పోషణ కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా చూడాలని వినతి పత్రంలో కోరామని ఆయన తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరం ఆర్టీసీ రీజనల్ చైర్మన్ దొన్ను దొరకు శుభాకాంక్షలు వెల్లువ



అరకులోయ, నవంబర్ 9, ప్రభాతవార్త

విజయనగరం ఆర్టీసీ రీజనల్ చైర్మన్‌గా నియామకం కాబడిన తెలుగుదేశం పార్టీ అరకు లోయ నియోజకవర్గం ఇన్చార్జి సివేరి దొన్ను దొరకు శుభాకాంక్షలు వెల్లు వెత్తుతున్నాయి. కూటమి ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవుల రెండవ జాబితాలో విజయనగరం ఆర్టీసీ రీజనల్ చైర్మన్‌గా దొన్ను దొర పేరు ఖరారు కావడంతో, స్థానికంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు తమ్ముళ్లు, అభిమానులు కార్యకర్తలు ఆయనకు తమ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. విజయనగరం ఆర్టీసీ రీజనల్ నూతన చైర్మన్ ను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు స్వయంగా కలుసుకొని మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అరకులోయ నియోజకవర్గంలో తెలుగు తమ్ముల్లు ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకొని సంబరాలు జరుపుకున్నారు.

## శివాలయం అన్నపూర్ణ ఆశ్రిత బాలుర ఆవాసంలో ఉపాధ్యాయుడు వస్త్రాలు పంపిణీ

అరకులోయ, నవంబర్ 9, ప్రభాతవార్త



అరకులోయ శివాలయం అన్నపూర్ణ ఆశ్రిత బాలుర ఆవాసంలో శనివారం మండలం లోని దిబ్బ వలస పాఠశాల ఉపాధ్యాయులు మజ్జి సింహాద్రి బాలురులకు దుప్పట్లను పంపిణీ చేశారు. కోటి సోమవారం పర్వ దిన సందర్భంగా బాలురులకు ఉచితంగా దుప్పట్లను పంపిణీ చేసినట్లు శివాలయం ప్రధాన అర్చకులు వెంకన్న తెలిపారు. బాలురులకు దుప్పట్లు ను పంపిణీ చేసిన ఉపాధ్యాయుడు సింహాద్రికి, ఆయన కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు లభించాలని ఈ సందర్భంగా అర్చకులు వెంకన్న అన్నారు.



## టీడీపీ నేత ఎంవివి ప్రసాద్‌కి ఆశాభంగం?

కొయ్యూరు, నవంబర్ 9, ప్రభాతవార్త

పాడేరు నియోజకవర్గ టిడిపి నేత, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్‌కి నామినేటెడ్ పోస్టుల భర్తీలో ఆశాభంగం కలిగినట్టు కనిపిస్తోంది. దివంగత మాజీ ఎమ్మెల్యే ఎంవివి సత్యనారాయణ వారసుడుగా రాజకీయాల్లోకి ప్రవేశించిన ఎంవివి ప్రసాద్ అనతి కాలంలోనే పాడేరు నియోజకవర్గంలో రాజకీయంగా తనదైన ముద్ర వేసుకున్నారు. రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న యువ నేతగా గుర్తింపు పొందడంతో గత టిడిపి ప్రభుత్వ హయాంలో పార్టీ ఇతనికి జీసీసీ చైర్మన్ పదవిని కేటాయించింది. అయితే అప్పట్లో ఎంవివి ప్రసాద్‌కి పదవి వచ్చిన మూడు నెలల్లోనే సార్వత్రిక ఎన్నికలు రావడంతో వైసీపీ అధికారంలోకి రావడంతో తన పదవిని కోల్పోయారు. అయితే ఈ సార్వత్రిక ఎన్నికలకు ముందు పార్టీ అధిష్టానం నుంచి ఇతనికి స్పష్టమైన హామీ లభించినట్టు, కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వస్తే కచ్చితంగా నామినేటెడ్ పదవి కేటాయించనున్నట్టు పార్టీ అధిష్టానం హామీ ఇచ్చినట్టు ప్రచారం సాగింది. ఈ క్రమంలో అనుకున్నట్టుగానే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎంవివి ప్రసాద్‌కి మరల జీసీసీ చైర్మన్ పదవి వరిస్తుందని ఆయన అభిమానులు గట్టిగా విశ్వసించారు. అయితే తాజాగా ప్రభుత్వం రెండోదఫా విడుదల చేసిన నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా జిసిసి చైర్మన్ పదవి మాజీమంత్రి కిడార్ శ్రావణ్ కుమార్ ను వరించడంతో ఇక ఎంవివి ప్రసాద్‌కి ఆ పదవి లేనట్టేనని స్పష్టమైంది. మరి ముమ్మందు పార్టీ అధిష్టానం అతనిని ఏ రూపంలో గుర్తిస్తుందో? వేచి చూడాల్సిందే.

## 13న జరిగే సిపిఎం పార్టీ 8వ మండల మహాసభను జయప్రదం చేయండి

అరకులోయ, నవంబర్ 9, ప్రభాతవార్త



సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీన జరిగే 8 వ మండల మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ నాయకులు గెమ్మెలి చినబాబు, పొద్దు బాలదేవ్, జన్ని భగత్ రాం, కొర్రా మగ్గన్నలు కోరారు. స్థానిక గిరిజన సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అరకులోయ మండల సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ గత మూడేళ్ల కాలంలో అనేక పోరటాలు నిర్వహించిందన్నారు. మండలంలో కాఫీ, మిరియాలు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, పోడు భూముల పట్టాలు సమస్య పరిష్కారం చేయాలని, మంచినీరు, రోడ్డు సదుపాయాలు కల్పించాలన్నారు. ఆదివాసులకు శత శాతం ఉద్యోగం, ప్రత్యేక గిరిజన డీఎస్సీ, జివో నెం.3కు చట్టబద్ధత కల్పించాలని, మైనింగ్ తవ్వకాలు ఆపాలని, 1 బై 70 చట్టం పట్టిష్టంగా అమలు చేయాలని, పీసా, గ్రామసభ అధికారాలు అమలు చేయాలని, మహిళలపై జరుగుతున్న హింసా కాండలపైన, విద్యా, వైద్యం ఉపాధి వంటి సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం జరుగుతుందని తెలిపారు. గత మూడేళ్ల కాలంలో పరిష్కారం కాని సమస్యలపై అలాగే ఆదివాసుల అభివృద్ధి కోసం ఆదివాసుల చట్టాల నిర్వీర్యం తదితర సమస్యలపై భవిష్యత్ పోరాటానికి ఈ మహాసభ దిశా నిర్దేశం చేస్తుందన్నారు. మండల ప్రజలు, కార్మికులు, కర్షకులు, ఆదివాసులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువత, మహిళలు, శ్రామికులు ఈ మండల మహాసభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు.

## సంక్షేమ పథకాల నగదు జమకై ఎన్.పి.సిఐ అనుసంధానం తప్పనిసరి

**అనకాపల్లి పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాసు**

ముంచంగిపుట్టు నవంబర్ 9, ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్రాలు అమలు చేసే సంక్షేమ పథకాల నగదు జమ అవ్వాలంటే తప్పనిసరిగా ఎన్‌పిసిఐ (నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) అనుసంధానం చేసుకోవాలని తపాలా కార్యాలయ సిబ్బందిని సంప్రదించి లబ్ధిదారులు ఎన్‌పిసిఐ అనుసంధానం చేసుకోవాలని అనకాపల్లి పోస్టల్ డివిజన్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాసు తెలిపారు. ముంచంగిపుట్టు మండలంలో తపాలా కార్యాలయాలు తనిఖీకి వచ్చిన ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు ఎన్.పి.సిఐ మ్యాపింగ్‌లో ఆధార్ అనుసంధానం లేకపోవడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాల నగదు జమ కావడం లేదని ఆయన అన్నారు. తపాలా శాఖలో ఐపిపిబి ఖాతాను వినియోగించుకొని ఆధార్ అనుసంధానం సులువుగా చేసుకోవచ్చన్నారు. అనకాపల్లి డివిజన్లో సుమారు 26 లక్షల మంది ప్రజలకు ఎన్‌పిసిఐ మ్యాపింగ్‌లో ఆధార్ సీడింగ్ లేకపోవడంతో పిఎం కిసాన్, ఉపాధి సొమ్ము, స్కాలర్ షిప్, ఎల్ పిజీ సబ్సిడీ, ఎరువుల సబ్సిడీ, పింఛన్లు, తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాల నగదు జమ కావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతి ప్రాంతీయ సచివాలయం పరిధిలో పోస్ట్ ఆఫీస్ ద్వారా ఐపీపీబి ఖాతా తెరిచి ఆధార అనుసంధానం జరుగుతుందన్నారు. అనకాపల్లి డివిజన్లో రెండు హెడ్ పోస్ట్ ఆఫీసులు, 45 సబ్ పోస్ట్ ఆఫీసులు,559 బ్రాంచ్ పోస్ట్ ఆఫీసుల్లో ఐపిపిబి సర్వీసెస్ ద్వారా ఎన్ పి సి ఐ మ్యాపింగ్‌లో ఆధార్ సీడింగ్ జరుగుతుందన్నారు. గ్రామస్థాయిలో అందుబాటులో ఉండే పోస్ట్ ఆఫీస్‌లకు వెళ్లి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సింగరాళ్ళపాడులో సామూహిక కుంకుమ పూజలు

కొయ్యూరు, నవంబర్9, ప్రభాతవార్త



తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సింగరాలపాడు (లొద్ది పాకలు) రామాలయంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్తీకమాసోత్సవాలలో భాగంగా మండలం లోని చింతలపూడి పంచాయతీ సింగరాళ్లపాడు (లొద్దిపాకలు) రామాలయంలో ఈనెల 5 నుండి ప్రత్యేక భజన ప్రవచన కార్యక్రమాలను చేపట్టారు. టీటీడీ హిందూ ధర్మ ప్రచార ప్రవచనకర్త డి పద్మరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన సుమారు 15 మంది దంపతులు పూజా కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో పాల్గొని కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చివరిగా శనివారం రాత్రి రామాలయంలో భజన ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు ఆధ్వర్యంలో చేపడుతున్న ధర్మ కార్యక్రమాలు, కార్తీక మాస విశిష్టత, సామూహిక కుంకుమార్చన ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. ఐదు రోజులపాటు గ్రామంలో నిర్వహించిన భజన ప్రవచన కార్యక్రమాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్నారులు సైతం సాంప్రదాయ వస్త్రాలను ధరించి పూజ భజన కార్యక్రమాలలో పాల్గొనడం విశేషం.




## గిరిజన సహకార సంస్థ చైర్మన్‌గా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ నియామకం

పాడేరు,నవంబర్9,ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం రెండవ విడత విడుదల చేసిన ప్రభుత్వ నామినేటెడ్ పదవు ల్లో అల్లూరి జిల్లా అరకు అసెంబ్లీ నియోజక వర్గానికి పెద్ద పీట వేసింది.ఈ దఫా కార్పొరేషన్ చైర్మన్ పదవులు కేటాయింపులో తెలుగు దేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు,మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ను గిరిజన సహకార సంస్థ చైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అలాగే అరకు అసెంబ్లీ టిడిపి ఇంచార్జి దొన్ను దొరనుఎపిఎస్ ఆర్టీసి రీజనల్ బోర్డు చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.శనివారం కూటమి ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవుల్లో టిడిపి,జనసేన,బిజెపి నాయకులను నియమిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం మొత్తం 59 మందితో వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవు లను ప్రకటించింది. గిరిజన సహకార సంస్థ (జిసిసి) చైర్మన్‌గా నియమితులైన కిడారి శ్రావణ్ కుమార్ రాజకీయ నేపథ్యం శ్రావణ్ కుమార్ తండ్రికి సర్వేశ్వరరావు అరకు ఎమ్మెల్యేగా విధులు నిర్వహిస్తూ అప్పటి టిడిపి ప్రభుత్వంలో ప్రభుత్వ విప్‌గా భాద్యతలు నిర్వహిస్తూ ఉన్న సమయంలో మావోయిస్టుల సర్వేశ్వరరావు హతమార్చారు. దీంతో ఆసమయంలో వారణాశిలో ఐఐటి విద్యాభ్యాసం చేస్తున్న కిడారి శ్రావణ్ కుమార్ తండ్రి మరణంతో పాడేరు వచ్చారు.మావోయిస్టుల చేతిలో మృతి చెందిన అరకు దివంగత ఎమ్మెల్యే సర్వేశ్వరరావు ఇద్దరు కుమారులు కాగా అందులో ఒక కుమారుడికి అప్పటి ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రూప్ -1 అధికారిగా ప్రభుత్వ ఉద్యోగం కల్పించారు. ఐ ఐ టి విద్యార్హత ఉన్న కిడారి శ్రావణ్ కుమార్‌ను ఏ రాజకీయ అనుభవం లేకపోయినా రాష్ట్ర గిరిజన సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల మంత్రిగా చంద్రబాబు శ్రావణ్ కుమార్ ను నియమించి దివంగత అరకు ఎమ్మెల్యే సర్వేశ్వరరావు న్యాయం చేసారు.అనంతరం సాదారణ అసెంబ్లీ ఎన్నికలు రావడం అరకు అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కిడారి శ్రావణ్ కుమార్ ను ఎన్నికల బరిలో దించినా అరకు టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి శ్రావణ్ కుమార్ ఓడిపోయారు.అప్పటి నుంచి శ్రావణ్ కుమార్ అరకు అసెంబ్లీ నియోజక వర్గంలో టిడిపి బలోపేతానికి శ్రమిస్తూ అన్ని మండలాల్లో పర్యటిస్తూ గ్రామాల్లో పార్టీని పటిష్ట చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అరకు నియోజక వర్గంలో జెడ్పీటీసీలు,ఎంపీటీసీలు,ఎంపి పీ లు స్థానాలు సైతం దక్కించుకుని తన సత్తా చాటుతూ వచ్చారు.అంతే కాకుండా అరకు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి నాలుగున్నర ఏళ్లుగా భాద్యతలు నిర్వహిస్తూ పార్టీని అరకు నియోజక వర్గంలో పటిష్ఠం చేస్తూ వచ్చారు. అయితే 2024 సాదారణ ఎన్నికల్లో అరకు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీకి సిద్ధంగా ఉన్న శ్రావణ్ కుమార్ కాకుండా దోన్ను దొరకు రాజకీయ సమీకరణలో అరకు టిడిపి అసెంబ్లీ టిక్కెట్ చంద్రబాబు స్వయంగా ప్రకటిస్తూ శ్రావణ్ కుమార్ న్యాయం చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.అనంతరం ఎన్నికల్లో టిడిపి,జనసేన,బిజెపి పొట్టుల్లి భాగంగా మారిన రాజకీయ పరిణామాలతో అరకు అసెంబ్లీ టిక్కెట్ బిజెపి కేటాయించవలసి వచ్చింది.దీంతో టిడిపి కోసం శ్రమిస్తూ పార్టీ పటిష్ఠతకు పాటుపడుతున్న మాజీ మాత్రి శ్రావణ్ కు అరకు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడుగా నియమిస్తూ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్పొరేషన్ చైర్మన్ పదవి లేదా ఎమ్మెల్సీ ఇచ్చి న్యాయం చేస్తానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు.సిఎం ఇచ్చిన హామీలో భాగంగా రెండవ విడత కార్పొరేషన్ చైర్మన్ పదవులు కేటాయింపులు చేస్తూ శనివారం కూటమి ప్రభుత్వం నామినేటెడ్ చైర్మన్ పదవులు ప్రకటించడంతో జీసిసి చైర్మన్‌గా మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసారు. శ్రావణ్ కుమార్‌కు చైర్మన్ పదవీ ప్రభుత్వం కేటాయించడంతో టిడిపి శ్రేనులు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకుంటూ మందుగుండు కాల్చుతూ పాడేరులో సంబరాలు చేసారు.

## దేవుడు వరమిచ్చినా... పూజారి మాత్రం...!

**కలెక్టర్ నిధులిచ్చినా కాంట్రాక్టర్ రోడ్డుపని మొదలెట్టలేదని గిరిజనుల ఆవేదన**

కొయ్యూరు నవంబర్ 9 ప్రభాతవార్త



తమ పరిస్థితి 'దేవుడు వరమిచ్చినా, పూజారి కనికరించని' చందంగా ఉందని మండలంలోని తీగల మెట్ట గ్రామ గిరిజనులు వాపోతున్నారు. శనివారం వారు స్థానిక విలేకరులకు పంపిన ఒక ప్రకటనలో ఇలా ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి రోడ్డు లేదని పలుమార్లు ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించిన దరిమిలా సుమారు నెల 15 రోజుల క్రితం తమ గ్రామ రోడ్డు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ రూ. 40 లక్షల నిధులు మంజూరు చేశారని, అయితే రోజులు గడుస్తున్నా సరే కాంట్రాక్టర్ ఇంకా రోడ్డు పని ప్రారంభించలేదని, అడిగితే రేపు మాపు అంటూ వాయిదాలు వేస్తున్నారని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక మండల ఇంజనీరింగ్ అధికారులు స్పందించి తమ గ్రామానికి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని తీగల మెట్ట గ్రామ గిరిజనులు ప్రాధేయ పడుతున్నారు.

## కిడారి నియామకంపై హర్షం

డుంబ్రిగుడ రూరల్, నవంబర్ 9ప్రభాతవార్త



గిరిజన కార్పొరేషన్ ఛైర్మెన్‌గా మాజీ మంత్రి శ్రావణ్కుమార్ను నియమిస్తూ రాష్ట్ర ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేయడంతో మండల కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు మిఠాయిలు పంచుతూ హర్షం వ్యక్తం చేశారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు, నాయకులు పాడేరులోని ఆయన నివాసంలో చేరుకుని పుష్పగుచ్చాన్ని అందజేసి అభి నందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనపై నమ్మకం ఉంచి జీసీసీ చైర్మన్‌గా నియమించడంపై కృతజ్ఞతలు తెలిపారు. అరకు ఇన్చార్జి దొన్నుదొర ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ రీజనల్ బోర్డు చైర్మన్‌గా ప్రభుత్వం నియమించడం ఆనందదాయక మని ఆయన అన్నారు. అరకు పార్లమెంట్ టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి చినగెన్ను, మాజీ ఎంపీపీ దన్నేరావు తదితరులు పాల్గొన్నారు.

## లూజు పెట్రోలు అమ్మవద్దంటూ పోలీసులు నోటీసులు జారీ

రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త

లూజు పెట్రోల్ అమ్మవద్దంటూ జడ్డంగి ఎస్ఐ చిన్నబాబు శనివారం జడ్డంగి గ్రామంలో వ్యాపారులకు నోటీసులు జారీ చేశారు. రాజవొమ్మంగిలో ఎస్.ఐ నరసింహమూర్తి వ్యాపారులను లూజు పెట్రోల్ అమ్మవద్దని, అలా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకొంటామని తెలిపారు.

## రేవటిపాలెంలో టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు

రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త



జడ్డంగి పంచాయితీ రేవటిపాలెంలో గ్రామంలో శనివారం రాజవొమ్మంగి జడ్పీటీసీ వడుగుల జ్యోతి ఆధ్వర్యంలో టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. టిడిపి సభ్యత్వ నమోదు పొందటం ఒక గర్వకారణమని జడ్పీటీసీ అన్నారు. టిడిపి సభ్యత్వం పొందటం ఒక భరోసా అని ఆమె వెల్లడించారు.

## గిరిజన సహకార సంస్థ ఛైర్మన్‌గా కిడారికు అభినందనల వెల్లువ

పాడేరు,నవంబర్9, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంయుక్తంగా (కూటమి ప్రభుత్వం) శనివారం పలు కార్పొరేషన్ లిమిటెడ్స్ ఛైర్పర్సన్‌ను కేటాయిస్తూ ప్రకటన చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ నేపథ్యంలో గిరిజన ప్రాంతాని కి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంయుక్తంగా పెద్దపీట వేస్తూ మాజీ మంత్రి కిడారి. శ్రావణ్ కుమార్‌కు గిరిజన కోపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్పర్సన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈవిషయం తెలుకున్న పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు,శ్రేయోభిలా షులు అధిక సంఖ్యలో పాడేరులో క్యాంప్' కార్యాలయంలోట చేరుకొని అభినందనాలు తెలిపారు. ఆనందోత్సవాల్లో స్వీట్స్ పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. క్యాంపు కార్యాలయం నుండి స్వర్గీయ కిడారి సర్వేశ్వర రావు ఘాట్‌కు చేరుకొని ఘన నివాళులు అర్పించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో చేరుకొని మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి.శ్రావణ్ కుమార్ విలేకర్ల సమావేశంలో ఏర్పాటు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం గిరిజనులకు పెద్దపీట వేస్తూ నాకు గిరిజన కోపరే టీవ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్పర్సన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నానని, నా తండ్రి మరణతరం నా కుటుంబాన్ని, గిరిజన ప్రాంతప్రజలకు వెన్నంటి ఉండి అన్నివిధాలుగా ఆదరించారని, జీవితాంతం రుణపడి ఉంటానని, నామీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయబోనని, జీసిసి అభివృదికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి సలహాలు సూచనలు పాటిస్తూ జీసిసిని మరింత బలోపేతనం చేస్తానని అన్నారు. దరెల సర్పంచ్ పాంగి. పాండు రంగస్వామి, గూడ సర్పంచ్ కంబిడి. జ్ఞానప్రకష్, కుమడ మాజీ సర్పంచ్ కూడా. వెంకటరావు, హుకుంపేట మండల కార్యదర్శి సత్యవతి, సూర్యకాంతం, పిఎసిఎస్ మాజీ సభ్యులు రాంబాబు, రాజేంద్ర ప్రసాద్, మహేష్, పాతకోట మాజీ సర్పంచ్, రామలింగం, మండి కిషోర్ కుమార్, కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## జీడి, కాఫీ రైతులకు 'దళారి' విముక్తి కలగాలి

### సిపిఎం మండల మహాసభల తీర్మానం : మండల కార్యదర్శిగా సూరిబాబు

కొయ్యూరు, నవంబర్ 9, ప్రభాతవార్త



జీడిమామిడి, కాఫీ పంటల రైతులకు దళారి వ్యవస్థ నుంచి కాపాడాలని జిల్లా కలెక్టర్, ప్రభుత్వానికి విన్నవించేందుకు మండల సిపిఎం మహాసభ తీర్మానించింది. శనివారం సిపిఎం ఏడవ మండల మహాసభ మండల కమిటీ సభ్యులు సాన అధ్యక్షతన జరిగింది. తొలుత సిపిఎం అఖిలభారత కార్యదర్శి, సితారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి మహాసభలో నేతలు నివాళులర్పించారు, అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిథిగా వచ్చిన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, బోనంగి చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ- ప్రభుత్వాల విధానాల వల్ల, గిరిజన ప్రాంతంలో పండిస్తున్న, జీడి మామిడి, కాఫీ రైతులకుదళారి వ్యవస్థ నుంచి తీవ్ర నష్టం కలుగుతోందన్నారు. అయినా ప్రభుత్వాలు కాపాడలేక పోతున్నాయని మండిపడ్డారు. మండలంలో 30 వేల కుటుంబాలు జీడి మామిడి తోటలపై ఆధారపడి బ్రతుకుతున్నారన్నారు, అలాగే ముంచంగిపుట్టులో 4వేల కుటుంబాలు, అనంతగిరిలో 5000 కుటుంబాల జీడి మామిడి రైతులు ఉన్నారని, సంవత్సరానికి ఒకసారి వచ్చే పంటదళారుల చేతుల్లోకి వెళ్ళిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాకుండా మిగతా మండలాలలో కాఫీ రైతులు రెండు లక్షల పైగా ఎకరాలు సాగు చేస్తున్నారని గుర్తు చేశారు,జీడిమామిడి కాఫీ రైతుల ఆదాయం మీద దళారుల కన్ను పడిందని, అయితే అధికారులు, ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు,ఇటీవల కాలంలో కాఫీ రైతులకు ఇవ్వవలసిన ప్రోత్సాహనిధులు రూ.5 కోట్లు పదివేల మంది కాఫీ రైతులకు ఇవ్వకుండా ఐటీడీఏ అధికారులుపక్కన పెట్టారని అన్నారు. జీడి, కాఫీ రైతులకు గిట్టుబాటు ధరకల్పించాలని, దళారీ వ్యవస్థ నుండి కాపాడాలని లేదంటే రైతులను కదిలించి ఛలో కలెక్టరేట్ నిర్వహిస్తామని హెచ్చరించారు, అంతకుముందు మూడు సంవత్సరాల కార్యదర్శి నివేదికను మండల కార్యదర్శి సూరిబాబు ప్రవేశపెట్టారు, తదనంతరంనూతన మండల కమిటీఎన్నిక జరిగింది. తిరిగి మండల కార్యదర్శిగా ఎస్.సూరిబాబుని ఏకగ్రీవంగా మండల మహాసభ ఎన్నుకుంది, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు, సాన, ప్రసాద్, చిట్టిబాబు, శంకర్రావు, టి.చిట్టిబాబు, జె.పెంటయ్య పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు సీజ్ : తహాశీల్దార్

ఎటపాక, నవంబర్ 9, ప్రభాతవార్త



మండల పరిధిలోని రాయన పేట ర్యాంపు నుంచి ఎటువంటి రెవిన్యూ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లను స్థానిక తహశీల్దార్ కారం సుబ్బారావు సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక,మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో వీఆర్వో మారయ్య, పోలీస్ రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## మండల పరిషత్ నిధులపై లెక్కలేవి?

### ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తూ నిధుల దుర్వినియోగం -అసహనం వ్యక్తం చేస్తున్న వైస్ఎంపిపి, ఎంపిటీసీలు -తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

గూడెంకొత్తవీధి నవంబర్ 9 ప్రభాతవార్త





మండలంలో మండల పరిషత్ నిధులను పక్కదారి పట్టిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నిధుల దుర్వినియోగంపై వైస్ ఎంపీపీ సప్పగెడ్డ ఆనంద్, ఎంపీటీసీలు అంపురంగి బుజ్జిబాబు, పసుపులేటి నాగమణి,సరస్వతి అసహనం వ్యక్తం చేశారు. 13, 14,15వ ఆర్థిక సంఘం నిధులను ఎంపీపీ ఎంపీడీవో వైస్ ఎంపీపీ,ఎంపీపీల ప్రమేయం లేకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తూ పక్కదోవ పట్టించి నిధులు స్వాహా చేశారని ఆరోపించారు.జనరల్ బాడీ సమావేశాలలో నిధుల వివరాలపై ప్రశ్నిస్తే నోరు మెదప కుండా దాటవేస్తున్నారని మండల పరిషత్ నిధులను ప్రజల చేత ఎన్నుకోబడిన ఎంపీటీసీలకు తెలియజేయకుండా ఖర్చు చేస్తారా అంటూ ప్రశ్నించారు. మండల పరిషత్ నిధుల జాప్యంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఎంపీపీ ఎంపీడీవో తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**నిధుల గోల్ మాల్‌పై స్పందనలో ఫిర్యాదు**

మండల పరిషత్ నిధుల విషయంలో ఎంపీపీ ఎంపీడీవోలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. ఎంపీటీసీలు నిధుల అంశాలపై చర్చిస్తే సమాధానం చెప్పడం లేదని స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు తెలిపారు.ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి మంజూరు చేసిన నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ తక్షణమే విచారణకు ఆదేశించాలని కోరారు.

## జోడూరు పాఠశాలకు టీచర్‌ను పంపించండి

### టీచర్ సోమవారం నుంచి పాఠశాలలో అందుబాటులో ఉండాలి పాడేరు పీఓకు మంత్రి సంధ్యారాణి ఆదేశాలు

పాడేరు, నవంబర్ 9 ప్రభాతవార్త






పాడేరు మండల వంట్లమామిడి పంచాయితీ జోడూరు పాఠశాల కు ఉపాధ్యాయుడ్ని పంపించాలంటూ గిరిజన సంఘం జిల్లా నాయకులు పాలిక లక్కు ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా విద్యార్థులతో ఆందోళన చేస్తూ వచ్చారు.అంతే కాకుండా జోడూరు పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులలో శుక్రవారం గిరిజన సంఘం నాయకుడు పాలిత లక్కు ఆద్వర్యంలో పాడేరులో టీచర్‌ను పాఠశాలకు పంపాలంటూ ర్యాలీ చేస్తూ పాడేరు ఐటిడిఎ ముందు నిరసనగా విద్యార్థులు పిల్లలు ప్లకార్డులు పట్టుకొని ధర్నా చేస్తూ బైఠాయించారు. టీచర్ కావాలంటూ పిల్లలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన వార్త కు రాష్ట్ర గిరిజనసంక్షేమశాఖ మరియు మహిళా శిశు మంత్రి సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పందించారు. మంత్రి సంధ్యారాణి పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్ ఫోన్ చేసి తక్షణమే జోడూరు పాఠశాలకు ఉపాధ్యాయుడిని నియమించి సోమవారం నుంచి ఆ ఉపాధ్యాయుడు ను పాఠశాలకు పంపించాలని మంత్రి సంధ్యారాణి ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గిరిజనులకు నాణ్యమైన విద్య నందించడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని గిరిజనాభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కార్యక్రమాలు చేపడుతుందని మంత్రి సంధ్యారాణి స్పష్టం చేశారు.

## తృటిలో తప్పిన నాటు పడవ ప్రమాదం

### ప్రాణాలతో బయటపడ్డ 8 మంది గిరిజనులు -నాటు పడవ లాగేందుకు రక్షణగా ఉండే తాడు తెగిపోవడంతో ఘటన -మత్స్య గడ్డ దాటుతుండగా ఘటన

ముంచంగిపుట్టు, నవంబర్ 9, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగి పుట్టి మండలంలో గల సుజన కోట పంచా యతీ కుమ్మరి పుట్టు వద్ద మత్స్య గడ్డలో నాటు పడవ ప్రమాదం తృటిలో తప్పింది. వారపు సంతకు వచ్చే 8 మంది గిరిజనులు ప్రాణా లతో బయటపడ్డారు. అందుకు సంబంధిం చిన వివరాలు ఏ విధంగా ఉన్నాయి. మండ లంలోని సుజన కోట పంచాయతీ పరిధిలో గల మత్స్య గడ్డ పరివాహక ప్రాంతాల్లో ఉన్న కుమ్మరిపుట్టు తదితర గ్రామాల నుండి గిరిజనులు ఎటువంటి అవసరాలకైనా అత్యవసర పరిస్థితుల్లోనైనా మండల కేంద్రానికి రావాలంటే తప్పనిసరిగా మత్స్య గెడ్డను నాటు పడవల సహాయంతో దాటాల్సిందే. ఇదే తరహా లో శనివారం మండల కేంద్రంలో జరిగే వారపు సంతకు వచ్చిన కుమ్మరిపుట్టు పరివాహక ప్రాంతాల ప్రజలు వారవసంతన ముగించుకుని తిరుగు ప్రయాణంలో సాయంత్రం మరలా తమ గ్రామాలకు చేరేందుకు నాటుపడవ ఎక్కి తమ ప్రయాణం సాగిస్తున్నారు. అదే సమయంలొ నాటు పడవను లాగేందుకు రక్షణగా ఉన్న ప్లాస్టిక్ తాడు పడవ నీటి మధ్యలోకి వచ్చేసరికి తెగిపోవడంతో బోటులో ఉన్న వారంతా ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. వెంటనే ప్రమాదాన్ని గ్రహించిన పడవను నడుపుతున్న గిరిజనుడు చాకచక్యంగా వ్యవహరించి ఎటువంటి ఆందోళన చెందవద్దని ప్రయాణికులను వారించాడు. పడవను అందులో ఉన్న గిరిజనులు ఎటువంటి ప్రమాదానికి గురికాకుండా ఒడ్డుకు చేర్చడంతో పడవలో ఉన్న వారంతా ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనలో పడవ బోల్తా పడి ఉండి ఉంటే సుమారుగా 8 మందికి పైగా గిరిజనులు గడ్డలు జల సమాధి అయి ఉండే వారిని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తాడు తెగిపోయిన సమయంలో పడవలో కేవలం ఎనిమిది మంది మాత్రమే ఉండడంతో ఎటువంటి ప్రమాదం జరగకుండా పడవను ఒడ్డుకు చేర్చగలిగా నని, మధ్యాహ్న సమయంలో ఇదే పడవలో సుమారు 20 మందికి పైగా ప్రయాణిస్తూ ఉంటారని ఆ సమయంలో గానీ ఇలా తాడు తెగి ఉండి ఉంటే భారీ ప్రాణ నష్టం జరిగి ఉండేదని నాటు పడవను నడిపే గిరిజనుడు గొల్లూరి. శుక్ర ఆందోళనగా తెలిపాడు. కుమ్మరి పుట్టు మత్స్య గడ్డపై వంతెన నిర్మించాలని, తమకు అవసరమైన ఫైబర్ బోట్లను అందించాలని ప్రభుత్వాలను అధికారులను ఎంత మొరపెట్టుకున్నా తమ గోడును ఎవరూ పట్టించుకోవడంలేదని, పలుమార్లు సంఘటనలో జరిగినప్పటికీ అధికారులు నాయకులు వచ్చి కంటి తుడుపు చర్యగా అయ్యో పాపం అనడం హామీలు ఇచ్చి వెళ్లిపోవడం తప్ప తమకు ఎటువంటి భరోసా కల్పించడం లేదని ఆయా ప్రాంతాల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు ఫైబర్ బోట్లు అందించడంతోపాటు మత్స్యగడ్డపై వంతెన నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని మచ్చగడ్డ పరివాహక ప్రాంతాల గిరిజనులు ప్రభుత్వాన్ని అధికారులను కోరుతున్నారు.

## టెంపుల్ టూరిజం ఏర్పాటుకు ప్రణాళికలు

### ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం : జీకేవీధి తహాశీల్దార్ రామకృష్ణ

గూడెంకొత్తవీధి, నవంబర్ 9, ప్రభాతవార్త



మండలంలో టెంపుల్ టూరిజం ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని మండల తాసిల్దార్ టి రామకృష్ణ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులకు ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జీకేవీధి మండలంలో ఆంధ్ర తెలంగాణ ఒరిస్సా ఛత్తీస్గడ్ రాష్ట్రాలకు చెందిన భక్తులు దారకొండ దారాలమ్మ తల్లి, సీలేరు మారమ్మ తల్లి ఆలయాలకు అధికంగా వస్తున్నారని తెలిపారు. వీటితోపాటు సీలేరు ఐస్ గడ్డ, దారకొండ, దోనిగుమ్మల జలపాతాలు ఆధునికరిస్తే పర్యటకులు పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వపరంగా ఈ ప్రాంతాల్లో కాటేజీలు లేవని, హరిత రిసార్ట్స్ వంటి ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి కూడ ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ప్రణాళిక తయారుచేసి ప్రతిపాదనలు పంపుతున్నామని పేర్కొన్నారు. అనుమతులు వస్తే టెంపుల్ టూరిజం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. టెంపుల్ టూరిజం జలపాతాల అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రణాళిక బద్ధంగా అధికారుల ఆదేశాలతో ఆధునికంగా అభివృద్ధి చేస్తామన్నారు.

## జడ్పీ ఛైర్‌పర్సన్ చొరవతో కోసంగూడ గ్రామానికి విద్యుత్ వెలుగులు

ముంచంగిపుట్టు, నవంబర్ 9, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టి మండలంలో గల బంగారు మెట్ల పంచాయతీ కోసం గూడ గ్రామానికి ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జలుపల్లి సుభద్ర చొరవతో విద్యుత్ వెలుగులు వచ్చాయి మండలంలోని బంగారు మెట్ల పంచాయతీ కోసం గూడ గ్రామ గిరిజనులు స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్నప్పటికీ గుడ్డి దీపాలు దీపం బుడ్డి వెలుగులోనే జీవనం సాగిస్తున్నారు. తమ గ్రామంలో విద్యుత్ సమస్యను గత ఏడాది కోసం గూడ గిరిజనులు విశాఖ ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ సుభద్రను కలిసి విద్యుత్ వెలుగులు లేక తాము పడుతున్న కష్టాలను వివరించడంతో పాటు వినతి పత్రం కూడా సమర్పించారు. ఈ విషయంపై స్పందించిన ఆమె విద్యుత్ శాఖ సీఎండి తో చర్చించి కోసం గూడా గ్రామస్తులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను ఆయనకు వివరించారు. తక్షణమే ఆ గ్రామానికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన విద్యుత్ శాఖ సీఎం డి తక్షణమే ఆ గ్రామానికి విద్యుత్తును ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించడంతో యుద్ధప్రాతిపదికన విద్యుత్ స్తంభాలను వేసి కేవలం నాలుగు నెలల్లోనే కోసం గూడ గ్రామానికి విద్యుత్ శాఖ విద్యుత్ వెలుగులను అందించింది. దీంతో ఆనందం వ్యక్తం చేస్తూ జడ్పీ ఛైర్ పర్సన్ చొరవలనేతమ గ్రామానికి విద్యుత్తు వెలుగులు వచ్చాయంటూ కోసంగూడ గ్రామస్తులు శనివారం తమ గ్రామానికి రావాలంటూ ఛైర్ పర్సన్ సుభద్రను గ్రామస్తులు ఆహ్వానించారు. దీంతో గ్రామస్తుల అభ్యర్థన మేరకు రహదారి సదుపాయం కూడా సక్రమంగా లేని ఆ గ్రామానికి ఛైర్ పర్సన్ సుభద్ర తమ కార్యకర్తలతో రెండు కిలోమీటర్ల మేర కాలినడకన గ్రామానికి చేరుకున్నారు. దీంతో గ్రామానికి వచ్చిన సుభద్రను గ్రామస్తులు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ సరైన రహదారి సదుపాయం లేని కోసం గూడా గ్రామానికి త్వరలోనే పక్కా తారు రోడ్డు తో పాటు త్రాగునీటి సమస్యను కూడా పరిష్కరిస్తామని గ్రామస్తులకు ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు జెవివిఎన్ మూర్తి, సర్పంచ్ రత్న, సృజన కోట ఎంపీటీసీ సుబ్బలక్ష్మి, వైసిపి నాయకులు గణేశ్వరరావు, మోహన్ రావు, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీకి రక్తదానం చేసిన ఏబీవీపీ నాయకులు

పాడేరు, నవంబర్ 9, ప్రభాతవార్త




అల్లూరి జిల్లా జి.మాడుగుల మండలం, గెంజి గడ్డ గ్రామం కు చెందిన లోచాలి ఝాన్సీ ఆయన భర్త భీమశంకర్ నాయుడు ఆమె భార్యకు ప్రభుత్వ శిశు సంరక్షణ జిల్లా ఆసుపత్రి పాడేరులో చికిత్స పొందుతూ అత్యవసర రక్తం కావాలంటే ఏబీవీపీ పాడేరు శాఖ రాష్ట్ర గిరిజన సభ్యుడు టి.యోగి, అల్లూరి జిల్లా కన్వీనర్ పి.సూర్యరావు దీనికి స్పందించిన వెంటనే రెడ్ క్రాస్‌లో నిల్వచేసిన రెండు బ్లడ్ బ్యాంకులు ఇప్పించడం జరిగింది. ఈ విధంగా విద్యార్థుల సమస్యలతో పాటు సమాజంలో ఉన్న ప్రజల సమస్యలను పట్టించుకుంటూ ముందుకు వెళ్తున్న ఏబీవీపీ స్టూడెంట్ యూనియన్ పాడేరు నాయకులు. "రక్తాన్ని దానం చేయండి - చిన్న ప్రాణాలను కాపాడండి" ఈ కార్యక్రమంలో ఏబీవీపీ అల్లూరి జిల్లా కన్వీనర్ పి.సూర్యరావు, రాష్ట్ర గిరిజన సభ్యుడు టి యోగి, మర్రి వెంకట్, కొర్ర రమేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పశువుల కాపరి మృతి

కసింకోట, నవంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని సింగవరం గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన దాసరి ఆనంద్( 53) అనే వ్యక్తి గేదెలు మేపడానికి వెళ్లి గేదెలకు నీరు కోసం ఏలేరు కాలువలో దిగుతుండగా ప్రమాదవశాత్తు కాలువలో పడి పోయి నీటి ప్రవాహానికి కొట్టుకుపోతుండగా అక్కడే ఉన్న స్థానికులు చూసి బయటికి తీసి ఆనందను అనకాపల్లి అంబులెన్స్‌లో ఎన్టీఆర్ హాస్పిటల్‌కి తీసుకొని వెళ్లగా అక్కడ డాక్టర్ వైద్యులు పరీక్షించి చూడగా చనిపోయాడని నిర్ధారించినారు. మృతుని భార్య దాసరి లక్ష్మి ఫిర్యాదు మేరకు కసింకోట ఎస్సై మనోజ్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య లక్ష్మి ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారునికి శుక్రవారం పాముకాటుకు గురవడంతో అతను విశాఖపట్నం కెజిహెచ్ లో చికిత్స పొందుతున్నాడు. ఇంతలోనే తండ్రి ఆనంద్ మరణించడం తో సింగవరం గ్రామంలో విషాద సాయిలు అలముకున్నాయి.

## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్.ఐ చిన్నబాబు

రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త



గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చలితీవ్రత పెరుగుతున్న రీత్యా దొంగలు పగలు గ్రామాల్లో పరిస్థితి చూసి రాత్రివేళల్లో దొంగతనాలకు పాల్పడతారని జడ్డంగి ఎస్.ఐ చిన్నబాబు ప్రజలకు తెలియజేసారు. శనివారం ఓగిపాలెం గ్రామంలో పోలీస్ జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్.ఐ మాట్లాడుతూ విద్యుత్ కంచెలు వలన మనుష్యులకు ముప్పు ఉందని అన్నారు. గంజాయి సాగు, రవాణా, అమ్మడం, సహకరించడం నేరమని అన్నారు. యువత మద్యం, మత్తు పదార్థాలు జోలికి వెళ్లి ఉజ్వలమైన భవిష్యత్తును పాడు చేసుకోవద్దని అన్నారు. సారా, గంజాయి సమాచారాన్ని ఫోన్ నెంబర్ 944090 0766కు కాని, సి.ఐ 9440900764కు తెలుపవచ్చునన్నారు. సమాచారాన్ని తెలిపే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ. చిన్నబాబు, ఏ.ఎస్.ఐ సురేష్, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, గ్రామస్తులు, పోలీసులు పాల్గొన్నారు.

## ఈనెల 15 వరకు ప్రత్యేక శిబిరాలు

పాడేరు,నవంబర్ 9, ప్రభాతవార్త



తపాలా శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపిపిబి) ద్వారా కొత్త ఖాతాలను తెరవడం, ఆధార్ లింకేజీని సులభతరం చేయడానికి ఈ నెల 15వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్(డిబిటి) లబ్దిదారుల కోసం నిర్వహిస్తున్నట్లు పాడేరు సబ్ డివిజన్ పోస్టల్ ఇనెస్పెక్టర్ దిలీప్ ఒక ప్రకటనలో తెలిపారు.అల్లూరి జిల్లా యంత్రాంగం సహకారంతో గ్రామ, వార్డు చివాలయ స్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామని కొత్త ఐపిపిబి బ్యాంకు ఖాతాలను తెరవడం, ఇప్పటికే ఉన్న ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు (ఐపిపిబి) ఖాతాలను ఆధార్ను లింక్ చేయడం, ఎన్పిసిఐ (నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) మ్యాపింగ్ను సులభతరం చేయడం ప్రాథమిక లక్ష్యమని అయన తెలిపారు. ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న పాడేరు సబ్ డివిజన్ పరిధిలో సుమారు రెండు వేలపై చిలుకు పోస్ట్ ఆఫీసుల ద్వారా పునరుద్దరించడం జరుగుతుందన్నారు. ఈ ప్రత్యేక క్యాంపులు, అర్హులైన పౌరులందరికీ ఆర్థిక సాధికారత, ప్రభుత్వ ప్రయోజనాలను సజావుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయబడేలా పోస్టల్ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కలిసి పనిచేయనున్నారన్నారు. మరింత సమాచారం కొరకు లబ్దిదారులు తమ దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీసులను సంప్రదించాలని తెలిపారు. పాడేరు, జి.మాడుగుల, హుకుంపేట మండలాల్లో అన్ని బ్రాంచీ పోస్టఫిసుల్లో పోస్టుమాస్టర్లు ముమ్మరంగా ఐపిపిబి ఖాతాలు తెలిరించేందుకు లబ్ధిదారుల వద్ద నిమగ్నమయ్యారు. ఇప్పటి వరకు ఎన్పిసిఐ లింక్ అవ్వని లబ్దిదారులు తమ సమీపంలో ఉన్న తపాలా కార్యాలయంలో చేరుకుని వెంటనే కొత్త ఐపిపిబి ఖాతా తెరవాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీటీసీ ఎంపీటీసీ "మధు"

నక్కపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త



నక్కపల్లి మండలం,వేంపాడు గ్రామంలోజాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీటీసీ కుంచే మధు శనివారం పరిశీలించారు. ఈ మేరకు ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించగా 100 రోజులు ఉపాధి అయిపోతే పనికి రానివ్వడం లేదని అన్ని రోజులు పని కల్పించేలా చర్యలు తీసుకోవాలని కూలీలు కోరారు. దీనిపై స్పందించిన ఎంపీటీసీ అధికారులు దృష్టికి తీసుకుని వెళ్లిసమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పల్లా రాంబాబు,గ్రామ పెద్దలు పిట్టా నాగేశ్వరరావు, బోసి సింహాద్రి,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు కో-ఆర్డినేటర్‌గా జిఏ నారాయణరావు

ఆరిలోవ, నవంబర్ 9, ప్రభాతవార్త



త్వరలో జరగనున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు కో-ఆర్డినేటర్‌గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్ మాజీ సభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి ఏ నారాయణరావును ఏఐసీసీ నియమించింది. గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉత్తరాంధ్ర ఏజెన్సీ జిల్లాల ఇంచార్జుగా వ్యవహరించిన నారాయణరావుకు ఏఐసిసి కమిటీల్లో పనిచేసిన అనుభవం ఉంది. ప్రస్తుత ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఏఐసిసి సమర్థవం తమైన యువ నాయకులను ఆయా రాష్ట్రాల నుంచి నియమించి తద్వారా ఎన్నికల్లో మంచి ఫలితాలను రాబట్టాలని భావించి మహారాష్ట్రలో తెలుగు వాళ్ళు ఎక్కువగా ఉన్న కొల్హాపూర్ జిల్లాలో కొన్ని నియోజకవర్గాలు బాధ్యతలు కూడా అప్పచెప్పింది. ఇంతటి బాధ్యతలను తనకి అప్పగించినందుకు ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ, భారతదేశ యువనేత రాహుల్‌గాంధీకి, జాతీయ నాయకులు కేసి వేణుగోపాల్‌కి, పిసిసి అధ్యక్షులు డాక్టర్ సాకే శైలజనాథ్‌కి, ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## చినగదిలి సాయిబాబా ఆలయంలో స్వాములకు అన్నదానం

ఆరిలోవ, నవంబర్ 9, ప్రభాతవార్త



చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయంలో అయ్యప్ప దీక్ష తీసుకున్న స్వాములకు మండల కాలం అన్నదానం కార్యక్రమాన్ని శనివారం నుండి ప్రారంభించినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ వానపల్లి అప్పారావు తెలిపారు. ఈ అన్నదానం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జీవీయంసీ అడిషనల్ కమిషనర్-1 రేలంగి సోమన్నారాయణ దంపతులు హాజరై వారి చేతులు మీదుగా ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా వానపల్లి అప్పారావు మాట్లాడుతూ ప్రతి రోజు మధ్యాహ్నం 250 మంది అయ్యప్ప స్వాములకు రానున్న సంక్రాంతి వరకు భోజన సౌకర్యం సమకూరుస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 16వ తేదీన శబరిమలైలో అయ్యప్ప ఆలయ ద్వారాలు తెరుస్తున్న రోజున మా ఆలయంలో ఉన్న అయ్యప్ప దేవాలయంలో పెద్ద ఎత్తున పడిపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయ వేద పండితులు నగేష్ శర్మ, ప్రభాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## విఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్‌కు అభినందనలు

ఆరిలోవ, నవంబర్ 9, ప్రభాతవార్త



విఎంఆర్డీఏ ఛైర్మన్‌గా ప్రణవ్ గోపాల్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. విశాఖ తూర్పు నియోజకవర్గం నుంచి ప్రతిష్టాత్మకమైన విఎంఆర్డీఏ ఛైర్మన్‌గా నియమితులైన ప్రణవ్ గోపాల్‌ను శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో విశాఖ పార్లమెంటరీ ఎస్సీ సెల్ అధ్యక్షులు, 9వ వార్డు ఇంచార్జు బుడుమూరి గోవింద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాం అందజేసి అభినందనలు తెలిపారు.

## విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలి

### శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హారేంధిర ప్రసాద్

ఆరిలోవ, నవంబర్ 9, ప్రభాతవార్త



విద్యార్థులను ఉత్తమ ప్రతిభావంతు టలుగా తీర్చిదిద్దాలని, దానికి గల కసరత్తును చేయాలని శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాల బోధకులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హారేంధిర ప్రసాద్ అన్నారు. ఈ మేరకు శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలను సందర్శించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కాసేపు మాట్లాడారు. విద్యార్థులు రాసిన నోటు పుస్తకాలను ఆసాంతం ఆసక్తిగా చూసిన కలెక్టర్... ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు చేశారు. తప్పులను సరిదిద్దాలని, మనసుతో పని చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మొక్కబడిగా పని చేయొద్దని, అంకితభావంతో బోధన చేయాలని అప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయని హితవు పలికారు. అనంతరం అదే పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను తిలకించిన ఆయన నిర్వాహకులను, విద్యార్థులను అభినంధించారు. డ్రాయింగ్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆరుగురు విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా అవార్డులు, ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ క్రమంలో పాఠవాల పరిసరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్వహణ, ఇతర అంశాలపై సంబంధిత అధికారులను పలు సూచనలు చేశారు. ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని , విద్యార్థుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

## ఐదు కేజీల గంజాయి పట్టుకున్న పోలీసులు



పాచిపెంట, నవంబరు 9 ప్రభాతవార్త :

జాతీయ రహదారి పి.కోనవలస చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా గురువారం విజయవాడకు చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయి అక్రమ రవాణా చేస్తుండగా పట్టుకున్నట్లు ఎస్.ఐ వెంకట్ సురేష్ విలేకర్లకు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అనంతరం సాలూరు రూరల్ సిఐ, పాచిపెంట ఎస్.ఐ, సిబ్బంది సహాయంతో సదరు పట్టుబడిన ఇద్దరు ముద్దాయిలకు గంజాయి అమ్మినటువంటి ఒడిశాకు చెందిన మరోక ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

## ఘనంగా అయ్యప్పస్వామి అంబలం పూజ



కురుపాం, నవంబరు 9 ప్రభాతవార్త

ఆధునిక శోభలతాదేవి కాలనీకి చెందిన గుడిపేల శివ స్వామి శనివారం ఆయన నివాసంలో అంబలం పూజ ఘనంగా నిర్వహించారు. శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప సన్నిదానం గురుస్వాములు పాడి ప్రభాకర్‌స్వామి, కొత్త కోట సూర్యారావు గురుస్వామి ఆధ్వర్యంలో ఉత్సవ విగ్రహాలకు అభిషేకం, కళశపూజ అంగపూజ, మండప పూజ వేదమంత్రాలతో చేపట్టారు. కురుపాం పరిసర సన్నిదానాలు స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## తాటిపూడి పర్యాటక ప్రాంత అభివృద్ధికి అడుగులు



శృంగవరపుకోట, నవంబరు 9 ప్రభాతవార్త

మండల పరిధిలో ఉన్న తాటిపూడి పర్యాటక అభివృద్ధికి అడుగులు పడుతున్నట్లు తెలుస్తుంది. గతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా తాటిపూడి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందలేదు మరి ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి శ్రీకారం చుడుతున్న నేపథ్యంలో తాటిపూడి కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి నోచుకోనుంది. తాటిపూడి పర్యాటక ప్రాంతానికి అంతా అనుకూలంగా ఉంటుంది పచ్చని చెట్లు, ఆహ్లాదకరమైన వాతావరణం, నాలుగు కొండలు మధ్య గొస్తనీ నది ఉంది. ఇక గతంలో గొస్తనీ నదిలో పర్యాటకులు కోసం బోటుషికారు కూడా ఏర్పాటు చేశారు. అయితే కొన్ని కారణాలు వల్ల బోటు షికారును నిలిపివేశారు. మరి తాటిపూడిని సందర్శించేందుకు ప్రతి ఏటా కార్తీక మాసం పిక్నిక్‌ల సమయంలో అలాగే వేసవి శెలవుల్లో వేల సంఖ్యలో పర్యాటకులు తరలి వెళుతుంటారు. మరి తాటిపూడిలో బోటుషికారు నిలిచిపోవడం, హోటల్స్, రిసార్ట్స్ లేకపోవడంతో ప్రతీ యేటా పర్యాటకుల సంఖ్య తగ్గు ముఖం పడినట్లు సమాచారం. మరి ఇప్పటికిఐనా తాటిపూడిని పూర్తి స్థాయిలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇక తాటిపూడి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా కలెక్టర అంబేద్కర్ ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తుంది. మరోక శుభపరిణామం ఏమిటంటే టాటా సంస్థకు చెందిన ఐహెచ్‌సిఎల్ గ్రూప్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ రోహన్ రానడే నేతృత్వంలో నలుగురు సభ్యులు బృందం ఇటీవల తాటిపూడి ప్రాంతాన్ని సందర్శించి రిజర్వాయర్ ప్రాంత మ్యాప్‌ను పరిశీలించారు. తాటిపూడిలో హోటల్స్ రిసార్ట్స్ ఏర్పాటుపై సంబందిత అధికారులతో చర్చించినట్లు సమాచారం మొత్తం తాటిపూడి పర్యాటక ప్రాంతం అభివృద్ధిపై అడుగులు పడుతున్నట్లు తెలుస్తుంది.

## మలుపులు గుర్తించి రోడ్డు మరమ్మతులు



మెంటాడ, నవంబరు 9 ప్రభాతవార్త

మండలంలోని శనివారం ఆంధ్ర రోడ్డు ప్రమాదకరం మలుపులను గుర్తించి ఎస్.ఐ సీతారాం రోడ్డుపై మెటల్ వేసి జెసిబితో చదును చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణకై ప్రజలు ప్రమాదాలు బారి నుంచి తప్పించాలని సదుద్దేశ్యంతో గొయ్యిలో గుంతలలో మెటల్ నింపి జెసిబితో చదును చేస్తున్నారు. ఇది చూసి వాహనదారులు పలువురు గ్రామ ప్రజలు ఎస్.ఐ సీతారాంను అభినందిస్తున్నారు.

## ఓటరు నమోదుపై స్పెషల్ డ్రైవ్



మెరకముడిదాం, నవంబర్ 9 ప్రభాతవార్త :

మండలంలో ఉన్న ప్రతి ఒక్క పోలింగ్ స్టేషన్ దగ్గర స్పెషల్ క్యాంపెన్ ప్రోగ్రాంలో భాగంగా బిఎల్ఒ ఆధ్వర్యంలో ఓట్లు చేర్పు చేస్తున్నారు. శనివారం మండలంలో కొత్తకర్ర పోలింగ్‌స్టేషన్‌ని సర్వేయర్ బి.శంకరరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సర్వేయర్ తెలుపుతూ శని,ఆదివారాలు శెలవులు అయినప్పటికీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ క్యాంపెయిన్ ప్రోగ్రాంలో భాగంగా ఈ ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. కొత్తగా ఓటర్లు నమోదు చేసుకునేందుకు ఇదోక సదవకాశమని, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ఓట్లు చేర్పు బిఎల్ఒల ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ శంకరరావుతో పాటు బిఎల్ఒ బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ అధ్యాపకుల ఐక్యవేదిక



పార్వతీపురం, నవంబర్ 9 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మన్యం జిల్లా కాంట్రాక్ట్ ఉద్యోగుల ఐక్యవేదికను శనివారం స్థానిక జూనియర్ కళాశాలలో నిర్వహించారు. తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళు సామరస్యంగా వాటిని సాధించుకునే ఉద్దేశ్యంతో ఈ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఐక్యవేదిక సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో జిల్లాకు సంబందించి ఎనిమిది మంది సభ్యులను స్టేట్‌కి సంబందించి ఒక సభ్యుని ఎన్నుకోవడం జరిగింది. ఈ విధంగా అన్ని ఇజల్లాలోను బాడీలను ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భగా స్టేట్ మెంబర్‌గా ఎన్నికైన పి.సి.హెచ్ శర్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం జారీ చేసిన జివో 114 ప్రకారం దాదాపు పదివేల మంది ప్రభుత్వ జూనియర్ కళాశాల కాంట్రాక్టు ఉద్యోగులలో దాదాపు రెండు వేల మందికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. ఈ ఐక్య వేదిక ముఖ్య ఉద్దేశ్యం ప్రభుత్వం దృష్టికి సామరస్యంగా తమ సమస్యలను తీసుకెళ్ళి, అలాగే మిగతా కాంట్రాక్టు ఉద్యోగులకు కూడా రెగ్యులేషన్ చేసే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించి తమ లక్ష్యాన్ని సాధించాలన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



వేపాడ, నవంబరు 9 ప్రభాతవార్త

మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి మురళీకృష్ణ, అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాములమ్మ శనివారం పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. మండలంలో 19న పోలింగ్ కేంద్రాన్ని ఇఆర్ఒ పరిశీలించగా 72,73,74,79,80 పోలింగ్ కేంద్రాను ఏఈఆర్ఒ పరిశీలించారు.

## పారిశుద్ధ్యంపై శ్రద్ధ పెట్టండి : డిపిఒ



కొత్తవలస, నవంబరు 9 ప్రభాతవార్త :

గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం మండలంలోన ఉత్తరాపల్లి పంచాయతీ పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు వ్యాధులకు దూరంగా ఉండాలని మరిగించిన నీరును తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాపల్లి పంచాయతీ కార్యదర్శి రత్నమాలిక, చిన్నిపాలెం పంచాయతీ అధికారి సతీష్, సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్యామలాంబ పండుగ సాంప్రదాయ నియమాలు : మంత్రి



సాలూరు, నవంబరు 9 ప్రభాతవార్త

సాలూరు పట్టణ శ్రీ శ్యామలాంబ అమ్మవారి పండుగ వచ్చే ఏడాది మే నెల 19,19,20 తేదీల్లో జరుగుతుందని ఉత్సవ కమిటీ నిర్ణయించడం మంత్రి సంధ్యారాణి ప్రకటించడం జరిగింది. శనివారం ఉదయం అందులో భాగంగా మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద సంధ్యారాణి ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. శ్రీవ్యామలాంబ జాతర కోసం పండితులు ఖరారు చేసిన సాంప్రదా నియమాలను ఏ విధంగా పాటించాలో మంత్రి వెల్లడించారు. అమ్మవారి ఘటాల ఊరేగింపు, తొలేళ్ల, ఉయ్యాల కంబాబ, అలాగే సిరిమానోత్సవం ఏ తేదీలలో ఏ సమయంలో నిర్వహించాలో దర్మకర్త, యువరాజు వ్కిమ చంద్ర సన్యాసిరాజు సమక్షంలో సంధ్యారాణి ప్రకటించారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే భంజ్‌దేవ్, ఉత్సవ కమిటీ అద్యక్షుడు అప్పారావు, నిమ్మాది చిట్టి, కేతిరెడ్డి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ఒకరు అరెస్టు!



రామభద్రపురం, నవంబరు 9 ప్రభాతవార్త

2019 సంవత్సరంలో జరిగిన గంజాయి కేసులో చందా రాజశేఖర్ (35) అల్లూరి సీతారామరాజు జిల్లా పెపుట్టు గ్రామం తామరవీధికి చెందిన రాజశేఖర్ రామభద్రపురం బైపాస్ రోడ్డువద్ద పట్టుకుని అరెస్టు చేసినట్లు సిఐ నారాయణరావు తెలిపారు. ఈ కేసు నమోదు చేసి ఐదు సంవత్సరాలు అయ్యిందని రామభద్రపురం మండల కొట్టక్కి గ్రామ కాకర్లవలస జంక్షన్ వద్ద 2.60 కేజీల గంజాయితో అప్పట్లో ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నామన్నారు. ఇతని వెంట ఏఎస్ఐ అప్పారావు, కానిస్టేబుల్ నాగేంద్ర తదితరులు ఉన్నారు. రాజశేఖర్‌ను అరెస్టు చేసి కోర్టుకు తరలిస్తామన్నారు.

## తూర్పుకాపు డెవలప్ మెంటు కార్పొరేషన్ ఛైర్మన్‌గా పాలవలస



విజయనగరం, నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి

విజయనగరం తూర్పుకాపు డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఛైర్మన్‌గా జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విజయనగరం జనసేన సీనియర్ నాయకురాలు పాలవలస యశస్విని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టులో అడ్వకేట్‌గా ఉన్న యశస్వి 2019 ఎన్నికల్లో విజయనగరం శాసనసభ నియోజకవర్గ తరపు నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. అనంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్నారు. 2019 నుంచి 2924 ఎన్నికల వరకు జనసేన పార్టీని విజయనగరం జిల్లాలో క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలు నిర్వహించేందుకు తమ ఎంతగానో శ్రమ పడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పార్టీలో కష్టపడిన వారికి ఖచ్చితంగా పదవులు ఇస్తామని పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు పాలవలస యశస్వికి తూరుప కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పదవిని కేటాయించడం జరిగింది. ఈ మేరకు పదవి లభించడంపై విజయనగరం జిల్లా జనసేన కార్యకర్తలు, సంతోషాన్ని వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## ఆదిత్య థియేటర్లో మట్కా న్యూ పోస్టర్ రిలీజ్



విజయనగరం, నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి

వరణ్‌తేజ్ మట్కా న్యూ పోస్టర్ రిలీజ్ కార్యక్రమం ఆదివారం విజయనగరం అదిత్య థియేటర్లో జరుగుతుందని మెగా అభిమాన నాయకులు తెలియజేశారు. శనివారం హోటల్ జిఎస్ఆర్‌లో జరిగిన సమావేశంలో అభిమాన సంఘం నాయకులు గురాన అయ్యలు, త్యాడ రామకృష్ణ, రాంకీ, కె.కృష్ణారావు, ఎంటి రాజేస్, పిడుగు సతీష్, కెలక్ష్మణ్, వై.చక్రవర్తి, ఎం.శ్రీనివాస్‌కుమార్, ఎల్లారావు తదితరులు మాట్లాడుతూ మట్కా న్యూ పోస్టర్ రిలీజ్ మెగా హీరో వరణ్‌తేజ్ చేతుల మీదుగా జరుగుతుందని తెలియజేశారు. ఆదివారం ఉదయం 10.30 గంటలకు అదిత్య థియేటర్లో పోస్టర్ రిలీజ్ జరుగుతుందన్నారు. మెగా అభిమానులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వీడియో కాల్‌లోలో ఆపరేషన్ చికిత్స వికటించి శిశువు మృతి



చీపురుపల్లి, నవంబరు 9 ప్రభాతవార్త

వీడియో కాల్‌లో డాక్టర్ సలహాలు తీసుకుంటూ కనీస అర్హతలు లేని నర్సులు శస్త్ర చికిత్సలు నిర్వహించడంతో చికిత్సలు వికటించి శిశువు మృఇ చెందిన సంఘటన విజయనగరం జిల్లా చీపురుపల్లి పట్టణంలో సంచలనం రేపింది. ఈ సంఘటనకు సంబందించిన బిన్న కథనాలు వినిపిస్తున్నప్పటికీ ఆసుపత్రి యాజమాన్యంకు, మృతి చెందిన శిశువు కుటుంబానికి మధ్య ఒప్పందం కుదిరిన సంఘటన స్థానికంగా హల్‌చల్ చేస్తుంది. గరివిడి మండలం కాపుశంబాం గ్రామానికి చెందిన ఏ నూతల గౌరనాయుడు నెలలు నిండిన తన భార్య మౌనికను చీపురుపల్లి స్టేట్‌బ్యాంకు వెనుకల ఓ ప్రైవేటు ఆసుపత్రికి ప్రసవం కోసం చేర్పించారు. ఆసుపత్రిలో వైద్యుల పరిశీలించి ప్రసవానికి సమయం ఉందంటూ ఆసుపత్రిలో ఉంచారు. ఎప్పటికీ సాదారణంగా నొప్పులు రాకపోవడంతో సాయంత్రం ఆరు గంటల సమయంలో శాస్త్ర చికిత్సలు నిర్వహించాలంటూ బాదితులకు ఆసుపరతి సిబ్బంది తెలపడంతో వారు అంగీకరించారు. ఈ సమయంలో అర్హతలు గల డాక్టర్ లేకపోయినప్పటికీ వీడియో కాల్ ద్వారా డాక్టర్ సంప్రదించి కనీస అర్హతలు లేని కొంతమంది నర్సులు శస్త్ర చికిత్సలు నిర్వహించడంతో శిశువు మృతి చెందినట్లు కొంతమంది ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా చికిత్స సమయంలోనే శిశు మృతి చెందినప్పటికీ హాస్పటల్ వర్గాలు బందువులకు తెలియజేయకుంఆ ఠాగూర్ సినిమా మాదిరిగా సాయంత్రం వరకు సినీపక్కిలో డ్రామాలు ఆడారంటూ కొంతమంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం సమయానికి శిశు ఆరోగ్యం బాగోలేదు విజయనగరం తరలించాలంటూ ఆసుపత్రి వర్గాలు తెలియజేయడంతో బాదితులు అనుమానంతో శిశువుని పరిశీలించగా అప్పటికే శిశువు మృతి చెందినట్లు తెలియజేయడంతో వారు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. స్థానిక వైఎస్సార్‌సిపి పార్టీకి చెందిన నాయకుడు కలుగజేసుకుని ఆసుపత్రి యాజమాన్యం బాదితులు ఇరువర్గాల మధ్య ఒప్పందం కుదిరిచినట్లు స్థానికంగా ప్రచారం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలోనే సమాచారనాఇ్న బయటకు పొక్కనీయకండుడా ఆసుపత్రి యాజమాన్యం కొంతమంది సమాచారం ప్రతినిధులతో కూడా మీలాకత అయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చీపురుపల్లిలో ప్రభుత్వ ఆసుపత్రి ఉండగా గతంలో ఎన్నో ప్రసవ కేసులను విజయవంతంగా ముగించిన ప్రభుత్వ ఆసుపత్రిని విడిచి అక్కడ పని చేస్తున్న కొంతమంది వైద్య సిబ్బంది సూచనల మేరకు వేలాది రూపాయలు ఖుఋ్చ చేసుకుంటూ సదరు ప్రైవేటు ఆసుపత్రికి కేసుల బదిలీ చేస్తున్నారంటూ ఆరోపణలు వినస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు అధికారులు దృష్టిసారించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


## పోలీసు దౌర్జన్యాలపై వెస్సార్‌సిపి న్యాయ పోరాటం



విజయనగరం, నవంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి

పోలీసు యంత్రాంగం చంద్రబాబు, లోకేష్ గుప్పెట్లోకి వెళ్ళి మానవ హక్కులను అరిస్తోం దని పోలీసు దౌర్న్యత్యలపై వైఎస్సార్‌సిపి, న్యాయ పోరాటం చేస్తుందని ఉమ్మడి విజయనగరం జల్లా వెస్సార్ పార్టీ అద్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా పరిధిలో పార్టీ నేతలను, సోషల్ మీడియా కార్యకర్తలతో కలిసి స్థానిక డిఎస్పీ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించి అనంతరం మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేవ్ రాష్ట్రంలోని టీడీపీ కూటమి అసమర్థ పాలనను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తే వేదిస్తున్నారని జిల్లా వెఎస్సార కాంగ్రెస్‌పార్టీ అద్యక్షుడు చిన్నశ్రీను మండి పడ్డారు. సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టారని, పలు చోట కేసులు పెట్టారనానరు. సోషల్ మీడియా కార్యకర్తలను ఉగ్రవాదులను హించించినట్లు హింసించారని ఒక మహిళను ఐదు రోజులు చిత్ర హింసలు పెట్టారన్నారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల ఎస్పీతో పాటు డీజిపికి ఫిర్యాదు చేస్తాం పోలీస్ అధికారులు చట్టబద్దంగా వ్యవహరించాలి పోలీసు యంత్రంగా మానవహక్కులు హరిస్తుందన్నారు. పోలీస్ దౌర్జన్యాలపై వైఎస్సా ఆర్‌సిపి న్యాయ పోరాటం చేస్తుందని అన్నారు.

## సమస్యలు ఎమ్మెల్యేకి తెలిపిన గ్రామీణ వైద్యులు



లక్కవరపుకోట, నవంబరు 9 ప్రభాతవార్త

సంగం నాయకులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్.కోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్లలలితకుమారికి వినతి పత్రం ద్వారా విన్నవించారు. గ్రామీణ వైద్యుల శిక్షణ కమ్యూనిటీ పారామెడికల్ జీవో నెంబరు 465 కొనసాగించాలని ఈ నెల 11న ప్రారంబం కాబోతున్న శాసనసభ సమావేశాలలో ఆర్ఎంపి గ్రామీణ వైద్యుల సమస్యల పట్ల గుర్తింపు జీరో ఆవర్‌లో మాట్లాడాలనిఈ సందర్భంగా ఆమె కోరారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి సమస్యలను తీసుకెళ్తానని నావంత గ్రామీణ వైద్యులను గుర్తింపునకు తగు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జోనల్ వ్యవస్థాపక అద్యక్షుడు రాష్ట్ర ఫెడరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జజంగం జోషి, విజనయగరం జిల్లా అద్యక్షుడు గెద్ద చిరంజీవి, స్థానిక నియోజకవర్గ ఆర్ఎంపిలు అల్లు ఆనంద్, ప్రభాకర్, సురేష్ గొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నెల్లిమర్ల,నవంబరు 9 ప్రభాతవార్త

ఓటర్ల నమోదు ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రజలు, యువకులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బి.సుదర్శనరావు , ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార వివిఆర్ జగన్నాధరావు సూచించారు. ఓటర్ల నమోదు, జాబితాలో సవరణలు, అభ్యంతరాల స్వీకరణకు సంబంధించి మండలంలోని 70 పోలింగ్ కేంద్రాల పరిధిలో శనివారం బిఎల్ఓల ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపెయినింగ్ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా స్థానిక రామతీర్థం జంక్షన్ పాఠశాలలోని పోలింగ్ స్టేషన్ నం.27,28,29,30ల పరిధికి సంబంధించిన కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లోని కేంద్రాలను తహసీల్దార్ సుదర్శనరావు, డిప్యూటీ తహసీల్దార్ జగన్నాధరావు పరిశీలించారు. బిఎల్ఓలకు తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కేంద్రాలు ఆదివారం కూడా కొనసాగుతాయని అన్నారు. 18 ఏళ్ల వయసు నిండిన యువకులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## రెండు వాహనాలు ఢీ ఇద్దరుకు గాయాలు



చీపురుపల్లి, నవంబరు 9 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రధాన రహదారిలో సంతానలక్ష్మి కోవెల సమీపంలో శనివారం నాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. మండలంలోని పత్తికాయవలస గ్రామానికి చెందిన పి.రామారావు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఎదురుగా వస్తున్న ఉప్పర ఆదినారాయణ వ్యక్తి ఎదురెదురుగా ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు కాగా చీపురుపలి ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆసుపత్రి సిబ్బంది ప్రధమ చికిత్సలు నిర్వహించి పోలీసులకు సమాచారం అందజేశారు.

## జోడుపదవులతో నాయకుల్లో జోష్



బొబ్బిలి, నవంబరు 9 ప్రభాతవార్త

గత కొంతకాలంగా స్తబ్దతగా ఉన్న తెలుగు తమ్ముళ్లు పదవులతో జోష్ ఉన్నారని చెప్పొచ్చు. శనివారం రాష్ట్ర పార్టీ జాతీయనాయ అధ్యక్షుడు నారాచంద్రబాబునాయుడు రెండు కార్పొరేషన్ పదవులు దక్కడంతో నియోజకవర్గ అభిమానుల్లో, ప్రజల్లో హర్షాతిరేకాలు వెల్లివెత్తాయి. బొబ్బిలి అర్బన్‌డెవలెప్‌మెంటు ఆధారిటీ ఛైర్మన్ గా తెంటు లక్ష్మంనాయుడును, ఏపి ఫారెస్టు డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఆర్‌విఎస్‌కె సుజయ్‌కృష్ణరంగారావును నియమించడంపై బొబ్బిలి నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లలోజోస్ వచ్చింది. మాజీ మంత్రి ఆర్‌విఎస్ సుజయ్‌కృష్ణరంగారావు గతంలో గనులశాఖమంత్రిగా ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్ర జోన్2లో కోర్డినేటరుగా పార్టీ ఇచ్చింది. ఆపదవిని సమర్ధవంగా నిర్వహించడంతో ఆయనకు రాష్ట్ర నాయకత్వం ఏపి పారెస్ట్ డెవలెప్ట్‌మెంట్ ఆధారిటీ పదవి ఇచ్చి ఈప్రాంతప్రజలను మంచి స్థానంలో నిల బెట్టిందని హర్షంవ్యక్తం చేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మంనాయుడుకు అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మన్ ఇచ్చి రాజనీతిని వెల్లడించారు. తెలుగు దేశం ప్రభుత్వం ఎన్నికలముందు తెలుగు తమ్ములకు ఇచ్చి మాట ప్రకారం సమిచిత స్థానం కల్పించారని, ఇక్కడ పార్టీకోసం కష్టపడినవారిక పదవులు దక్కుతాయని తెలుస్తుంది. ఆలా రెండు పదవులు అందజేయడంతో తెలుగుతమ్ములలో హర్షం వ్యక్తమవుతుంది.

## దళిత హక్కుల సాధన కోసం కేంద్రానికి వినతి పత్రం



బొబ్బిలి, నవంబరు 9 ప్రభాతవార్త

దళిత హక్కులు సాధన కోసం కేంద్రానికి వినతి పత్రం అందజేస్తానని రాష్ట్ర అంబేద్కర్ పోరాట సమితి అధ్యక్షుడు సోరు సాంబయ్య వెల్లడించారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అనాది నుంచి దళితలకు జరుగుతున్న అన్యాయాన్ని ఒక్క విద్యావంతుడు ,ఒక్క రాజకీయనాయకుడు పట్టించుకున్న దాఖలాలు కనిపించలేదని దీనికోసం కేంద్రానికి వినతి పత్రం అందజేస్తానని అంబేద్కర్ పోరాట సమితి రాష్ట్ర అద్యక్షుడు సోరు సాంబయ్య విలేకర్ల సమావేశంలో అన్నారు. దేశ స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తూన్నా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయసాధనకు ఒక్క నాయకుడు కృషి చేయకపోవడంపై ఆయన ఆక్షేపించారు. రోజు రోజుకు దళిత బాలికలపై ఆత్యాచారాలు ఎకువైన ఒక్క సారి కూడా చట్టసభలలో ప్రస్తావించకపోవడంపై ఆయన విరుచుకు పడ్డారు. అంబేద్కర్ పెట్టిన రాజ్యాంగవల్ల చట్టసభలకు ఎంపికి కాబడ్డ ఎస్సీ, ఎస్టీ ఎంపి ఎమ్మెల్యేలు దళితులకు జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం చేయని వ్యక్తులు ఇంకా ఉన్నారన్నారు. చాలా కేసులు ధలితులువి సుప్రీమ్ కోర్టులో పెండింగులో ఉంచారే తప్పు ఎక్కడ న్యాయం జరిగే ధాఖలాలు లేవని అన్నారు. వాటిపై అంబేద్కర్ పోరాట సమితి డిల్లీకి చేరి న్యాయ బద్దంగా తెలియజేస్తామని బ్రోచర్ విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం గోపాలరావు జనరల్ సెక్రటరీ ,గుంట ప్రకాష్ , ఎర్రాపు అనందరావు తదితరులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారావం సభను జయప్రదం చేయండి



గజపతినగరం, నవంబరు 9 ప్రభాతవార్త

హిందూ దేవాలయాలు స్వయం ప్రతిపత్తి కోసం విజయవాడలో వచ్చే ఏడాది జనవరి 5వ తేదీన విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జాతీయ ఉద్యమంలో భాగంగా లక్షలాది మందితో హైందర శంఖారావం పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ,దీనికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆర్ఎస్ఎస్ నాయకులు పలుపునిచ్చారు. బహిరంగ సభ సన్నాహక సమావేశం శనివారం గజపతినగరంలో నియోజక వర్గ స్థాయి ఆర్ఎస్ఎస్ సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర బ్ంగా వారు బ్రోచర్‌ను విడుదలచేశారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ ప్రాంత దర్మ ప్రసార సంయోజిక్ పొగిరి సూర్యనారాయణ, విభాగ్ సంచాలక్ డాక్టర్ కృష్ణంరాజు మాట్లాడారు. మన దేవాలయాల సంర క్షణకు ప్రభుత్వ పాలన నుంచి దేవాలయాలు హిందువులు నిర్వహించుకునే స్వయం ప్రతిపత్తి కోరకు ఈ సభ ఉద్దేశం అన్నారు ప్రతి హి.ందువు హైందవ శంఖారావానికి తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం ఖండ కార్యవాహకులు దామోదర్ రావు, గణపతిరావు,బిజెపి రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, సమరసత సేవా ఫౌండేషన్ సంయోజకులు రాగాల బలరామ్‌నాయుడు, గజపతినగరం అసెంబ్లీ కన్వీనర్ సరిది దుర్గా ప్రసాద్, సహకార్యదర్శి సన్యాసిరావు వివిధ క్షేత్ర ప్రముఖులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలు నరికివేత నిందితుడ్ని గుర్తించాలి



నెల్లిమర్ల, నవంబరు 9 ప్రభాతవార్త

మండలంలోని కొండగుంపాం రెవెన్యూ పరిధిలో వేసిన ఆఫ్రిగన్ మహాగని మొక్కలను గుర్తు తెలియని దుండగులు నరికివేశారని బాధితుడు పతివాడ మధుసూదనరావు ఆవేదన చెందారు. ఈ మేరకు నెల్లిమర్ల పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. మొక్కలకు నీరు పెట్టేందుకు తోటలోనికి వెళ్లగా 250 మొక్కలు నరికివేసి ఉన్నట్లు గుర్తించినట్లు ఆయన వివరించారు. పోలీసులు విచారణ చేసి నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, తనకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

ఇండియన్ బ్యాంక్
లంకవానిపాలెం బ్రాంచ్
మెయిన్ రోడ్డు, లంకవానిపాలెం గ్రామం, పిండ్రంగి పోస్ట్, కె.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా - 535183

(Appendix IV) స్వాధీనత ప్రకటన

రూలు 8(1) ప్రకారం (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, సెక్షన్ 13 (12)లోని 8 మరియు 9 నిబంధనలను అనుసరించి ఇండియన్ బ్యాంక్‌కు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ ఋణగ్రహీత: కుమారి దొగ్గా ఇంధిర, తండ్రి: శ్రీనివాసరావు దొగ్గా, సహ – ఋణగ్రహీత: శ్రీ దొగ్గా శ్రీనివాసరావు, తండ్రి: దొగ్గా శ్రీరాములు నాయుడు, ఇరువురి నివాసం : డోర్ నెం.1-1, 1-1ఎ, కుమ్మపల్లి గ్రామం, వేపాడ మండలం, విజయనగరం జిల్లా వారు మా లంకవానిపాలెం బ్రాంచ్ నకు చెల్లించవలసిన బకాయి తేది.17.08.2024 నాటికి రూ.14,98,518/- (అక్షరాల పద్నాలుగు లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఈ నోటీసు అందిన 60 రోజులలోగా ఇండియన్ బ్యాంక్ వారికి చెల్లించవలసినదిగా తేది. 17-08-2024న ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు & హామీదారులు విఫలమైనందున సదరు చట్టం సెక్షన్ 13(4)తో పాటు రూలు 8 & 9 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.08-11-2024న స్వాధీనతలోనికి తీసుకోవడమైనదని బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదనీ, ఎటువంటి లావాదేవీలైనా తేది.17.08.2024 నాటికి బకాయి రూ.14,98,518/- (అక్షరాల పద్నాలుగు లక్షల తొంభై ఎనిమిది వేల ఐదు వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే) + వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఇండియన్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా బకాయిదారునికి మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడముకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

విజయనగరం జిల్లా, వేపాడ మండలం, కుమ్మపల్లి గ్రామం, డోర్ నెం.1-1, 1-1ఎ, ఆర్.ఎస్.నెం.95/40 వద్ద 2032.80 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలంలో (G+1) ఆర్‌సిసి భవనం ఇంటితో గల యావత్తు ఆస్తి. మొత్తం ఆర్‌సిసి భవనం హద్దులు: ఉత్తరం : డెక్కా శ్రీరామమూర్తి గారి ఇల్లు, దక్షిణం : డెక్కా దేముడమ్మ & ఇతరుల ఖాళీ స్థలం, తూర్పు: సిసి రోడ్డు, పడమర : డెక్కా డాలి నాయుడు గారి ఇల్లు.

తేది : 08-11-2024
ప్రదేశం : లంకవానిపాలెం

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్

## హల్దీరామ్ భుజియావాలాలో పాంటోమత్ భారత్ వాల్యూ ఫండ్ పెట్టుబడి

అరసవిల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త

అరసవిల్లి కోల్‌కతాకు చెందిన హల్దీరామ్ భుజియావాలా లిమిటెడ్ తన ప్రైవేట్ ప్లేస్‌మెంట్ రౌండ్‌ను విజయవంతంగా ముగించినట్లు ప్రకటించింది. పాంటోమత్ యొక్క భారత్ వాల్యూ ఫండ్ (బివిఎఫ్ మైనార్టీ వాటా కోసం కంపెనీలో రూ.2350 మిలియన్ పెట్టుబడి పెట్టింది. హల్దీరామ్ భుజియావాలా లిమిటెడ్ తన ఉత్పత్తులను ప్రభుజీ బ్రాండ్ క్రింద విక్రయిస్తోంది. హల్దీరామ్ భుజియావాలా లిమిటెడ్ స్నాక్స్ రుచికరమైన పదార్థాల పరిశ్రమలో 6 దశాబ్దాలకు పైగా శక్తివంతమైన వారసత్వాన్ని కలిగి ఉంది. కంపెనీ తన ఉత్పత్తులను ప్రభుజీ బ్రాండ్ పేరుతో 100కి పైగా ఎస్‌కెయులతో అందిస్తోంది. బ్రాండ్ అంబాసిడర్లుగా బాలీవుడ్ దిగ్గజ నటులు షారూఖాన్ మరియు రష్మికమందన్న ఉన్నారు. హల్దీరామ్ భుజియావాలా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ అగర్వాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 60 సంవత్సరాల్లో మేము రుచికరమైన స్నాక్స్ మరియు స్వీట్‌లను అందించడం ద్వారా నమ్మకమైన కస్టమర్ బేస్‌ను పెంచుకున్నామని అన్నారు.

## అభివృద్ధి పథంలో పల్లెగ్రామాలు



కంచిలి, నవంబర్ 9 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం పల్లె గ్రామాల్లో అభివృద్ధి కోసం సిమెంట్ రోడ్లు మంజూరు చేయడంతో పల్లె గ్రామాలన్నీ అభివృద్ధి కోసం సిమెంట్ రోడ్లు మంజూరు చేయడంతో పల్లె గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని తెలుగుదేశం పార్టీ నాయకులు గుమ్మడి వెంకటరావు, కునితి బాబూరావు అన్నారు. శనివారం కంచిలి మండలం బాగాబెణి పంచాయతీలో 150 మీటర్లతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. జెన్నాఘాయిలో 250 మీటర్ల రోడ్డు పూర్తి చేశారు. అలాగే యు.బోనమాళిలో 50 మీటర్లు రోడ్లను పూర్తి చేశారు. పంచాయతీలో ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో చేపడతామని అన్నారు. కార్యక్రమంలో కుణితి తిరుపతిరావు, గణప కామరాజు, బడ్డి సోమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేయాలి

కోటబొమ్మాళి, నవంబర్ 9 ప్రభాతవార్త



మండలంలో గల జాతీయ రహదారి హరిశ్చంద్రపురం జంక్షన్ నుంచి చిన్న హరిశ్చంద్రపురం గ్రామానికి వెళ్లే ఆర్‌అండ్‌బి రహదారిలో రోడ్డుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన జంగిల్‌ను క్లియర్ చేయాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు. జాతీయ రహదారి హరిశ్చంద్రపురం జంక్షన్ నుంచి చిన్న హరిశ్చంద్రపురం గ్రామానికి వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు, ముళ్ల చెట్లు దట్టంగా పెరగడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, ఇటీవల జరిగిన ఓ ప్రమాదంలో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ఒకరికి ఒకరు కనిపించక ఢీకొన్న ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడగా ఒకరు మృతి చెందారు. ఈ విషయం పలుమార్లు సంబంధిత అధికారులకు చెప్పినా ఫలితం శూన్యమని గ్రామస్తులు వాపోయారు. ముఖ్యంగా రోడ్డు మలుపులు వద్ద జంగిల్ క్లియర్ చేయకపోవడం వల్ల ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోజు ఈ రహదారి గుండా ప్రయాణించేవారికి ఈ రహదారిపై అవగాహన ఉంటుంది గాని కొత్తగా ఈ రహదారిలో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులకు అవగాహన లేక ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక వారికి ఢీకొని ప్రమాదాలకు గురై గాయాలపాలవుతున్నారని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను క్లియర్ చేయించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని గ్రామస్తులతో పాటు వాహనదారులు కోరుతున్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వం కోసం మాట్లాడే అర్హత వైసీపీ నాయకులకు లేదు

కోటబొమ్మాళి, నవంబర్ 9 ప్రభాతవార్త



ఎన్డీయే ప్రభుత్వం కోసం మాట్లాడే అర్హత వైసీపీ నాయకులు తిలక్‌కు లేదని ఏపీ బిజేపీ పొలిటికల్ ఫీడ్ బ్యాక్ డిపార్ట్‌మెంట్ మెంబర్ డాక్టర్ హనుమంతు ఉదయ్ భాస్కర్ సూచించారు. ఆయన శనివారం తిలక్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ కళింగ కార్పొరేషన్ చైర్మన్‌గా తిలక్ చేసింది ఏముందని ప్రశ్నించారు. అలనాటి వైసీపీ ప్రభుత్వం ఎన్డీయే భాగస్వామ్యం కానప్పటికీ పెద్దమొత్తంలో నిధులు మంజూరయ్యాయని, సద్వినియోగంచ ఏసుకోలేదు సరి కదా నేటి ఎన్డీయే భాగస్వామ్యంలో అభివృద్ధిని తప్పు పట్టడం సరి కాదన్నారు. ఉచిత ఇసుక, నాణ్యమైన మద్యం, ఉచిత గ్యాస్ సరఫరా, విద్యార్థులకు చేయూతగా ఫీజులు నేరుగా కళాశాల అకౌంట్స్ కే జమ చేస్తున్న విధానం, రహదారుల మరమ్మతు, కొత్త రోడ్ల కేటాయింపు, రైళ్ల విస్తరణ, పౌర సరఫరాల శాఖలో లబ్ధిదారులకు మరిన్ని సరుకుల సరఫరా, పంచాయతీలకు 5 నెలల్లో 3 దఫాల నిధులు మంజూరు మొదలైన కార్యక్రమాలన్నీ అభివృద్ధి కార క్రమాలంటారనే అవగాహన ఉండాలి తప్ప అవగాహన రాహిత్యాన్ని తనకి తానుగా వీధిలో పెట్టుకోకూడదని సూచించారు.

## మాజీ సీఎం జగన్‌ను కలిసిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, నవంబర్ 9 ప్రభాతవార్త

మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మాజీ స్పీకర్, జిల్లా పార్లమెంటరీ పరిశీలకులు తమ్మినేని సీతారాం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిలో మాజీ సీఎం స్వగృహంలో కలుసుకున్న సీతారాం తనకు శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో గల అన్ని అసెంబ్లీ సెగ్మెంట్‌లలో క్షేత్రస్థాయిలో పార్టీ స్థితిగతులను ఆయనకు వివరించారు. భవిష్యత్‌లో పార్టీ పటిష్టతకు తీసుకోవల్సిన చర్యలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించారు. కూటమి ప్రభుత్వంలో వివిధ వర్గాల ప్రజానీకానికి జరుగుతున్న అన్యాయాలపై ప్రభుత్వానికి నిలదీసేందుకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని మాజీ సీఎం సూచించారు. ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని, జిల్లా వైఎస్సార్ పార్టీ కేడర్‌ను సిద్ధం చేయాలని తెలియజేశారు.

## వీరఘట్టంలో కొనసాగుతున్న టీడీపీ సభ్యత్వాలు

వీరఘట్టం, నవంబర్ 9 ప్రభాతవార్త




వీరఘట్టం మేజర్ పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల పరంపర కొనసాగుతూనే ఉంది. ఇందులో భాగంగా శనివారం 16వ వార్డు పరిధిలోని దొరలవీధితో పాటు బార్నాలవీధిలో పాలకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పడాల భూదేవి ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకునేందుకు ప్రజలు, కార్యకర్తలు ముందుకు వస్తున్నారని ఇది తెలుగుదేశం పార్టీకి ఎంతో శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున దొరలవీధి మహిళలు, యువకులు, వృద్ధులు తమ సభ్యత్వాలను నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జంపు శేఖర్, చుక్కా శ్రీను, పిన్నింటి వెంకటరమణ, పక్కి రవి, మారుబిల్లి ముఖలింగం, గురుబిల్లి బట్టి, మోసూరు శ్రీను, అల్లు సత్యం, గుండా పోలిరాజు మరియు టెక్నికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, నవంబర్ 9 ప్రభాతవార్త



ఆముదాలవలస నియోజకవర్గంలో ఇరిగేషన్ పనులు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాబడినట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ శనివారం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి డిజార్టర్ ఇరిగేషన్ ఫండ్ ద్వారా ప్రియారిటీ ఇరిగేషన్ పనులు చేసేందుకు 39.99 లక్షల రూపాయలు నిధులు ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నిధులతో ఆముదాలవలస మండలంలో 5 పనులు, సరుబుజ్జిలి మండలంలో 7 పనులు చేపట్టట జరుగుతుందన్నారు. ఈ నిధులు విడుదలకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే రవికుమార్ వెంట టీడీపీ సీనియర్ నాయకులు తమ్మినేని చంద్రశేఖర్ ఉన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

సీతంపేట, నవంబర్ 9 ప్రభాతవార్త

సీతంపేట మండలం కీసరిజోడు పంచాయతీ దిబ్బగూడ గ్రామంలో శనివారం జరిగిన విద్యుత్ షార్ట్ సరూ క్యూట్‌తో పూరిల్లు దగ్ధం అయ్యింది. సన్నాపురం నాగరాజుకు చెందిన పూరింటిలో సాయంకాలం 4.30 గంటల సమంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ కావడంతో ఒక్కసారి మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో గ్రామస్తులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. ఫైర్ సిబ్బంది వచ్చినప్పటికే పూరిల్లు దగ్ధం కావడంతో 50 వేల రూపాయలు వరకు నష్టం జరిగి ఉంటుందని అంచనా వేశారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో గ్రామస్తులు, కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని విన్నవించుకున్నారు.

## వ్యవసాయ సాగు ఆధారంగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహణ



ఆముదాలవలస, నవంబర్ 9 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లాలో ఉన్న వ్యవసాయ పంటల ఆధారంగా సాగులో వచ్చే సమస్యలపై రైతులకు వృత్తివిద్యా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలం, గుంటూరు విస్తరణ సంచాలకులు డాక్టర్ జి.శివ నారాయణ అన్నారు. ఆముదాలవలస పట్టణంలో కృషి విజ్ఞాన కేంద్రాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కేవికెలో ఉన్న వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. విస్తరణ కార్యక్రమాల అమలులో చేపట్టవల్సిన చర్యలను శాస్త్రవేత్తలకు సూచించారు. వ్యవసాయంలో పరిశోధన స్థానాలు చేపట్టిన పరిశోధన ఫలితాలను రైతు స్థాయిలో పరిశీలన చేపట్టేటప్పుడు జాగ్రత్తలు తీసుకుని రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇందులో ఏర్పడుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిశోధన స్థానాలకు పరిశీలనకై పంపించాలని తెలిపారు. రైతులకు అధికంగా దిగుబడి నిచ్చే నాణ్యమైన విత్తనాలను సరఫరా చేసేందుకు తగిన పరిశోధనలు జరపాలని సూచించారు. రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించే సమయంలో వారి నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు శాస్త్రవేత్తల కృషి చేయాలని చెప్పారు. సాగు విస్తీర్ణ శాతం పెంచేందుకు అందరూ కలిసి పని చేయాలని అన్నారు. వ్యవసాయ సాగును లాభసాటిగా మార్చేందుకు అవసరమైన కార్యక్రమాలను రైతులకు అందజేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, ఇతర శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## పెద్దతుంగాలో ఎలుగుబంట్లు హల్‌చల్

సంతబొమ్మాళి, నవంబర్ 9 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం పెద్ద తుంగాం గ్రామంలో గత రాత్రి ఎలుగు బంట్లు చొరబడి హల్ చల్ చేశాయి. రాత్రి 10.30 గంటల సమయంలో గ్రామంలోని పాఠశాల సమీపంలోని వీధిలో ఉన్న రాజమ్మతల్లి ఇంటిలో దూరాయి. ఇది గమనించిన తెలగవలస తిరుమలరావు కేకలు వేయడంతో పాఠశాల దరి నుంచి పొలాల్లోకి పరుగులు తీశాయి. ఎలుగు బంట్లు తల్లి రెండు పిల్లలు ఒకేసారి గ్రామంలో చొరబడడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ముందురోజు కూడా పొలాల్లో వీటి సంచారం ఉన్నప్పటికీ అడవి పందులు అనుకున్నామని పలువురు రైతులు అంటున్నారు. మరల శనివారం సాయంత్రం కూడా గ్రామం పరిసర తోటల్లో ఈ ఎలుగు బంట్లు కనిపించాయని సర్పంచ్ శిమ్మ గోవిందరావు మీడియాకు తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ పనులు ముమ్మరంగా ఉన్నాయని ఎలుగుబంట్లు గ్రామంలో పొలాల్లో తిరుగుతుండడంతో చీకటి వేళ, వేకువజామున ఇళ్లలోంచి బయటకు వెళ్లేందుకు గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు చొరవ చూపి ఎలుగు బంట్లు సంచారంను నిరోధించాలని గ్రామస్తులు రైతులు కోరుతున్నారు.

## ప్రత్యేక ఓటర్ల నమోదుకు 102 ధరఖాస్తులు



ఇచ్ఛాపురం, నవంబర్ 9 ప్రభాతవార్త

మండలం, మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమానికి 102 ధరఖాస్తులు వచ్చినట్లు ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ బలివాడ శ్రీహరి చెప్పారు. రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చేర్పుల కోసం 41, తొలగింపుల కోసం 64 ధరఖాస్తులు వచ్చాయని చెప్పారు. జనవరి 1న ఓటర్ల జాబితా ప్రచురిస్తామని చెప్పారు.

## ప్రభుత్వ, ప్రైవేట్ ప్రధానోపాధ్యాయులతో సమావేశం



కంచిలి, నవంబర్ 9 ప్రభాతవార్త

కంచిలి మండల విద్యాశాఖా కార్యాలయంలో శనివారం ఎంపీడీఓ వి.తిరుమలరావు అధ్యక్షతన కంచిలి మండల విద్యాశాఖాధికారి2 కె.చిట్టి బాబు ఆధ్వర్యంలో కంచిలి మండలంలో గల ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యంలో గల పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అందరూ ప్రధానోపాధ్యాయులు అపార్ జనరేట్ చేయడంలో తక్కువ పనితీరు కనబర్చిన ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ, ఎంఈఓ2 మాట్లాడుతూ ప్రభుత్వం ఆపార్ విషయం చాలా ప్రతిష్టాత్మక కార్యక్రమంగా తీసుకుందని కావున మీస్థాయిలో ఎటువంటి సాంకేతిక మరియు ఇతర ఇబ్బందులు లేని విద్యార్థులు ఆపార్ జనరేషన్ ఎక్కువ మొత్తంలో నమోదు చేయాలని మీ స్థాయిలో పరిష్కరించలేని ఆపార్ సమస్యలు పై అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. మండలంలో వివిధ యాజమాన్య పాఠశాల హెచ్‌ఎంలు, ఎంఆర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## వైన్‌షాప్ సిబ్బందికి విధుల్లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలి

ఆముదాలవలస, నవంబర్ 9 ప్రభాతవార్త



ప్రభుత్వ మద్యం షాపుల్లో పని చేసిన సేల్స్ మెన్లు, సూపర్‌వైజర్లును విధుల్లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా వైన్‌షాప్ సూపర్‌వైజర్ మరియు హెల్పర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు చాపర వెంకటరమణ అన్నారు. శనివారం ఆముదాలవలస నియోజకవర్గంలో ఆ సంఘ సమావేశంను ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బకాయిపడిన వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని అన్నారు. గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ప్రభుత్వ మద్యం షాపుల్లో పలువురిని ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాల్లోకి తీసుకుందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం మద్యం పాలసీ విధానాన్ని మార్చి వారి యొక్క కుటుంబాలను వీధిన పడేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి రావల్సిన బకాయి పడ్డ జీతాలు, బోనస్‌లు కూడా ప్రభుత్వం చెల్లించాలని కోరారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆముదాలవలస నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షునిగా కీర్తి ధర్మారావు, కార్యదర్శిగా సిహెచ్.రాజు, ఉపాధ్యక్షులుగా సంతోష్‌కుమార్, పాపారావు, సహాయ కార్యదర్శులుగా తేజేశ్వరరావు, కిరణ్, కోశాధికారిగా యాళ్ల చక్రిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు సంతోష్ కుమార్, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజ్జాడ యుగంధర్, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, మద్యం దుకాణాల కార్మికులు పాల్గొన్నారు.

## మన్యం జిల్లా ఏర్పాటు తేలని ఐటీడీఏ చైర్మన్?

### పాలక వర్గ సమావేశాలు జాప్యానికి ఇదే కారణమా?



సీతంపేట, నవంబర్ 9 ప్రభాతవార్త

జిల్లాల పునర్విభజన అనంతరం మన్యం జిల్లా పరిధిలో ఉన్న సీతంపేట ఐటిడిఏకు చైర్మన్‌గా ఎవరు వ్యవహరిస్తారు అనేది స్పష్టత లేకపోవడంతో ఐటిడిఏ పాలకవర్గ సమావేశం జరపడానికి అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రెండుసార్లే పాలకవర్గ సమావేశాలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐటిడిఏ పాలకవర్గ సమావేశం నిర్వహించడానికి చర్యలు తీసుకున్నప్పటికీ ఐటిడిఏ చైర్మన్ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ లేక మన్యం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పాలకవర్గ సమావేశం నిర్వహించాలి అనే దానిపై సందేహాలు నెలకొన్నాయి. ఇప్పటికే రెండుసార్లు సీతంపేట ఐటీడీఏకు చైర్మన్ ఎవరు అనేది స్పష్టత ఇవ్వాలని ఐటీడీఏ అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపించినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడం మరోసారి ప్రభుత్వానికి నివేదిక పంపడానికి ఐటిడిఎ అధికారులు సన్నద్ధం అయ్యఆరు. చైర్మన్ అంశం తేలినట్లయితే పాలకవర్గ సమావేశాలు ఆ కలెక్టర్ ఆధ్వర్యంలో జరపడానికి వీలు కలుగుతుంది. మన్యం జిల్లా ఏర్పడిన తర్వాత మన్యం జిల్లాలో నాలుగు మండలాలు విలీనం కాగా శ్రీకాకుళం జిల్లా పరిధిలో 16 మండలాలు కలిగి ఉన్నాయి. రెండు జిల్లాల కలెక్టర్ల ఆధ్వర్యంలో పాలన సాగిస్తున్నప్పటికీ ఐటీడీఏ వార్షిక బడ్జెట్ రూపొందించడానికి అవసరమైన చైర్మన్ కీలక బాధ్యత వహించవల్సి ఉంది. ఆయన ఆధ్వర్యంలోనే పాలకవర్గ సమావేశం నిర్వహించవల్సి ఉండడంతో ఐటీడీఏ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇదే అంశం స్పష్టత లేకపోవడం పాలక వర్గ సమావేశం నిర్వహించడంలో జాప్యం జరిగిందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఈ అంశం జిల్లాత ఇన్‌చార్జ్ మంత్రి ప్రత్యేక దృష్టి సారించి సీతంపేట ఐటీడీఏకు చైర్మన్ అంశాన్ని స్పష్టత ఇచ్చినట్లయితే పాలకవర్గ సమావేశాలు నిర్వహించడానికి సుగమం అవుతుందనే అభిప్రాయం ఐటీడీఏ వర్గాల్లో నెలకొంది.

## వైటిసిలో మండల సమావేశం

సీతంపేట, నవంబర్ 9 ప్రభాతవార్త

సీతంపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 10 ఆదివారం స్థానిక వైటీసీ సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ గీతాంజలి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే సమావేశానికి అన్ని శాఖలకు చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆమె కోరారు.

# శ్రీకాకుళం వార్త



## శ్రీకాకుళం అర్బన్ డెవలప్‌మెంట్ అథాయిటీ చైర్మన్‌గా రవికుమార్

మెళియాపుట్టి, నవంబర్ 9 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ నాయకులు కొరికాన రవికుమార్‌కు కూటమి ప్రభుత్వం శ్రీకాకుళం అర్బన్ డెవలప్‌మెంట్ అథాయిటీ చైర్మన్ (ఎస్‌యుడిఎ)గా నియమించడంతో పాతపట్నం నియోజకవర్గం మెళియాపుట్టి మండల తూర్పు ముఠా కరజాడలో మెళియాపుట్టి మండల జనసేన పార్టీ నాయకులు తిరునగిరి ప్రసాద్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు అంతా కాలిసి ఆయనకు పదవి వచ్చిన శుభసందర్భంగా అభినందిస్తూ కూటమి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి టపాసులతో శుభాకాంక్షలు తెలుపుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో నెమలిపురి తారకేశ్వరరావు, బందారు మధుసూదన్, వమ్మరవెల్లి నిర్మల కిషోర్, డొంకాన లక్ష్మణరావు, చిట్టి మధు, వజ్జ జయరాం, కాట కన్నారావు, కుమ్మర మురళీధర్, వజ్జ లింగరాజు, కుమ్మరి యువరాజు, దాసరి పాపారావు, కుమ్మర ముకుంద, కుమ్మర పితాంబరం, వజ్జ మన్మధరావు, కుమ్మర కుమార్ ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక



రాజాం, నవంబర్ 9 ప్రభాతవార్త

రాజాం నియోజకవర్గం షెడ్యూల్ కులాల అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నిక అధికారులుగా విశ్రాంతి ఉపాధ్యాయుడు బొత్స బుద్ధుడు, బొత్స జానకి రావు, కంబాల సుదర్శన్ వ్యవహారించారు. ఈ ఎన్నికలు ఏకగ్రీవం అవ్వడంతో అధ్యక్షులుగా తురక బలరాం, అధ్యక్షులుగా ధర్మాన కృష్ణ ప్రధాన్ కార్యదర్శిగా బోనెల గౌరీశ్వరరావు, కోశాధికారిగా కలమట జగన్నాథం, ఉపాధ్యక్షులుగా దూసి సుదర్శన్, జాయింట్ సెక్రటరీగా బత్తిన సురేష్, మీడియా కన్వీనర్లుగా గుడిబండ సూర్యనారాయణ, భీంపల్లి తిరుపతిరావు ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా జిల్లా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జానకిరావు, జయకృష్ణ, కలమట జగన్నాథంను ఎన్నుకోబడిన సభ్యులందరూ ఘనంగా సన్మానించారు. షెడ్యుల్ కులాల సభ్యులందరూ పాల్గొన్నారు.

## మద్యం గొలుసు దుకాణాల నియంత్రణే నా లక్ష్యం : సీఐ జైభీమ్

రాజాం, నవంబర్ 9 ప్రభాతవార్త



రాజాం మండలం పొగిరి గ్రామంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఆధ్వర్యంలో మద్యం గొలుసులు నియంత్రణలో భాగంగా శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ మద్యం అమ్మకాలు నిరోధించే ఉద్దేశ్యంతో ఇలాంటి అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ గొలుసు దుకాణాల వలన గ్రామంలో జరుగు అనర్థాలు గురించి వివరిస్తూ ఈ దుకాణాలను నిర్వహిస్తూ పట్టుబడితే చట్టపరంగా ఏ విధమైన చర్యలు ఉంటాయో తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా ఈ గొలుసు మద్యం దుకాణాలను నిర్వహిస్తే ఎక్సైజ్ సిబ్బందికి సమాచారం ఇవ్వవల్సిందిగా కోరారు. సమాచారం ఇచ్చిన వారు పేర్లను గోప్యంగా ఉంచుతామని ఈ సదస్సులో సీఐ తెలిపారు. ఈ అవగాహన సదస్సులో సీఐతో పాటు ఎక్సైజ్ సిబ్బంది అలాగే గ్రామ పురజనులు పాల్గొన్నారు.

## బాలకావి వలసలో భారత్ అభియాన్‌పై అవగాహన



రేగిడి, నవంబర్ 9 ప్రభాతవార్త

గ్రామీణ ప్రజల చైతన్యానికి ఉన్నత్ భారత్ అభియాన్ పథకం దోహం చేస్తుందని జిఎంఆర్ఐటి ప్రిన్సిపాల్ సి.ఎల్.వి.ఆర్.ఎస్.వి.ప్రసాద్ అన్నారు. శనివారం మండలం బాలకావి వలస గ్రామంలో ఉన్నత భారత్ అభియాన్‌పై అవగాహన కల్పించారు. అలాగే టీ పౌడర్ నాణ్యత ఎలా తెలుసుకోవాలో ప్రయోగం చేసి తెలిపారు. విద్యార్థులు మొదట గ్రామంలో ఇంటింటా కుటుంబ సర్వే నిర్వహించి, ప్రధాన సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉన్నత భారత్ అభియాన్ కళాశాల కోఆర్డినేటర్ డి.తేజేశ్వరరావు, గ్రామ సర్పంచ్ వావిలపల్లి చంద్రశేఖర్, కడగల నాగరాజు, కార్తీక్, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవరాజు మృతి వైఎస్సార్ సీపీకి తీరని లోటు

ఇచ్ఛాపురం, నవంబర్ 9 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు కాళ్ల దేవరాజు మృతి పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. శనివారం దేవరాజు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియలు జరిగాయి. ఎమ్మెల్యే బెందాళం అశోక్, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, కవిటి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, పిట్ట మామయ్యరెడ్డి, పరపటి కోటిరెడ్డి, తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank

శ్రీకాకుళం-II బ్రాంచ్
డి.నెం. 8-6-129/A, నెహ్రూ రోడ్డు,
శ్రీకాకుళం-532001. ఫోన్: 9440905457

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు**

కు:
(1) శ్రీమతి వడ్డి రాధిక, భర్త: రమణ, డి.నెం.13-21-205, దమ్మాల వీధి, వాటర్ ట్యాంక్ దగ్గర, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532001. (ఋణగ్రహీత).
2) శ్రీ వడ్డి రమణ, తండ్రి: మునలయ్య, డి.నెం.13-21-205, దమ్మాల వీధి, వాటర్ ట్యాంక్ దగ్గర, శ్రీకాకుళం, ఆంధ్రప్రదేశ్-532001. (సహ-ఋణగ్రహీత).

డియర్ సర్ / మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు.

మా శ్రీకాకుళం-II బ్రాంచ్ నుండి 1. శ్రీమతి వడ్డి రాధిక, భర్త: రమణ మరియు 2. శ్రీ వడ్డి రమణ, తండ్రి: మునలయ్య పొందిన లోన్/ఋణసౌకర్యాల వివరములు:

| లోన్ స్వభావం & అకౌంట్ నెం. | లోన్ మొత్తం & లోన్ తేది | వడ్డీతో కలిపి బకాయి | వడ్డీ రేటు |
|---|---|---|---|
| హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 160000299156 | రూ. 3,15,000/- తేది: 01.11.2021 | రూ. 3,77,068/- | 9.45% + 2.36% పీనల్ వడ్డీ |

మాకు తనఖా పెట్టిన వ్యక్తి / వ్యక్తులచే వ్రాసి ఇవ్వబడిన సంబంధిత డాక్యుమెంట్ల ద్వారా ఈ నోటీసును షెడ్యూలులో వివరించిన ఆస్తుల తనఖా ద్వారా పైన తెలిపిన ఋణాలు / ఋణసౌకర్యాలకు తగు విధంగా హామీ కల్పించబడినది. పేర్కొన్న నియమ నిబంధనల ప్రకారం తమ ఋణాలను చెల్లించడంలో పైన తెలిపిన మీరు విఫలమైనందున బ్యాంక్ సదరు ఋణాన్ని తేది 30.10.2024 న నిరర్థక ఆస్తి (ఎన్.పి.ఎ) గా వర్గీకరించింది. అందువలన ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా రూ.3,77,068/- (అక్షరాల మూడు లక్షల డబ్బై ఏడు వేల అరవై ఎనిమిది రూపాయలు) + తదుపరి వడ్డీ, ఖర్చులు కలిపి మొత్తమును చెల్లించవలసిందిగా కోరుతూ సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద మీకు ఇందుమూలముగా ఈ నోటీసు జారీ చేయుచున్నాము. చెల్లించడంలో విఫలమైతే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులు మేము వినియోగించుకుంటాము. ఇంతే కాకుండా మా ముందస్తు సమ్మతి లేకుండా ఏ విధంగానూ షెడ్యూలులో తెలిపిన ఏ సెక్యూర్డ్ ఆస్తులతో ఏ రకంగానూ వ్యవహరించకుండా మీరు నిరోధింపబడుచున్నారు. సదరు చట్టం మరియు/ లేదా అమలులో ఉన్న చట్టం క్రింద లభించే ఏవేని ఇతర హక్కులకు ఎటువంటి ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసు ఇవ్వబడింది.

SARFAESI చట్టం సంబంధి సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8) ప్రకారము మీరు తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది. మా బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న మీ చిరునామాకు తిరుగు రశీదుతో కూడిన రిజిష్టర్డ్ పోస్టు ద్వారా డిమాండ్ నోటీసును పంపించడం జరిగింది.

**తనఖా / తాకట్టు వుంచిన ఆస్తి యొక్క నిర్దిష్ట వివరాలు దిగువ పేర్కొనబడినవి**

బలగ రూరల్, పాతునివలస గ్రామం, సర్వే నెం.169-1, PMAY(U) వైయస్ఆర్ జగనన్న నగర్, బ్లాక్ నెం. B6, మొత్తం బ్లాక్ ఏరియా 353.63 చ॥గ॥లో అవిభాజ్యపు వాటా 19 చ॥గ॥ స్థలంతో క్రింది అంతస్తులోని 365 చ॥అ॥ (అనుపాతపు ఉమ్మడి ఏరియాలు వాటా కలుపుకొని) కలిగిన రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.G3, బ్లాక్ హద్దులు (బ్లాక్-B6): ఉత్తరం: రోడ్డు, దక్షిణం: B6 మరియు A8 బ్లాక్‌ల మధ్య బహిరంగ ప్రదేశం, తూర్పు: బహిరంగ ప్రదేశం, పడమర : B6 & B5 బ్లాక్‌ల మధ్య బహిరంగ ప్రదేశం. క్రింది అంతస్తులో గల ఫ్లాట్ నెం.G3 హద్దులు: ఉత్తరం: లిఫ్ట్ ప్రదేశం & ఫ్లాట్ నెం. G2, దక్షిణం: ఫ్లాట్ నెం. G4, తూర్పు: బహిరంగ ప్రదేశం, పడమర: వరండా & ఫ్లాట్ నెం. G6, టైటిల్ హోల్డర్: శ్రీమతి వడ్డి రాధిక.

తేది: 01.11.2024, ప్రదేశం: శ్రీకాకుళం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

10-11pg10exHWQ.qxd:10-11pg10exHWQ.qxd 1/1/02 6:17 AM Page 1






## మహిళల చెస్ టోర్నీలో 5వ స్థానానికి హంపి, దివ్య

**ఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) మహిళల గ్రాండ్‌ప్రి టోర్నమెంట్‌లో భారత్ క్రీడాకారిణులు దివ్య దేశ్‌ముఖ్, కోనేరు హంపి సంయుక్తంగా 5వ స్థానానికి చేరారు. 10 మంది మేటి క్రీడాకారిణుల మధ్య 9 రౌండ్ల పాటు కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరిగిన ఈ టోర్నీ హంపి, దివ్య గెలుపుతో ముగిసింది. దివ్య, హంపి, 4.5 పాయింట్ల చొప్పున సంపాదించారు. జర్మనీకి చెందిన ఎలిజబెత్ పాట్జ్‌తో జరిగిన గేమ్‌ను దివ్య 48 ఎత్తుల్లోను, రష్యాకు చెందిన కాటరీనా లాగ్నోతో జరిగిన గేమ్‌ను ప్రపంచ 5వ ర్యాంకర్ హంపి 36 ఎత్తుల్లో డ్రాగా ముగించారు. 7 పాయింట్లతో రష్యాకు చెందిన అలెగ్జాండ్రా గొర్యాక్‌చినా లు ఈ మహిళల గ్రాండ్‌ప్రి టోర్మమెంట్‌లో విజేతా నిలిచింది. చైనాకు చెందిన టాన్‌జోంగికి6.5 పాయింట్లుతో రెండో స్థానంలోను, కజకిస్థాన్‌కు చెందిన బీబీ సారా 5 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచారు.



### మిక్స్‌డ్ డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో..
## శివానీ, రోహన్ ద్వయం గెలుపు

**హైదరాబాద్:** ఎన్‌ఎండిసి తెలంగాణ ఇంటర్నేషనల్ ఛాలెంజ్ బ్యాడ్మింటన్‌టోర్నమెంట్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో భారత్ జట్టు మాజీ సభ్యురాలు, తెలంగాణ అమ్మాయి గద్దెరుత్విక శివాని సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. హైదరా బాద్ గచ్చిబౌలీలోని కొటక్ పుల్లెల గోపీచంద్ అకాడమీలో జరుగుతున్న ఈటోర్నీలో భాగంగా జరిగినమిక్స్‌డ్ డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో శివాని-రోహన్ కపూర్ ద్వయం 21- 14, 14-21, 21-17తో ధ్రువ్ రావత్-రాధిక శర్మ జోడీ పై గెలుపు సాధించింది. ఇక మహిళలసింగిల్స్‌లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి తామిరి సూర్యచరిష్మా పోరాటం ఫైనల్లో ముగిసింది. సూర్య చరిష్మా21-18, 16-21, 21-23తో రక్షితచేతిలో పోరాడి ఓడిపోయింది. భారత్ నంబర్ వన్‌అన్‌మోల్ ఖరబ్, అనుపమా, ఇషారాణి కూడా సెమీఫైనల్స్‌లోకి ప్రవేశించారు. క్వార్టర్‌ఫైనల్స్‌లో అన్‌మోల్ 16-21, 21-14, 21-19తో దేవికపైన, అనుపమ 21- 18, 27-25తో శ్రేయపైన, ఇషారాణి 21-18, 17-21, 21-18తో మాన్సిలపై విజయం సాధించారు. పురుషుల సింగిల్స్‌లో తెలంగాణకు చెందిన కాటం తరుణ్‌రెడ్డి, రుషీంద్ర తిరుపతి సెమీ ఫైనల్స్‌లోకి అడుగు పెట్టారు. క్వార్టర్ ఫైన్స్‌లో రుషీంద్ర 21-9, 21-10తో సంస్కార్ సరస్వత్‌పైన, తరుణ్‌రెడ్డి 22-20, 22-24, 21-15తో రవిపై గెలిచారు. అలాగే పురుషుల డబుల్స్‌లో పంజాల విష్ణువర్ధన్‌గౌడ్ తన భాగస్వామి ఎంఆర్ అర్జున్‌తో కలిసి సెమీ ఫైనల్స్‌లో బెర్త్‌ను ఖరారు చేసుకున్నాడు. క్వార్టర్ ఫైనల్లో విష్ణువర్ధన్‌గౌడ్-అర్జున్ ద్వయం 21-11, 21-8తో గణేశ్‌కుమార్-అర్జున్ జోడీపై గెలిచింది.

ఆట



## వరల్డ్ బిలియర్డ్స్ టోర్నీ ఫైనల్‌కు పంకజ్

**ఢిలీ:** ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ బిలియర్డ్స్ అండ్ స్నూకర్ ఫెడరేషన్ (ఐబీఎస్ఎఫ్) నిర్వహిస్తున్న ప్రపంచ బిలియర్డ్స్ టోర్నీలో భారత్ స్టార్ క్యూయిస్టు పంకజ్ అద్వానీ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లాడు. తద్వారా 28వ ప్రపంచ టైటిల్‌కు పంకజ్ మరింత చేరువయ్యాడు. సెమీఫైనల్స్‌లో పంకజ్ 4-2 తేడాతో భారత్‌కే చెందిన సౌరవ్ కొఠారిపై విజయం సాధించాడు. ఆది నుండి తనదైన దూకుడు కనపరచిన ఈ స్టార్ క్యూయిస్టు తొలి గేమ్‌ను కైవసం చేసుకున్నాడు. రెండో గేమ్‌ను సౌరవ్ సొంతం చేసుకోగా, వరుసగా రెండు గేములు గెలిచిన పంకజ్ 3-1 ఆధిక్యం కనపరిచాడు. మళ్లీ పుంజుకున్న సౌరవ్ మరో గేమ్ గెలిచి పోటీలోకి రాగా, తన అనుభవాన్ని ఉపయోగించుకుంటూ అద్వానా విజయాన్ని సొంతం చేసుకున్నాడు. ఇక ఫైనల్లో ఇంగ్లండ్‌కు చెందిన రాబర్ట్ హాల్‌తో అద్వానీ తలపడనున్నాడు.



### ఏసిసి అండర్-19 షెడ్యూల్ విడుదల
## భారత్, పాక్ మధ్య 30న హై ఓల్టేజ్ మ్యాచ్
### ఈ వన్డే ఫార్మాట్‌లో పాల్గొంటున్న 8 జట్లు

**ఢిల్లీ:** ఎమర్జింగ్ ఆసియా కప్ టీ20 తర్వాత మరోసారి టోర్నీకి సిద్ధమైంది. ఇందులో భాగంగా తాజాగా ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసిసి) పురుషుల అండర్-19 ఆసియా కప్‌ను ప్రకటించింది. వర్ధమాన ఆటగాళ్ల తర్వాత ఇప్పుడు ఆసియాలోని జూనియర్ ఆటగాళ్లు ఈ టోర్నీలో తలపడనున్నారు. ఈ మేరకు క్రికెట్ కౌన్సిల్ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ టోర్నమెంట్ యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌లో ఈ నెల 29 నుండి డిసెంబరు 8 వరకూ నిర్వహించనున్నారు. ఈ టోర్నీలో ఆథిత్య యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌తో పాటు, భారత్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, జపాన్, నేపాల్‌తో సహా మొత్తం 8 జట్లు పాల్గొంటాయి. అండర్ 19 ఆసియా కప్‌లో ఇది 11వ ఎడిషన్. ఈ టోర్నీని మొదటి సారిగా 1989లో బంగ్లాదేశ్‌లో నిర్వహించారు. అయితే చివరి 3 ఎడిషన్‌లు అరబిక్ ఎమిరేట్స్‌లో నిర్వహించారు. ఈ సారి టోర్నమెంట్ 11వ ఎడిషన్ జరగబోతోంది. వరుసగా నాలుగోసారి పురుషుల ఆసియా కప్ టోర్నమెంట్ ఆతిథ్యం ఎమిరేట్స్ చేతిలో ఉంది. ఈ నెల 29 నుండి ఈ టోర్నీ వన్డే ఫార్మట్‌లో జరగనుంది. ఇందులో పాల్గొనే 8 జట్లను 4 చొప్పున 2 గ్రూపులుగా విభజించారు. భారత్, పాకిస్థాన్, జపాన్, అరబిక్ ఎమిరేట్స్ జట్లను గ్రూప్ ఎలో ఉంచారు. శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, నేపాల్ జట్లు గ్రూప్ బిలో ఉన్నాయి. గ్రూప్‌లోని ప్రతీ జట్టు ఒకరితో ఒకరు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఆ తర్వాత రెండు గ్రూపుల్లోని టాప్-2 జట్లు సెమీ ఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. గ్రూప్ దశలో మ్యాచ్‌లు ఈనెల 29 నుండి ప్రారంభమై, డిసెంబరు 4తో ముగుస్తాయి. ప్రతీ రోజూ 2 మ్యాచ్‌లు ఉంటాయి. వాటిలో ఒకటి దుబాయ్ స్టేడియంలోను, మరొకటి షార్జాలో జరుగుతాయి. డిసెంబరు 6న తొలి తొమీ ఫైనల్ దుబాయ్‌లో, రెండో సెమీఫైనల్ షార్జాలో నిర్వహించనున్నారు. టోర్నీ చివరి మ్యాచ్ డిసెంబరు8న దుబాయ్‌లో జరగనుంది. మొదటి రోజు అంటే ఈనెల 29న గ్రూప్ బిలో బంగ్లాదేశ్-ఆఫ్ఘనిస్థాన్ జట్ల మధ్య పోరు జరగనుంది.

ఇక నేపాల్ జట్టు శ్రీలంకతో తలపడనుంది. టోర్నమెంట్‌లో అత్యంత ప్రీమియర్ మ్యాచ్ ఈ నెల 30న జరుగుతుంది. ఈ రోజున గ్రూప్ ఎ నుండి భారత్-పాకిస్తాన్ జట్లుతలపడతాయి. ఈమ్యాచ్‌తోనే ఇరుజట్లు తమ ప్రయాణాన్ని ప్రారంభిస్తాయి. మరోవైపు జపాన్-అరబిక్ ఎమిరేట్స్ మధ్య తొలి ఘర్షణ జరగనుంది. డిసెంబరు 1న మళ్లీ గ్రూప్-బిలో ఒక వైపు బంగ్లాదేశ్-నేపాల్, మరోవైపు శ్రీలంక-ఆఫ్ఘనిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. డిసెంబరు 2న గ్రూప్ ఎలో పాకిస్థాన్-ఎమిరేట్స్, భారత్-జపాన్ మధ్య, మరుసటి రోజు 3న గ్రూప్ బిలో బంగ్లాదేశ్-శ్రీలంక, ఆఫ్ఘనిస్థాన్-నేపాల్ జట్లు తలపడనున్నాయి. 4వ తేదీన గ్రూప్ ఎలోని పాకిస్థాన్-జపాన్, భారత్-ఎమిరేట్స్ మధ్య జరిగే మ్యాచ్‌తో గ్రూప్ దశ మ్యాచ్‌లు ముగుస్తాయి.



## ఆస్ట్రేలియా చేతిలో ఓటమి
### 2-0తో సిరీస్ కోల్పోయిన టీమిండియా



**ఢిల్లీ:** ఆస్ట్రేలియా గడ్డపై భారత్-ఎ జట్టుకు ఘోర పరాభవం ఎదురైంది. మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియా-ఎతో జరిగిన రెండో అనధికారిక టెస్టులో 6 వికెట్ల తేడాతో టీమిండియా ఓటమిని చవి చూసింది. దీంత రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో 2-0 తేడాతో భారత్ క్లీన్ స్వీప్ అయింది. 168 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించింది. తొలుత ఒక్క పరుగుకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన ఆస్ట్రేలియాను శామ్ కాన్‌స్టాన్, నాథన్ మెక్‌స్వీనీ 25 పరుగులతో ఆదుకున్నారు.

ఆ తర్వాత మెక్‌స్వీనీ ఔటయినప్పటికీ శామ్ కాన్‌స్టాన్ 73 పరుగులతో అర్ధ సెంచ చేసి, వెబ్‌స్టార్ 46 పరుగులు చేసి అజేయంగా నిలిచి మ్యాచ్‌ను ముగించారు. భారత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 3 వికెట్లు పడగొట్టగా, కొటియన్ ఒక్క వికెట్ సాధించారు. అంతకు ముందు రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 229 పరుగులకు ఆలౌట్ అయింది. 5 వికెట్ల నష్టానికి 75 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో మూడో రోజు ఆటను ప్రారంభించిన భారత్-ఎ జట్టు అదనంగా 154 పరుగులు చేసి తమ ఇన్నింగ్స్‌ను ముగించింది. మరోసారి వికెట్ కీపర్, బ్యాటర్ ధృవ్ జురెల్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 122 బంతులు ఎదుర్కొన్న జురెల్ 5 ఫోర్లతో 68 పరుగులు చేశాడు. అతడితో పాటు, తనీష్ కొటియన్ 44 పరుగులు, నితీష్ కుమార్‌రెడ్డి 38 పరుగులతో రాణించారు. కాగా తొలి ఇన్నింగ్స్‌ల కూడా ధృవ్ 80 పరుగులతో అర్ధ సెంచరీ చేసి ఒంటరి పోరాటం చేశాడు. టీమిండియా మొదటి ఇన్నింగ్స్‌లో 161 పరుగులకే కుప్పకూలింది. ఓవరాల్‌గా బ్యాటింగ్ వైఫల్యం కారణంగానే ఈ సిరీస్‌ను టీమిండియా కోల్పోయింది. ధ్రువ్ జురెల్‌తో పాటు, భారత్-ఎ జట్టుతో చేరిన మరో సీనియర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ సైతం తీవ్ర నిరాశపరిచాడు.

## వాణిజ్యం

## బ్యాంకు లాకర్ నిబంధనల్లో మార్పులు

**ముంబై, నవంబరు 9:** బ్యాంక్ లాకర్‌కు సంబంధించిన సౌకర్యాల అద్దె, భద్రత, నామినేషన్‌కు సంబంధించిన కొన్ని నియమాలు మారాయి. దేశంలోని పెద్ద బ్యాంకులైన ఎస్‌బీఐ, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, పీఎన్‌బీల్లో ఈ నిబంధనను అమలు చేయను న్నారు. ఈ అన్ని బ్యాంకుల మధ్య ఛార్జీల వివరాలను, ఇప్పుడు ఎంత ఎక్కువ డబ్బు చెల్లించాల్సి ఉంటుందో తెలుసుకుందాం. వ్యక్తిగత కస్టమర్‌లు, భాగస్వామ్య సంస్థలు, పరిమిత కంపెనీలు, క్లబ్‌లు మొదలైన వివిధ వర్గాల కస్టమర్‌లకు బ్యాంక్ లాకర్ సౌకర్యాలను బ్యాంకులు అందిస్తాయి. అయితే మైనర్‌ల పేరుతో బ్యాంకులు లాకర్లను కేటాయించడంలేదు. వార్షిక అద్దె ప్రాతిపదికన లాకర్‌సేవలను అందిస్తూ, బ్యాంకులు తమ వినియోగదారులకు ఒక రకమైన అద్దెదారుగా వ్యవహరిస్తాయి. భద్రతపరంగా, బ్యాంకులు ఖాతాదారుల విలువైన వస్తువులనువారిరుసుము కంటే చాలా సురక్షితమైనవని హామీ ఇస్తున్నాయి. బ్యాంకులో నగదును ఉంచినప్పుడు, దాని భద్రతకు బ్యాంకులు బాధ్యత వహిస్తాయి. అదే విధంగా లాకర్లకు కూడా భద్రత ఉంటుంది. ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, పిఎన్‌బి లాకర్‌అద్దె బ్యాంకుశాఖ, స్థానం, లాకర్ పరిమాణంపై ఆధారపడి మారవచ్చు. బ్యాంకులు కొత్త రేట్లను విడుదలచేశాయి. ఎస్‌బీఐ లాకర్ అద్దె: చిన్నలాకర్: రూ. 2,000 (మెట్రో/అర్బన్), 1,500 (సెమీఅర్బన్/రూరల్) మీడియం లాకర్: రూ. 4,000 (మెట్రో/అర్బన్), రూ.3,000 (సెమీఅర్బన్/రూరల్) పెద్ద లాకర్: రూ.8,000 (మెట్రో/అర్బన్), రూ.6,000 (సెమీఅర్బన్/రూరల్) అదనపు పెద్ద లాకర్: రూ.12,000 (మెట్రో/ అర్బన్), రూ.9,000 (సెమీ అర్బన్/రూరల్). ఐసిఐసిఐ బ్యాంక్ లాకర్ అద్దె: గ్రామీణ ప్రాంతాలు: రూ.1,200 నుండి రూ.10,000 సెమీ అర్బన్ ప్రాంతాలు: రూ.2,000 నుండి రూ. 15,000, పట్టణ ప్రాంతాలు: రూ. 3,000 నుండి రూ. 16,000 మెట్రో: రూ.3,500 నుంచి రూ.20,000 మెట్రో+ స్థానం: రూ. 4,000 నుండి రూ. 22,000 హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లాకర్ ఛార్జీలు, మెట్రో శాఖలు: రూ.1,350 నుంచి రూ.20,000, పట్టణ ప్రాంతాలు: రూ.1,100 నుండి రూ. 15,000 సెమీ అర్బన్ ప్రాంతాలు: రూ.1,100 నుండి రూ.11,000, గ్రామీణ ప్రాంతాలు: రూ.550 నుండి రూ.9,000 పిఎన్‌బి లాకర్ ఛార్జీలు, గ్రామీణ ప్రాంతాలు: రూ. 1,250 నుండి రూ. 10,000, పట్టణ ప్రాంతాలు: రూ.2,000- రూ.10 వేలు.



## మూతపడుతున్న ఏటీఎంలు!

**ముంబై, నవంబరు 9:** డబ్బు విత్‌డ్రా చేసేందుకు ఉపయోగించే ఏటీఎం మిషన్ల సంఖ్య తగ్గుతోంది. దీనికి ప్రధాన కారణం ఆన్‌లైన్ లావాదేవీలే. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో లావాదేవీలు జరుపుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఏటీఎం ఉండడం బ్యాంకులకు నష్టదాయకంగా మారుతోంది. సెప్టెంబర్ 2024ని సెప్టెంబర్ 2023తో పోల్చినట్లయితే సంఖ్య తగ్గింది. ఆర్బీఐ నివేదిక ప్రకారం, గత యేడాదిలో ఏటీఎంల సంఖ్య 2,19,281 కాగా ఈ యేడాది 2,15,767కితగ్గాయి. అంటే 1.6% ఏటీఎంలు తగ్గాయి. డిజిటల్ టెక్నాలజీతో ప్రతి ఒక్కరు ఆన్‌లైన్ లావాదేవీలకు అలవాటు పడిపోయారు. ఏటీఎంలకు వెళ్లి డబ్బులు విత్‌డ్రా చేసే వారి సంఖ్య భారీగా తగ్గింది. బ్యాంకులకు ఏటీఎంల నిర్వహణ ఖర్చు పెరగడంతో ఏటీఎంలను తగ్గిస్తున్నాయి బ్యాంకులు. గత నాలుగేళ్లుగా ఆఫ్‌సైట్ ఏటీఎంల సంఖ్య తగ్గుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. సెప్టెంబర్ 2021 నాటికి ఆఫ్‌సైట్ ఏటీఎంల సంఖ్య 97,383. అదే ఆఫ్‌సైట్ ఏటీఎంలు సెప్టెంబర్ 2022లో 97,072కి పెరిగాయి. సెప్టెంబర్ 2020 నాటికి ఆఫ్‌సైట్ ఏటీఎంల సంఖ్య 93,751. సెప్టెంబర్ 2024 నాటికి కేవలం 87,838 ఆఫ్‌సైట్ ఏటీఎంలు మాత్రమే ఉన్నాయి. అంటే 2021లో కంటే 2024లో ఆఫ్‌సైట్ తిగిలీల సంఖ్య 10 వరకు తగ్గాయి. ఏటీఎంని ఇన్‌స్టాల్ చేయడానికి స్థలాన్ని తీసుకోవడానికి, భద్రతను నిర్వహించడానికి, దానిని నిరంతరం నోట్లను చేయడానికి బ్యాంక్ చాలా డబ్బు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే ఇక్కడి నుంచి ఏటీఎం కథ ముందుకు సాగుతుందా లేక తగ్గుముఖం పడుతుందా అనేది చూడాలి. మరోవైపు ఆన్‌లైన్ చెల్లింపుల ట్రెండ్ వేగంగా పెరుగుతోంది. 2019-20లో 3,40,026 లక్షల కోట్ల ఆన్‌లైన్ లావాదేవీలు జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇది 2020-21లో 4,37,445 లక్షల కోట్ల లావాదేవీలకు పెరిగింది. 2021-22లో 7,19,531 లక్షల కోట్ల లావాదేవీలు పెరిగాయి. అలాగే ఈ లావాదేవీ 2022-23లో రూ.11,39,476 లక్షల కోట్లు అవుతుంది. 2023-24లో లావాదేవీలు రూ.16,44,302 లక్షల కోట్లకు పెరిగాయని, ఇందులో 13,11,295 లక్షల కోట్ల లావాదేవీలు, యూపీఐ ద్వారానే జరిగాయని తెలుస్తోంది.




## తగ్గిన ఓలా ఎలక్ట్రిక్ నికర నష్టం

**న్యూఢిల్లీ, నవంబరు 9:** ఎలక్ట్రిక్ వాహన (ఇవి) రంగ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు వెలువరించింది. అయితే కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జులై-సెప్టెంబర్ రెండవ త్రైమాసికంలో నికర నష్టం స్వల్పంగా తగ్గి రూ.495 కోట్లకు పరిమితమైంది. అధిక విక్రయాలు ఇందుకు సహకరించాయి. గతేడాది ఇదే కాలంలో రూ.524 కోట్ల నికర నష్టం ప్రకటించింది. మొత్తం ఆదాయంరూ.873 కోట్ల నుంచి రూ.1,214 కోట్లకు పెరిగింది. వాహన విక్రయాలు 74శాతం జంప్‌చేసి 98,619 యూనిట్లకు చేరాయి. 2025 మార్చికల్లా కంపెనీ 2వేల సొంత ఔట్‌లెట్లకు నెట్‌వర్క్‌ను విస్తరించనున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ పేర్కొంది. 2024 సెప్టెంబర్‌కల్లా 782 స్టోర్లను కలిగి ఉంది. ఫలితాల నేపథ్యంలో ఓలా ఎలక్ట్రిక్ షేరు బిఎస్ఇలో 2.5శాతం నష్టంతో రూ.73 వద్ద ముగిసింది.



## ఎయిర్‌టెల్‌లో భారతీ టెలికం వాటా పెంపు

**న్యూఢిల్లీ, నవంబరు 9:** ప్రమోటర్ భారతీ టెలికం మొబైల్ టెలికం దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్‌లో తాజాగా 1.2 శాతం వాటాను కొనుగోలు చేసింది. అయితే డీల్ విలువను వెల్లడించనప్పటికీ, ఎయిర్‌టెల్ మార్కెట్ విలువ ప్రకారం వాటా విలువ రూ.11,680 కోట్లుగా అంచనా. కాగా ఈ లావాదేవీ తదుపరి భారతీ ఎయిర్‌టెల్‌లోభారతీ టెలికం వాటా 40.33 శాతానికి చేరింది. మరోవైపు ఇండియన్ కాంటినెంట్ వాటా 3.31 శాతానికి పరిమితమైంది. భారతీ టెలికంలో సునీల్ భారతీ మిట్టల్ వాటా 50.56 శాతం కాగా, సింగ్‌టెల్ 49.44 శాతం వాటాను కలిగి ఉంది.



## యుపిఐ లైట్‌తో పేమెంట్లు టాప్..

**ముంబై, నవంబరు 9:** ఇటీవల అందుబాటులోకి తీసుకొచ్చిన యూపీఐ లైట్ సేవలు పట్టణ ప్రాంతాల్లో ఆదరణ పొందాయి. ఈ నేపథ్యంలో యూపీఐ లైట్ చెల్లింపుల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. యూపీఐ లైట్ చిన్న లావాదేవీల కోసం ప్రత్యేకంగా ప్రారంభించారు. యూపీఐకు సంబంధించిన సరళీకృత వెర్షన్‌గా యూపీఐ లైట్ అని నిపుణులు చెబుతున్నారు. ఇది వాలెట్ లైసెన్స్ లేదా పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్స్, థర్డ్‌పార్టీ అప్లికేషన్ ప్రొవైడర్స్ కోసం సంబంధిత రెగ్యులేటరీ కాంప్లెక్సీలు అవసరం లేకుండా వాలెట్ లాంటి ఫంక్షనాలిటీ సౌలభ్యాన్ని అందిస్తుంది. యూపీఐ లైట్ తక్కువ విలువ లావాదేవీల కోసం పిన్ నమోదు అవసరం లేకుండా సింగిల్ క్లిక్ చెల్లింపులను అనుమతిస్తుంది. ఆటో టాప్‌అప్ ఫీచర్ గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ సమయంలో పరిచయం చేసిన ఈ ఫీచర్‌యూపీఐ లైట్‌ని మరింతగా వినియోగదారులను ఆకర్షిస్తుంది. ఇప్పుడు బ్యాలెన్స్ నిర్దిష్ట థ్రెషోల్డ్ కంటే తక్కువగా ఉన్నప్పుడు యూపీఐ లైట్ ఆటోమేటిక్‌గా టాప్ అప్ చేస్తుంది. మొబైల్ వాలెట్‌లలో ప్రసిద్ధి చెందిన ఆటోరీఛార్జ్ ఫంక్షన్ లాగానే అంతరాయం లేని చెల్లింపు అనుభవాన్ని అందిస్తుంది. పెరిగిన లావాదేవీ పరిమితులు ప్రారంభంలో రూ.200కి పరిమితమైన యూపీఐ ప్రతి లావాదేవీ పరిమితిని రూ.500కి, రూ.1000కి పెంచారు. యూపీఐ లైట్ ద్వారా నిర్వహించే లావాదేవీల పరిధిని గణనీయంగా విస్తరించింది. ఇది రూ.2,000 నుంచి రూ.5,000 వరకు ఉంటుంది. యూపీఐ లైట్‌ని రోజువారీ లావాదేవీల కోసం మరింత బహుముఖంగా మార్చింది. ఇది చిన్న విలువ కొనుగోళ్లకు వాలెట్‌లకు సమర్థవంతమైన ప్రత్యామ్నాయంగా మారింది.





## శాటిలైట్ స్పెక్ట్రమ్‌పై కొత్త నిర్ణయం

**ముంబై, నవంబరు 9:** మన దేశంలో తన స్టార్ లింక్ సేవలను తీసుకువచ్చేందుకు ఎలోన్ మస్క్ సంస్థ చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తోంది. దానిలో భాగంగా శాటిలైట్ బ్రాడ్ బ్యాండ్ సేవలను వేలం వేయకుండా స్పెక్ట్రమ్ ను కేటాయించాలని కోరుతోంది. ప్రస్తుతం కేంద్రం నుంచి వారికి అనుగుణంగా నిర్ణయం వచ్చింది. అయితే దీన్ని రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ, ఎయిల్‌టెల్ చైర్మన్ సునీల్ మిట్టల్ వ్యతిరేకిస్తున్నారు. వేలంద్వారానే కేటాయింపులు జరపాలని కోరుకుంటున్నారు. ఇటీవల జరిగిన ఓ ఇంటర్వ్యూలో కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింథియా మాట్లాడుతూ స్పెక్ట్రమ్‌ను పాలనా పరంగానే కేటాయిస్తామని స్పష్టం చేశారు. అయితే కేటాయింపులు ఉచితం కాదని, ట్రాయ్ ధరను నిర్ణయిస్తుందన్నారు. ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్స్ యూనియన్ (ఐటీయూ) నిబంధనలను ప్రతి దేశం పాటించాలన్నారు. ఏ దేశం కూడా శాటిలైట్ స్పెక్ట్రమ్‌ను వేలం వేయడం లేదన్నారు. శాటిలైట్ స్పెక్ట్రమ్ అంటే ఉపగ్రహాలు, గ్రౌండ్ స్టేషన్ల మధ్య కమ్యూనికేషన్ కోసం ఉపయోగించే రేడియో ఫ్రీక్వెన్సీ. టెలివిజన్ ప్రసారాలు, ఇంటర్నెట్ యాక్సెస్, మొబైల్ కమ్యూనికేషన్ వంటి సేవలను సులభతరం చేయడానికి ఇవి చాలా అవసరం. ముఖేష్ అంబానీ స్పెక్ట్రమ్ వేలం విధానాన్ని కోరుతుంటే, ఎలోన్ మస్క్ మాత్రం పాలనా విధమైన కేటాయింపులు జరపాలని కోరుతున్నారు. శాటిలైట్ సిటీ బ్రాడ్ బ్యాండ్ సేవలు అందుబాటులోకి వస్తే ఇంటర్నెట్ సేవలను మారుమూల గ్రామీణ ప్రాంతాలకు సైతం సులభంగా అందించే వీలుంటుంది. మస్క్ కు చెందిన లో ఎర్త్ ఆర్బిట్ శాటిలైట్లతో వేగవంతమైన ఇంటర్నెట్ సేవలను అందిస్తోంది. శాటిలైట్ల ద్వారా వచ్చే సంకేతాలను భూమిపై ఉంటే రిసీవర్లు గ్రహించి ఇంటర్ నెట్ డేటాగా అందజేస్తాయి. ఇప్పటికే అనేక దేశాలలో స్టార్ లింక్ సంస్థకు మిలియన్ల మంది ఖాతాదారులున్నారు. మన దేశంలోనూ ఆ సేవలను తీసుకురావాలని మస్క్ చేస్తున్నారు. అయితే ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో దానికి మార్గం సుగమమైంది. అయితే స్టార్ లింక్ మన దేశంలోకి వచ్చినా లోకల్ బ్రాండ్‌లతో విపరీతమైన పోటీ ఉంటుంది. ఎందుకంటే స్టార్ లింక్ ఛార్జీలు మనకన్నా దాదాపు పది రెట్లు ఎక్కువగా ఉంటాయి.



## మారుతి డిజైర్‌కు 5 స్టార్ రేటింగ్

**న్యూఢిల్లీ, నవంబరు 9:** ప్రముఖ కార్ల తయారీ కంపెనీ మారుతి సుజుకీకి చెందిన ఫోర్త్ జనరేషన్ డిజైన్ అరుదైన ఘనత సాధించింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ క్రాష్ టెస్టులో ఈ కాంపాక్ట్ సెడాన్ 5 స్టార్ రేటింగ్ సాధించింది. పెద్దల భద్రత విషయంలో 5స్టార్ రేటింగ్, చిన్నారుల భద్రతకు సంబంధించి 4 స్టార్ పొందింది. గ్లోబల్ ఎన్‌క్యాప్ నుంచి 5 స్టార్ రేటింగ్ పొందిన తొలి మారుతీ సుజుకీ కారు ఇదే కావడం విశేషం. సేఫ్టీ రేటింగ్ విషయంలో మార్పు లతో కొత్తతరం డిజైర్‌ను మారుతి సుజుకీ ఇటీవలే ఆవిష్కరించింది. ప్రస్తుతం ఈ కార్లకు సంబంధించి బుకింగ్‌లు కొనసాగుతున్నాయి. నవంబరు 11న ధర, ఇతర వివరాలు వెల్లడికానున్నాయి. ఈ నేపథ్యంలో మారుతి సుజుకీపై విమర్శలు వ్యక్తమవుతున్న వేళ, డిజైర్ ఫైవ్ స్టార్ రేటింగ్ అందుకోవడం విశేషం. స్వచ్ఛందంగా మారుతి ఈ వెహికల్‌ను క్రాష్ టెస్ట్‌కు పంపింది. పెద్దల భద్రతకు సంబంధించి 34 పాయింట్లకుగాను 31.24 పాయింట్లను కొత్త డిజైర్ సాధించింది. చిన్నారుల భద్రతకు సంబంధించి 42 పాయింట్లకుగాను 39పాయింట్లు పొందింది. ఈ కారులో ఆరు ఎయిర్‌బ్యాగులు, అన్ని సీట్లకు 3 పాయింట్ సీట్ బెల్ట్ విత్ రిమైండర్ ఉన్నాయి. ఎన్స్‌టీరియర్, ఇంటీరియర్ పరంగా అనేక క్రాష్ టెస్ట్ వివరాలు బయటకు వచ్చాయి. గతంలో జపాన్ ఎన్‌క్యాప్ నుంచి మారుతి సుజుకీ స్విఫ్ట్ 4 స్టార్ రేటింగ్ అందుకుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.